26-2Pg1exHMNWJQE.qxd:26-2Pg1exHMNWJQE.qxd 1/1/02 7:02 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
: fb.com/vaartha
Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
26-2-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 25 పేజీలు: 16 వెల: 6.50

ఢిల్లీ అసెంబ్లీని కుదిపిన 'కాగ్' నివేదిక

5లో

మరో భాషా యుద్ధానికి సిద్ధం: తమిళ సిఎం

కౌరవ సభను గౌరవ సభ చేశాం

గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చలో సిఎం చంద్రబాబు

మే నెల నుంచి తల్లికి వందనం

రైతు భరోసా కింద రూ. 20వేలు ఇస్తాం

వచ్చే విద్యా సంవత్సరం 16,384 టీచర్ పోస్టులు భర్తీ


మంగళవారం అసెంబ్లీలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

విజయవాడ,ఫిబ్రవరి25,ప్రభాతవార్తప్రతినిధి: ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు చిత్త శుద్ధితో పనిచేస్తామని సిఎం నారా చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు. ఏపీ అసెంబ్లీలో మంగళవారం మధ్యాహ్నం తరువాత గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ వైఎస్సార్సీ హయాంలో జరిగిన సభ కౌరవసభని చంద్రబాబు విమర్శించారు. కౌరవ సభను గౌరవసభ చేశాకే అసెంబ్లీలో అడుగు పెడతానని శపథం చేశామని గుర్తుచేశారు. గౌరవసభను అవమానించే పార్టీ ఇవాళ అసెంబ్లీలో లేకుండా పోయిందని చెప్పారు. శాసనసభలో నిన్న (సోమవారం) చీకటి రోజు అని తెలిపారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తానన్నడం ఎప్పుడూ చూడలేదని పేర్కొన్నారు. సోమవారం వైఎస్సార్సీ నేతలు కేవలం 11 నిమిషాలే అసెంబ్లీలో ఉన్నారని వివరించారు. సంప్రదాయాలు మరచి ప్రతిపక్ష హోదా ఇవ్వాలనడం సమంజసమా? అని ప్రశ్నించారు. ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సింది తాము కాదని ప్రజలని చంద్రబాబు వెల్లడించారు.

స్వార్థ ప్రయోజనాల కోసం తాము కలిసి పోటీ చేయలేదని సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేయాలనే లక్ష్యంకలిసి పోటీ చేసినట్లు చెప్పారు. వైఎస్సార్సీ పాలనలో రాష్ట్ర ఆర్థికవ్యవస్థ నిర్వీర్యమైందని ఆరోపించారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం లేకుంటే ఎపిని పునర్నిర్మాణం చేయలేమని భావించామని తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తున్న కేంద్రానికి ధన్యవాదాలు తెలియజేశారు. వెంటి లేటర్‌పై ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను ఇప్పుడిప్పుడే బయటకు తెస్తున్నామని వ్యాఖ్యానించారు. >>2

మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం పవన్, నాదెండ్ల తదితరులు

అసెంబ్లీలో అలా ప్రవర్తించ వచ్చునా?

వైఎస్సార్సీ సభ్యుల తీరుపై డి.సిఎం పవన్

సభ్యులే రూల్స్‌ను అతిక్రమిస్తే ప్రజలకు ఏం చెబుతాం?

విజయవాడ,ఫిబ్రవరి25,ప్రభాతవార్తప్రతినిధి: అసెంబ్లీలో వైసీపీ సభ్యుల తీరు చూస్తే పాలసీ టెర్రరిజం గుర్తుకు వచ్చిందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ విమర్శించారు. వైఎస్సార్సీ పాలనలో ఎపి సంక్షోభంలో కూరుకు పోయిందని అన్నారు. అసెంబ్లీలో మంగళవారం గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే చర్చలో డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ మాట్లాడారు. గవర్నర్ ప్రసంగానికి జనసేన పార్టీ తరపున, వ్యక్తిగతంగా తన తరపున ధన్యవాదాలు తెలిపారు. గతంతో >>2

ఎపి ఫైబర్‌నెట్ కొత్త ఎండీగా ప్రవీణ్ ఆదిత్య

విజయవాడ,ఫిబ్రవరి25,ప్రభాతవార్తప్రతినిధి: ఎపి ఫైబర్‌నెట్ నూతన ఎండీగా ప్రవీణ్ ఆదిత్య నియమితులయ్యారు. ఈమేరకు ఎపి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఫైబర్‌నెట్ పరిధిలో అధికార యంత్రాంగం పనితీరుపై ఫైబర్ నెట్ మాజీ ఛైర్మన్ జీవీ రెడ్డి బాధ్య తల్లో ఉండగానే మీడియా సమావేశంలో పలు కీలకంశాలపై ప్రకటనచేసారు.

ముగ్గురు అధికారులను బదిలీ చేస్తున్నామని వెల్లడిం చారు. దాంతో ప్రభుత్వం ఆయన ప్రకటన విషయంలో విచారణకు ఆదేశిం చింది. అదే సందర్భంలో ఇటువంటి అంశాలు, ప్రకటనలు ప్రభుత్వం >>2

'కల్తీ' పాత్రధారులు ఏరీ?

- ఎఆర్ డెయిరీ నిందితుని బెయిలు పిటిషన్ డిస్మిస్
- సూత్రధారుల్ని తేల్చేదెప్పుడు?
- ఇంకా కొలిక్కిరాని 'కల్తీ నెయ్యి' విచారణ

తిరుమల,ఫిబ్రవరి 25ప్రభాతవార్తప్రతినిధి: తిరుమల లడ్డూల తయారీలో కల్తీనెయ్యి సరఫరా చేసిన పాపంలో నలుగురు సూత్రధారులను అరెస్టుచేసిన సిబిఐ ,వారిని కస్టడీకి తీసుకుని మరిన్ని ఆధారాలు సేకరించింది. ఐదురోజుల కస్టడీలో కొంతవరకు నలుగురు నిందితులనుండి సమాచారం రాబట్టిన సిబిఐ సిట్ అధికారులు అవసరమైన మేరకు వారినుండి సమాధానాలు రాలేదనేది న్యాయ స్థానానికి విన్నవించింది. ఈ నేపథ్యంలో ఈ కేసులో రెండో ప్రధాన నిందితుడుగా ఉన్న తమిళనాడు దిండిగల్‌లోని ఏఆర్ డైరీ యజమాని రాజశేఖరన్‌కు బెయిల్ ఇవ్వాలని ఆయన తరపున న్యాయవాదులు పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను న్యాయమూర్తి డిస్మస్ చేశారు. ఈ కేసులో ఇంకా కీలక వివరాలు రాబట్టాల్సి ఉందని, మరోసారి కస్టడీకి ఇవ్వాలని సిబిఐ అధికారులు న్యాయస్థానాన్ని కోరారు. అయితే దీనిపై తీర్పు వెలువడాల్సి ఉంది. అసలు సుత్రధారులను తేల్చే పనిలో సిట్ అధికారులు ఉన్నా వారెవరనేది ఉత్కంఠగానే మారింది.

తిరుమల లడ్డూ తయారీలో కీలకమైన ఆవునెయ్యి సరఫరాలో జంతువుల కొవ్వునూనె కలిపి, నాసిరకం నెయ్యి టిటిడికి అందించిన కేసులో ప్రధాన ముద్దాయిలు తమిళనాడు ఏఆర్ డైరీ యాజమాన్యం ఎండి రాజశేఖరన్‌తోబాటు సరఫరా దారులు ఉత్తరప్రదేశ్‌కు, ఉత్తరాఖండ్ రూర్కే బోలే బాబాడైరీకి చెందిన అప్పటి డైరెక్టర్లు విపిన్‌జైన్, పోమిల్‌జైన్, వైష్ణవీడైరీ (పెనుబాక) సిఇఒ అపూర్వవినయ్‌కాంత్‌చావ్డాలను సిబిఐ సిట్ అధికారులు తొలిసారిగా అరెస్టుచేశారు. వారిని తిరుపతి కోర్టులో న్యాయమూర్తి ఎదుట హాజరుపరచగా రిమాండ్ విధించడం, ఆ తరువాత ఐదురోజుల కస్టడీకి తీసుకోవడం జరిగింది. తిరిగి వారిని కోర్టులో హాజరుపరచగా తిరుపతి జైల్లో రిమాండ్‌లో ఉన్నారు. తిరుమలకు కల్తీనెయ్యి సరఫరా చేశారనే ఆరోపణలపై తిరుపతిలో 470/24 పోలీసు కేసు కూడా నమోదైంది.

గత మూడేళ్ళలో నెయ్యి సరఫరాలో నిబంధనలు ఉల్లంఘించారనేది సిబిఐ అధికారుల వివరణ, ఏఆర్ డైరీ పేరుతో టెండర్లు దక్కించుకున్న వైష్ణవీ డైరీ ప్రతినిధులు నకిలీ డాక్యుమెంట్లు, నకిలీ వే బిల్లులతో కల్తీనెయ్యి సరఫరా చేయడం. గత వైసిపి ప్రభుత్వ హయాంలో జరిగిన పొరబాట్లుపై అపచారంపై ఇప్పుడు కీలక మలుపుతిరిగింది. సిబిఐ అధికారుల అదుపులో ఈ మూడు డైరీలకు సంబంధించి ప్రధానపాత్రదారులు 10మంది వరకు ఉన్నారనేది సమాచారం. వీరిని తిరుపతిలోని భూదేవికాంప్లెక్స్‌లోని కార్యాలయంలో మరింత లోతుగా విచారణ చేస్తున్న సిబిఐ సిట్ అధికారులు కీలక సమాచారం సేకరించారు. అయితే వీరి పాత్ర కేవలం ఉద్యోగులుగానే కావడంతో కేసు నమోదు చేసినా అరెస్టులు జరగలేదు.

కల్తీనెయ్యి ఆధారాలతో నివేదికలు: తిరుమల వెంకన్న లడ్డూల తయారీకి గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వంలోని టిటిడి గత పాలకమండళ్లు ఛైర్మన్లు ఏకంగా నెయ్యి సరఫరాను ఇతర రాష్ట్రాలకు చెందిన డైరీలకు టెండర్లు కేటాయించడం, ఆ టెండర్లు మళ్లీ రెండవవ్యక్తి చేతులు మారడంతో కల్తీనెయ్యి సరఫరా జరిగింది. గత ఏడాది జూన్‌లో కల్తీనెయ్యి బాగోతం వెలుగుచూసింది. తిరుమలలో లడ్డూల తయారీకి రోజుకు 15వేల కిలోల ఆవు నెయ్యి వినియోగిస్తారు. గత ఐదేళ్లలో కల్తీనెయ్యి ఘటనపై తిరుపతి, తిరుమలలో టిటిడికి సంబంధించి నెయ్యి కొనుగోళ్లకు టెండర్లు పిలవడం, టెండర్లలో పాల్గొన్న పాలడైరీ >>2

డేటా అనుసంధానంతో అద్భుత ఫలితాలు

ఆర్టిజి కార్యదర్శి భాస్కర్ కాటంనేని

విజయవాడ, ఫిబ్రవరి25, ప్రభాతవార్తప్రతినిధి: ప్రభుత్వంలోని అన్ని శాఖలు, విభాగాలు తమ వద్ద ఉన్న డేటాకు సంబంధించి సమగ్ర సమాచారాన్ని ఆర్టీజీఎస్‌కు అందజేయాలని రియల్ టైమ్ గవర్నెన్స్ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటంనేని అధికారులను ఆదేశించారు. డేటా అనుసంధానంతో డేటా లేక్ రూపకల్పనతో అద్భుత ఫలితాలు సాధించవచ్చని ఆయన అన్నారు. కొన్ని శాఖల నుంచి అసమగ్ర డేటా, సమాచారం ఇస్తున్నారని అది సరికాదని సూచించారు. ఆర్టీజీఎస్ ఏర్పాటు చేస్తున్న డేటా లేక్, డేటా అనుసంధాన ప్రక్రియలో భాగంగా ఆయన మంగళవారం సచివాలయంలో వివిధ శాఖలు, విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ప్రతి ప్రభుత్వశాఖలో, విభాగాల్లో ఒక చీఫ్ డేటా టెక్నికల్ ఆఫీసర్ని నియమించుకోవాలని గతంలోనే అన్ని శాఖలను ఆదేశించామన్నారు. అయితే ఇప్పటికి కేవలం 202 విభాగాల్లోనే ఈ అధికారులను నియమించుకున్నారని, ఇంకా 136 విభాగాల్లో సిడిటిఒ >>2

జోగి రమేష్, అవినాశ్ దేశం విడిచి వెళ్లొద్దు సుప్రీం కోర్టు ఆదేశం

విజయవాడ ఫిబ్రవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి: చంద్రబాబు నివాసం, టిడిపి కేంద్ర కార్యాలయంపై దాడి కేసుపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. వైఎస్సార్సీ నేతలు జోగి రమేశ్, దేవినేని అవినాష్ సహా 20 మంది దాఖలు చేసిన పిటిషన్లపై సర్వోన్నత న్యాయస్థానం విచారణ ముగించింది. దేవినేని అవినాష్ జోగి రమేశ్ సహా 20 మందికి సర్వోన్నత న్యాయస్థానం ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. విచారణ సందర్భంగా ప్రభుత్వం తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. నిందితులు మూడేళ్లుగా బెయిల్, ముందస్తుబెయిల్ కోరలేదు. ప్రభుత్వం మారిన తర్వాతే కోర్టు మొట్లు ఎక్కారు. నిందితులకు తాము తప్పు చేశామని >>2

వల్లభనేని వంశీ రిమాండ్ పొడిగింపు

విజయవాడ ఫిబ్రవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి: వైఎస్సార్సీ నేత మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ రిమాండ్‌ను విజయవాడలోని ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టు పొడిగించింది. గతంలో విధించిన రిమాండ్ గడువు నేటితో ముగియ నుండటంతో జైలునుంచే వంశీని వర్చువల్‌గా జడ్జి ఎదుట పోలీసుల హాజరుపరిచారు. అనంతరం న్యాయమూర్తి మార్చి 11 వరకు రిమాండ్‌ను పొడిగిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. నేటి నుంచి వంశీని మూడు రోజుల కస్టడీకి పోలీసులు తీసుకున్నారు. జైలువద్దకు పటమట పోలీసులు చేరుకుని వంశీని కస్టడీలోకి తీసుకుని భారీ బందోబస్తు మధ్య ప్రత్యేక వాహనంలో వైద్య పరీక్షలకు తరలించారు. ఆయన్ను విజయవాడ ప్రభుత్వానుపత్రికి తరలిస్తున్న సమయంలో డ్రోన్ కెమెరాలతో పోలీసులు పర్యవేక్షించారు. సత్యవర్ధన్ స్టేట్ మెంట్ ఆధారంగా వంశీని విచారించనున్నారు.

రాజంపేట ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి ఆక్రమించిన ప్రభుత్వ భూములు

రాజంపేట ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డికి షాక్

రెవెన్యూ వెబ్ ల్యాండ్‌లో 30 ఎకరాలు తొలగింపు

రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త : ఉమ్మడి కడప జిల్లా రాజంపేట శాసనసభ్యుడు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డికి కూటమి ప్రభుత్వం షాక్ ఇచ్చింది. ఆయన ఆక్రమించిన ప్రభుత్వ భూములను తిరిగి కైవసం చేసుకుంది. రెవెన్యూ వెబ్ ల్యాండ్ నుంచి అక్రమంగా ఎంట్రీ చేసిన ఆయన కుటుంబ సభ్యుల పేర్లను తొలగించింది. 30 ఎకరాల విస్తీర్ణంలో ఆయన అక్రమంగా కొందరు రెవెన్యూ అధికారుల సహకారంతో అడంగల్, వన్ బి లో చేర్చారు. ఈ విషయం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి విచారణలో వెలడైంది. ఈ మేరకు మంగళవారం రెవెన్యూ వెబ్ ల్యాండ్ నుంచివారి పేర్లను తొలగించడంతో ప్రభుత్వ భూమిగా కనిపిస్తోంది. రాజంపేట మండలం మందపల్లి గ్రామ పొలంలోని 814/3 లో నాలుగు ఎకరాలు ఎమ్మెల్యే భార్య జ్యోతమ్మ పేరుతో,814/4లో 5 ఎకరాలు ఎమ్మెల్యే మరదలు సుజన, 815/1లో 3.79 ఎకరాలు సుజన,815/2లో 5ఎకరాలు ఎమ్మెల్యే సోదరుడు అనిల్ కుమార్ రెడ్డి, 816/2లో >>2

ఐరాస ఓటింగ్‌లో రష్యాకు అమెరికా మద్దతు

మారుతున్న ట్రంప్ విదేశాంగ విధానం, ఓటింగ్‌కు దూరంగా భారత్

ఐక్యరాజ్యసమితి, ఫిబ్రవరి 25: ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధంప్రారంభం అయిన తర్వాత ఐక్యరాజ్యసమితిలో ప్రతి దశలో కూడా ఉక్రెయిన్‌కు మద్దతుగా నిలిచింది. అందుకు తగినట్లుగానే ఓటింగ్‌లోకూడా పాల్గొని మరింత మద్దతిచ్చింది. అయితే డొనాల్డ్‌ట్రంప్ అ్యక్షుడుగా వచ్చినతర్వాత ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీపై ఆగ్రహంతో ఉన్నారు. మరోవైపు చిరకాలప్రత్యర్థిగా భావించే రష్యాతో సంబంధాలు పటిష్టంచేసుకునేందుకు ట్రంప్ సిద్ధం అయ్యారు. ఇటీవలి పలు సందర్భాల్లో పుతిన్‌తో ట్రంప్ స్వయంగా మాట్లాడినట్లు కూడా ప్రకటించారు. అలాగే ఇటీవలికాలంలో అమెరికా తన విదేశాంగవిధానం కూడా మార్చుకుంటున్నట్లు తెలుస్తోంది. ఐక్యరాజ్యసమితిలో ఉక్రెయిన్‌కి వ్యతిరేకంగాను, రష్యాకు మద్దతుగాను అమెరికా ఓటేసింది.రష్యా ఉక్రెయిన్‌నుంచి వైదొలగాలని, యుద్ధాన్ని కండించాలనే యుఎన్ తీర్మానానికి అమెరికా వ్యతిరేకంగా ఓటేయడం గమనార్హం. మరోవైపు అనేక యూరప్‌దేశాలు ఈ తీర్మానానికి మద్దతుప్రకటించాయి. భారత్ ఓటింగ్‌కి దూరంగా >>2

ఏనుగుల దాడి.. ముగ్గురు మృతి

శేషాచలం అడవుల్లో గజరాజుల బీభత్సం

మృతుల కుటుంబాలకు రూ. 10 లక్షల పరిహారం

రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త : దట్టమైన శేషాచలం అడవుల్లో వెళ్తున్న భక్తులపై గజరాజులు బీభత్సం సృష్టించాయి. తలకోన సిద్దేశ్వర స్వామి దర్శనానికి వెళుతున్న భక్తుల గుంపుపై ఏనుగులు దాడి చేయడంతో ముగ్గురు అక్కడికక్కడే మరణించారు. ఇద్దరు గాయపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం మృతుల కుటుంబాలకు 10 లక్షల చొప్పున గాయపడ్డ వారికి ఐదు లక్షల చొప్పున నష్టపరిహారం ప్రకటించింది. వివరాల్లోకి వెళితే... ఉమ్మడి కడప జిల్లా రైల్వే కోడూరు మండలం ఉర్లగడ్డ పోడుకు చెందిన 30 మంది తలకోన సిద్దేశ్వర స్వామి దర్శనం కోసం సోమవారం అర్ధరాత్రి బయలుదేరారు. తలకోనకు వెళ్లే దారిని ఫారెస్ట్ అధికారులు మూసివేశారు. దీంతో మరో రూట్లో వారు వెళుతుండగా ఏనుగుల గుంపు చూసిన బృందంలో ఒకరు పెద్ద ఎత్తున శబ్దం చేసినట్లు తెలుస్తోంది. ఏనుగుల గుంపులో ఓ చిన్న పిల్ల ఏనుగు కూడా ఉండడంతో గజరాజులు విరుచుకుపడ్డాయి.

సంఘటన స్థలంలోని ఉర్లగడ్డ పోడు అరుంధతి వాడకు చెందిన వంకాయల దినేష్, మణెమ్మ, కేబుడుగుంట పల్లెకు చెందిన తిరుపతి చంగల్ రాయుడును ఏనుగులు తొక్కి చంపాయి. ఏనుగుల దాడి నుంచి తప్పించుకొని తప్పించుకున్న అమ్ములు (12), రాజశేఖర్(35) అలియాస్ గనిలకు గాయాలయ్యాయి. రైల్వేకోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం తిరుపతి తరలించారు. మంగళవారం తెల్లవారుజామున ఓబులవారిపల్లి మండలంలోని గుండాల కోన సమీపంలో ఈ సంఘటన జరిగినట్లు బయటకు వచ్చింది. సంఘటనా స్థలానికి అన్నమయ్య జిల్లా అటవీశాఖ అధికారి జగన్నాథ్ సింగ్, ఫారెస్ట్ రేంజర్ శ్యాంసుందర్,రైల్వే కోడూరు సిఐ వెంకటేశ్వర్లు, రెస్క్యూటీమ్, 108 తరలి వెళ్లాయి. గాయపడ్డ వారిని దటమైన అడవుల నుంచి డోలీలో తీసుకువచ్చారు. >>2


ఏనుగుల దాడిలో మృతుల కుటుంబాలకు చెక్ అందజేస్తున్న ఎమ్మెల్యే అరవ శ్రీధర్

భక్తులతో పోటెత్తిన 'కుంభ్'

నేటితో ముగుస్తున్న మేళా

మహాకుంభ్‌నగర్, ఫిబ్రవరి 25: ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుకగా సాగిన మహాకుంభ్‌మేళా మహాశివరాత్రితో ముగుస్తోంది. చివరి రెండురోజులుకావడంతో భక్తులు ఒక్కసారిగాపోటెత్తారు. 144 ఏళ్లకు వచ్చిన ఈ పవిత్ర రాశుల సంగమంతో వచ్చిన మహాకుంభ్‌మేళాకు దేశవిదేశాల భక్తులు హాజరయ్యారు. గతనెల 13వ తేదీ పౌష్ పౌర్ణమి సందర్భంగా ప్రారంభం అయిన మహాకుంభ్ మేళాకు ఇప్పటివరకూ 63 కోట్లమందిభక్తులు వచ్చినట్లు ఉత్తరప్రదేశ్ సర్కార్రు అంచనావేసింది. గంగాయమున సరస్వతి పుణ్యనదుల పవిత్ర సంగమంలో స్నానమాచరించేందుకే భక్తులు ఎక్కువ మంది తరలివచ్చారు. సుదూర ప్రాంతాలనుంచి సైతం ప్రత్యేక వాహనాలతో తరలివచ్చారు. పవిత్ర సంగమంలో స్నానం చేసేందుకు వచ్చే భక్తులకోసం రైల్వేశాఖ కూడా ప్రత్యేకరైళ్లను నడిపింది. సుమారుగా 600కుపైగా ప్రత్యేకరైళ్లు దేశవ్యాప్తంగా ప్రయాగరాజ్‌కు నడిపించారు. వందలాదిగా టూరిస్టు బస్సులు వివిధ రాష్ట్రాలనుంచి ప్రయాగరాజ్‌కు వచ్చే >>2

26-2pg2exHMNWJQE.qxd:26-2pg2exHMNWJQE.qxd 1/1/02 7:07 AM Page 1

మంగళవారం గువాహతిలో ఇన్వెస్ట్‌మెంట్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సమ్మిట్‌ను ప్రారంభించిన ప్రధాని మోడీ

'కల్తీ' పాత్రధారులు ఏరీ?

>> యజమానులు, కాంట్రాక్టర్లు, పాలడైరీల సామర్థ్యం, నెయ్యిట్యాంకర్లు సరఫరా, టిటిడి మార్కెటింగ్ గిడ్డంగులు తనిఖీ తదితర అంశాలపై దృష్టి సారించి సిబిఐ సిట్ అధికారులు కీలకంగా పూర్తివివరాలు సేకరించారు. గతంలో కల్తీనెయ్యి కారణంగానే లడ్డూల నాణ్యత లేదని, రుచి తగ్గిందనే భక్తులు ఆరోపణలు,ఫిర్యాదులు.

సూత్రధారులకు నోటీసులు జారీదిశగా!:

తిరుమలకు లడ్డూల తయారీలో కల్తీనెయ్యి సరఫరా పాపంలో దోషులెవరనేది తేల్చే పనిలో ఢిల్లీనుండి, విశాఖపట్నం నుండి వచ్చిన నలుగురు సిబిఐ డిఎస్పీ స్థాయి అధికారులు, తిరుపతిలో జిల్లా అదనపు ఎస్పీతో కలసి సిట్ బృందం నిమగ్నమై క్షేత్రస్థాయిలో వివరాలు సేకరించారు. ఆ ఆధారాల మేరకు నలుగురు కీలక వ్యక్తులను అరెస్టుచేసి, మరో పదిమందిని విచారణ చేశారు. వారినుండి రాబట్టిన సమాచారం మేరకు గత టిటిడి పాలకమండళ్లలో నెయ్యి సరఫరాకు టెండర్లు పిలవడం, నిబంధనల ప్రకారం ఎవరికి కేటాయించారు. అనేది ఇప్పుడు అసలు సూత్రధారులను గుర్తించిన సిట్ నోటీసులు జారీకి కూడా సిద్ధమవుతున్నారు. మరీ వారెవరనేది ఈ వారంలో తేలే పరిస్థితి కనిపిస్తోంది. తదుపరి అరెస్టులకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. వారందరికీ నోటీసులు జారీచేయనున్నారు. మరీ రానున్న రోజుల్లో ఇంకా ఎవరివైపు ఈ దర్యాప్తు సాగనుంది, కల్తీ పాపంలో ఎందరు కటకటాల్లోకి పోనున్నారనేది కూడా ఉత్కంఠగా మారింది.

'కల్తీ' నెయ్యి అసలు సూత్రధారులెక్కడ!?

కల్తీ నెయ్యి సరఫరా చేసినా టిటిడిలో పట్టించుకోని పాపంలో కీలక సూత్రధారులను తేల్చే పనిలో సిబిఐ సిట్ అధికారులు వ్యూహాత్మకంగా ముందుకు కదులుతున్నారు.గత మూడేళ్లలో భక్తులు లడ్డూల నాణ్యత, రుచిపై తీవ్రస్థాయిలో అసహనం, అసంతృప్తి, ఆగ్రహం వ్యక్తం చేశారు. 2021 మార్చిలో జరిగిన టెండర్లలో నందిని ఎల్ 3గా నిలిచింది. అయినా ఎల్ 1, ఎల్ 2 కేటగిరిలో టిటిడికి అవసరమైన నెయ్యిలో కెఎంఎఫ్ 20శాతం సరఫరా చేసిందని టిటిడి వెల్లడి. ఆపై ఉత్తరప్రదేశ్‌కు చెందిన ప్రీమియర్ ఎల్ 1,ఎల్ 2 ఆల్పా కంపెనీలు నెయ్యి సరఫరా చేసే టెండర్ దక్కించుకున్నాయి. కల్తీనెయ్యి కేసులో కీలక సూత్రధారుల అరెస్టులు తప్పవనేది పెనుదుమారం రేపుతోంది.

అనుసంధానంతో అద్భుత ఫలితాలు

>> నియామకం జరగలేదన్నారు. వెంటనే ఈ నియామకం జరగాలన్నారు. తద్వారా డేటా అనుసంధాన ప్రక్రియకు సంబధించి ఆ శాఖతో ఆర్టీజీఎస్ సమన్వయం ఏర్పరచుకోవడంలో ఇబ్బందులుండవన్నారు. కొన్ని శాఖల నుంచి కొంత అసమగ్ర సమాచారం, అసమగ్ర డేటా పంపుతున్నారని, అలా కాకుండా వారివద్ద ఉన్న డేటాను సమగ్రంగా అందజేయాలన్నారు. ప్రభుత్వ ఆస్తులకు సంబంధించి కమ్యూనిటీ డేటాను కూడా పూర్తి స్థాయిలో అందజేయాలని సూచించారు. ప్రభుత్వం ఒక సదాశయంతో డేటా అనుసంధాన ప్రక్రియ నిర్వహిస్తోందన్నారు. తద్వారా ప్రభుత్వ శాఖల పనితీరు ఎంతో మెరుగవుతుందని, ప్రజలకు ఎలాంటి జాప్యం లేకుండా సత్వర సేవలందించేలా శాఖల పనితీరు మెరుగుపరచాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయమన్నారు. వివిధ శాఖల మధ్య ఉన్న డేటా అనుసంధానం వల్ల పాలన మెరుగుపరచడానికి ప్రభుత్వ సేవలు సులభంగా అందించడానికి యూస్ కేసెస్ రూపొందించవచ్చన్నారు. శాఖల మధ్య సమన్వయ లేమితో కొన్ని సార్లు పనులు జాప్యం అవుతున్నాయన్నారు. కొన్ని సార్లు ఒక పని కావాలంటే ప్రభుత్వంలో రెండు మూడు నెలల సమయం కూడా పడుతోందని, అయితే డేటా అనుసంధానం వల్ల రూపొందించే యూస్ కేసెస్‌తో ఆ పని ఎలాంటి జాప్యం లేకుండా కేవలం ఒక క్లిక్‌తో పూర్తి చేయగలమని, టెక్నాలజీలో ఆ సౌలభ్యముందని, దాన్ని ప్రభుత్వ శాఖలన్నీ సద్వినియోగం చేసుకోవాలన్నారు. యూస్ కేసెస్‌తో సత్వర సేవలుప్రభుత్వ శాఖలు తమ వద్ద ఉన్న డేటాను ఆర్టీజీఎస్ డేటా లేక్‌తో అనుసంధానం చేయడంతో పాటు సేవలందించడంలో, పనితీరు మెరుగుపరచుకోవడంలో తమకు ఎదురవుతున్న సవాళ్లు, సమస్యలు ఏంటీ వాటికి ఎలాంటి పరిష్కారాలు ఆశిస్తున్నారో కూడా తెలియజేస్తే ఆర్టీజీఎస్ ఆ దిశగా యూస్ కేసెస్ రూపొందించి ఆయా శాఖలకు అందజేసి సహకరిస్తుందన్నారు. రోజువారి ఆయా శాఖలు నిర్వహించే కార్యకలాపాలు సులభంగా సరళతరంగా నిర్వహించడానికి వీలుగా ఈ యూస్‌కేసెస్ ఉపయోగపడతాయన్నారు. ఆర్టీసీలో జీపీఎస్ ప్రకియ వేగవంతం చేయాలి. గూగుల్ సంస్థతో ఆర్టీసీ అధికారులు సంప్రదించి త్వరితగతిన అవగాహన ఒప్పందం చేసుకోవాలన్నారు. ఈ నెలాఖరులోపు ఈ ప్రక్రియ పూర్తయితే వెంటనే గూగుల్ సంస్థ సహకారంతో ఆర్టీసీ బస్సుల్లో జీపీఎస్ వ్యవస్థ ఏర్పాటు ప్రక్రియ మొదలుపెట్టవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో హోంశాఖ ఐటీ సెల్ ఐజీ శ్రీకాంత్, ఆర్టీజీఎస్ డిప్యూటీ సిఇఒ ఎం. మాధురి తదితరులు పాల్గొన్నారు.

జోగి రమేష్, అవినాశ్ దేశం విడిచి వెళ్లొద్దు

>> తెలుసు. ప్రభుత్వం మారాక తప్పు బయటపడుతుందని తెలిసి న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. జడ్ ప్లస్ సెక్యూరిటీ ఉన్న మాజీ సీఎం ఇంటిపై దాడి చేశారు. అంతేకాక ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టించారు. తెదేపా కార్యాలయంపై దాడిలో దేవినేని అవినాష్ ప్రధాన సూత్రధారి పాత్రధారి. అవినాష్ దర్యాప్తునకు ఏమాత్రం సహకరించడం లేదు అని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. మూడేళ్లుగా దర్యాప్తు జరపకుండా తాత్సారం చేశారు. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌ను పూర్తిగా ఉల్లంఘించారు. హైకోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ నిందితులు పటిషన్లు దాఖలు చేశారు. ఈ కేసులో జోక్యం చేసుకునేందుకు కారణాలు కనిపించలేదు. జోగి రమేశ్, దేవినేని అవినాష్ దేశం విడిచి వెళ్లొద్దు, వీరిద్దరూ దర్యాప్తునకు సహకరించాల్సిందే అని సుప్రీంకోర్టు ఆదేశించింది.

ఐరాస ఓటింగ్‌లో రష్యాకు అమెరికా మద్దతు

>> ఉంది. ఉక్రెయిన్‌లో రష్యా దురాక్రమణనుఖండిస్తూ ఆక్రమిత భూభాగాన్ని తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేస్తూచేసిన తీర్మానాన్ని అమెరికా,రష్యా,ఇజ్రాయెల్, మాస్కోతో అనుబంధం ఉన్న 14 దేశాలు ఖండించాయి. అయినాకూడా ఈ తీర్మానాన్ని సమితి సర్వప్రతినిధుల సభ ఆమోదించింది. అను కూలంగా 93 ఓట్లు వ్యతిరేకంగా 18ఓట్లువచ్చాయి. 65 దేశాలు గైర్హాజరయ్యాయి. భారత్, అర్జెంటీనా, యునైటెడ్ అరబ్‌ఎమిరేట్స్, చైనా ఇరాన్‌కూడా ఓటింగ్‌కు దూరంగాఉన్నాయి.రష్యా ఉక్రెయిన్‌పై యుద్ధం ప్రారంభించి మూడేళ్లు పూర్తయినసందర్భంగా యుద్ధాన్ని ఆపివేయాలని అనేకదేశాలు ఏకాభిప్రాయం వ్యక్తంచేసాయి.

గౌరవ సభ చేశాం

>> మే నెలలో తల్లికి వందనం పథకం అమలు చేస్తాం. ఎంత మంది పిల్లలున్నా తల్లికి వందనం ఇస్తాం. త్వరలో రైతు భరోసా అమలు చేయనున్నాం. రైతు భరోసా కింద కేంద్రం, రాష్ట్రం కలిసి రూ.20,000లు ఇస్తాం. మత్స్యకారులకు ఇచ్చిన హామీ మేరకు రూ.20,000లు అందిస్తాం. అభివృద్ధి చేస్తే ఆదాయం పెరుగుతుంది. పెరిగిన ఆదాయాన్ని ప్రజల సంక్షేమం కోసం వినియోగిస్తాం. వచ్చే విద్యాసంవత్సరం 16,384 టీచర్ పోస్టులు భర్తీ చేస్తాం అని చంద్రబాబు తెలిపారు.రూ.200 ఉన్న పింఛన్‌ను రూ.2,000లు ఆ తర్వాత రూ.4,000లు చేశాం. దివ్యాంగుల పింఛన్‌ను రూ.6,000లకు పెంచాం. మంచానికే పరిమితమైన వారికి రూ.15,000లు ఇస్తున్నాం. పింఛన్ల రూపంలో ఏటా రూ.34,000ల కోట్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఎపి. పేదలకు అన్నం పెడుతున్నటువంటి అన్న క్యాంటీన్లను గత ప్రభుత్వం మూసేసింది. మా ప్రభుత్వం రాగానే 203 అన్న క్యాంటీన్లను పునఃప్రారంభించాం. గత ప్రభుత్వంలో అన్నిరంగాల్లో జరిగిన దుర్వినియోగం వల్ల మనం ఎదుర్కొంటున్న విపత్కర పరిస్థితి గురించి నేను ఈ సభలో గతంలో చేసిన ప్రసంగాన్ని సభ దృష్టికి తీసుకొస్తున్నాను. గత ఐదేళ్లలో అంటే 2019- 24జరిగిన దుర్మార్గపు పాలన రాష్ట్రాన్ని ఆర్థిక పతనం అంచుకు చేర్చింది. గత ప్రభుత్వం వల్ల రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని ఏడు శ్వేతపత్రాల ద్వారా ప్రజలకు తెలియజేశాను. ఈ శ్వేతపత్రాలు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దుర్వినియోగాన్ని బయటపెట్టాయి. రాష్ట్ర వనరుల మళ్లింపు, సహజవనరుల దోపిడీ, ఎక్సైజ్, ఇసుక తవ్వకాల్లో లోపభూయిష్ట విధానాలతో రాష్ట్ర ఆదాయానికి గండిపడటం, ప్రభుత్వ పన్నులను దారి మళ్లించడం ద్వారా 25 సంవత్సరాల భవిష్యత్తు ఆదాయాన్ని కోల్పోవడం, అధిక రుణ స్థాయి,అధిక వడ్డీ రేట్లకు రుణాలు తీసుకోవడం, భారత ప్రభుత్వ మార్గదర్శకాలను ఉల్లంఘించి రుణాలు తీసుకోవడం, కేంద్ర ప్రాయోజిత పథకం నిధుల మళ్లింపు, అన్ని ప్రాజెక్టులను స్తంభింపజేయడం ద్వారా నీటిపారుదల రంగం పతనం, ఇంధన రంగం విధ్వంసం, రూ.1.35 లక్షల కోట్ల మేర అప్పులు ఉన్నాయి.రాష్ట్ర పునరుజ్జీవనం కోసం నిరంతరం కృషి చేస్తూ బ్రాండ్ ఆంధ్ర పూర్వ వైభవాన్ని పునరుద్ధరించడం ప్రారంభించాము. మొదటి కొద్ది రోజుల్లోనే, మేము మా వాగ్దానాలను నెరవేర్చడానికి, ప్రజల జీవితాలలో స్పష్టమైన మెరుగుదలలను తీసుకురావడానికి నిర్ణయాత్మక చర్యలు తీసుకున్నాము. అవేవంటే, ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేయడం, సామాజిక భద్రతా పింఛన్లను రూ.4,000/లకు పెంచడం, విద్యా రంగాన్ని బలోపేతం చేయడం కోసం మెగా డిఎస్‌సిని ప్రకటించడం, ఉపాధి అవకాశాలను అంచనా వేయడానికి పెంచడానికి నైపుణ్య గణనను నిర్వహించడం, 204 అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, గ్రామీణ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, గుంతలు లేని రోడ్ల కోసం మిషన్, ఉచిత ఇసుక పాలసీ విధానం అమలు. గత దుర్బలపాలన, దుష్పరిపాలన నుంచి బాధ్యతాయుతమైన, సుపరిపాలన ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకురావడంలో గత ఎనిమిది నెలల్లో మా ప్రభుత్వం గణనీయమైన పురోగతి సాధించింది. గత ప్రభుత్వం నిలిపివేసిన 93 కేంద్ర ప్రాయోజిత పథకాల్లో 74 పథకాలను పునరుద్ధరించి రూ.9,371 కోట్ల అప్పులు తీర్చాం. ఇది ప్రస్తుత మరియు భవిష్యత్తు సంవత్సరాలకు భారత ప్రభుత్వం నుండి మరిన్ని విడుదలలకు ప్రేరేపించింది. ఆర్థిక కార్యకలాపాలను పునరుద్ధరించడానికి, బ్రాండ్ ఆంధ్రప్రదేశ్‌పై విశ్వాసాన్ని పునరుద్ధరించడానికి నీటిపారుదల, రోడ్లు, ఇతర పనులకు సంబంధించి రూ.10,125 కోట్ల బిల్లులను క్లియర్ చేశాం. దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న రూ.2,488 కోట్ల ఆర్థిక సంఘం గ్రాంట్లను విడుదల చేయడం ద్వారా స్థానిక పాలనను బలోపేతం చేశామన్నారు.

గత ప్రభుత్వ హయాంలో పేదలకు అన్నం పెట్టే అన్న క్యాంటీన్లు సైతం మూసివేశారని గుర్తు చేశారు. కానీ తాము 204 అన్న క్యాంటీన్లు పునః ప్రారంభిచామన్నారు. హామీల అమలుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని సిఎం చంద్రబాబు ఈ సందర్భంగా వివరించారు. అలాగే హామీల అమలుకు చిత్తశుద్ధితో పని చేస్తున్నామన్నారు. గత వైసీపీ పాలనలో గ్రోత్ రేట్ ఎలా తగ్గిందో స్లైడ్స్‌తో సోదాహరణగా సిఎం చంద్రబాబు వివరించారు. 2024-25లో 12.94 శాతం గ్రోత్ వచ్చిందన్నారు. వైసీపీకి ఎన్డీఏకు ఓ ఏడాది సంపదలో తేడా రూ. 62 వేల కోట్లని ఆయన పేర్కొన్నారు. రూ. 9,54,576 కోట్లు అప్పులు పెట్టారని తెలిపారు. గ్రోత్ రేట్‌ను డబుల్ చేయగలిగితే.. నాలుగున్నర రెట్ల ఆదాయం పెరుగుతోందని చెప్పారు. దేశంలో అత్యధికంగా తలసరి ఆదాయం ఎక్కడా అంటే తెలంగాణలో అని తేలిందని సిఎం చంద్రబాబు వెల్లడించారు. రైతుకు భరోసా కల్పించే విషయంలో తాము చెప్పినట్లుగానే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామన్నారు సిఎం. అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా కేంద్రం ఇచ్చే కిసాన్ సమ్మాన్ నిధి యోజన రూ. 6000, రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ. 14 వేలు కలిపి మొత్తం రూ. 20వేలు ఇస్తామన్నారు. ఎన్నికల మ్యానిపెస్టోలో చెప్పిన ప్రతిదీ అమలు చేస్తామని అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి మరోసారి ఉద్ఘాటించారు. ఎన్ని కష్టాలు ఉన్నా గవర్నమెంట్, రిటైర్డ్ ఎంప్లాయిస్ అందరికీ సమయానికి జీతాలు ఇస్తున్నామని, ఈ విషయాన్ని గర్వంగా చెబుతున్నామని సిఎం చెప్పారు. ఒక విజన్‌తో ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోందన్నారు. అనుకున్న లక్ష్యాలను ప్రజల సహకారం చేరుకుంటామనే ఆశాభావాన్ని వ్యక్తం చేసారు.

మంగళవారం సిఎం చంద్రబాబుతో భేటీ అయిన దగ్గుబాటి వెంకటేశ్వరరావు

సిఎంతో దగ్గుబాటి వెంకటేశ్వరరావు భేటీ

విజయవాడ,ఫిబ్రవరి25,ప్రభాతవార్తప్రతినిధి: మూడు దశాబ్దాల తర్వాత సిఎం చంద్రబాబునాయుడు ఉండవల్లి నివాసంలో మాజీ మంత్రి డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు ఆయనను కలుసుకున్నారు. వీరిదకద్దరు తొడల్లుళ్లు. డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు గారు రచించిన 'ప్రపంచ చరిత్ర' (ఆది నుండి.. నేటి వరకు..) పుస్తక ఆవిష్కరణ కార్యక్రమానికి సంబంధించి కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాల్గొనే విషయమై వీరు చర్చించినట్లు సమాచారం.దగ్గుబాటు దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు రెండవ అల్లుడు, చంద్రబాబు మూడవ అల్లుడు. రాజకీయాంశాల్లో వీరు కొంత కాలంగా పరస్పరం భిన్న మార్గాల్లో ఉన్నారు.ఇటీవలే వీరిద్దరి మధ్య సంబంధాలు తిరిగి బలపడుతున్న క్రమంలో దగ్గుబాటి చంద్రబాబు ఇంటికి రావడం విశేషం.

ఏనుగుల దాడి.. ముగ్గురు మృతి

>> రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఏనుగులు దాడిలో మరణించిన కుటుంబాలకు 10 లక్షలు చొప్పున, గాయపడ్డ వారికి ఐదు లక్షల చొప్పున నష్టపరిహారం ప్రకటించింది. అసెంబ్లీ సమావేశాల్లో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లు వెంటనే స్పందించారు. తక్షణం మృతుల కుటుంబాలను ఆదుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాలతో అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి రెవిన్యూ అధికారులను కూడా పంపారు. జిల్లా పర్యటనలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంఘటన పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ బాబు, టిడిపి నాయకురాలుముక్కా వరలక్ష్మీలు అధికారులతో కలిసి చెక్కులను అందజేశారు. శేషాచలం అడవుల్లో 57 ఏనుగుల శేషాచలం అడవుల్లో సుమారు 57 ఏనుగులు సంచరిస్తున్నాయని సమాచారం.

ఈ విషయాన్ని స్థానిక అధికారులు గతంలో ప్రభుత్వానికి నివేదిక కూడా పంపారు. తాజాగా గుండాలకోనకు సమీపంలో ఏనుగులు ముగ్గురుని తొక్కి చంపిన నేపథ్యంలో మరోసారి గజరాజుల దాడులను తప్పించుకునేందుకు కర్ణాటక నుంచి కుంకి ఏనుగులను రప్పించాల్సిన ఆవశ్యకతను స్పష్టం చేస్తుంది. కుప్పం, పలమనేరు ప్రాంతంలో ఏనుగుల సంచారం ఎక్కువ. ఈ ప్రాంతాల్లో ఏనుగుల దాడిలో ప్రాణ నష్టంతో పాటు పంట, ఆస్తి నష్టం ఎక్కువ జరుగుతోంది. దీన్ని దృష్టిలో ఉంచుకొని రెండు నెలల క్రితం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించారు. మదమెక్కిన ఏనుగులను కంట్రోల్ చేసేందుకు కుంకి ఏనుగులను పంపించాలని కోరారు. ఈమేరకు రెండు ప్రభుత్వాల మధ్య ఒప్పందం జరిగింది. ఉమ్మడి చిత్తూరు జిల్లా పలమనేరుకేంద్రంగా ఈ ప్రాజెక్టును ఏర్పాటు చేయాల్సి ఉంది. ఐదు కోట్లతో ఈ ప్రాజెక్టును ప్రతిపాదించారు. కుంకి ఏనుగుల కోసం ఓ ఎన్ క్లోజర్ కూడా ఏర్పాటు చేస్తారు. ప్రభుత్వం ఇకనైనా చొరవ చూపి ఈ ప్రాజెక్టు అమలుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

బెదరింపు రాజకీయాలు మా ప్రభుత్వానికి తెలియవు

- మంత్రి నారా లోకేష్

విజయవాడ,ఫిబ్రవరి25,ప్రభాతవార్తప్రతినిధి: బెదిరింపు రాజకీయాలు,వర్గవివక్ష తమ ప్రభుత్వానికి తెలియదని ఏపీ మానవవనరులశాఖా మంత్రి నారా లోకేష్ స్పష్టం చేసారు. ఎపి శాసనసమండలిలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌ల నియామకాలపై వాడీవేడిగా చర్చ నడిచింది. నేడు శాసనమండలిలో 19 మంది వైస్ ఛాన్సలర్లలో ఒకేసారి 17 మంది విసిలను టిడిపి నేతలు బలవంతంగా రాజీనామా చేయించారని వైసిపి ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి కామెంట్ చేశారు. ఆయన వ్యాఖ్యలపై రాష్ట్ర విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిపై లోకేష్ మాట్లాడుతూ..మీ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి. విసిలు తప్పు చేశారు కనుకే రాజీనామా చేసి వెళ్లిపోయారు. ఎవరు బెదిరించారో చెప్పండి. నేను ఛాలెంజ్ చేస్తున్నాను. ఎపిపిఎస్సీ ఛైర్మన్ ఎందుకు రాజీనామా చేశారో చెప్పండి. విసి పదవుల కోసం 500 మంది దరఖాస్తు చేశారు. గత ప్రభుత్వం మాదిరి విసి పోస్టులను ఒకే వర్గానికి కట్టబట్టలేదు. సామాజిక న్యాయం చేశాం. విద్యావేత్తలకు విసిలుగా నియమించాం. గతంలో ఎపిపిఎస్సీ ఛైర్మన్ రూమ్‌కి తాళాలు వేశారు. బెదిరించడం.. భయపెట్టడం.. బయటకు పంపడం మీ అలవాటు. మాకు కాదు. ముఖ్యమంత్రి సభలకు మీలా మేం స్కూలు పిల్లలను పంపలేదని, తీర్పులు చెప్పిన జడ్జిల భార్యలపై పోస్టులు పెట్టడం మీవాళ్లకు అలవాటుకు అంటూ తీవ్రస్థాయిలో ఆయన విరుచుకు పడ్డారు. రాష్ట్రంలో దళితులపై దాడులు చేసింది ఎవరో అందరికీ తెలుసని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో ఓ ఎమ్మెల్సీ దళితులకు గుండు కొట్టించారని, మరొక ఎమ్మెల్సీ శవాన్ని డోర్ డెలివరీ చేశారని ఆరోపించారు. దళితులపట్ల దారుణాలు చేసిన వారంతా కౌన్సిల్ లోనే ఉన్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వ విధానం వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దివాళా తీసిందని స్పష్టం చేశారు.

ఎపిపిఎస్సీ ఛైర్మన్‌ను బెదిరించారంటూ వరుదు కల్యాణి చేసిన అవాస్తవ స్టేట్ మెంట్‌ను వెనక్కి తీసుకోవాలని లోకేశ్ కోరారు. సభ్యురాలి వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. వైఎస్సార్సీ సభ్యురాలు వరుదు కల్యాణి ఎగతాళిగా మాట్లాడటం సరైంది కాదన్న లోకేశ్, గత ఐదేళ్లతో వైఎస్సార్సీ తీసుకురాలేని నిధులను 5 నెలల్లోనే తీసుకువచ్చామని వెల్లడించారు. రాష్ట్రంలో ఉన్న వాలంటీర్లతో రాజీనామా చేయించింది వైఎస్సార్సీ సర్కారే అని, ఇప్పుడు మాపై నిందలు మోపడం సరైంది కాదని నారా లోకేశ్ అన్నారు. గత వైఎస్సార్సీ పాలనలో రెవెన్యూ వ్యవస్థ ధ్వంసమైందని, రీసర్వే పేరుతో రికార్డులు తారుమారు చేసి తగాదాలు సృష్టించారని ఎమ్మెల్సీ బీటీ నాయుడు ఆరోపించారు. వైఎస్సార్సీ ప్రభుత్వం గత ఐదేళ్లలో 10 లక్షల కోట్లు అప్పులు చేసిందని, నిధులన్నీ

దారి మళ్లించి వైఎస్సార్సీపీ నేతల జల్సాలకు వెచ్చించారని మండిపడ్డారు. ధ్వంసమైన వ్యవస్థలను కూటమి ప్రభుత్వం సరిచేస్తోందని, జగన్ నిర్వాకం చూసి ప్రజలు 11 సీట్లకే పరిమితంచేశారని ఎమ్మెల్సీ బీటీనాయుడు అన్నారు. ఈ సమయంలో ఆంగ్ల మాధ్యమం అంశంపై కూటమి సభ్యులు, వైఎస్సార్సీ సభ్యుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. అదే విధంగా 4 లక్షల మందికి ఉద్యోగావకాశాలు కల్పించామని గవర్నర్ ప్రసంగంలో ముందే ఎలా చెప్పారంటూ వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ వరుదు కల్యాణ్ ప్రశ్నించారు. దీనిపై మంత్రి లోకేశ్ వివరణ ఇచ్చారు. ఉద్యోగాలు కల్పిస్తామని అన్నారని తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులకు చాలా ఒప్పందాలు జరిగాయని, కొత్త ప్రాజెక్టుల వల్ల ఉపాధి అవకాశాలు పెరుగుతాయని మంత్రి లోకేశ్ అన్నారు. పెట్టుబడులు పెట్టగానే ఉద్యోగాలు వస్తాయని చెప్పట్లేదని, పరిశ్రమలు వచ్చిన తర్వాత ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు.

ప్రవీణ్ ఆదిత్య

>> దృష్టిలో పెట్టాలని సిఎం చంద్రబాబు జివి రెడ్డికి సూచించారు.ఈ క్రమంలో సోమవారం ఫైబర్ నెట్ ఛైర్మన్ పదవికి జివి రెడ్డి రాజీనామా చేసారు. ఆయన రాజీనామాను ప్రభుత్వం వెంటనే ఆమోదించింది. ఆ తర్వాత ఫైబర్ నెట్ ఎండీ దినేష్‌కుమార్‌ను సాధారణ పరిపాలనా విభాగానికి బదిలీ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తాజాగా కొత్త ఎండీగా ప్రవీణ్ ఆదిత్యను నియమించింది.

వారం - వర్జ్యం

తేది : 26-02-2025, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
పుష్యమాసం, ఉత్తరాయణం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
త్రయోదశి ఉ.11.09
శ్రవణం సా.5.22
వర్జ్యం రా.9.06-10.35
దు.మ.12.06-12.53
రాహుకాలం - మ.12.00-1.30

వార్తాఫలం

మేషం: వృత్తిలో బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. ఉద్యోగాలలో ఆకస్మిక బదలీలు.

వృషభం : వృత్తి, వ్యాపారాలలో ఆటుపోట్లు ఎదురై చికాకులు పెడతాయి. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

మిథునం: మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. ఉద్యోగాలలో ప్రమోషన్లు పొందుతారు.

కర్కాటకం : దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం ఆనందం కలిగిస్తుంది. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం.

సింహం: కొత్త మిత్రులు పరిచయమై సాయం అందిస్తారు. ఆశ్చర్యకరమైన వార్తలు అందుకొంటారు.

కన్య : సంఘంలో పలుకుబడి పెరుగుతుంది. మీలోని నైపుణ్యం వెలుగులోకి వస్తుంది. ఇంటాబయటా అనుకూలం.

తుల : భాగస్వామ్య వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. శ్రమాధికంగా వుంటుంది.

వృశ్చికం: భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

ధనుస్సు: విలువైన వస్తువులు, పత్రాలు జాగ్రత్త అవసరం. చోరభయం అధికముగా వుంది.

మకరం: శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు. మిత్రుల నుండి సాయం అందుకొంటారు.

కుంభం: పుణ్యక్షేత్రాల సందడి. విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు. ఆకస్మిక ధనలాభం.

మీనం : కొత్త విషయాలు తెలుసుకుంటారు. వస్తు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు.ఇంటా బయటా ప్రోత్సాహం.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

అసెంబ్లీలో అలా ప్రవర్తించ వచ్చునా?

>> ఇలాంటి సెషన్‌లు ఎప్పుడూ చూడలేదు... గొడవ ఎలా ఉంటుందో ఇప్పుడు చూడటమేనని అన్నారు. గతంలో గవర్నర్ ఇఎస్ఎల్ నర్సింహన్ ఉన్నప్పుడు తెలంగాణ అంశంలో ఇలాంటి గొడవ చూశానని గుర్తుచేశారు. అసలు అసెంబ్లీలో ఇలా ప్రవర్తించవచ్చా అని అనిపిస్తోందన్నారు. గవర్నర్ ప్రసంగం జరిగేటప్పుడు డిగ్నిటీని మెయింటెయిన్ చేయాలని రూల్ బుక్‌లో రాసి ఉందని పవన్ కల్యాణ్ తెలిపారు.సభ్యులే ఈ రూల్‌ను బ్రేక్ చేస్తే ప్రజలకు మనం ఏం చెబుతామని ప్రశ్నించారు. అసెంబ్లీలో గొడవలు జరిగితే కేసులు ఎందుకు పెట్టరని మంత్రి మనోహర్‌ను అడిగానని గుర్తుచేశారు. ఇక్కడ సభ్యులపై కేసులు పెట్టడం లేదంటే అన్ని విషయాలు మాట్లాడే స్వేచ్ఛ ఇచ్చారనే అని చెప్పారు. నిన్న వైసీపీ సభ్యులు చేసిన గొడవ గవర్నర్‌పై ఆయన సుప్రీంకోర్టు జస్టిస్‌గా ఉన్నప్పుడు ధైర్యం చేయగలరా, కళ్లల్లో చూడగలరా అని నిలదీశారు. నిన్న మీడియా ప్రతినిధులు అడిగారు... వైసీపీ అనేది గోడవలకు పర్యాయపదమని విమర్శించారు. నిన్నగొడవతర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు ఇన్నేళ్లు వాళ్లను తట్టుకొని నిలబడటం చూస్తే ఆయనక

మనోభావాలు దెబ్బతీసేలా వ్యాఖ్యలు మంచిదికాదు

- సిసిపుటేజీ విడుదలచేసిన అదనపు ఇఒ చౌదరి

తిరుమల,ఫిబ్రవరి 25ప్రభాతవార్తప్రతినిధి: భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేయడం మంచిదికాదని, వాస్తవాలను తెలుసుకుని మాట్లాడాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. కుమారుడిని కోల్పోయి తల్లిదండ్రులు బాధపడుతుంటే కొందరు పనిగట్టుకుని సామాజిక మాధ్యమాల్లో టిటిడిపై దుష్ప్రచారం చేయడం మానుకోవాలన్నారు. గత శనివారం అన్నప్రసాదం భవనంలో క్యూలైన్లలో భక్తులు వచ్చే వీడియో సిసికెమెరా పుటేజీలను మంగళవారం సాయంత్రం తిరుమలలో మీడియాకు విడుదల చేసి చూపించారు. ఆ భవనంలో తొక్కిసలాటకు, తోపులాటకు ఆస్కారం లేదన్నారు. కర్నాటకకు చెందిన మంజునాథ్ ఏడేళ్ళవ్పుడే గుండె చికిత్స చేయించుకున్నాడని ,భవనంలో ర్యాంప్‌పై పరిగెత్తుతూ ఒక్కసారిగా క్రిందపడిపోయాడని, తిరుమల అశ్వనీకి, తరువాత తిరుపతి స్విమ్స్‌కు తరలించి మెరుగైన వైద్యం చేయించామన్నారు. అయితే దురదృష్ట వశాత్తు ఇలా జరగడం ఆవేదన కలిగించిందన్నారు. తల్లిదండ్రులు జరిగిన వాస్తవాలు తెలుసుకుని పోస్టుమార్టమ్ కూడా వద్దని బాలుడి మృతదేహాన్ని తీసుకెళ్ళారని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో విఎస్ఒలు ఎన్టీవిరామ్‌కుమార్, సురేంద్ర ,సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి పాల్గొన్నారు.

అధునాతన బోగీలతో ప్రశాంతి నిలయం ఎక్స్‌ప్రెస్

గుంతకల్లు రైల్వే,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త తెలుగు,కర్ణాటక రాష్ట్రాల ప్రయాణికుల సౌకర్యార్థం కాచిగూడ-యలహంక-కాచిగూడల మధ్య తిరిగే సత్యసాయి ప్రశాంతి నిలయం ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు జర్మనీదేశపు అత్యాధునిక యాంత్రిక, సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ఎల్‌హెచ్‌బీ బోగీలను రైల్వే బోర్డు కేటాయించింది. ప్రస్తుతం ఈ రైలు సర్వీసులు ఐసిఎఫ్ రేక్ ఫార్మేషన్‌తో తిరుగుతున్నాయి. కాచిగూడ నుంచి యలహంక వెళ్లే నెంబర్ 17603ఎక్స్‌ప్రెస్‌కు ఏప్రిల్ 24 గురువారం నుంచి,యలహంక నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 17604 ఎక్స్‌ప్రెస్‌కు ఏప్రిల్ 25 శుక్రవారం నుంచి ఈ విధానం అమలులోకి తీసుకోరానున్నట్లు సంబంధిత ఉన్నతాధికారులు తెలిపారు. కాగా ఈ రైలు సర్వీసులకున్న డిమాండ్ మేరకు ఇప్పటికే చాలీచాలని బోగీలతో ఎలాగోలా నెట్టుకొస్తున్న ప్రయాణికులకు ప్రస్తుతం తిరిగే ఈ రైళ్లకు మొత్తం 23రైలు బోగీలుండగా, ఎల్‌హెచ్‌బీ బోగీల ప్రారంభం నుంచి ఒక బోగీని కుదించి 22బోగీలతో నడుపుతున్నట్లు అధికారులు తమ ఉత్తర్వులలో పేర్కొనడం గమనార్హం. ఈ విషయమై సంబంధిత అధికారులతో ప్రస్తావించగా,బోగీల సంఖ్య తగ్గినప్పటికీ, ఎల్‌హెచ్‌బీ బోగీలలో బెర్త్‌లు,సిట్టింగ్ సామర్థ్యం ఎక్కువగా ఉంటుందన్నారు.

ఏనుగుల దాడిలో భక్తుల మృతిపై సిఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

విజయవాడ,ఫిబ్రవరి25,ప్రభాతవార్తప్రతినిధి: అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె మండలం గుండాలకోన ఆలయం వద్ద ఏనుగుల దాడిలో భక్తులు ప్రాణాలు కోల్పోవడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇదే దాడిలో మరికొందరు గాయపడిన ఘటనపై సిఎం విచారం వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సిఎం అధికారులకు సూచించారు. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని సిఎం ప్రకటించారు. మృతుల కుటుంబాలకి రూ.10 లక్షలు, క్షతగాత్రులకి రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సాయం అన్నమయ్య జిల్లా గుండాల కోన అటవీ ప్రాంతంలో ఏనుగుల తొక్కిసలాటలో ముగ్గురు భక్తులు మృతి చెందిన ఘటనపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు అటవీ శాఖ ఉన్నతాధికారులు, అన్నమయ్య జిల్లా అధికార యంత్రాంగం నుంచి ఘటన వివరాలు తెలుసుకున్నారు.క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. మృతుల కుటుంబాలకి రూ.10 లక్షలు, క్షతగాత్రులకి రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించాలని ఆదేశించారు.మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా అటవీ ప్రాంతాల్లో ఉన్న అలయాలను దర్శించుకునే భక్తులకి తగిన భద్రత ఏర్పాట్లు చేయాలని సూచించారు మృతుల కుటుంబాలను, క్షతగాత్రులను పరామర్శించి భరోసా ఇవ్వాలని ప్రభుత్వ విప్, రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ కు దిశానిర్దేశం చేశారు.

సభలో వైఎస్సార్సీ సభ్యుల తీరుపై స్పీకర్ అసహనం

విజయవాడ,ఫిబ్రవరి25,ప్రభాతవార్తప్రతినిధి:శాసన సభలో నిన్న వైఎస్సార్సీపీ సభ్యుల ప్రవర్తనపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు మంగళవారం తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. సభలో నిన్నటి పరిణామాలు బాధ కలిగించాయని అన్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సభ ప్రారంభం కాగానే ఆయన మాట్లాడారు. గవర్నర్ ని అతిథిగా ఆహ్వానించి ఆయనతో ప్రసంగం ఇప్పిస్తే సభ్య సమాజం అసహ్యించుకునేలా వైఎస్సార్సీపీ వ్యవహరించిందని మండిపడ్డారు. ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తి సభ్యత మరిచి ప్రవర్తించాడని స్పీకర్ మండిపడ్డారు. తన పార్టీ నేతలు ప్లకార్డులు ప్రదర్శిస్తూ, ప్రసంగం పుస్తకాలు చించుతుంటే వారిని జగన్ నియంత్రించాల్సింది పోయి కూర్చుని నవ్వుకుంటాడా అని స్పీకర్ ప్రశ్నించారు. బొత్స లాంటి సీనియర్ నేత పక్కనే ఉండి కూడా జగన్ చేసేది తప్పని చెప్పకపోవటం సరికాదని హితవు పలికారు. రానున్న రోజుల్లో ఇలాంటి ఘటనలు జరగడానికి వీల్లేదని తేల్చిచెప్పారు. ఇకపై అయినా విజ్ఞతతో వ్యవహరించాలని అన్నారు. రాజ్యాంగం ద్వారా కాకుండా సర్వ హక్కులు తనకే ఉన్నాయి అన్నట్లు ప్రవర్తించటం ఎవరికీ తగదని అన్నారు. నిన్నటి వైఎస్సార్సీపీ తీరును ప్రతీ ఒక్కరూ ఖండించాల్సిన అవసరం ఉందని స్పీకర్ అయ్యన్న తెలిపారు. ఇక ఈ రోజు ఒక మీడియాకు ప్రివిలేజ్ నోటీసులు ఇవ్వాలని శాసనసభ నిర్ణయించింది. స్పీకర్ అయ్యన్నపాత్రుడు సభా హక్కుల కమిటీకి ఆ మీడియా కథనాలను రిఫర్ చేశారు. ఎమ్మెల్యేలకు శిక్షణ తరగతులు జరగకుండా కోట్లాది రూపాయలు వెచ్చించారంటూ ఆ పత్రిక కథనాలను సభ దృష్టికి నందికొట్కూరు ఎమ్మెల్యే జయసూర్య తెచ్చారు.ఆ పత్రిక, మీడియాపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సభాపతి నిధుల దుర్వినియోగం చేసారంటూ వచ్చిన కథనాలపై కఠిన చర్యలు ఉండాలని కోరారు. శిక్షణ తరగతులు లేకుండా కోట్లాది రూపాయలు దుర్వినియోగం అంటూ వచ్చిన కథనాలు నన్ను బాధించాయని స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు. ఇలాంటి అసత్య కథనాలు ఉపేక్షించరాదని తేల్చిచెప్పారు. సభ్యుల కోరిక మేరకు అసత్య కథనాలపై చర్యలకు సభా హక్కుల కమిటీకి సిఫార్సు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. సభా హక్కుల కమిటీ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయని వెల్లడించారు.

సిఎస్‌లతో కేబినెట్ కార్యదర్శి డాక్టర్ టి.వి.సోమనాథన్ వీడియో సమావేశం

సచివాలయం,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త : సులభతర వాణిజ్య విధానం (ఈజ ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్)పై మంగళవారం ఢిల్లీ నుండి కేబినెట్ కార్యదర్శి డాక్టర్ టివి సోమనాథన్ సిఎస్‌లతో వీడియో సమావేశం నిర్వహించారు. గత ఏడాది డిసెంబర్ 13-15తేదీల్లో ప్రధానమంత్రి అధ్యక్షతన జరిగిన ప్రధాన కార్యదర్శుల జాతీయసమావేశంలో సులభతర వాణిజ్య విధానానికి సంబంధించి నిబంధనలు మరియు విధానాలను సంస్కరించడంలో, సరళీకరించడంలో రాష్ట్రాలకు సహాయం చేయడానికి కేబినెట్ సెక్రటేరియట్‌లో కార్యదర్శి సాయి కోఆర్డినేటింగ్ అధికారి నేతృత్వంలో డీరెగ్యూలేషన్ సెల్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.అంతేగాక కంప్లయన్స్ తగ్గింపు మరియు డిరెగ్యూలేషన్‌పై టాస్క్‌ఫోర్స్‌గా వ్యవహరించడానికి క్యాబినెట్ సెక్రటరీ అధ్యక్షతన కార్యదర్శుల కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.ఈ ప్రక్రియలో భాగంగా కెబినెట్ కార్యదర్శి సోమనాథన్ సిఎస్‌లతో వీడియో సమావేశం ద్వారా మాట్లాడుతూ కంప్లయెన్స్ భారాన్ని తగ్గించేందుకు డీరెగ్యూలేషన్ సెల్‌కు తగిన తోడ్పాటును అందించేందుకు పలువురు కార్యదర్శులతో కూడిన ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ కమిటిని కూడా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు.ఈ కమిటీలో సభ్యులైన కార్యదర్శులు మార్చి నుండి రాష్ట్రాల్లో పర్యటిస్తారని వారు పర్యటనకు వచ్చినప్పుడు ప్రభుత్వ కార్యదర్శి స్థాయిలో ఒక ఇంటర్డెక్టరీ సమావేశాన్ని ఏరాపాటు చేయాలని సిఎస్‌లకు సూచించారు. సులభతర వాణిజ్యానికి సంబంధించి వివిధ రాష్ట్రాలు అనుసరిస్తున్న ఉత్తమ విధానాలను (బెస్ట్ ప్రాక్టిసెస్) కేంద్రం స్వాగతిస్తుందని కేబినెట్ కార్యదర్శి సోమనాథన్ తెలిపారు.ఈ వీడియో సమావేశంలో ప్రభుత్వ ప్రదాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ సులభతర వాణిజ్య విధానంలో భాగంగా కంప్లెయన్స్ బర్డెన్ తగ్గించడం (ఆర్‌సిబి) లేదా రెగ్యూలేటరీ కంప్లెయన్స్ బర్డెన్‌ను తగ్గించడం (ఎమ్మార్‌సిబి) కార్యక్రమం అమల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చురుగ్గా వ్యవహరిస్తుందని పేర్కొన్నారు.ఇప్పటివరకు 60కిపైగా నిబంధనల్లో 632సమ్మతిని తగ్గించిందని వివరించారు.ఏడాది కాలంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోకంప్లెయన్స్ బర్డెన్ తగ్గించే కార్యక్రమం కింది తిరిగి ఊపందుకోవడానికి కృషి జరుగుతోందని చెప్పారు.రాష్ట్రంలో ఈ కార్యక్రమం అమలును పర్యవేక్షించడానికి సిఎస్ నేతృత్వంలో ఒక సాధికార కమిటీ ని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు.వివిధ విభాగాలు సమర్పించిన సమ్మతి తగ్గింపు ప్రతిపాదనలను కూడా ఈసాధికార కమిటీ సమీక్షించడంతో పాటు అందుకు తగినట్లుగా తగిన ఆదేశాల ను జారీ చేస్తుందని చెప్పారు.దేశంలో అత్యంత ఆకర్షణీయమైన పెట్టుబడులకు గమ్యస్థానంగా మారాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కార్యక్రమానికి ప్రాదాన్యతను ఇస్తుందని సిఏసి విజయానంద్ కేబినెట్ కార్యదర్శికి వివరించారు.2025ప్రారంభం నుండి ఇప్పటిరకు 7విభాగాల్లో 60కి పైగా భారమైన సమ్మతిని

కేంద్ర క్యాబినెట్ కార్యదర్శి వీడియో సమీక్షలో పాల్గొన్న ఏపి ప్రధాన కార్యదర్శి వివిధ శాఖల అధికారులు

అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం సత్యదూరం :మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ

విజయవాడ,ఫిబ్రవరి25,ప్రభాతవార్తప్రతినిధి: అసెంబ్లీ సమావేశాల్లో ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగం సత్యదూరంగా ఉందని మాజీ మంత్రి, వైసీపీ అగ్రనేత బొత్స సత్యనారాయణ అన్నారు. గవర్నర్ ప్రసంగంలో క్లారిటీ లేదన్నారు. . గత ప్రభుత్వం చేసిన విధ్వంసం అంటూ గవర్నర్ ప్రసంగించడం కరెక్ట్ కాదని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 21 యూనివర్సిటీ వీసీలలో 19 మందిని రాజీనామా చేయించారని అన్నారు. కూటమి ప్రభుత్వం బలవంతంగా వీసీలను రాజీనామా చేయించిందని మండిపడ్డారు. వీసీల రాజీనామాపై విచారణ జరిపించాలని బొత్స సత్యనారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం ఏపీ అసెంబ్లీ మీడియా పాయింట్‌లో బొత్స సత్యనారాయణ మాట్లాడారు. సందర్భం కాని అంశాలను మంత్రి నారా లోకేష్ సభలో మాట్లాడుతున్నారని చెప్పారు. వైసీపీ నేతలను బెదిరించే విధంగా లోకేష్ మాట్లాడుతున్నారని బొత్స సత్యనారాయణ ఫైర్ అయ్యారు. ఆ బెదిరింపులకు భయపడేది లేదు.. అవసరమైతే విచారణ చేసుకోవాలని బొత్స సత్యనారాయణ సవాల్ విసిరారు.

గ్రూప్ 2 పరీక్షల్లో కూటమి ప్రభుత్వం అభ్యర్థులను మభ్యపెట్టిందని విమర్శించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు రాజకీయ అవగాహన లేదని.. ఆవేశంతో మాట్లాడి ఉంటారని బొత్స సత్యనారాయణ అన్నారు. పవన్ కల్యాణ్ అపోజిషన్‌లో ఉంటానంటే తమకు అభ్యంతరం లేదని చెప్పారు. తాము పదవులను కాపాడు కోవటానికి అసెంబ్లీకీ హాజరు కాలేదని స్పష్టం చేశారు. ఎటువంటి పరిస్థితితులు ఎదుర్కోటానికి అయినా తాము సిద్ధంగా ఉన్నామని బొత్స సత్యనారాయణ తెలిపారు.

ప్రయాగ్ రాజ్‌లో రెండో రోజు మంత్రి నారాయణ బృందం పర్యటన

విజయవాడ,ఫిబ్రవరి25,ప్రభాతవార్తప్రతినిధి:ప్రయాగ్ రాజ్ లో మంగళవారం రెండో రోజు మంత్రి నారాయణ బృందం పర్యటన గోదావరి పుష్కరాల కోసం కుంభమేళా ఏర్పాట్లు అధ్యయనం చేస్తున్న మంత్రి బృందంమహా కుంభమేళా కు చేసిన ఏర్పాట్లు అధ్యయనం ద్వారా 2027 గోదావరి పుష్కరాలకు సన్నద్ధం కానున్న ప్రభుత్వంనిన్న కుంభమేళా ఏర్పాట్లపై మంత్రి బృందానికి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చిన అక్కడి అధికారులుభక్తుల రద్దీ,ట్రాఫిక్ నియంత్రణ,రవాణా సౌకర్యాలు,పారిశుధ్యం,స్నాన ఘాట్ల వద్ద ఏర్పాట్లు,ఘాట్ల అభివృద్ధి,భద్రత చర్యలపై అధ్యయనం చేస్తున్న మంత్రి బృందంకుంభ మేళా జరుగుతున్న పలు సెక్టార్ లలో ఏర్పాట్లను పరిశీలించనున్న మంత్రి నారాయణ,అధికారులుమధ్యాహ్నం కుంభమేళా అథారిటీ ఆఫీసులో అధికారులతో మంత్రిమంత్రి నారాయణ సమావేశం అయ్యారు.ఆయనతో పాటుమున్సిపల్ శాఖ డైరెక్టర్ సంపత్ కుమార్,రాజమండ్రి మున్సిపల్ కమిషనర్ కేతన్ గార్గ్ సమావేశంలో పాల్గొన్నారు.

తెలుగు రాష్ట్రాల్లో తిరిగే పలు రైళ్లు మార్చి 8 వరకు రద్దు

గుంతకల్లు రైల్వే,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త మహాకుంభమేళా-2025కు తెలుగు రాష్ట్రాల దక్షిణ మధ్య రైల్వే జోన్ నుంచి రద్దు చేసిన పలు పాసింజర్ రైలు సర్వీసుల రద్దును మార్చి 8వరకు పొడిగించినట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. రైల్వే బోర్డు ఆదేశాల మేరకు నార్త్ సెంట్రల్ రైల్వే జోన్‌కు తెలుగు రాష్ట్రాల్లో తిరిగే అనేక రైలు సర్వీసులను రద్దు చేసి వాటిని అక్కడికి పంపింది. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగరాజ్ (అలహాబాద్)లో ఈ ఏడాది జనవరి 13నుంచి ఫిబ్రవరి 26వరకు జరిగే మహాకుంభమేళా-2025కై గత ఏడాది డిసెంబర్ 28నుంచి రెండు మాసాల పాటు రద్దు చేసిన విషయం పాఠకులకు తెలిసిందే. తిరిపతి-కదిరిదేవరపల్లి-తిరుపతిల మధ్య తిరిగే నెంబర్ 57405/06 పాసింజర్, తిరుపతి-గుంతకల్లు-తిరుపతి నెంబర్ 57404/03 పాసింజర్, తిరుపతి-హుబ్లీ- తిరుపతి నెంబర్ 57401/02 ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్‌లను మార్చి 07/08 తేదీల వరకు రద్దు చేశారు. అలాగే రాజమండ్రి-విశాఖపట్నం-రాజమండ్రి, విశాఖపట్నం-విజయనగరం-విశాఖపట్నం,విశాఖపట్నం-పలస-విశాఖపట్నం, తిరుపతి-కాట్పాడి- తిరుపతి, కాచిగూడ- మహబూబ్ నగర్- కాచిగూడ, కాచిగూడ- మిర్యాలగూడ-కాచిగూడ,కాచిగూడ-నడికూడి-కాచిగూడ మధ్య తిరిగే రైలు సర్వీసులను కూడా మార్చి 07/08వరకు రద్దు చేసినట్లు పేర్కొంది.

శ్రీకాళహస్తిలో మహా శివరాత్రి వైభవం

తిరు ఆభరణాలతో కొలువుదీరుతున్న వాయులింగేశ్వరుడు

(శ్రీకాళహస్తి ప్రభాతవార్త)

భారతదేశంలోని శైవారామాలు భక్తితో శివ..శివా అంటూ ముక్తిని, మోక్షాన్ని, కైవల్యాన్ని కోరుకొనే శివరాత్రి. దక్షిణభారతదేశంలోని పంచ భూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయం భువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. కైలాసనాధుడు వీభూధీశుడు అంటారు. అయితే శ్రీకాళహస్తిలో వెలసిన స్వయంభువు వాయులింగేశ్వరుడు కోటీశ్వరుడు. ఆది దేవుని రాజసాన్ని నంది వాహనంపై తిలకించి భక్త కోటి పులకించిపోయే పర్వదినం. నాగాలను తలపాగాలుగా చుట్టి శరీరం నుండి నాగాలను ఆభరణాలుగా అలంకరించుకొని కైలాసనాధుడు శ్రీకాళహస్తీశ్వరాలయంలో కన్ను జిగేలు మనే తిరుఆభరణాల్ని ధరించి భక్తులకు దర్శనమిచ్చే పర్వదినం. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన స్వయంభువు ఆలయంలో మహాశివరాత్రి జన జాగరణకు సర్వం సిద్ధం చేశారు. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగావెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఈ ఏడాది గతం కన్నా భిన్నంగా శివరాత్రి నిర్వహణకు స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ప్రణాళికలు రూపొందించారు.ముఖ్యంగా ఆలయంలో శాశ్వత లైటింగ్‌ను రూ.కోటితో ఏర్పాటు చేసారు.అలాగే పూల సొగసులనుఈ ఏడాది హైదరాబాదు నిర్వాహకులకు అప్పగించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది లైజర్ లైటింగ్‌ను ప్రవేశ పెట్టారు. సామాన్య భక్తులకు ఉచిత దర్శనానికి ప్రత్యేక ప్రాధాన్యత కల్పించారు. భక్తజనవల్లభుడు శివుడు నంది వాహనంపై దేవేరి జ్ఞానప్రసూనాంబ దేవి సింహావాహనంపై కొలువుదీరి భక్తులకు దర్శనమిచ్చే పర్వదినం కోసం ఎదురు చూశారు. బుధవారం మహాశివరాత్రి పర్వదినం శివయ్య దర్శనానికి విచ్చేసే భక్తులకు శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయాధికారులు చక్కటి ఏర్పాట్లు చేశారు. గతం కన్నా ఈ ఏడాది భక్తుల సంఖ్య పెరగవచుననే అంచనాలతో అధికారులు ఏర్పాట్లు చేశారు. సామాన్య భక్తులకు సైతం సుదర్శన భాగ్యం కల్పించేందుకు మహాలఘుదర్శనాన్ని ఖరారు చేశారు. సాధారణంగా ఈ ఆలయంలో విఐపిలకు అర్థమండప దర్శనం అనుమతించేవారు.కానీ రద్దీ దృష్ట్యాఆ దర్శనాలు కూడా రద్దు చేశారు. చక్కటి క్యూలైన్లు ఏర్పాటు చేశారు. వచ్చిన భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామి అమ్మవార్లను దర్శించుకొనేందుకు వీలు కల్పించారు. ఎక్కడా అడ్డదారి దర్శనాలు లేకుండా క్యూ లైనను ఇంజనీరింగ్ అధికారులు రూపకల్పన చేశారు. వేకువ జామున నుంచే భక్తులకు దర్శనం కల్పించేందుకు చర్యలు తీసుకున్నారు. దూర ప్రాంతాల నుండి స్థానికంగా వున్న భక్తులు వచ్చినప్పుడు ఒక్కసారిగా లోపలికి అనుమతించకుండా అక్కడక్కడా కంపార్ట్‌మెంట్ల లాగా ఏర్పాటు చేసుకొని తొక్కిస లాట, తోపులాట లేకుండా అనుమతించాలని అధికారులు నిర్ణయించారు.

తిరుమల సమాచారం

అశ్వవాహనంపై ఆదిదేవుడు

తిరుమల,ఫిబ్రవరి 25ప్రభాత వార్తప్రతి నిధి: తిరుమల తిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలోనితిరుపతిలోని ప్రముఖ శైవాలయం కపిలేశ్వరస్వామికి జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో మంగళ వారం రాత్రి ఆదిదేవుడు భూతనాధుడు సోమస్కంధమూర్తి అశ్వవాహనంపై భక్తులకు అభయమిచ్చాడు. అశ్వం పరాక్రమానికి,వేగానికి నిదర్శనం. తనను నమ్మికొలిచిన భక్తులను కాపాడటానికి శివుడు ఎప్పుడూ సిద్ధంగా ఉంటాడని తెలియజేసేందుకే అశ్వవాహనంపై ఆధిరోహించి కటాక్షించాడు. మంగళవారం రాత్రి ఆలయ పురవీధుల్లో భక్తుల భజనలు, కోలాటలు ముందు వాహనసేవ జరిగింది. అలాగే బ్రహ్మోత్సవాల్లో ఉదయం కపిలేశ్వరుడు కామాక్షి అమ్మవారితో కలసి కల్పవృక్షవాహనంపై ఊరేగారు. ఉదయం నిత్యకైంకార్యలు పూర్తిచేసుకున్న తరూవాత స్వామివారు ఆలయ పురవీధుల్లో ఊరేగడంతో భక్తులు కర్పూర హారతులిచ్చి మొక్కులు తీర్చుకున్నారు. కల్పవృక్షం కోరిన కోరికలు నెరవేర్చే వృక్షం. భక్తులు తనను సేవించిన వారి కష్టాలు తొలగిపోతాయనేది ఈశ్వరుడు తెలిపిన విషయం. ఈ వాహనసేవలో ఆలయ డిప్యూటీ ఇఒ దేవేంద్రబాబు, ఎఇఒ సుబ్బరాజు, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

మొగలిచెర్ల దత్తాత్రేయ మందిరంలో నేడు మహాశివరాత్రి వేడుకలు

తిరుపతి,ఫిబ్రవరి 25ప్రభాతవార్తప్రతినిధి: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నెల్లూరుజిల్లా లింగసముద్రం మండలం మొగల చెర్ల దత్తాత్రేయస్వామి మందిరంలో బుధవారం వేడుకలు ఘనంగా జరగనున్నాయి. ఆలయంలో ఉదయం నుండి రాత్రి వరకు విశేష పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పవనినాగేంద్రప్రసాద్ తెలిపారు. దత్తక్షేత్రంలోని శివాలయంలో తెల్ల వారుజాము నుండి అభిషేకాలు జరుగుతాయి. రాత్రికి కోలాటం, సాంస్కృతిక కార్యక్రమాలు మందిరంలో ఉంటాయి.

ఆలయానికి విచ్చేసే భక్తులకు మధ్యాహ్నం, రాత్రికి అందరికీ ఉచిత అన్నప్రసాద వితరణ ఉంటుందని ధర్మకర్త తెలిపారు.

ఈ మహాశివరాత్రి వేడుకల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

బంగారు భక్తుడు! 8కిలోల ఆభరణాలు ధరించి దేవుని దర్శనం

తిరుమల,ఫిబ్రవరి 25ప్రభాతవార్తప్రతినిధి: అందరూ బాగుండాలి అందులో మనం ఉండాలంటూ..తన తల్లికోరిక మేరకు ఇలా బంగారు ఆభరణాలు ధరించడం అలవాటుచేసుకున్నట్లు ఓ భక్తుడు తెలిపాడు. ప్రపంచంలోనే అత్యంత సంపన్నవంతమైన బంగారుదేవుడుగా ఖ్యాతిచెందిన తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని ఒంటినిండా బంగారుఆభరణాలు ధరించి భక్తుడు దర్శనం చేసుకున్నాడు. తమిళనాడుకు చెందిన ఈ భక్తుడు మంగళవారం ఉదయం తిరుమలకు విచ్చేశారు. ఆయన ఒంటిపై 8కిలోల బంగారు ఆభరణాలను ధరించి బంగారుదేవుడిని దర్శనం చేసుకోవడం ప్రత్యేకత. ఒంటిపై అంత బంగారు ధరించి వచ్చిన భక్తుడిని తిరుమలలో ఇతర భక్తులు ఆశ్చర్యంగా తిలకించారు.

అన్ని సమస్యలు తొలగిపోవాలి :నటుడు మంచు విష్ణు

తిరుమల,ఫిబ్రవరి 25ప్రభాత వార్తప్రతి నిధి: అన్ని సమస్యలు తోలగిపోయి అంతా సవ్యంగా ఉండాలని వేడుకున్నట్లు సినీనటుడు మంచు విష్ణు, శివబాలాజీ తెలిపారు. కలి యుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలకు శుభాలు కలగాలని వేడుకున్నానన్నారు. మంగళ వారం ఉదయం విఐపి బ్రేక్‌లో తిరుమలేశుని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

సచివాలయాల్లో మిగులు ఉద్యోగులు 15,498

విజయవాడ ఫిబ్రవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి: గ్రామ సచివాలయాల ఉద్యోగులు ఏ ఒక్కర్నీ తొలగించమని సచివాలయాల శాఖ మంత్రి బాల వీరాంజనేయస్వామి ఇటీవల వారి ఆ ఉద్యోగుల సంఘం నాయకులతో స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఈ గ్రామ వార్డు సచివాలయాల్లో పని చేస్తున్న ఉద్యోగుల్లో 15498 మంది మిగులుగా ఉన్నట్లు అధికారులు లెక్క తేల్చారు. గ్రామ సచివాలయాల్లో 12126 వార్డు సచివాలయాల్లో 3372 మందిగా గుర్తించారు. వారి ఆసక్తి మేరకు సచివాలయాల్లోనే యాస్పిరేషనల్ ఫంక్షనరీలుగా తీసుకుంటారు. అప్పటికీ మిగిలిన వారిని డిప్యుటేషన్‌పై ఇతర ప్రభుత్వ శాఖలకు పంపాలని యోచిస్తున్నారు. హేతుబద్ధీకరణ ప్రక్రియను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులు భావిస్తున్నారు. ఉద్యోగులు ఏ ఒక్కర్నీ తొలగించమని సచివాలయాల శాఖ మంత్రి బాల వీరాంజనేయస్వామి ఇప్పటికే స్పష్టం చేశారు.

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, హైదరాబాద్-1

3వ అంతస్తు, త్రివేణి కాంప్లెక్స్, హోటల్ ప్యాలెస్ హైట్స్ బిల్డింగ్, అబిడ్స్, హైదరాబాద్ వద్ద.

O.A.నెం. 317 ఆఫ్ 2024

చట్టంలోని సెక్షన్ 19లోని సబ్-సెక్షన్ (4) కింద సమన్లు, డెట్ రికవరీ (ట్రిబ్యునల్ (ప్రొసీజర్) రూల్స్, 1993 లోని రూల్ 5 లోని సబ్-రూల్ (2A) తో చదవబడ్డాయి.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,

వర్సెస్

శ్రీ పల్నాటి వంశీ కృష్ణ మరియు ఇతరులు

వీరికి

3) శ్రీ యర్రంశెట్టి వేదరాజు, తండ్రి: మాధవరావు, పురుషుడు, వయస్సు 44 సంవత్సరాలు, #2-82, మెయిన్ రోడ్, మక్కినవారిగూడెం, ఏలూరు జిల్లా-534456 ...3వ ప్రతివాది

పేపర్ ప్రచురణ ద్వారా సమన్లు / ప్రత్యామ్నాయ సేవ

అయితే, O.A. నెం.317 ఆఫ్ 2024 లో రిజిస్ట్రార్, DRT-1 ముందు జాబితా చేయబడింది: 20-02-2025. గౌరవనీయ ట్రిబ్యునల్-1, చట్టంలోని U/s 19(4) పై సమన్లు/నోటీసు జారీ చేయడానికి సంతోషిస్తున్నప్పటికీ, బ్యాంకులు మరియు

26-2Pg6exHMNWJQE.qxd OK:26-2Pg6exHMNWJQE.qxd 1/1/02 7:21 AM Page 1

అనారోగ్యంతోనే బాలుడు మృతి

- క్యూలైన్లో తొక్కిసలాట తప్పుడు ప్రచారం:టిటిడి

తిరుమల,ఫిబ్రవరి 25ప్రభాతవార్తప్రతినిధి: ఏడుకొండలవేంకటేశ్వరస్వామి దర్శనానికి కుటుంబసభ్యులతో వచ్చి,దర్శనానంతరం ఆలయంవెలుపల తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం స్వీకరించి బయటకు వస్తూ శనివారం సాయంత్రం అపస్మారకస్థితిలో వెళ్ళాడు. అక్కడ ఉన్న సిబ్బంది వెంటనే బాలుడ్ని తిరుమల అశ్వినీ ఆస్పత్రికి తరలించారు. అక్కడి వైద్యులు సలహాతో తిరుపతి స్విమ్స్ సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రికి తరలించారు. స్విమ్స్‌లో చికిత్సపొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందాడు. అయితే దురదృష్టవ శాత్తు బాలుడు ప్రాణాలు కోల్పోయాడు.దీనిపై కొందరు సామాజిక మాధ్యమాల్లో, వైసిపి నేతలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని,అన్నప్రసాదం క్యూలైన్లో తోపులాట కారణంగా బాలుడు క్రిందపడటంతోనే ఇలా జరిగిందని చెప్పడం బాధాకరమని టిటిడి తెలిపింది. అయితే కర్నాటక రాష్ట్రం మడికెరకు చెందిన మల్లేశ్ కుమారుడు మంజు నాథ్(07)బాలుడు దీర్ఘకాలంగా గుండె జబ్బుతో బాధపడు తున్నాడని, ఆరేళ్ళక్రిందటే గుండెకు చికిత్స చేసుకోవడం జరిగిందని టిటిడి వెల్లడించింది. వాస్తవాలు ఇలా ఉంటే కొందరు పనిగట్టుకుని దుష్ప్రచారం చేయడం పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి హెచ్చరించారు. అవాస్తవాలు ప్రచారం చేసి, భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా ఎవరూ వ్యవహరించొద్దని విజ్ఞప్తి చేశారు.

భక్తజనవల్లభునికి పట్టువస్త్రాల సమర్పణ

పట్టు వస్త్రాలను తీసుకొస్తున్న దేవాదాయశాఖ మంత్రి ఆనంరామానారాయణరెడ్డి కలెక్టర్, ఎమ్మెల్యే

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్ర దర్శనం భక్తజన వల్లభుని సుదర్శనం కోసం అన్ని ఏర్పాట్లు చేసామని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రభుత్వం నుంచి స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలను అందించారు. మొదట ఈ ఏడాది స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు అందిస్తారని ప్రకటించారు. అయితే అనివార్యకారణాలతో దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అందిస్తారని సోమవారం సమాచారం అందింది. దాంతోమంగళవారం ఆనం రామనారాయణరెడ్డి శ్మశానాధీశునికి అంగరంగ వైభవంగా పట్టు వస్త్రాలను అందించారు. మంత్రి రావటంతోనే జ్ఞాన ప్రసూనాంబ అతిథి గృహం ఎదురుగా ఉన్న బ్రహ్మగుడి నుంచి మేళ తాళాలు మంగళవాయిద్యాలతో అంగరంగ వైభవంగా అధికారులు, పాలకులు వెంటరాగా వేద పండి తుల వేద మంత్రాలతో ఆలయంలోనికి ప్రవేశించారు. అలంకార మండపం లో స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలను ఆలయ ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాథన్ గురుకుల్, కరుణాకర్‌గురుకుల్, సంబంధం గురుకుల్‌కు అందించారు. తరువాత స్వామి అమ్మవార్ల ఆలయంలో అంతరాలయ దర్శనం చేసుకున్నారు. స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలను అందించిన దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మీడియాతో మాట్లాడుతూ తాము ఈ నెల 1న శ్రీకాళహస్తిలో ఏర్పాటు చేసిన సమీక్షల్లో కొందరు భక్తులకు వరాలిచ్చాము.వాటిని అమలు చేయటానికి జిల్లా కలెక్టర్, ఎస్‌పి, శ్రీకాళహస్తి ఆర్‌డిఒ, శ్రీకాళహస్తీశ్వరాలయం ఇఒ,ఇంజనీరింగ్ విభాగా నికి చెందిన ఇఇ,వారి సిబ్బంది పరుగులు తీసి అమలు చేసారన్నారు. వారిని అభినందించారు. ఇక ఇక్కడ ఏర్పాట్లు చేసామని చక్కటి ఏర్పాట్లు, చక్కటి లైటింగ్, పూల ముస్తాబులు ఏమిని వర్ణించనని మంత్రి అభినందించారు. ఇక సామాన్యభక్తునికి సుదర్శనం కోసం గతంలో ఎన్నడూలేని విధంగా ఈ సారి సామాన్యభక్తులకు ఉచిత దర్శనానికి ంరెండుక్యూలు ఏర్పాటు చేసామన్నారు.మహిళా భక్తులకు బుధవారం అమ్మవారి ఆలయం వద్ద జాకెట్,పసుపు కుంకుమ,గాజులు అందిస్తామన్నారు. వచ్చిన ప్రతి భక్తుడు సంతృప్తిగా సుదర్శనం,సత్వర దర్శనం చేసుకునే విధంగా ఏర్పాట్లు చేసి ఉన్నారని సుమారు లక్షన్నర మంది భక్తులు దర్శించుకుంటారని అంచనా వేస్తున్నామన్నారు. పూల ముస్తాబులు ఏర్పాట్లులో శాసనసభ్యుడు యువకుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సూపర్ అన్నారు. పట్టుబట్టి అభివృద్ధి పనులు చేయించారన్నారు. ఆయనతో పాటు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరన్ దేవాదాయశాఖ కమిషనర్ రామచంద్రమోహన్,ఆర్‌డిఒ భాను ప్రకాష్‌రెడ్డి,ఎస్‌పి హర్షవర్ధన్‌రాజు ఆలయ ఇఒ బాపిరెడ్డి సేవకమిటికి చెందిన రంగినేని చెంచయ్యనాయుడు,బిజెపి నాయకుడు కోలా ఆనంద్‌కుమార్, పట్టణ తెలుగుదేశం పార్టీఅధ్యక్షుడు జి.విజయకుమార్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి డిప్యూటీ మేయర్ ఎన్నిక

హైకోర్టులో బిజెపి నేత సుబ్రహ్మణ్యస్వామి పిల్

విజయవాడ ఫిబ్రవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుపతి డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో హింస జరిగిందంటూ ఏపీ హైకోర్టులో పిల్ వేసిన బీజేపి సీనియర్ నేత సుబ్రహ్మణ్యస్వామి తిరుపతి డిప్యూటీ మేయర్ ఎన్నికల సందర్భంగా దురదృష్టకరమైన సంఘటన జరిగింది. చాలా మందిని భయపెట్టడం దాడులు చేశారు. ఎన్నికలు జరుగుతున్న సమయంలో హింసను నివారించేందుకు తీవ్రమైన చర్యలు తీసుకోవాలని నేను పిల్ వేశాను. నేను వేసిన పిల్ మార్చి 12 కు విచారణకు వస్తుందని తిరుపతి ఘటనలో కేవలం ఎఫ్ఐఆర్‌లో మాత్రమే వేశారు. ఎలాంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. ఈ విషయంపై కోర్టు చర్యలు తీసుకుంటే దేశవ్యాప్తంగా ఇదొక చట్టంగా మారుతుంది. మంచి విషయం ఎప్పుడు ఎవరు మాట్లాడినా పార్టీలకు అతీతంగా దానిని అంగీకరించాలి. నేను తీసుకునే నిర్ణయాలపై నా పార్టీ ఎప్పుడూ వ్యతిరేకించలేదని అన్నారు. ఇక అసెంబ్లీలో తక్కువమంది ఎమ్మెల్యేలు ఉన్నా వైఎస్సార్సీపీకి ప్రతిపక్షహోదా ఇవ్వాలి అని డిమాండ్ చేశారు సుబ్రహ్మణ్యస్వామి ప్రతిపక్షంలో ఒక్కటే పార్టీ ఉంది కాబట్టి ప్రతిపక్ష హోదా ఇవ్వడంలో తప్పులేదని పేర్కొన్నారు. మరోవైపు తిరుపతి లడ్డూ అంశం ముగిసిపోయింది. కల్తీలాంటి అంశాలు జరగకుండా ఉండేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని కోర్టు ఆదేశించిందన్నారు. తిరుపతి లడ్డూ గురించి అబద్దాలు ప్రచారం చేయడం కూడా పెద్ద తప్పే అవుతుందన్నారు. తిరుపతి లడ్డూను కల్తీ చేయాలని నిజమైన భక్తులు ఎవరూ అనుకోరని తెలిపారు. బీజేపీ సీనియర్ నేత, మాజీ ఎంపీ సుబ్రహ్మణ్యస్వామి.

జనసేన ఆవిర్భావ వేడుకలకు పార్లమెంట్ నియోజకవర్గాల సమన్వయకర్తలు

విజయవాడ.ఫిబ్రవరి25.ప్రభాతవార్తప్రతినిధి: పిఠాపురంలో మార్చి 14వ తేదీన నిర్వహించబోయే జనసేన ఆవిర్భావ వేడుకల నిర్వహణలో భాగంగా పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సమన్వయకర్తలను నియమించినట్లు ఆ పార్టీ కార్యాలయం వెల్లడించింది.పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల ఇంచార్జులు, పి.ఓ.సి.లు, మండలాధ్యక్షులతో సమావేశాలు నిర్వహించి పార్టీ ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేసే బాధ్యతను అప్పగించారు. శ్రీకాకుళం - కొరికన రవి కుమార్, విజయనగరం- లోకం నాగ మాధవి, విశాఖపట్నం- సిహెచ్.వంశీకృష్ణ శ్రీనివాస యాదవ్, అనకాపల్లి- పంచకర్ల రమేశ్ బాబు , అరకు- వంపూరు గంగులయ్య, కాకినాడ- తుమ్మల రామస్వామి , రాజమండ్రి - యర్నాగుల శ్రీనివాసరావు , అమలాపురం - బండారు శ్రీనివాసరావు నరసాపురం - కొటికలపూడి గోవిందరావు, ఏలూరు - రెడ్డి అప్పల్నాయుడు, మచిలీపట్నం - బండి రామకృష్ణ, విజయవాడ - సామినేని ఉదయభాను, గుంటూరు - గాదె వెంకటేశ్వర రావు, బాపట్ల- శ్రీ వడ్రాణమ్ మార్కండేయబాబు, నరసరావుపేట- కిలారు రోశయ్య, ఒంగోలు -షేక్ రియాజ్, నెల్లూరు - వేములపాటి అజయ కుమార్, కడప - తాతంశెట్టి నాగేంద్ర, రాజంపేట- శ్రీ అతికారి కృష్ణ, కర్నూలు: శ్రీ చింతా సురేష్, నంద్యాల- శ్రీ నయుబ్ కమల్, అనంతపురం: శ్రీ టి.సి.వరుణ్, హిందూపురం- శ్రీ చిలకం మధుసూదన్ రెడ్డి, చిత్తూరు -డా.పనుపులేటి హరిప్రసాద్, తిరుపతి - ఆరణి శ్రీనివాసులు పార్లమెంట్ నియోజక వర్గాల సమన్వయకర్తలుగా నియమితులయ్యారు.

పెద్దల సభకు ప్రతిఫలం ఆశించని వారినే ఎన్నుకోండి

ఆల్ ఇండియా లాయర్స్ యూనియర్ జాతీయ వర్కింట్ ప్రెసిడెంట్ సుంకర రాజేంద్రప్రసాద్

సమావేశంలో మాట్లాడుతున్న ఐలూ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర రాజేంద్ర ప్రసాద్

విజయవాడ,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త రాబోయే ఎంఎల్‌సి ఎన్నికలలో కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజక వర్గ ఎన్నికలో విద్యారంగంలో నిష్ణాతుడైన,ప్రతిఫలం ఆశించని కెఎస్ లక్ష్మణరావునే తిరిగి ఎంఎల్‌సిగా ఎన్నుకుని పెద్దల సభకు ఉన్న గౌరవాన్ని కాపాడాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియర్ జాతీయ వర్కింట్ ప్రెసిడెంట్,సీనియర్ న్యాయవాది సుంకర రాజేంద్రప్రసాద్ పిలుపిచ్చారు. గవర్నర్‌పేట లోని బాలోత్సవ భవన్‌లో ఐలూ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లక్ష్మణరావు శాసనమండలి సభ్యునిగా ఉన్న సయంలో ప్రభుత్వం ఇచ్చే ఇంటి స్థలాన్ని సైతం తిరస్కరించి పెద్ద మనిషిగా వ్యవహరిం చారన్నారు. పిడిఎఫ్(ప్రొగ్రెసివ్ డెమెక్రటిక్ ఫ్రంట్) ఎంఎల్‌సీలు ఎవ్వరూ కూడ ఇంత వరకు ప్రభుత్వం నుండి ఎటువంటి లబ్ధి పొంద లేదన్నారు. ఆయన వ్యక్తిగతంగా మచ్చలేని వ్యక్తి అని, విద్యారంగానికి బహుళ కృషి సల్పారన్నారు.ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో ప్రజల తరపున తన వాణిని వినిపించడానికి లక్ష్మణరావును ఎన్నుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఐలు కృష్ణాజిల్లా గౌరవాధ్యక్షులు ఆలూరి సుధాకరరావు,జిల్లా ప్రధాన కార్యదర్శి సంపర దుర్గా శ్రీనివాసరావులు మాట్లాడుతూ లక్ష్మణరావు శాసనమండలిలో ప్రజా పక్షాన అనేక సమస్యలను లేవనెత్తేవారని ఉద్ఘాటించారు. పట్టభద్రులు,ఉపాధ్యాయులు ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వంతో పోరాటం చేయడంలోకాని, సంప్రదింపులు చేయడంలో కాని ముందుండే వారన్నారు. ప్రజాసేవకు నిస్వార్థంగా అంకితమైన లక్ష్మణరావును తిరిగి ఎంఎల్‌సిగా గెలిపించాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. సమావేశంలో ఐలూ నాయకులు వి.రాజారత్నం, సివి సుబ్రహ్మణ్యేశ్వరరావు,సప్పా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అమరావతిలో శ్రీనివాస కళ్యాణం

టిటిడి ఇఒ జె. శ్యామల రావు

తిరుపతి,ఫిబ్రవరి25,ప్రభాతవార్తప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిలో మార్చి 14న శ్రీనివాస కళ్యాణాన్ని నిర్వహిస్తున్నామని టిటిడి ఈవో జె. శ్యామల రావు తెలిపారు. టిటిడి పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో వి. వీరబ్రహ్మంలతో కలసి మంగళవారం ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, అమరావతి సమీపంలోని వెంకటపాలెంలో ఉన్న టిటిడి శ్రీవేంకటేశ్వర ఆలయం ప్రాంగణంలో వైభవంగా శ్రీనివాస కళ్యాణాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిష్టాత్మకంగా శ్రీనివాస కళ్యాణాన్ని చేపట్టేందుకు అవసరమైన ఏర్పాట్లు గడువులోపు పూర్తి చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రెండు వారాలు గడువు ఉండడంతో టిటిడి అధికారులు క్షేత్రస్థాయిలో శాఖల వారీగా పనులు పూర్తి చేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరుకానున్న నేపథ్యంలో అవసరమైన భద్రత, భక్తులకు క్యూలైన్లు, కల్యాణం రోజున భక్తులు వీక్షించేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

అమరావతి పరిసర ప్రాంతాలలో విస్తృతంగా ప్రచారం చేసేందుకు వీలుగా సంబంధిత జిల్లా అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.

కళా బృందాలు, ఆకట్టుకునేలా విద్యుత్, పుష్పాలంకరణలు, అన్నప్రసాదాలు పంపిణీ ఏర్పాట్లు చేయాలని కోరారు.

యూట్యూబర్ శ్రీరెడ్డికి హైకోర్టులో ఊరట

విజయవాడ ఫిబ్రవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి: యూట్యూబర్ శ్రీరెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది.ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాన్, మంత్రులు నారా లోకేశ్ వంగలపూడి అనిత, వారి కుటుంబ సభ్యులను దూషిస్తూ సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టడంపై వివిధ పోలీసు స్టేషన్లలో నమోదు చేసిన ఆరు కేసులలో ముందస్తు బెయిలు కోసం నటి శ్రీరెడ్డి దాఖలు చేసిన పిటిషన్లపై హైకోర్టు విచారణ జరిపింది. విశాఖ పోలీసులు నమోదు చేసిన కేసులో షరతులతో ముందస్తు బెయిలు ఇచ్చింది. వారానికోసారి దర్యాప్తు అధికారి ముందు హాజరుకావాలని శ్రీరెడ్డికి స్పష్టంచేసింది. చిత్తూరు పోలీసులు పెట్టిన కేసులో ముందస్తు బెయిలు పిటిషన్‌కు విచారణార్హత లేదని స్పష్టంచేస్తూ పిటిషన్‌ను కొట్టేసింది. అనకా పల్లిలో నమోదైన కేసులో సహాయ పీపీ సాయిరోహిత్ వాదనలు వినిపిస్తూ శ్రీరెడ్డి అత్యంత అభ్యంతకరమైన భాష వాడారన్నారు. న్యాయమూర్తి జస్టిస్ కె.శ్రీనివాసరెడ్డి విచారణను వారం రోజులకు వాయిదా వేశారు.

గవర్నర్ ప్రసంగంలో అన్నీ సత్యదూరాలే : వైఎస్సార్సీ

- అభ్యంతరం తెలిపిన మంత్రి లోకేష్

సచివాలయం,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త : శాసనమండలి ప్రతిపక్ష సభ్యులు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని మండలి చైర్మన్ మోషెన్‌రాజు తిరస్కరించారు.ఈ విషయంపై ప్రతిపక్ష వైకాపా సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ చైర్మన్‌సభను కొనసాగించారు.ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించినప్పుడు ధన్యవాదాలు తెలిపే కార్యక్రమం ఉంటుందని దయచేసి సభ్యులు అర్థం చేసుకోవాలని సూచించారు.దీంతో అధికార పక్ష సభ్యుడు తిరుమల నాయుడు కు గవర్నర్ ప్రసంగంపై మాట్లాడే అవకాశం కల్పించారు, ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఇబ్బంది పడుతున్న రాష్ట్రాన్ని తీర్చిదిద్దే క్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ కార్యక్రమాలు రాష్ట్ర ప్రజల అభివృద్ధికిసూచికలగా గవర్నర్ తెలపటం పట్ల ధన్యవాదాలు తెలిపారు,.అనంతరం ఎమ్మెల్సీ అశోక్‌బాబు మాట్లాడుతూ గత ప్రబుత్వంలో రాష్ట్రాన్ని అప్పులకి నెట్టిప్రజల మనోభావలు దెబ్బతీయడంతోపాటు ప్రజా సంక్షేమాన్ని విస్మరించారని తెలిపారు.అందుకే ప్రజలు ఎన్డీఏ కూటమికి అధికారం ఇచ్చి గతప్రభు త్వానికి కనీసం ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేశారని సభ్యుల దృష్టికి తెచ్చారు.ఈ విషయాన్ని మరి చ్చపోయిన వైకాపా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు ప్రతి పక్ష హోదా అర్హత లేక పోయినా వైకాపా అధినేతకు ప్రతిపక్ష నాయకుడి హోదా కల్పించాలని డిమాండ్ చేయడం సరికాదని తెలి పారు. గవర్నర్ ప్రసంగంలో అన్ని సత్యదూరాలేనని అధికార పార్టీ రాసిన స్రి ప్ట్‌లా ఉందని వైకాపా ఎమ్మెల్సీ టి. మాదవరావు తెలిపారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎక డ బడ్జెట్లో ప్రస్తావించకుండా అధికార ప్రభుత్వం గవర ్నర్లో అన్ని తప్పిదాలు చదివించిందని వివరించారు.రాష్ట్రంలో అభివృద్ధిని సృష్టిస్తామని ఊదరగొట్టారని వాటికిసంబంధించి ఎక్కడ ప్రస్తావివంచలేదని తెలిపారు.సూపర్‌సిక్స్ హామీల్లో భాగంగా 1మినహా ఏ ఒఒక్కటి అమలు జరగలేదని తెలిపారు. తల్లికి వందనం జాబ్ క్యాలెండర్ నిరుద్యోగ భృతి ఎస్సీ,ఎస్టీ,బీసీలకు ఫించన్ పథకం వీటి గురించి గవర్నర్ కనీసం తెలియకుండాజాగ్రత్తలు తీసుకోవడం దారుణమన్నారు.కలిపి ఒకే పదకంగా బడ్జెట్లో గవర్నర్ ప్రసంగంద్వారా రాష్ట్రప్రజలను తప్పుదారి పట్టించారని విమర్శించారు.

జగన్ పర్యటనకు పోలీసుల ఆంక్షలు

పల్నాడు,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త ప్రతినిధి: వైఎస్సార్సీపీ అధినేత మాజీ సీఎం జగన్ పల్నాడు జిల్లా పర్యటనకు పోలీసులు ఆంక్షలు విధించారు. ఈ నెల 27 న జగన్ పల్నాడు జిల్లా పర్యటన కు వెళ్లనున్నారు. ఈ పర్యటనలో భాగంగా మాచర్ల నియోజకవర్గం పిన్నెల్లి మండలం కారంపూడి గ్రామంలో మృతి చెందిన వైసీపీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించనున్నారు. ఈ పర్యటనకు పోలీసులు ఆంక్షలు విధించారు. ఈ పర్యటనలో ఎలాంటి అల్లర్లు జరగకుండా చర్యలు తీసుకోవాలని పోలీసులు పేర్కొన్నారు. ఈ పర్యటనలో ఎలాంటి అల్లర్లు జరగకుండా చర్యలు తీసుకోవాలని పోలీసులు పేర్కొన్నారు. ఈ పర్యటనలో ఎలాంటి అల్లర్లు జరగకుండా చర్యలు తీసుకోవాలని పోలీసులు పేర్కొన్నారు.

విజయవాడ పాస్‌పోర్ట్ సేవాకేంద్రంలో అదనంగా 100 పాస్‌పోర్టు స్లాట్‌ల పెంపు

విజయవాడ,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త ప్రతినిధి: విజయవాడ లోని పాస్‌పోర్టు సేవా కేంద్రంలో నిత్యం 100 చొప్పు అదనపు అపాయింట్‌మెంట్స్(స్లాట్)లు పెంచినట్లు ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారి శివహర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి,ఫిబ్రవరి నెలల మాదిరిగానే మార్చి నెలలో కూడ ప్రతి బుధవారం 250 అదనపు స్లాట్స్ కొనసాగిస్తామని పేర్కొన్నారు. ధరఖాస్తుదారులు

తాజా అపాయింట్‌మెంట్స్ ఇప్పటికే పొందిన అపాయింట్‌మెట్ల రీ షెడ్యూలింగ్‌ను వెబ్‌సైట్‌లో పొందవచ్చని సూచించారు.

ఎస్‌బిఐ ఆధ్వర్యంలో వాకథాన్

హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త: ఆర్థిక అక్షరాస్యత వారంలో భాగంగా ఎస్‌బిఐ వాకథాన్ నిర్వహించింది. హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ ప్రాంగణంలో మంగళవారం 2కె వాకథాన్" నిర్వహించింది. ఈ సందర్భంగా ఆర్‌బిఐ హైదరాబాద్ డిజిఎం టి జగదీష్ కుమార్ మాట్లాడుతూ ఈ సంవత్సరం గృహిణులను లక్ష్యంగా చేసుకుని ఆర్థిక ప్రణాళి, అలాగే శ్రామిక మహిళలకు పొదుపు, రిస్క్ నిర్వహణ, మహిళా వ్యవస్థాపకుల వృద్ధికి క్రెడిట్ పొందడం వంటివి చేపడతున్నట్లు చెప్పారు. బ్యాంకర్లు మహిళా కస్టమర్లలో ఆయా అంశాలపై మరింత అవగాహన కల్పించాలన్నారు.

అలాగు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి తగిన నిర్ణయాలు తీసుకునేలా సన్నద్ధం చేయాలని తెలిపారు. హైదరాబాద్ సర్కిల్ సిజిఎం రాజేష్ కుమార్ మాట్లాడుతూ మహిళల యొక్క అత్యంత ప్రాముఖ్యత, స్థిరమైన ఆర్థిక వృద్ధికి వారి సహకారాన్ని గూర్చి వెల్లడించారు. స్త్రీ శక్తి యోజన, స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ లింకేజీలు మొదలైన పథకాల ద్వారా వారిని సాధికారత వైపు దృష్టి సారించే చూడాలన్నారు. ఈ వాకథాన్‌లో విశ్వవిద్యాలయ విద్యార్థులతోపాటు 400 మంది పాల్గొన్నారు.

శివతత్వం సర్వ మానవకోటికి సదా అనుసరణీయం పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్

హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త: శివతత్వం సర్వ మానవకోటికి సదా అనుసరణీయమని లయకారుడు గరళం మింగి ప్రపంచాన్ని నిలిపిన రోజును భక్తి శ్రద్ధలతో పండుగ చేసుకొనే ప్రజలందరికీ శివరాత్రి శుభాకాంక్షలు అని పిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్‌గౌడ్ ఒక ప్రకటనలో తెలి పారు. ప్రజలం దరూ భక్తిశ్రద్ధలతో శివరాత్రి పండుగను జరుపుకోవాలని ఆయన కోరారు. ఈ పర్వదినాన భక్తులు చేపట్టే ఉపవాస దీక్షలు, రాత్రి జాగరణ వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రతి ఒక్కరిలో ఆత్మశుద్ధిని, పరివర్తనను కలిగిస్తాయని వివరించారు. భక్తిశ్రద్ధలతో శివరాత్రి పర్వదినాన్ని జరుపుకుంటున్న భక్తులందరికి ఈశ్వర కటాక్షం కలగాలని మనసారా కోరుకుంటున్నారు.

హంస, శుకవాహనాలపై సోమస్కందమూర్తి,జ్ఞానప్రసూనాం బ

(శ్రీకాళహస్తి ప్రభాతవార్త)

శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం స్వామి అమ్మవార్లను పురవీధులలో అంగరంగ వైభవంగా ఊరేగించారు. రోమాంచితమయ్యే వాయిద్యాల మోతతో ఉత్సవాలు సాగాయి. ఉదయం ఆలయంలోని అలంకార మండపం నుంచి స్వామి అమ్మవార్లను చక్కగా ముస్తాబు చేసి ఊరేగింపుపకు పంపారు. ముందు నందీశ్వరుడు సాగుతుండగా వెనుక ఎలుకవాహనంపై వినాయకుడు, నెమలి వాహనంపై వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం స్వామి రాగా, హంసవాహనంపై సోమస్కంద మూర్తి, చిలుక వాహనంపై దేవేరి జ్ఞానప్రసూనాంబ అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సారి ఉత్సవాలు ప్రత్యేక వాయిద్యాలతో ఆకట్టుకున్నాయి. అక్కడ నుంచి వాహనాల మండపంలోకి తెచ్చి వాహనాలపై ప్రతిష్టించి పట్టణంలోని తేరువీధి, నెహ్రూవీధి, సినిమావీధి, నగరవీధి, బజారువీధిల గుండా ఊరేగించారు. ఈ ఉత్సవాలతో పాటు ఆలయ ఉత్సవాల ఇన్‌చార్జి లోకేష్‌బాబు,టెంపుల్ ఇన్స్పెక్టర్ లోకేష్‌బాబు ఉభయ దారులు, దపేదార్లు రాజ హాజర య్యారు. ఉత్సవం పట్టణంలో సుమారు రెండు గంటల పాటు సాగింది. స్వామి అమ్మవార్లను చూడడానికి భక్తులు హాజరయ్యారు.

విశాఖ,విజయవాడలలో వృత్తి నైపుణ్యకేంద్రాలు

- రూ.4 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం

విజయవాడ.ఫిబ్రవరి 25,ప్రభాతవార్త ప్రతినిధి: పట్టణ పేదల్లో వృత్తిపరమైన నైపుణ్యాలు పెంచి వారి జీవన ప్రమాణాలు మెరుగయ్యేలా విశాఖ,విజయవాడలో ప్రయోగాత్మకంగా వృత్తి నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. దీని కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.4కోట్లు విడుదల చేసింది. ఒక్కో నగరానికి ప్రాథమికంగా రూ.2 కోట్ల చొప్పున కేటాయించింది. పట్టణాల్లో ఉంటున్న నిరుపేదల ఉపాధి కల్పనకు వారిలో వృత్తి నైపుణ్యాలు పెంచేలా కేంద్ర ప్రభుత్వం దీన్ దయాళ్ జన్ అజ్విక యోజనను ప్రారంభించింది. ఇందులో భాగంగా రాష్ట్రంలో రెండు నగరాల్లో ఈ ప్రాజెక్టుల అమలుకు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) పంపిన ప్రతిపాదనలకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దశల వారీగా మిగతా నగరాలు,పట్టణాల్లో అమలు చేయనున్నారు. విశాఖ,విజయవాడలో నిరుపేదలను గుర్తించి వారిలో నైపుణ్యాభివృద్ధికి వీలుగా పలు కార్యక్రమాలుచేపట్టనున్నారు. ఆ తర్వాత ఉపాధి అవకాశాలు కల్పిస్తారు.

రసవత్తరంగా శాసనసభ రెండవ రోజు సమావేశాలు

డిప్యూటీ స్పీకరు రఘురామ

విజయవాడ.ఫిబ్రవరి25.ప్రభాతవార్తప్రతినిధి: విపక్ష వైకాంగ్రెస్ పార్టీ సభ్యులు హాజరు కానప్పటికి ఏపీ అసెంబ్లీ సమావేశాలు రెండవ రోజు రసవత్తరంగా జరిగాయి.సభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని ప్రవేశపెట్టిన సందర్భంలో ఆముదాలవలస ఎంఎల్ఏ కూన రవికుమార్ మాట్లాడారు. ప్రతిపక్షంగా గుర్తించండని సభలో ప్లకార్డులు ప్రదర్శించటం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయటమేనని ఆరోపించారు. ప్రతిపక్ష హోదా కోసం జగన్ ప్రవర్తించిన తీరు దారుణంగా ఉందని ఆయన ఆక్షేపించారు. శాసనసభలో గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చను ప్రారంభించిన ఆయన, గతంలో ఎప్పుడూ ఈ తరహాలో రాజకీయ పార్టీలేవీ ప్రవర్తించలేదని కూన వ్యాఖ్యానించారు. పార్లమెంటులో 44 సీట్లు మాత్రమే దక్కించుకున్న కాంగ్రెస్, ఆ పార్టీ నేత రాహుల్ గాంధీ

26-2Pg5.qxd:26-2Pg5.qxd 1/1/02 6:24 AM Page 1

అసెంబ్లీని కుదిపిన 'కాగ్' నివేదిక

లిక్కర్ కుంభకోణంలో ప్రభుత్వానికి రూ. 2002.68 కోట్ల నష్టం : కాగ్

ఢిల్లీ ఎక్సైజ్ నిబంధనల్లో ఎన్నో లొసుగులు

మద్యం షాపుల అనుమతుల్లో భారీగా అవకతవకలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25: ఢిల్లీలో జరిగిన మద్యం పాలసీ కుంభకోణం వల్ల రాష్ట్రప్రభుత్వానికి 2002.68 కోట్ల నష్టం కలిగిందని బిజెపి నేతలు అసెంబ్లీలో ప్రకటించారు. కాగ్ నివేదికను ఢిల్లీ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తర్వాత ఈ నివేదికలపై జరిగిన చర్చల్లో సభ్యులు ఆప్ అవినీతికి అంతులేకుండా పోయిందంటూ ఆరోపించారు. ఈ లిక్కర్ పాలసీ కుంభకోణంలో మాజీ సిఎం అరవింద్‌కేజ్రీవాల్, డిప్యూటి సిఎం మనిశ్ సిసోడియాలను జైలుకు పంపించింది. ఈసారి జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఓటమికి ఈ మద్యంపాలసీ అవినీతి కూడా ఒకకారణం అయిందని చెప్పవచ్చు. పెద్ద ఎత్తున ఆప్ సభ్యుల నిరసన నినాదాల మధ్య అసెంబ్లీలో కాగ్ నివేదికను ప్రవేశపెట్టారు. నిరసన నినాదాలను మిన్నంటి చేయడంతో 15 మంది ఆప్ ఎమ్మెల్యేలను స్పీకర్ విజేందర్‌గుప్తా సస్పెండ్‌చేసారు. కాగ్ నివేదికలో వివిధ ఉపఖాతాలపరంగా ప్రభుత్వానికి విపరీతమైన నష్టం తెచ్చారని భారీ మొత్తంలో ఒకేసారి 941.53 కోట్లు వాటిల్లిందని అన్నారు. ధృవీకరించని ప్రాంతాల్లో మద్యం షాపులు తెరిచేందుకు అనుమతిలేదు. అంతేకాకుండా అధికారికంగా మద్యం షాపులు ఇచ్చేందుకు ఎలాంటి చట్టపరమైన అనుమతులు లేవు. అయినా కూడా వాటిని నిర్వహించుకునేందుకు అనుమతించారు.అలాగే 19 జోన్లలో మద్యం షాపులకు టెండర్లు విడుదలచేయలేదు. దీనివల్ల 890.15 కోట్లు నష్టం వచ్చినట్లు కాగ్ స్పష్టంచేసింది. దీనివల్ల ఈప్రాంతాలనుంచి ఎలాంటి అబ్కారీ ఆదాయం లేకుండాపోయింది. ఇందుకు ప్రత్యామ్నాయ రాబడి ఏర్పాట్లుకూడా చేయలేదు. అలాగే కొవిడ్-19 పేరిట లైసెన్సులు రద్దుచేసింది. దీనివల్లకూడా 144 కోట్ల రూపాయలు నష్టం వాటిల్లిందని, సక్రమ వసూళ్లు లేకపోవడం వల్ల కూడా 27 కోట్లు నష్టం వచ్చిందని జోనల్ లైసెన్సులకు ధరావత్తు వసూలుచేయకపోవడం వల్ల కూడా నష్టం వాటిల్లింది. మొత్తంగాచూస్తే 2002.68 కోట్లునష్టం వాటిల్లిందన్న కాగ్ నివేదికలను అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఢిల్లీ ఎక్సైజ్ నిబంధనలకు సంబంధించి 35వ నిబంధనను ఎక్సైజ్ అధికారులు అమలుచేయలేదని, విభిన్న కేటగిరీలకు సంబంధించి ఒకటికిమించి లైసెన్సులు జారీపై ఉన్న నిషేధం అమలుచేయలేదు. హోల్‌సేలర్, రిటైలర్, హెచ్‌సిఆర్ అంటే హోటల్, క్లబ్, రెస్టారెంట్లు వంటి వాటికి ఇచ్చేసారి దీనివల్ల కొందరికి అనుచిత లబ్దిచేకూర్చినట్లయింది. హోల్‌సేలర్ మార్జిన్‌ను ఐదునుంచి 12శాతానికి పెంచారని, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కూడా అవినీతిని నిర్ధారించింది. 12శాతం కమిషన్‌లో 50శాతం ఆప్ నేతలకు కిక్‌బాక్స్‌గా వెళ్లాయి. మార్జిన్‌ను పెంచడంద్వారా ఈ కిక్‌బ్యాక్‌లు పొందారన్నారు. దీనివల్ల వెండార్లు నాణ్యతలేని నాసరికం మద్యం విక్రయించేందుకు వీలు కల్పించారని కాగ్ అభిప్రాయపడింది. స్థానిక రవాణాఖర్చులు కూడా భరించేటట్లు ఒప్పందంచేసినట్లు తేల్చారు. స్థానిక రవాణా ఛార్జిలకు మేలు చేయాలని పంపిణీదారు మార్జిన్‌ను పెంచారని, క్వాలిటీ తనిఖీచేసే ల్యాబ్‌లు కూడా అమలులోకి రాలేదని కాగ్ నిర్ధారించింది. ధరల్లో గుత్తాధిపత్యం, సిండికేటిజం పెంచేసారని ఆరోపించింది. కేవలం ముగ్గురేముగ్గురు హోల్‌సేలర్లు 70శాతం ఢిల్లీలో మద్యం విక్రయానికి అనుమతులు సాధించారని 367 బ్రాండ్ల స్వదేశీతయారీ విదేశి మద్యంను 13 హోల్‌సేల్ లైసెన్సుదారులకే సరఫరా అనుమతులిచ్చారన్నారు. ఇండోస్పిరిట్ 76, మహాదేవ్ లిక్కర్స్ 71, బ్రిండ్‌కో 45 బ్రాండ్లు సరఫరాచేసాయని, ఈముగ్గురు హోల్‌సేలర్లు 71.70 శాతం ఢిల్లీలో విక్రయాల వాటాతో ఉన్నట్లు తేలింది.

మాజీ సిఎం సహా 15 మంది

ఆప్ ఎమ్మెల్యేల సస్పెన్షన్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25: మాజీ ముఖ్యమంత్రి అతిశి మర్లేనాతోపాటు ఆమ్ ఆద్మీపార్టీకి చెందిన 15 మంది ఎమ్మెల్యేలను ఢిల్లీఅసెంబ్లీనుంచి సస్పెండ్ చేసారు. బిజెపి సభ్యులకు ఆప్ ఎమ్మెల్యేలకు మధ్య జరిగిన వాగ్వాదంలో వీరు అనుచితంగా సభలో వ్యవహరించారని ప్రవేశపెట్టిన తీర్మానంపై ఎమ్మెల్యేలను సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ విజేందర్‌గుప్తా తెలిపారు. సీనియర్ ఆప్ నాయకుడు గోపాల్ రాయ్ కూడా వీరిలో ఒకరు. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన కాగ్ నివేదికపై చర్చను ప్రవేశపెడుతున్న క్రమంలోనే ఆప్ సభ్యులకు, బిజెపి ఎమ్మెల్యే మధ్య తీవ్రస్థాయిలో వాగ్యుద్ధమే నడిచింది. ఆప్ ఎమ్మెల్యేల సస్పెన్షన్ తర్వాత సభను మరో రెండురోజులపాటు పొడిగించారు. ఆప్ ప్రభుత్వ హయాంలో కనీసం 12కిపైగా అవినీతి ఆరోపణలు ఉన్నట్లు తేల్చారు. అలాగే ఆర్థికపరమైన అవకతవకలకు పాల్పడినట్లు ఢిల్లీ అసెంబ్లీలో ఆర్థికమంత్రి వెల్లడించారు. అలాగే శీష్‌మహల్ ఆధునీకరణలో కూడా భారీ అవినీతి జరిగిందని ఆరోపించారు. లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా ఢిల్లీ అసెంబ్లీలో చేసిన ప్రసంగం నుంచే ఈ నిరసనలు ప్రారంభం అయ్యాయి. ఆప్ ఎమ్మెల్యేలు జైభీమ్ నినాదాలుచేస్తూ నిరసనలు తెలిపారు. డాక్టర్ అంబేడ్కర్, భగత్ సింగ్ ఫోటోలు కొత్త సిఎం కార్యాలయంలో తొలగించడంపై ఆప్ ఎమ్మెల్యేలు తీవ్ర నిరసన తెలిపారు. ఈ ఫోటోల స్థానంలో ప్రధాని నరేంద్రమోడీ ఫోటోలు ఏర్పాటుచేసినట్లు వారు అభ్యంతరం వ్యక్తం చేసారు. ఆప్ అవాస్తవాలు చెపుతోందంటూ బిజెపి ఈ ఆరోపణలు కొట్టివేసింది. బిజెపి సిఎం గుప్తా కార్యాలయం విడియోలను కూడా విడుదలచేసింది. ముఖ్యమంత్రి డెస్క్ వెనుకభాగంలోనే ఆప్ పరిపాలనలో ఈ ఫోటోలు ఉన్నాయని, వాటిని ఇపుడు సైడ్ వాల్స్‌కు మార్చామని వాటిస్థానంలో మహాత్మాగాంధీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోడీ ఫోటోలు ఉంచామని ప్రకటించింది. ఈ ఫోటోలను యధాస్థానంలో ఉంచేంత వరకూ తమ ఆందోళన కొనసాగుతుందని మాజీ సిఎం అతిశి మండిపడ్డారు.

గతపదేళ్ల పాలనలో జరిగిన అవినీతిని బయటపెడతామని, కాగ్ నివేదికల అవినీతిని ప్రజలకు తెలియజేస్తామన్న భయాలతోనే ఆప్ ఈ విధంగా వ్యవహరిస్తున్నదంటూ డిప్యూటి సిఎం పర్వేష్‌సింగ్ వర్మ, ఢిల్లీ పర్యావరణ మంత్రి మంజీందర్‌సిర్సాలు ఆరోపించారు. కాగ్‌కు సంబంధించిన మొత్తం 14 నివేదికలు బయటపెడతామన్న భయంతోనే అనవసర విమర్శలుచేస్తున్నారని, వారి నిరసనలకు అర్థంలేదని విమర్శించారు.

30 యేళ్లలో 299 మందిపై

అత్యాచారం

ఫ్రాన్స్‌లో ఓ వైద్యుడి నిర్వాకం

పారిస్, ఫిబ్రవరి 25: అమూల్యమైన వైద్య వృత్తిలోఉంటూ ఒకవైద్యుడు అత్యంత క్రూరంగా వ్యవహరించాడు. తనవదనదకు వచ్చే రోగులకు వైద్యంచేయాల్సిందిపోయి వారిపై అత్యాచారాలకు పాల్పడ్డాడు. మూడు దశాబ్దాల్లో ఏకంగా 299 మంది రోగులపై లైంగిక హింసకు పాల్పడినట్లు తేలింది. వీరిలో ఎక్కువమంది చిన్నారులే కావడం మరింత విచారకరం. ఫ్రాన్స్‌లో ఆలస్యంగా వెలుగుచూసిన ఈకేసులో నిందితుడైన 74 ఏళ్ల జోయెల్ లి స్కొర్నెక్‌పై విచారణసాగుతోంది. ఫ్రాన్స్‌లోని బ్రిటానీ ప్రాంతంలో నిందితుడు జోయెల్ ఆసుపత్రి సర్జన్‌గా ఉండేవాడు. 30 ఏళ్లపాటు తనవద్దకు వచ్చేరోగులపై ఆతడు ఈ దారుణాలకు పాల్పడినట్లు దర్యాప్తులో తేలింది. వారు మత్తులో ఉండగానే లైంగిక దాడిచేసాడు. 2017లో ఈ ఉదంతం వెలుగులోకి వచ్చింది. తన పొరుగింట్లోని ఒక ఆరేళ్ల చిన్నారిపై అసభ్యంగా ప్రవర్తించడంతో జోయెల్‌పై కేసు నమోదయింది. ఈ కేసు దర్యాప్తునిమిత్తం పోలీసులు ఆతడి ఇంట్లో సోదాలుచేస్తే ఏకంగా మూడు లక్షలకు పైగా ఫోటోలు లభించాయి. 650కిపైగా అశ్లీల విడియోలు ఉన్నాయి. నిందితుడి మానసిక ప్రవర్తనపై పోలీసులు నివ్వెరపోయారు. అందరి వివరాలను తనడైరీలో నోట్‌చేసుకునేవాడు. 2020లో కోర్టుజోయెల్‌ను దోషిగా తేల్చి 15 ఏళ్లజైలుశిక్ష విధించింది. ఈకేసు మరింతలోతుగా దర్యాప్తుచేస్తే ఆతడి పాపాల చిట్టా బయటపడింది. దర్యాప్తు నివేదికను చూస్తే 1989 నుంచి 2014 మధ్యలో 158 మంది అబ్బాయిలు, 141 మంది అమ్మాయిలపై ఆతడు అత్యాచారానికి పాల్పడినట్లు న్యాయస్థానంలో తెలిపాడు. వీరిలో అత్యధికులు చిన్నారులేనన్నాడు. నేను చాలా క్రూరమైన పనులుచేసా. నా చర్యలకు పూర్తి బాధ్యత వహిస్తున్నా అని జోయెల్ అంగీకరించాడు. ప్రస్తుతం విచారణసాగుతోంది. దోషిగా తేలిస్తే 20 ఏళ్ల శిక్షపడే అవకాశం ఉంది.

మరో భాషా యుద్ధానికి సిద్ధం

తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్

చెన్నై, ఫిబ్రవరి 25: లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ స్పందించారు. ఈ అంశం దక్షిణాది రాష్ట్రాలపై వేలాడుతున్న కత్తి అని వ్యాఖ్యానించారు. చెన్నైలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలోని లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనపై చర్చించేందుకు మార్చి 5న అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. జనాభాను నియంత్రించడం భారత్ ముందున్న అతిపెద్ద లక్ష్యం. ఇందులో తమిళనాడు విజయం సాధించింది. అయితే తక్కువ జనాభా ఉండడం వల్ల పార్లమెంట్ సీట్లు తగ్గే అవకాశంఉంది. ఈ పరిస్థితిని రాష్ట్రం ఎదుర్కొంటోంది. ఒకవేళ సీట్లు తగ్గితే 39 కాకుండా 31మంది ఎంపిలు మాత్రమే ఉంటారు అని పేర్కొన్నారు. జాతీయ విద్యావిధానంలో భాగమైన త్రిభాషా సూత్రం అమలుపై తమిళనాడు, కేంద్ర ప్రభుత్వాల మధ్య వివాదం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ అంశాన్ని ఉద్దేశిస్తూ స్టాలిన్ మరోసారి మాట్లాడారు. మరో భాషా యుద్ధం చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. కాగా నూతన విద్యావిధానం ద్వారా హిందీని బలవంతంగా రుద్దుతున్నారంటూ రాష్ట్రానికి రావాల్సిన నిధులను నిలిపేశారని గతంలో స్టాలిన్ ప్రభుత్వం ఆరోపించింది. భాషలను రాజకీయ కోణంలో చూడవద్దంటూ కేంద్రాన్ని కోరింది. తమిళనాడుతో పెట్టుకోవద్దంటూ స్టాలిన్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై ఇటీవల స్పందించిన ప్రధాని మోడీ భారతీయ భాషల మధ్య మంటలె పెట్టొద్దంటూ హితబోధ చేశారు. దేశ భాషల మధ్య ఎన్నడూ వైరం లేదని అవన్నీ పరస్పరం చేయూతనందించుకుంటూ సుసంపన్నమయ్యాయని తెలిపారు.

ఆరుగురిని హత్యచేసిన కిరాతకుడు

తిరువనంతపురం, ఫిబ్రవరి 25: కేరళలోని తిరువనంతపురం సబర్బన్ ప్రాంతంలో ఒక 23ఏళ్ల యువకుడు పోలీస్ స్టేషన్‌కు వచ్చి తాను ఆరుగురిని హత్యచేసానని చెప్పి లొంగిపోయిన ఉదంతం పోలీసులను ఆశ్చర్యపరిచింది. ఆఫన్ అనే ఈ యువకుడు మొత్తం తన తల్లి, బామ్మ, తన ప్రియురాలు, 13 ఏళ్ల తమ్ముడిని కూడా హత్యచేసినట్లు వెల్లడించారు. కేన్సర్‌రోగి అయిన తల్లిని కూడా దారుణంగా హత్యకు పూనుకున్నాడని ఆమెను ఆసుపత్రిలో చేర్చామని, ప్రస్తుతం పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు. ఆఫన్ వెంజరమూడులో మూడు ఇళ్లకు వెళ్లాడు. ఈ ఇళ్లలోని వారినే దారుణంగా హత్య చేసాడు. తన తండ్రికి దుబాయిలో షాపు ఉందని, అయితే 75 లక్షలమేర అప్పులుచేసాడని, తానుకూడా ఈ అప్పుల్లో భాగం కావాల్సి వచ్చిందని, తనను ఎవ్వరూ ఆదుకునేందుకు కూడా ఇష్టపడలేదని చెప్పాడు. అయితే ఆతడి ప్రియురాలిని ఈ ఉదంతంలోకి ఎలా తెచ్చాడన్నదే పోలీసులకు అంతుబట్టడంలేదు. ముందు తన తల్లి, ప్రియురాలిపై దాడిచేసాడని, పదునైన ఆయుధంతో దాడికి దిగి తన 13 ఏళ్ల తమ్ముడిని కూడా సుత్తితో కొట్టి హత్యచేసాడన్నారు. ఇరుగుపొరుగు వాసులు మాట్లాడుతూ 23 ఏళ్ల ఈ యువకుడు ఎంతో మంచివాడిగా మెసిలేవాడని ఇంతటి క్రూరత్వం ఎలా వచ్చిందని ఆశ్చర్యపోతున్నారు.

ఆఫన్ ఇంటివద్దనే ఒక మహిళ టీషాపు నడుపుతోంది. ఆమెకు ఆఫన్ సోదరుడు అంటే ఎంతోప్రేమగా చూసుకునేది. ఈఉదంతం తెలిసి ఆమెకూడా ఆశ్చర్య పోయిందని పోలీసులు తెలిపారు. తన ఇంటినుంచి వెళ్లిన తర్వాత ఆఫన్ తన మేనమామ ఇంటికివెళ్లి ఆతడితో పాటు ఆయన భార్యతో కూడా గొడవపడి ఇరువురినీ హత్య చేసాడు. తన బామ్మ ఇంటికి వెళ్లి అక్కడ ఆమెను కూడా పదునైన ఆయుధంతో చంపివేసాడు. ఆ తర్వాత వెంటనే వెంజరమూడు పోలీస్‌స్టేషన్‌కువెళ్లి లొంగిపోయాడని ప్రస్తుతం ఆతనిమానసిక పరిస్థితిని అంచనా వేస్తున్నామని, కేసునమోదుచేసి దర్యాప్తుచేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టం కోసం ఆసుపత్రులకు తరలించినట్లు విజంరామూడు పోలీసులు తెలిపారు.

రష్యా-ఉక్రెయిన్ మధ్య కాల్పుల విరమణ సాధ్యమే

ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్

ప్యారిస్, ఫిబ్రవరి 25: రష్యా-ఉక్రెయిన్ మధ్య పోరు ముగింపు దశకు చేరిందన్న సంకేతాలు బలంగా వెలువడుతున్నాయి. తాజాగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సమావేశం ముగిసిన తర్వాత ఫ్రాన్స్ అధినేత ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ 'ఫాక్స్ న్యూస్'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసక్తిర వ్యాఖ్యలు చేశారు. మరికొన్ని వారాల్లో రష్యా-ఉక్రెయిన్ మధ్య కాల్పుల విరమణ సాధ్యమేనని పేర్కొన్నారు. కానీ, ఇందుకోసం మాస్కో నుంచి బలమైన సెక్యూరిటీ గ్యారెంటీలు అవసరమని వెల్లడించారు. దీంతోపాటు చర్చలు సమయంలో క్రెమ్లిన్‌తో ట్రంప్‌సహా మిగిలిన నేతలు మొత్తం అప్రమత్తంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. '2014 నుంచి మనకు రష్యాతో ఓ కాల్పుల విరమణ ఒప్పందం ఉంది. దానిని ప్రతిసారి ఉల్లంఘించారు. ఏ శాంతి ఒప్పందంలోనైనా ఉక్రెయిన్ పూర్తిగా లొంగిపోకూడదు. పుతిన్ ఏ ఒప్పందానికైనా వెనుక సెక్యూరిటీ గ్యారెంటీలు అవసరం. ట్రంప్ రెండో విడత ఎంపికై శ్వేతసౌధంలో అడుగుపెట్టడమే కీలక మలుపు. కొన్ని వారాల్లో ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ సాధ్యమని నమ్ముతున్నాను. మరో 30 మంది ఐరోపా నేతలు, మిత్రులతో చర్చలు జరిపాను. వారు కూడా ఉక్రెయిన్‌కు సెక్యూరిటీ గ్యారెంటీ విషయంలో సానుకూలంగా ఉన్నారు. బ్రిటన్ ప్రధాని స్టార్మర్‌తో కలిసి ఆ ప్రాంతంలోకి దళాలను పంపడంపై పనిచేస్తున్నాం. అవి సరిహద్దుల్లోకి వెళ్లవు.. యుద్ధంలో పాల్గొనవు.. కానీ, ఒప్పందం ప్రకారం కొన్ని ప్రాంతాల్లో మాత్రం శాంతిని కొనసాగించడానికి అవి ఉంటాయి' అని మేక్రాన్ పేర్కొన్నారు. యుద్ధాన్ని వీలైంత వేగంగా ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ఫ్రాన్స్ అధినేత మేక్రాన్ చర్చలు జరిపారు.

కెనడా, మెక్సికోపై భారీగా అమెరికా సుంకాలు

మార్చి 4 నుంచి అమలులోకి: ట్రంప్

వాషింగ్టన్, ఫిబ్రవరి 25: అమెరికా అతిపెద్ద వాణిజ్య భాగస్వాములైన కెనడా, మెక్సికోలపై 25 శాతం సుంకాలు విధించే ఆర్డర్లపై ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే సంతకం చేసిన విషయం తెలిసిందే. ఈ సుంకాలు మార్చి 4నుంచి అమలులోకివస్తాయని తాజాగా ప్రకటిం చారు. ఇందులో ఎలాంటి మార్పు ఉండబోదని స్పష్టం చేశారు. వాస్తవానికి ఈ టారిఫ్‌లు ఈ నెల 4 నుంచే అమలు కావాల్సి ఉంది. మెక్సికో అధ్యక్షుడు క్లాడియా షీన్ బామ్, కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో అమెరికా అధ్యక్షుడితో చర్చలు జరిపిన తర్వాత ఇరుదేశాలపై విధించిన అదనపు సుంకాలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ట్రంప్ మరో ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకాలు చేశారు.ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్‌తో కలిసి విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ ట్రంప్ ఈ ప్రకటన చేశారు. ఇన్నాళ్లు కెనడా, మెక్సికోలే కాకుండా చాలా దేశాలు తమపై అధిక సుంకాలు విధించాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి తాను ఆ దేశాలను తప్పుబట్టనని అయితే అందుకు అవకాశం ఇచ్చిన అమెరికా ప్రభుత్వా నిదే తప్పని అన్నారు. ఇకపై ప్రపంచ దేశాలపై తాము విధించే సుంకాలు కొనసాగుతాయని తెలిపారు. తమపై అధిక సుంకాలు విధించే వారి నుంచి టారిఫ్‌లు పొందడం సరైన చర్చే అని సమర్థించుకున్నారు. తన నిర్ణయాల ద్వారా అమెరికా మళ్లీ సుసంపన్న దేశంగా మారుతుం దని ఆశాభావం వ్యక్తం చేశారు.

అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తమ పొరుగు దేశాలైన మెక్సికో, కెనడాలతోపాటు చైనాపైనా సుంకాల కొరడా ఝుళిపించారు. దీర్ఘకాలిక మిత్రదేశాలైన కెనడా, మెక్సికోల నుంచి తాము దిగుమతి చేసుకునే ఉత్పత్తులపై 25 శాతం చొప్పున, చైనా నుంచి వచ్చే అని ఉత్పత్తులపై 10 శాతం సుంకం విధిస్తూ ఆర్డర్లపై సంతకం చేశారు. అంతే కాకుండా వలసలు, డ్రగ్స్ అక్రమ రవాణాను సరి హద్దుల్లోనే కట్టడి చేయడంలో విఫలమైతే అమెరికాలో 51వ రాష్ట్రంగా కెనడా చేరాలని ట్రూడోకు చురకలు అంటించారు. దీంతో మెక్సికో, కెనడా..ప్రతీకార చర్యలకు దిగాయి.

అమెరికా ఉత్పత్తులపై తామూ 25 శాతం సుంకం విధించనున్నట్లు కెనడా ప్రధానమంత్రి జస్టిస్ ట్రూడో ప్రకటించారు. అయితే అమెరికా విధిస్తున్న టారిఫ్‌లు ద్రవ్యోల్బ ణాన్ని మరింత దిగజార్చే అవకాశం ఉందని.. ఉత్తర అమెరికా ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తాయని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. నిత్యావసరాల ధరలు మరింతపెరిగి, అమెరికన్ల కష్టాలు రెట్టిం పవ్వొచ్చని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిణామంతో అమెరికా ఆర్థిక వృద్ధి మందగించే అవకాశాలున్నాయని యేల్‌లోని బడ్జెట్ ల్యాబ్ విశ్లేషించింది.

వివేక్! మా మద్దతు నీకే..

ప్రకటించిన ట్రంప్, ఎలాన్ మస్క్

వాషింగ్టన్, ఫిబ్రవరి 25: భారత సంతతికి చెందిన అమెరికన్ వివేక్ రామస్వామి ఒహాయో గవర్నర్ అభ్యర్థిత్వానికి వేగంగా మద్దతు సమకూరుతోంది. తాజాగా దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, డోజ్ సారథి ఎలాన్‌న మస్క్‌లు అతనికి అండగా నిలిచారు. రామస్వామి ఒహాయోను కచ్చితంగా ఉన్నతస్థానంలో ఉంచుతారని విశ్వాసం వ్యక్తం చేశారు.

ట్రంప్ ట్రూత్ సోషల్‌లో మంగళవారం స్పందిస్తూ.. 'గొప్ప రాష్ట్రమైన ఒమాయో గవర్నర్ పదవికి వివేక్ రామస్వామి పోటీ పడుతున్నారు. అతడు నాకు బాగా తెలుసు. ప్రత్యర్థిగా ఉన్నాను కూడా. రామస్వామిలో ఏదో ప్రత్యేకత ఉంది. కుర్రాడు, తెలివైనవాడు. మన దేశాన్ని నిజంగా ప్రేమించే చాలా మంచి వ్యక్తి వివేక్. అతడు ఒహాయోకు గొప్ప గవర్నర్ అవుతాడు. రాష్ట్రాన్ని ఎప్పుడూ వెనకపడనీయడు. నా సంపూర్ణ మద్దతు అతడికి ఉంది' అని పేర్కొన్నారు. మరోవైపు ఎలాన్ మస్క్ కూడా రామస్వామికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టారు. 'గుడ్‌లక్, నీకు నా సంపూర్ణ మద్దతు ఉంటుంది' అని పేర్కొన్నాడు. దీనికి వివేక్ స్పందిస్తూ ధన్యవాదాలు తెలిపారు. బయోటెక్ పారిశ్రామికవేత్త అయిన రామస్వామి 2024 అధ్యక్ష ఎన్నికల బరిలో దిగి అమెరికా దృష్టిని ఆకర్షించారు. కానీ, మధ్యలో వైదొలిగి ట్రంప్‌నకు పూర్తి మద్దతు ప్రకటించారు. ఎన్నికలు ముగిసిన తర్వాత డోజ్ సంయుక్త సారథిగా ఆయన్ను ట్రంప్ ప్రకటించారు. కానీ, వివిధ కారణాలతో ఆ బాధ్యతలు స్వీకరించకుండా ఒహాయో గవర్నర్ పదవిపై ఆసక్తి కనబర్చాడు. తాజాగా తన అభ్యర్థిత్వాన్ని బహిరంగంగానే ప్రకటించారు. అపలాచియాకు చెందిన నల్లజాతి పారిశ్రామికవేత్త హీథర్ హిల్, వైద్యవిభాగం మాజీ డైరెక్టర్ డాక్టర్ ఎమీ ఏక్షన్ (డెమోక్రాట్) గవర్నర్ పదవి బరిలో దిగుతున్నారు.

సిబ్బంది భుజంపై చేయివేసినందుకు

మంత్రిపదవికి రాజీనామా

వెల్లింగ్టన్, ఫిబ్రవరి 25: తన మంత్రిపదవికి రాజీనామాచేసినట్లు న్యూజిలాండ్ నాయకుడు ఆంద్రూ బేలీ తెలిపారు. ఒక చర్చలోభాగంగా సిబ్బంది భుజంపై చేయివేసినందుకు ఆయన పదవి ఊడింది. ఆ సమయంలో తన ప్రవర్తన అహంకారపూరితమైనదేనని బేలీ అంగీకరించారు. అలాప్రవర్తించినందుకు క్షమించండి. చర్చల్లో మునిగిపోయి సిబ్బంది భుజంపై చేయి వేసాను. అది సరైంది కాదు ఈ వ్యవహారంపై కేసు కూడా నమోదయిందని బేలీ మీడియాకు తెలిపారు. క్రిస్టఫర్ లక్సన్ నేతృత్వంలోని న్యూజిలాండ్‌ప్రభుత్వంలో వాణిజ్యమంత్రిగా బేలీ పనిచేసారు. ఈనెల 18వ తేదీ ఈఘటన జరిగింది. ఇప్పటికే ఆయన రాజీనామాను ఆమోదించినట్లు లక్సన్ తెలిపారు.

ఇక తాను మంత్రిపదవికి రాజీనామాచేసినా ఎంపిగా కొనసాగుతానని ఆంద్రూ వెల్లడించారు. ఇదిలా ఉంటే కొన్ని నెలల క్రితం కూడా అమర్యాదపూర్వకంగా వ్యవహరించినందుకు విమర్శలు ఎదుర్కొన్నారు. గత అక్టోబరులో జరిగిన ఒక కార్యక్రమానికి ఆయన తాగి వచ్చారని కించపరిచేలా మాట్లాడారని ఒక వర్కర్‌ఫిర్యాదుచేసారు. నామాటలను తప్పుగా అర్థంచేసుకున్నారని అన్నారు. ఆసమయంలో నేను తాగలేదని అంటూ ఈ నేత క్షమాపణలు చెప్పాల్సి వచ్చింది.

కెనడా వీసానిబంధనలు కఠినతరం

టొరంటో, ఫిబ్రవరి 25: కెనడా ప్రభుత్వం వలసదారుల నిబంధనల్లో సమూల మార్పులు తెచ్చింది. ఇమ్మిగ్రేషన్ అండ్‌రెఫ్యూజీ ప్రొటెక్షన్ రెగ్యులేషన్స్ పేరుతో రూపొందించిన ఈ నిబంధనలు జనవరి 31నుంచి అమలులోకి వచ్చాయి. వీటిద్వారా బోర్డర్ అధికారులకు మరిన్ని అధికారాలు వచ్చాయి. ఎలక్ట్రానిక్ ట్రావెల్ ఆథరైజేషన్స్ టెంపరరీ రెసిడెంట్ వీసా వంటి డాక్యుమెంట్లను రద్దుచేసే అధికారం బోర్డర్ అధికారులకు ఉంది. ఇతర దేశాలనుంచి కెనడాకు విద్య, ఉద్యోగాలు తాత్కాలిక బసకోసం వెళ్లేవారిపై మరీముఖ్యంగా భారతీయులపై ఈప్రభావం పడుతుంది. కెనడాలో సుమారు 4.5 లక్షలమందివరకూ భారతీయులు నివసిస్తున్న సంగతి తెలిసిందే. వివిధకారణాలు చూపించి ఐటిఎ, టిఆర్‌వి, వర్క్‌పర్మిట్, స్టడీ పర్మిట్లను కెనడా ఇమ్మిగ్రేషన్ సరిహద్దు అధికారులు రద్దుచేయవచ్చు. తప్పుడు సమాచారం ఇవ్వడం క్రిమినల్ రికార్డు ఉండటం వంటి కారణాలను చూపి రద్దుచేయవచ్చు. నిర్ణీత గడువు ముగిసిన తర్వాత కెనడా నుంచి తిరిగి వెళ్లిపోతానని వీసాదారు సంబంధిత అధికారికి నమ్మకం కలిగే విధంగా చెప్పలేకపోయినా ఆపర్మిట్‌ను రద్దుచేయవచ్చు. పర్మిట్లు రద్దయితే కెనడా నౌకాశ్రయాల్లోకి ప్రవేశించే అవకాశం ఉండదు. దీనితో ఇపుడు అమెరికా బిలియనీర్ ఎలాన్ మస్క్ కెనడా పౌరసత్వానికి ఎసరు తెచ్చిపెట్టింది. మస్క్ కెనడా పౌరసత్వం రద్దు చేయాలని 1.5 లక్షలమంది పార్లమెంటరీ పిటిషన్‌పై సంతకంచేసారు. డొనాల్డ్‌ట్రంప్‌నకు సలహాదారు డోజ్‌హెడ్‌గా ఉన్న మస్క్ కెనడా జాతీయ ప్రయోజనాలకు వ్యతిరేకంగాపనిచేసున్నారంటూ హౌస్‌ఆఫ్ కామన్స్‌లో పార్లమెంటరీ పిటిషన్ దాఖలుచేసారు. మస్క్ కెనడా పాస్‌పోర్టు,పౌరసత్వాన్ని వెంటనే రద్దుచేయాలని ప్రధాని జస్టిన్‌ట్రూడోను పిటిషన్‌లోకోరారు.

జిల్లాను ప్రమాద రహిత పారిశ్రామిక హబ్ గా తీర్చిదిద్దాలి

జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్

అనకాపల్లి, ఫిబ్రవరి 25, ప్రభాత వార్త :

ఫ్యాక్టరీలలో భద్రతా చర్యలు, నిబంధనలు తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. జె.ఎన్.పి.సి. పరవాడ లోగల ఫ్యాక్టరీలలో భద్రత ప్రక్రియ పై మంగళవారం జరిగిన వర్కుషాపుకు జిల్లా కలెక్టరు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆ కార్యక్రమం నకు హాజరైనటువంటి వివిధ ఫ్యాక్టరీల ప్రతినిధులను ఉద్దేశించి జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఫ్యాక్టరీలలో తీసుకోవలసిన భద్రతా చర్యలు గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని, వాటిని తప్పకుండా పాటించాలని సూచించారు. అనకాపల్లి జిల్లా పారిశ్రామిక హబ్ గా అభివృద్ధి చెంది, ఎటువంటి ప్రమాదం జరగకుండా 'జీరో యాక్సిడెంట్' నినాదంతో ప్రతి యాజమాన్యం పనిచేయాలని సూచించారు. ఫ్యాక్టరీ, కార్మికుల భద్రతలో భాగంగా ప్రతి ఒక్క కార్మికుడు కలిసికట్టుగా యాజమాన్యంతో సహకరించి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చూడాలని సూచించారు. ఈ భద్రతా ప్రక్రియ లో భాగంగా ప్రతి కెమికల్ ఫ్యాక్టరీ నందు జరుగుచున్న ప్రక్రియ పై వివిధ ప్రమాదాల గుర్తింపు అధ్యయనాలు చేయించి వాటికి తగు విధమైన భద్రతా వ్యవస్థలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగ పరచుకుని ఆ ఫ్యాక్టరీలో పనిచేసే మిగతా కార్మికులకు వాటిని వివరించి, భద్రతా చర్యలను పటిష్ట పరచుకోవలసినదిగా కోరారు. అనకాపల్లి జిల్లాను ప్రమాద రహిత పారిశ్రామిక హబ్ గా తీర్చిదిద్దాలని పరిశ్రమల యాజమాన్యానికి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జెఎన్ పీసీ సెక్రెటరీ శెట్టి సుబ్బారావు, ఎస్.ఓ.హెచ్.ఎస్ ప్రెసిడెంట్ రామ్ సుబ్బారావు, జాయింట్ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, విశాఖపట్నం జే.శివశంకర్ రెడ్డి, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, విజయనగరం జీ.వీ.వీ.ఎస్ నారాయణ, అచ్యుతాపురం ఇండస్ట్రీ అసోసియేషన్ ప్రెసిడెంట్ మన్నే ప్రసాద్, వివిధ ఫ్యాక్టరీల ప్రతినిధులు, సుమారు 170 మంది మరియు సేఫ్టీ నిపుణులు పాల్గొన్నారు.

ఆర్.బి.ఐ. మాజీ గవర్నర్‌కు జిల్లా కలెక్టర్ ఆత్మీయ స్వాగతం

విశాఖపట్నం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:

భారత రిజర్వ్ బ్యాంక్ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావుకు విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆత్మీయ స్వాగతం పలికారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్ కళాశాల క్యాంపస్‌లోని డాక్టర్ వై.వి.ఎస్. మూర్తి ఆడిటోరియంలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొనేందుకు మంగళవారం నగరానికి వచ్చిన ఆయన్ని మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ ఆహ్వానించారు. ఈ క్రమంలో దువ్వూరి సుబ్బారావు కలెక్టరేట్ కు వెళ్లి కాసేపు కలెక్టర్ తో వివిధ అంశాలపై మాట్లాడారు. అనంతరం ఏయూకు చేరుకున్నారు.

'మిలీనియం' ఆధ్వర్యంలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ క్యాంపస్ డ్రైవ్

విశాఖపట్నం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:

డిజిటల్ పరివర్తనకు పెరుగుతున్న డిమాండ్ కారణంగా భారతీయ సాఫ్ట్‌వేర్ మార్కెట్ గణనీయమైన వృద్ధిని సాధిస్తోంది అని మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ సెంట్రల్ మేనేజర్ వరద రవి కుమార్ అన్నారు. మంగళవారం ద్వారకానగర్ క్యాంపస్‌లో క్యాంపస్ డ్రైవ్ కోసం పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఇటీవలి నివేదికల ప్రకారం, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లకు బలమైన డిమాండ్ కారణంగా 2025లో భారతదేశ సాఫ్ట్‌వేర్ పరిశ్రమ బలమైన వృద్ధిని సాధిస్తుందని ఆయన అన్నారు. విశాఖపట్నంలోని భార్గో ఇన్నోవేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఐటీ సెజ్‌తో మరో క్యాంపస్ డ్రైవ్‌ను మార్చి ఒకటో తేదీన ద్వారకానగర్‌లోని మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్‌లో నిర్వహిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. దీని ద్వారా విద్యార్థులకు అసోసియేట్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ పాత్రలో దాదాపు 50 నియామకాలు ఉన్నాయి. విశాఖపట్నంలోని యలమంచిలి సాఫ్ట్‌వేర్ ఎక్స్‌పోర్ట్స్‌తో క్యాంపస్ డ్రైవ్ గత వారం ఏ డబ్ల్యూ ఎస్ / డి ఓ పీ ఎస్ ఇంజనీర్ల కోసం నిర్వహించామని అని తెలిపారు, ఇందులో 25 మంది అభ్యర్థులు ఎంపికయ్యారని ఆయన తెలిపారు. మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ తన సొంత, బయటి ప్రాంతాల నుండి నైపుణ్యం కలిగిన అభ్యర్థులను అందించడంలో ఉన్న ట్రాక్ రికార్డ్‌తో, ప్లేస్‌మెంట్ డ్రైవ్‌ల కోసం ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీలు మాతో జతకట్టాయని ఆయన అన్నారు. మెకానికల్ మరియు సివిల్ స్ట్రీమ్‌లకు కూడా ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లను నిర్వహించడానికి మిలీనియం ప్రఖ్యాత కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకుందని కూడా ఆయన అన్నారు. 2023-24 విద్యా సంవత్సరం నుండి 60% మార్కులతో బి.టెక్ (సిఎస్ఇ) విద్యార్థులు మరియు కంప్యూటర్ సైన్స్, సి, పైథాన్, . నెట్ ఫ్రేమ్‌వర్క్, ఎస్ టి ఎమ్ ఎల్, సి ఎస్ ఎస్ లేదా జావాస్క్రిప్ట్‌లలో మంచి నైపుణ్యం కలిగిన ఇతర గ్రాడ్యుయేట్లు ఈ క్యాంపస్ డ్రైవ్‌కు అర్హులు అని మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ హెచ్ఆర్ ఎగ్జిక్యూటివ్ జి.సాగర్ అన్నారు. విశాఖపట్నంలోని భార్గో ఇన్నోవేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఒక ప్రముఖ ఐటి & బిజినెస్ సొల్యూషన్స్ ప్రొవైడర్ అని ఆయన అన్నారు. ఆసక్తిగల విద్యార్థులు మార్చి ఒకటో తేదీన ద్వారకానగర్‌లోని వారి క్యాంపస్‌కు నేరుగా రావచ్చు లేదా వారి రెజ్యూమ్‌లను hr@millenniumsoftsol.com పంపాలన్నారు. డ్రైవ్‌కు ఎటువంటి రిజిస్ట్రేషన్ ఫీజు లేదని, గరిష్టంగా విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. మరిన్ని వివరాల కోసం అభ్యర్థులు వారి వెబ్‌సైట్ www.millenniumsoftsol.comని సందర్శించవచ్చు లేదా 9248753098 లో సంప్రదించవచ్చు. ఈ కార్యక్రమంలో హెచ్.ఆర్ ఎగ్జిక్యూటివ్ కె.దివ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు

రహదారుల భద్రతకు అవగాహన కల్పించాలి - జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

విశాఖపట్నం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అన్నారు. మంగళవారం కలెక్టర్ సమావేశ మందిరంలో నగర పోలీస్ కమీషనర్ శంఖబ్రత బాగ్చితో కలసి రహదారి భద్రత కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గత సంవత్సరం విశాఖ జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాల ద్వారా సంభవించిన మరణాలు క్షతగాత్రుల వివరాలను, వారికి ప్రభుత్వం తరపున అందజేసిన వివరాలు గూర్చి అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా గుర్తు తెలియని వాహనాల ద్వారా ప్రమాదానికి గురైన బాధితులకు అందుతున్న పరిహారం గురించి సమావేశంలో చర్చించారు.ఈ సందర్భంగా ప్రమాదాల నివారణకు చేపడుతున్న చర్యల గూర్చి కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో మేజర్ రోడ్లలో స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు, పాఠశాల, కళాశాలల పరిసర ప్రాంతాలలో స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు చేయవలసిందిగా జివియంసి అధికారులను ఆదేశించారు. రోడ్ల పై జీబ్రా మార్కింగ్, రోడ్డుకు ఇరువైపులా మార్కింగ్ లు ఏర్పాటు చేయాలన్నారు. పనిచేయని ట్రాఫిక్ సిగ్నల్స్ ను వెంటనే వినియోగంలోకి తీసుకురావాలన్నారు. అవసరమైన చోట బస్ షెల్టర్ల ఏర్పాటుతో పాటు భారీ వాహనాలు నిలిపేందుకు ట్రక్-బేలు ఏర్పాటు చేసేందుకు జివియంసి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలో అనుమతించబడిన హోర్డింగ్ లు మాత్రమే ఉండాలని, ప్రమాదకరమైన అనుమతి లేని హోర్డింగులు , బ్యానర్లు తదితర ప్రకటనలను తొలగించాలన్నారు. నగరంలో ఫుట్ పాత్ లు ఆక్రమణలకు గురి కాకుండా ప్రజలు వినియోగించుకునేలా పోలీస్ , జివియంసి అధికారులు సంయుక్తంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రధాన కూడళ్లతో పాటు అవసరమైన చోట సిసి కెమోరాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. రోడ్డు మధ్యలో ఉన్న చెట్ల వల్ల రోడ్లపై వాహనదారులకు లైటింగ్ ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రవాణా అధికారి సిహెచ్ శ్రీనివాసరావు, డిసిపి-2 మేరీ శాంతి, పోలీసు, వైద్యారోగ్య శాఖ అధికారులు , జీవీఎంసీ అధికారులు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్..

ఎలమంచిలి ,ఫిబ్రవరి 25 ,ప్రభాతవార్త:

విజయవాడ ఇంద్రకీలాద్రిపై వెలిసిన కనకదుర్గమ్మ అమ్మవారిని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి దుర్గా మల్లేశ్వరి స్వామికి విశేష పూజలు అర్చనలు అభిషేకాలు నిర్వహించారు. దర్శనం అనంతరం వేద పండితులు ఎమ్మెల్యేను ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు.

కర్రీ శ్రీనివాసరావుపై కేసు పరారీలో ఉన్న వైసిపి నేత కోసం ముమ్మర గాలింపు

నర్సీపట్నం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:

మున్సిపాలిటీ 24వ వార్డుకు చెందిన ధనిమిరెడ్డి మధు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వైసిపి నాయకుడు, కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కర్రీ శ్రీనివాస్ (అలియాస్ తాడిచెట్ల శ్రీను) పై పట్టణ పోలీసులు భారతీయ నాగరిక సహిత (డి ఎన్ ఎస్) చట్టం ప్రకారం నాలుగు సెక్షన్లతో కేసు నమోదు చేశారు. పట్టణ సీఐ గోవిందరావు అందించిన వివరాల ప్రకారం, ఉన్నతమైన పదవిలో ఉన్న వ్యక్తిని చంపుతానని బెదిరించడం, ప్రతిష్టకు భంగం కల్పించడం, భయపెట్టడం వంటి ఆరోపణలపై ఈ కేసు నమోదు చేశారు. సోమవారం అర్ధరాత్రి పోలీసులు శ్రీనివాస్‌ను అరెస్ట్ చేయడానికి అతని ఇంటికి వెళ్లగా, సమాచారం అందుకున్న శ్రీనివాస్ అప్పటికే ఇంటి వెనక గోడ దూకి పరారయ్యాడు. ఇంతకుముందు, ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆక్రమించి భవనం నిర్మించారన్న ఆరోపణలపై రెవెన్యూ అధికారులు సోమవారం శ్రీనివాస్ సోదరుడు సత్తిబాబు పేరిట ఉన్న భవనాన్ని కూల్చివేశారు. ఈ సంఘటనల నేపథ్యంలో కర్రీ శ్రీనివాస్ స్పీకర్ అయ్యన్నపాత్రుడుని అసభ్య పదజాలంతో దూషించడం, బెదిరించడంపై ధనిమిరెడ్డి మధు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఘటనకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా నందిగామ, కర్నూలు, గుత్తి పోలీస్ స్టేషన్లలో ఆయా ప్రాంతాల స్పీకర్ అయ్యన్నపాత్రుడు అభిమానులు ఫిర్యాదులు సమర్పించారు. ప్రస్తుతం కర్రీ శ్రీనివాస్ పరారీలో ఉండగా, పోలీసులు అతని కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

పట్టబద్రుల, ఉపాధ్యాయ ఎన్నికలకు రేపే పోలింగ్

సజావుగా ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం:
ఉపాధ్యాయ నియోజకవర్గంకు 10 మంది, పట్టబద్రుల నియోజకవర్గంకు 35 మంది ఎన్నికల బరిలో:
జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్:

పాడేరు,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:

జిల్లాలో ఈ నెల 27న జరుగనున్న శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం ఉపాధ్యాయ, తూర్పు, పశ్చిమ గోదావరి పట్టబద్రుల నియోజకవర్గాల ఎన్నికల పోలింగ్ సజావుగా నిర్వహించడానికి సర్వం సిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. ఆ రోజు ఉదయం 08.00 గంటల నుండి 04.00 గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. ఐతే 04.00 గంటల సమయానికి లైన్లో ఉన్నవారికి స్లిప్పులు ఇచ్చి వారిని ఓటింగ్ కు అనుమతించడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయ నియోజకవర్గానికి పది మంది, పట్టబద్రుల బరిలో 35 మంది పోటీలో ఉన్నారని తెలిపారు. మైక్రో అబ్జర్వర్లను నియమించడం జరిగిందని, వెబ్ కేస్టింగ్ ఏర్పాటు చేసామని, జిల్లా కేంద్రం నుండి వెబ్ కేస్టింగ్ ను పర్యవేక్షించడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. జిల్లాలో ఉపాధ్యాయ నియోజక వర్గంలో 920 పురుష ఓటర్లు, 568 మంది మహిళా ఓటర్లు కలిపి 1488 మంది ఓటర్లుగా నమోదయ్యారని, వారు ఓటింగ్ లో పాల్గొనేందుకు 11 మండలాలలో ప్రతి మండల కేంద్రంలో పోలింగ్ బూత్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో 50మంది కన్నా తక్కువ ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రం ఒకటి, 51-100 మధ్య ఓటర్లు ఉన్న కేంద్రాలు మూడు, 101-200 మధ్య ఓటర్లు ఉన్న కేంద్రాలు ఆరు, 300-500 మధ్య ఓటర్లు ఉన్న కేంద్రాలు ఒకటి ఉన్నాయి. పాడేరు డివిజన్ ను నాలుగు జోన్లుగా విభజించి నలుగురు జిల్లా స్థాయి అధికారులను సెక్టోరల్ అధికారులను నియమించడం జరిగిందని, 11 మండలాలకు 11 మంది రూట్ అధికారులను నియమించడం జరిగి0దని, రిజర్వ్ సిబ్బందితో కలిపి పోలింగ్, సహాయ పోలింగ్, ఇతర పోలింగ్ అధికారులను 64 మందిని కేటాయించడం జరిగిందని వివరించారు. రిజర్వ్ తో కలిపి 27 బ్యాలెట్ బాక్స్ లు సిద్ధం చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా పట్టబద్రుల నియోజకవర్గంలో 2842 పురుష ఓటర్లు, 1827మంది మహిళా ఓటర్లు కలిపి 4669 మంది ఓటర్లుగా నమోదయ్యారని, వారు ఓటింగ్ లో పాల్గొనేందుకు 11 మండలాలలో ప్రతి మండల కేంద్రంతో పాటు వై రామవరం మండలం డొంకరాయి లో ఒక పోలింగ్ కేంద్రం కలిపి 12 పోలింగ్ బూత్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో 200 ఓటర్లు కన్నా తక్కువ ఉన్న కేంద్రాలు రెండు, 201-400 మధ్య ఓటర్లు ఉన్న కేంద్రాలు ఐదు, 401-600 మధ్య ఓటర్లు ఉన్న కేంద్రాలు మూడు, 601-800 మధ్య ఓటర్లు ఉన్న కేంద్రాలు రెండు ఉన్నాయన్నారు. రంపచోడవరం డివిజన్ ను ఐదు జోన్లుగా, చింతూరు డివిజన్ ను రెండు జోన్లుగా విభజించి జోనల్, రూట్ అధికారులను నియమించడం జరిగిందన్నారు. రిజర్వ్ సిబ్బందితో కలిపి పోలింగ్, సహాయ పోలింగ్, ఇతర పోలింగ్ అధికారులను 72 మందిని కేటాయించడం జరిగిందని వివరించారు. జిల్లా వ్యాప్తంగా పోలింగ్ కేంద్రాల వద్ద వంద మీటర్ల ఫరిదిలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని, బిఎన్ఎస్ఎస్-2023 లోని 163 (2) సెక్షన్ కింద మంగళవారం సాయంత్రం 04.00 గంటల నుండి 27 వ తేదీ సాయంత్రం 06.00 గంటల వరకు ఎటువంటి ర్యాలీలు, ప్రచారాలు నిర్వహించరాదని ఐదుగురు మించి ప్రజలు గుమిగూడ రాదనీ, కర్రలు, కత్తులు, ఆయుధాలు తో తిరగరాదని హెచ్చరించారు. అదేవిధంగా సాయంత్రం 04.00 గంటల నుండి 27 వ తేదీ సాయంత్రం 06.00 గంటల వరకు మద్యం షాపులు సీలు వేసి మూసి వేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. పాడేరు డివిజన్ లో తలారిసింగి ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాటశాలను ఎన్నికల సామగ్రి పంపిణీకి, పోలింగ్ అనంతరం ఎన్నికల సామగ్రి, బ్యాలెట్ బాక్స్ లు తీసుకొనుటకు మరియు తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్ గా ఏర్పాటు చేయడం జరిగిందని, చింతూరు, రంపచోడవరం డివిజన్లలో ఆయా సబ్ కలెక్టర్ కార్యాలయాలు పంపిణీ కేంద్రాలుగాను, రంపచోడవరం సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని రిసెప్షన్, తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్ లుగా కేటాయించడం జరిగిందని కలెక్టర్ వివరించారు.

గ్రీన్ ఎనర్జీ భవనాలకు ఆస్తి పన్నులో రాయితీలు ఇవ్వండి

విశాఖపట్నం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:

రాష్ట్రంలో ఇప్పటి వరకు ఎక్కడా లేని విధంగా గ్రీన్ ఎనర్జీ భవన నిర్మాణాలను ప్రోత్సహించాలని విశాఖ ఐటీ సెజ్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఓ.నరేష్ కుమార్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు విజ్ఞప్తి చేశారు. అమరావతిలో సీఎం చంద్రబాబు నాయుడుని స్వయంగా కలుసుకొని పలు అంశాలపై చర్చించారు. పూర్తిస్థాయి గ్రీన్ ఎనర్జీ, సోలార్ విద్యుత్ వినియోగం, పర్యావరణహిత మొక్కల పెంపకం, కాలుష్య నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటూ నిర్మించే భవనాలకు ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ ప్లాటినం, గోల్డ్ సర్టిఫికెట్లు జారీ చేస్తూ ఉంటుందని నరేష్ కుమార్ సీఎంకు వివరించారు. సుమారు 100 భవనాలను మన రాష్ట్రంలో తొలి దశలో నిర్మించేందుకు ప్రభుత్వం ప్రోత్సహించాలని ఆయన కోరారు. ఇటువంటి భవనాలు నిర్మించుకునే వారికి మూడు సంవత్సరాల పాటు ప్రాపర్టీ టాక్స్ మినహాయింపు ఇవ్వాలని నరేష్ కుమార్, చంద్రబాబు నాయుడుకి వివరించారు. ఇదిలా ఉండగా రాష్ట్రంలో పరిశ్రమలను, పర్యాటక ప్రాజెక్టులను ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న నేపథ్యంలో ఇన్సెంటివ్ల విషయంలో ప్రస్తుత ప్రభుత్వం పెట్టుబడిదారులకు సానుకూలంగా వ్యవహరించాలని నరేష్ కుమార్ సీఎంను కోరారు. గత ప్రభుత్వంలో ఇన్సెంటివులు చాలామందికి అందలేదని ఈ అంశం పారిశ్రామికదారులను నిరుత్సాహపరిచిందని ఆయన వివరించారు. ప్రాజెక్ట్ ఏర్పాటుకు ముందుకు వచ్చిన పెట్టుబడిదారులకు ముందుగానే ఇన్సెంటివ్ ను సర్టిఫికెట్ రూపంలో అందజేస్తే బాగుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సర్టిఫికెట్ను ప్రాజెక్టు నిర్మాణ సమయంలో స్థానిక సంస్థల నుంచి ప్లాన్ కు దరఖాస్తు చేసుకునే సమయంలో ప్రాజెక్టు యాజమాన్యం వినియోగించుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నరేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఆ సర్టిఫికెట్లకు సంబంధించిన మొత్తాన్ని ప్రభుత్వం నేరుగా స్థానిక సంస్థలు చెల్లిస్తే బాగుంటుందని నరేష్ కుమార్ చంద్రబాబు నాయుడుకి విజ్ఞప్తి చేశారు. దీనివలన ప్రాజెక్టులు, పరిశ్రమలు ఏర్పాటు చేసుకునే వారికి కొంత ఉపశమనం లభిస్తుందని ఆయన చెప్పారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందిస్తూ త్వరలోనే తను విశాఖకు రానున్నానని అక్కడ వివిధ వర్గాలతో ఈ అంశంపై చర్చిస్తానని హామీ ఇచ్చినట్లు నరేష్ కుమార్ తెలియజేశారు

అధ్యాపకులతో మద్యం అమ్మించిన చరిత్ర వైసీపీది

వెళ్లి 11 సీట్లకు పరిమితమైన జగన్ ప్రజా తీర్పు నుంచి గుణపాఠం నేర్వకపోవడం విచారకరమన్నారు. సభ్యత్వం పోతుందనే తపనతోనే అసెంబ్లీకి హాజరయ్యారు తప్ప ప్రజా సమస్యల పరిష్కారం కోసం కాదని మాజీ సీఎం వైఖరిని తప్పు పట్టారు. అయిదేళ్ల అధికారంలో ఒకే ఒక్కసారి మీడియా సమావేశాన్ని నిర్వహించిన జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు ఆ మీడియా ద్వారానే ప్రభుత్వంపై పోరాడతానని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఒకప్పుడు వైసీపీ అనే పార్టీ ఉండేదని, తర్వాత చరిత్ర పుటల్లో కలిసి పోయిందని భావితరాల వారు పుస్తకాల్లో చదువుకుంటారని తెలిపారు. వైసీపీ మునిగిపోయిన పడవ అని ఏరోజు ఎవరు ఆ పార్టీ వీడుతారో తెలీని పరిస్థితి నెలకొందని వ్యాఖ్యానించారు. ఆఖరికి ఏ-2 విజయసాయి రెడ్డి కూడా ఆ పార్టీకి గుడ్ బై చెప్పారని, దీనంతటికీ జగన్మోహన్ రెడ్డి ఒక్కరే కారణమన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, కో ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ గండి బాబ్జి పాల్గొన్నారు.

నరక కూపంలా మారిన డొంకరాయి -సీలేరు రహదారి

రహదారి మరమ్మత్తులు ఈ రోడ్డుకు వర్తించవా?
ప్రభుత్వ ఆదేశాలు బే ఖాతరేనా.

చింతూరు ఫిబ్రవరి 25 ప్రభాతవార్త.

ఏపీలో కొలువుదీరిన కొత్త ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా నరక కూపంగా మారిన రహదారులకు తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టడానికి 440 కోట్ల రూపాయలను కేటాయించిన విషయం విధితమే. స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్రాంతి పండగ కు ముందే రాష్ట్రవ్యాప్తంగా గో తులు పడ్డ రహదారులకు మరమ్మత్తులు చేపడతామని ప్రకటించారు. దాదాపు రాష్ట్రవ్యాప్తంగా రహదారులకు మరమ్మత్తులు చేపట్టినా అల్లూరి జిల్లాలోని డొంకరాయి సీలేరు మధ్యలో ఉన్న 30 కిలోమీటర్ల రహదారికి మాత్రం మరమ్మత్తులు చేపట్టలేదు. ఇది ఆర్ అండ్ బి శాఖ నిర్లక్ష్యమా, ముఖ్యమంత్రి ఆదేశాలను బేఖాతరు చేయడమో తెలియదు కానీ శివరాత్రి పండగ రోజుకి కూడా ఈ రహదారిపై ఎక్కడ మరమ్మతులు చేపట్టిన దాఖలాలు లేవు. రహదారి నామరూపాలు లేకుండా పోయింది.రాష్ట్రానికి ఆయువుపట్టు, రాష్ట్ర ఆదాయానికి ప్రధాన వనరులు అయినా మూడు జల విద్యుత్ ప్రాజెక్టులను కలిపే ఈ రహదారి ఇంత నిర్లక్ష్యానికి గురి కావడంతో ఈ రహదారి పై ప్రయాణం నరక కూపంలా మారింది. అధికారుల నిర్లక్ష్య వైఖరిన, ప్రభుత్వం దృష్టికి ఈ రహదారి వెళ్ళలేదో కానీ ఈ రహదారి పై ప్రయాణం మాత్రం నరకం చూపిస్తుంది.కారు నడిపే వాళ్లకు కన్నీళ్ళే. ఇది ఈ రహదారి దుస్థితి. తెలంగాణలోని భద్రాచలం, ఛత్తిస్ ఘడ్ ప్రాంతలను సీలేరు, పాడేరు ప్రాం తలతో కలిపే ఏకైక రహదారి ఇది. సో అధికారులు స్పందించి తక్షణమే ఈ రహదారి మరమ్మతులు చేయాలసిన అవసరం ఉంది. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈ కథనం.

విజయవంతంగా ఎపోతేక్- 2 కే 25

సెర ఫార్మా ఫారం అధ్యక్షులు టి.వి. నారాయణ ప్రధాని అతిథిగా పాల్గొన్నారు విద్యార్థులు ఎల్లప్పుడూ పెద్దగా ఆలోచించండి, పెద్ద లక్ష్యాన్ని పెట్టుకొని, గొప్ప విజయాలను సాధించాలని సూచించారు. అని ప్రోత్సహిస్తూ కీలక ప్రసంగాన్ని అందించారు. 21వ శతాబ్దం ఫార్మసీకి చెందిందని తెలియజేస్తూ, తమ కలలను ఆలోచనలుగా మార్చి, ఆ ఆలోచనలను వాస్తవంగా మార్చుకోవాలని విద్యార్థులను ప్రేరేపించారు. అదనంగా, కోవిడ్ -19 మహమ్మారి సమయంలో భారతీయ ఫార్మాసిస్టుల గొప్ప పాత్రను ప్రశంసిస్తూ, ప్రపంచ ఆరోగ్య సంరక్షణలో వారి అమూల్యమైన సేవలను గుర్తు చేశారు. ఆంధ్రా యూనివర్శిటీ మాజీ ప్రిన్సిపల్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కాలేజ్ %ఉ% ఐపిఏ రాష్ట్రాధ్యక్షుడు ప్రొఫెసర్ పి. రాజేశ్వర రావు మాట్లాడుతూ ఫార్మాస్యూటికల్ పరిశ్రమలో పరిశోధన,అభివృద్ధి పాత్రపై ప్రసంగించారు. అధిక థెరప్యూటిక్ సామర్థ్యం మరియు తక్కువ దుష్ప్రభావాలున్న కొత్త ఔషధాలను కనిపెట్టడంలో విద్యార్థులు దోహదపడాలని ఉత్సాహపరిచారు. వైస్ ప్రెసిడెంట్, మెడికోవర్ హాస్పిటల్స్ డా. పద్మజా నిమ్మగడ్డ ,రిజిస్ట్రార్, ఆంధ్రప్రదేశ్ ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా డా. ఎం. విలియం, ప్రొఫెసర్ జి. జయ సుమ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

యువకుడు దారుణ హత్య..!

హత్యకు దారి తీసిన స్వల్ప వివాదం - హత్య కేసు ఛేదించిన ఎంవీపీ పోలీసులు
గంటల వ్యవధిలో పోలీసుల అదుపులో నిందితుడు - అర్ధరాత్రి దాటిన రోడ్ల పై గ్యాంగ్లు హల్చల్..!!

విశాఖ క్రైం : ఫిబ్రవరి25 ప్రభాత వార్త

ఇద్దరి మధ్య జరిగిన గొడవ ఒకరి హత్యకు దారి తీసింది. మాటలతో ప్రారంభమైన ఘర్షణగా చిలికి చిలికి పెద్ద గొడవగా మారింది.ఈ గొడవే ఒకరి ప్రాణాన్ని బలిగొంది. ఇక పూర్తి వివరాల్లోకి వెళ్తే.. వెంకోజి పాలెం సమీపంలో మంగళవారం రాత్రి మతిస్థిమితం సరిగా లేని వ్యక్తి హత్యకు గురయ్యాడు. ఇటీవల విశాఖలో వరుస హత్యలు జరుపుతూ నగరవాసులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. భీమిలి , పెందుర్తి ప్రాంతాల్లో పెట్రోల్ పోసిన హత్యలు జరగగా దీనిలో భీమిలి కేసును పోలీసులు చేదించడం జరిగింది. పెందుర్తి కేసు ఇంకా కొలిక్కి రాలేదు.ఈ క్రమంలోనే తాజాగా నగరంలో వెంకోజిపాలెంలో మరో దారుణ హత్య చోటుచేసుకుంది. మృతుడు రామనగర్ ప్రాంతానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు.ఈ హత్య ఘటనపై సమాచారం అందుకున్న ఎంవిపి పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ దర్యాప్తులో పలు నిజాలు వెలుగు

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
బుధవారం 26 ఫిబ్రవరి 2025

గ్రీన్ ఎనర్జీ భవనాలకు ఆస్తి పన్నులో రాయితీలు ఇవ్వండి

సీఎం చంద్రబాబుకు విశాఖ ఐటీ సెజ్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు నరేష్ కుమార్ విజ్ఞప్తి

వివరాలు 6లో..

కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్..

వివరాలు 6లో..

అసెంబ్లీలో స్పీకర్ అయ్యన్నపాత్రుడిని

ప్రస్తుతించిన మంత్రి లోకేష్

విశాఖపట్నం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:

అమరావతిలో జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో మంగళవారం ఒక ఆసక్తికరమైన సన్నివేశం చోటుచేసుకుంది. పంచాయతీరాజ్, పౌర విమానాల శాఖ, రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన అంశాలపై ఐటీ, మానవ వనరుల శాఖ, ఎలక్ట్రానిక్స్ %డ% కమ్యూనికేషన్ శాఖ మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రిగా అయ్యన్నపాత్రుడు ముఖ్య భూమిక పోషించారని కొనియాడారు. ఆ తర్వాత ఆయన కొడుకు సామానుడైన తనకు ఆ శాఖ బాధ్యతలు అప్పగించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. అయ్యన్నపాత్రుడు ప్రోత్సాహంతో 25,000 కిలోమీటర్ల సీ.సీ రహదారులు నిర్మించగలిగామని, 35 లక్షల ఎల్ఈడీ వీధి దీపాలు ఏర్పాటుచేసి గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేశామని లోకేష్ తెలియజేశారు. బోగాపురం విమానాశ్రయం భూసేకరణ, శంఖుస్థాపన, విజయవాడ విమానాశ్రయం విస్తరణ తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే జరిగిందని అని చెప్పారు. 2019 ఎన్నికల్లో తనకు ఒక అవకాశం ఇవ్వాలన్న జగన్ కోరికను ప్రజలు మన్నించడం వలన గడిచిన ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ తీవ్రంగా నష్టపోయింది అని ఆయన అన్నారు. అభివృద్ధిని కాంక్షించే ప్రభుత్వం సుదీర్ఘకాలం పనిచేస్తే ఆ రాష్ట్రం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందని మంత్రి లోకేష్ అభిప్రాయపడ్డారు.

ఊసరవెల్లి రంగులతో పల్సస్..!

- పల్సస్ హెల్త్ టెక్ కంపెనీ ఉద్యోగుల కు శఠగోపం..!
- సీఈవో గేదెల శ్రీనుబాబు పై బహిరంగం ఆరోపణలు
- నష్టాల బూచి చూపి పీఎఫ్ కు బ్రేక్..!
- నాలుగు నెలల బకాయి జీతాలు చెల్లించాలంటూ డిమాండ్
- 350 మంది ఉద్యోగులను రోడ్డున పడేసారని ఆరోపణ
- స్పందించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరిక
- కూటమి పార్టీ పేరుతో యాజమాన్యం బరితెగింపు..!

విశాఖ క్రైం : ఫిబ్రవరి 25 ప్రభాత వార్త

ఉద్యోగులను నిండా ముంచేసారు. వారికి జీతాలు ఇవ్వకుండా టార్చర్ పెడుతున్నారు. అడిగితే వేధింపులకు గురి చేస్తున్నారు. భౌతిక దాడులు చేస్తామని బెదిరిస్తున్నారు. మీ దిక్కున చోట చెప్పుకోమంటూ దుర్భాషలాడుతున్నారు. ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులు తమకు తెలుసు అంటూ ఎవరూ తమను ఏమి చేయలేరు అంటూ ప్రగల్భాలు పలుకుతున్నారు. సుమారు 350 మంది ఉద్యోగులను నడి రోడ్డుపై నిలబెట్టారు. గేదెల శ్రీనుబాబు సీఈఓ గా, శంకర్ ఎండిగా వ్యవహరిస్తున్న పల్సస్ కంపెనీ బాగోతం ఇది. సీఈవో గేదెల శ్రీనుబాబు పై కూడా గతంలో ఎన్నో ఆరోపణలు వచ్చాయి. ఏ ఎండకు ఆ గొడుగు పడుతున్నట్లు ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీలోకి జంపు కావడం ఊసరవెల్లి ల రంగులు మార్చడం అతని అలవాటు గా మారింది..? గతంలో వైసిపి అధికారంలో

తరువాయి 6లో..

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం

- ఉత్తరాంధ్రలో ఓటు హక్కు వినియోగించుకోనున్న 22,493 మంది ఉపాధ్యాయులు
- పోలింగ్ ఏర్పాట్ల వివరాలను వెల్లడించిన రిటర్నింగ్ అధికారి హరేంధిర ప్రసాద్

విశాఖపట్నం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఈనెల 27వ తేదీన జరగనున్న పోలింగ్ కి యంత్రాంగం సిద్ధంగా ఉందని, ఆ దిశగా పటిష్ట ఏర్పాట్లు చేశామని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. 22,493 మంది ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద తాగునీరు, షామియానాలు ఏర్పాటు చేశామని చెప్పారు. ఓటర్లు సులభంగా పోలింగ్ కేంద్రంలోకి చేరుకునే విధంగా మహిళలకు, పురుషులకు వేర్వేరుగా క్యూలైన్లు ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ కు 48 గంటల ముందుగానే సైలెంట్ పిరియడ్ అమల్లోకి వస్తుందని, 144 అమల్లోకి వస్తుందని, ఆ సమయంలో ఎలాంటి ప్రచారాలూ చేయరాదని పేర్కొన్నారు. 25వ తేదీ సాయంత్రం 4.00 గంటల నుంచి పోలింగ్ ముగిసే వరకు సైలెంట్ పిరియడ్ ఉంటుందని స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్

తరువాయి 6లో..

అధ్యాపకులతో మద్యం అమ్మించిన చరిత్ర వైసీపీది

ఎవరు మంచి చేస్తారో బేరీజు వేసుకుని ఓటేయ్యండి

ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు విజ్ఞప్తి

విశాఖపట్నం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:

భవిష్యత్ తరాలకు విద్యా బుద్ధులు నేర్పాల్సిన అధ్యాపకులతో మద్యం షాపుల దగ్గర ఉద్యోగాలు చేయించిన ఘనత మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు విమర్శించారు. టీడీపీ కార్యాలయంలో మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవం నాడు గురువులను ఘనంగా సత్కరించుకునే సత్ సంప్రదాయాన్ని తెలుగుదేశం పార్టీ తీసుకు వచ్చిందని తెలిపారు. ఎవరి హయంలో విద్యారంగం అభివృద్ధి చెందిందో బేరీజు వేసుకుని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేయాలని ఆయన కోరారు.

ఊసరవల్లి జగన్

టీడీపీకి 23 మంది ఎమ్మెల్యేల బలం ఉన్నప్పుడు కనుసైగ చేస్తే ప్రతిపక్ష హోదా పోతుందని వెటకారంగా మాట్లాడిన జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు కేవలం 11 మంది ఎమ్మెల్యేల బలంతో ప్రతిపక్ష హోదా డిమాండ్ చేయడం ఊసరవెల్లిని గుర్తు చేస్తుందని గంటా శ్రీనివాసరావు

తరువాయి 6లో..

యువకుడు దారుణ హత్య..!

హత్యకు దారి తీసిన స్వల్ప వివాదం

హత్య కేసు ఛేదించిన ఎంవీపీ పోలీసులు

గంటల వ్యవధిలో పోలీసుల అదుపులో నిందితుడు

అర్ధరాత్రి దాటిన రోడ్ల పై గ్యాంగ్లు హల్చల్..!!

మిగతా 6 లో..

కర్రీ శ్రీనివాసరావుపై కేసు

పరారీలో ఉన్న వైసిపి నేత కోసం ముమ్మర గాలింపు

మిగతా 6 లో..

జిల్లాను ప్రమాద రహిత పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దాలి

జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్

వివరాలు 6లో..

ఆర్.బి.ఐ. మాజీ గవర్నర్‌కు జిల్లా కలెక్టర్ ఆత్మీయ స్వాగతం

మిగతా 6 లో..

'మిలీనియం' ఆధ్వర్యంలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ క్యాంపస్ డ్రైవ్

మిగతా 6 లో..

అదనపు విద్యుత్ లోడును క్రమబద్ధీకరించుకోండి

గృహ విద్యుత్ వినియోగదారులకు 50 శాతం రాయితీతో మార్చి 1 నుంచి జూన్ 30 వరకు గడువు

ఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి

విశాఖపట్నం, ఫిబ్రవరి 25: ప్రభాత వార్త :

అదనపు లోడును స్వచ్ఛందంగా క్రమబద్ధీకరించుకొనే గృహ విద్యుత్ వినియోగదారులకు డెవలప్మెంట్ ఛార్జీల చెల్లింపులో రాయితీని అందించనున్నామని ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి ఆదేశాలకు అనుగుణంగా అదనపు లోడు ను క్రమబద్ధీకరించుకొనే గృహ వినియోగదారులకు 50 శాతం రాయితీ ని మార్చి 1 వ తేదీ నుంచి జూన్ 30వ తేదీ వరకు ఇవ్వనున్నామని తెలిపారు. సంస్థ పరిధిలోని 11 జిల్లాలలో ఉన్న గృహ విద్యుత్ వినియోగదారుల లో కొంతమంది వినియోగదారులు తాము ఏపీఈపీడీసీఎల్ తో కుదుర్చుకున్న ఒప్పందపు లోడుకన్న ఎక్కువ లోడ్ కలిగిన విద్యుత్ పరికరాలను (ఎయిర్ కండిషనర్లు, వాటర్ హీటర్లు, రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషీన్లు మొదలగు వాటిని) ఎప్పటికప్పుడు తమ గృహాలలో విద్యుత్ శాఖ అధికారులకు నివేదించకుండా, అదనపు లోడును క్రమబద్ధీకరించుకోకుండా విద్యుత్ ను వినియోగించటం వలన ఊహించని విద్యుత్ లోడ్ పెరిగి, ట్రాన్స్ఫార్మర్లపై అధికభారం పడటం వలన విద్యుత్ సరఫరాలో హెచ్చు తగ్గులు, లో వోల్టేజీ, ఫ్యూజ్ పోవటము, ట్రాన్స్ ఫార్మర్లలో లోపములు లేక కాలిపోవటము వంటివి జరుగుతున్నాయన్నారు. ఈ లోపాలను అధిగమించేందుకు గృహ విద్యుత్ వినియోగదారులకు స్వచ్ఛందంగా అదనపు లోడును క్రమబద్ధీకరించుకోనేందుకు అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. వినియోగదారులు విద్యుత్ కనెక్షన్ పొందే సమయంలో తీసుకున్న లోడు కంటే అదనపు లోడు ను క్రమబద్ధీకరించుకోవాలనే గృహ వినియోగదారులు ప్రస్తుతం ఒక కిలోవాట్ కి రూ.2200 (డెవలప్మెంట్ చార్జీలు రూ.2000, సెక్యూరిటీ డిపాజిట్ రూ.200 తో కలిపి) చెల్లించవలసి ఉంటుందని, కానీ అదనపు లోడు క్రమబద్ధీకరణకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చేవారు కిలోవాట్ కి సెక్యూరిటీ డిపాజిట్ తో కలిపి కేవలం రూ.1200 చెల్లిస్తే సరిపోతుందన్నారు. అదేవిధంగా రెండు కిలోవాట్లకు ప్రస్తుతం రూ.4400 ఐతే రాయితీ పోగా రూ.2400, 3 కిలోవాట్లకు ప్రస్తుతం రూ.6600 ఐతే రాయితీ పోగా రూ.3600, 4 కిలోవాట్లకు ప్రస్తుతం రూ.8800 ఐతే రాయితీ పోగా రూ.4800 చెల్లించవచ్చని తెలిపారు. ఈపీడీసీఎల్ పరిధిలో ఉన్న 61,12,989 మంది గృహ విద్యుత్ వినియోగదారులకు రాయితీ వర్తిస్తుందని

విజయవంతంగా ఎపోతేక్- 2 కే 25

విశాఖపట్నం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:

అవంతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్. ఎపోతేక్- 2 కే 25 ఒక రోజు జాతీయ సదస్సు మంగళవారం నిర్వహించింది. ఈ కార్యక్రమం విద్యార్థులను పరిశోధన, నవీకరణ, ఫార్మాస్యూటికల్ సైన్సెస్‌లో పురోగతిపై చురుకుగా పాల్గొనడానికి ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. అవంతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ప్రిన్సిపల్ ప్రారంభించారు. ఇందులో ఫార్మసీ భవిష్యత్తు రూపకల్పనలో ఈ కార్యక్రమ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమానికి 16 విభిన్న ఫార్మసీ కాలేజీల నుండి 1,200 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అవంతి విద్యాసంస్థల చైర్మన్ ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఫార్మసీ వృత్తి ప్రాముఖ్యతను వివరిస్తూ, ఈ సదస్సు గొప్ప విజయాన్ని సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో

తరువాయి 6లో..

రోడ్డు ప్రమాదాల నివారణకు

పటిష్ట చర్యలు

రహదారుల భద్రతకు అవగాహన కల్పించాలి

జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

వివరాలు 6లో..

పట్టబద్రుల, ఉపాధ్యాయ

ఎన్నికలకు రేపే పోలింగ్

సజావుగా ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం:

ఉపాధ్యాయ నియోజకవర్గంకు 10 మంది, పట్టబద్రుల నియోజకవర్గంకు 35 మంది ఎన్నికల బరిలో:

జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్:

వివరాలు 6లో..

షాట్ ఫాల్ లో ఉన్న.... నిర్మాణం చక..చక....

ఐదేళ్ళక్రితం ఆగిన భారీకట్టడం..... కూటమి రాకతో నిర్మాణం షురూ..

ఎమ్మెల్యే సోదరి నిర్మాణానికి అభయ హస్తం..?

అన్న పలుకుబడిని... అడ్డంగా వాడేస్తున్న చెల్లి....?

పసుపు చొక్కా అండతో అనుమతులు లేని బహుళ అంతస్తుల అక్రమ నిర్మాణం

ధరఖాస్తు చేసుకున్నది జిప్లస్ 2... నిర్మాణం చేపట్టింది.. జిప్లస్ 4..?

నాలుగంతస్తులు పూర్తి చేసి ఐదో అంతస్తుకు సిద్ధపడుతున్న నిర్మాణదారుడు..

పట్టణ ప్రణాళిక నిబంధనలకు పాతర

అటుగా చూడని జోన్-6 టౌన్లోనింగ్ అధికారులు- నిద్రావస్థలో టౌన్ ప్లానింగ్

File No. / Temporary No.	Architect/LE/SE Name	File Status	Application Form	Building Permit Letter
1086/1188/B/Z6/GAD/2024	V Rajesh	NA(BP)	View	
1086/1188/B/Z6/GAD/2024	V Rajesh	Approved-Applied for Revision(BP)	View	View
1086/1188/B/Z6/GAD/2024	V Rajesh	Approved-Applied for Revision(BP)	View	View

గాజు వాక, ఫిబ్రవరి 25,ప్రభాతవార్త:

పేదవాడు గూడు కట్టుకుంటే నిబంధనల పేరుతో నిర్మాణదారునికి చుక్కలు చూపిస్తారు పట్టణ ప్రణాళిక అధికారులు. అధికారం అండ ఉంటే అనుమతులులేని అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలుకుతారు. ఇక అసెంబ్లీ స్థాయి ప్రతినిధి సిఫార్సులు ఉంటే అక్రమంగా ఎన్ని అంతస్తులు నిర్మాణం చేపట్టిన అటువైపు కన్నెత్తైన చూడరు. పట్టణ ప్రణాళిక నిబంధనల రూపంలో జీవీయంసీకి రావలసిన ఆదాయానికి భారీగా గండి పడుతున్న అధికారులు నిబంధనలకు పాతర వేస్తున్నారు. దీంతో జోన్ -6లో ఎక్కడ బడితే అక్కడ నిర్మాణదారులు రెచ్చిపోతు అడ్డదారిలో అనుమతులు లేని అక్రమ నిర్మాణాలు దర్జాగా కొనసాగిస్తూన్నారు. వివరాలోకి వెళితే.... జీవీయంసీ 67వ వార్డు పాత గాజువాక పంతులుగారి మేడ వద్ద స్థానిక ఎమ్మెల్యే సోదరి కుమారుడు పేరుతో ఉన్న సుమారు 300 గజాల స్థలంలో ఐదేళ్ల క్రితం నిర్మాణం చేపట్టగా అది అప్పటి కారణాల వలన మధ్యలో ఆగిపోయింది. అయితే కూటమి ప్రభుత్వం రాకతో నిబంధనలకు విరుద్ధంగా తిరిగి ఆ స్థలంలో నిర్మాణం చక.. చక.. కొన సాగుతుంది. మాస్టర్ ప్లాన్, వి ఆర్ ఎం డి ఏ నిబంధనల ప్రకారం ప్రధాన రహదారికి ఆనుకున్న ఆ స్థలంలో సుమారు 130 గజాలు రహదారికి చెందవలసి ఉంది. కాని నిబంధనలకు విరుద్ధంగా పట్టణ ప్లానింగ్ అనుమతులు లేకుండా జిప్లస్ టు నిర్మాణం పేరుతో షాట్ ఫాల్ లో ఉన్న ఏకంగా ఐదు అంతస్తులు నిర్మాణం కొనసాగిస్తున్నారు.

నిబంధనలకు పాతర....

నిర్మాణం జరుగుతున్న స్థలం జాతీయ రహదారికి అనుకొని ఉండడంతో 2040 మాస్టర్ ప్లాన్ ప్రకారం,వి ఆర్ ఎం డి ఏ నిబంధనల ప్రకారం సుమారు 80 అడుగులు రహదారికి వదిలి నిర్మాణం చేపట్టవలసి ఉంది. అంతేకాకుండా ఉన్న 303గజాల స్థలంలో 130 గజాల స్థలం రొడ్డు విస్తరణకు వదిలిపెట్టి నిర్మాణం చేపట్టవలసి ఉంది. నిబంధనల ప్రకారం సెట్ బ్యాక్ వదలవలసి ఉన్న అవన్నీ పక్కన పెట్టేసారు. ఉన్న కొద్దిపాటి స్థలంలో నిర్మాణం సాధ్యం కాని నేపథ్యంలో 700గజాలు ఉన్నట్లు నామ మాత్రపు రుసుము చెల్లించి అనుమతులకోసం టౌన్ ప్లానింగ్ విభాగానికి ధరఖాస్తు (%దీ ¬ూ చీఉ 1086/1188/ద్గీ6/+ూణ%/2024) చేసుకొగా అది అనుమతులకోసం ఇంకా పెండింగ్లోనే ఉంది. అయినా సెల్లార్ తో కలిపి ఏకంగా నాలుగు అంతస్తులు కట్టేసి వాటిని అద్దెకు ఇచ్చేసి మరో అంతస్తు నిర్మాణానికి సిద్ధపడుతున్నారు.

నీళ్ళు నములుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు..

నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం జరుగుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు డెకింగ్లు తొలగిస్తున్నారు తప్ప అసలు నిర్మాణమే అక్రమం అని తెలిసి కూడా అటుగా చర్యలు చేపట్టకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పూర్తి అనుమతులు ఉంటే తప్ప నిర్మాణం చేపట్టకూడదనే నిబంధన ఉన్న, సోదరుడి పలుకుబడిని ఉపయోగించి నిర్మాణం చేపట్టడం, దాని వెనుక టౌన్ ప్లానింగ్ అధికారులు హస్తం ఉన్నట్లు పలువురు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. ఒక వేళ అనుమతులున్న జిప్లస్ టుకి మాత్రమే పరిమితం కాగా మరి పై రెండస్తులు ఏ నిబంధనల ప్రకారం వేసారో అని పలువురు ప్రశ్నిస్తున్నారు. పై రెండస్తులు నిర్మాణానికి టిడిఆర్ తప్పనిసరి అయినా అటువంటి నిబంధన పాటించకుండా నిర్మాణం చేపట్టడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. నేతల బంధువులకు ఒక నిబంధన మిగిలిన వారికి మరో నిబంధన అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైన ఉన్నత స్థాయి అధికారులు సమగ్ర ధర్యాప్తు చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలు ప్రజా సంఘాలు స్థానికులు కోరుతున్నారు. ఇది ఇలా ఉంటే దీనిపై .....జి వీయంసీ జోన్-6 పట్టణ ప్రణాళిక ఎసిపి వెంకటరమణను వివరణ కోరగా... పై అధికారులు దృష్టికి తీసుకెళతామని దర్యాప్తు చేప్పట్టి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

శిక్షణాంశాలను తరగతి గదిలో అమలు పరచాలి

ఆనందపురం, ఫిబ్రవరి 25, ప్రభాత వార్త

శిక్షణ కార్యక్రమలో నేర్చుకున్న అంశాలను తరగతి గదిలో అమలు చేయాలని విశాఖపట్నం జోన్-1 ఆర్ జే డి విజయ భాస్కర్ చెప్పారు. ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్వహిస్తున్న ఆరు రోజుల జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమం మంగళవారంతో ముగిసింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విజయ భాస్కర్ మట్లాడుతూ శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న ప్రతి అంశాన్ని తప్పకుండా అమలు చేయాలని అంగన్వాడి వర్కర్లకు సూచించారు. 2026-2027 విద్యా సంవత్సరం నాటికి మూడవ తరగతి విద్యార్థులకు నిర్దేశించిన సామర్థ్యాలు సాదించే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-1 వి.జోగేంద్రనాథ్, ఎంఈఓ -2 కె.గంగరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె ఆర్ కె పట్నాయక్, డిఆర్పిలు పి. ఉమామహేశ్వరరావు, పి. రాంబాబు, ఎం .రత్నం, రేఖావాణి, సి ఆర్ పి లు ఎస్. శివాజీ, బి.గౌరీ శంకర్రావు, పి. వెంకట్రావు, జి.శివాజీ, బి. దుర్గా పాల్గొన్నారు.

పరమశివుని జెండాలు పంపిణీ

ఆనందపురం ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

మహా శివరాత్రిని పురస్కరించుకొని, మహా కుంభమేళా ముగింపు సందర్భంగా బిజెపి ఆధ్వర్యంలో పరమ శివుని జెండాలను మంగళవారం బిజేపి ఆధ్వర్యంలో పంపిణి చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కుంభమేళ ప్రయాగరాజ్ త్రివేణి సంగమంలో 45 రోజులు పాటు జరిగిన అతి పెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమని 60 కోట్ల మంది భక్తులు, నాగ సాధువులు, సన్యాసులు, మఠాధిపతులు పుణ్య స్నానం ఆచరించడం గొప్ప విశేషమన్నారు. మహా శివరాత్రి సందర్భంగా ప్రతి ఒక్కరూ హిందూ సంప్రదాయాలను పాటించి, ప్రతి ఇంటిపైన పరమశివుని జెండాను ఎగరవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు పి.వి.వి.ప్రసాద రావు పట్నాయక్, పి.సాయి రమేష్,బిజేపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఉప్పాడ అప్పారావు, పి.కనకరావు బోర శ్రీను, మాదా బత్తుల బుజ్జి, డి.పి.జె.ఎస్.వి.రత్నం, డి.సుధాకర్ వర్మ,కె.వి.వి.సూర్యనారాయణ పాల్గొన్నారు.

విలాసఖానపాలెంలో ఘనంగా శివపార్వతుల కళ్యాణం.

పద్మనాభం, ఫిబ్రవరి 25 ,ప్రభాతవార్త :

మండలంలో విలాసఖానపాలెం గ్రామంలో జోరుచెరువు వద్ద వేంచేసియున్న రామలింగేశ్వర ఆలయ ప్రాంగణంలో సోమవారం రాత్రి శివపార్వతుల కళ్యాణంను గ్రామపెద్దలు, అర్చకులు ఘనంగా నిర్వహించారు. అయితే ప్రతి సంవత్సరం పూర్వం నుండి మహాశివరాత్రి సందర్భంగా రెండు రోజుల ముందుగా ఈ కళ్యాణంను నిర్వహించడం ఇక్కడ ఆనవాయితీ. ఈ నేపథ్యంలో ఇటీవల కళ్యాణపు రాటను వేసారు.అలాగే సాయంత్రం శివపార్వతుల విగ్రహాలను గ్రామంలో ఊరేగించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో కొబ్బరి కమ్మలు,మామిడి తోరణాలు, అరటి చెట్లుతో ఏర్పాటు చేసిన పెళ్లిపందిరిలో శివపార్వతుల కళ్యాణంను వేద మంత్రాలతో ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సత్యవతి,ఎంపీటీసీ సిమ్మప్ప,నాయకులు సన్యాసినాయుడు, ముత్యాలనాయుడు, కాళ్లశ్రీను పాల్గొన్నారు.

ఆర్.వి.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉత్సాహంతో ఫెయిర్ వెలడే వేడుకలు.

పద్మనాభం,ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :

మండలంలో రేవిడి వెంకటాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పాఠశాల ప్రాధాన ఉపాధ్యాయులు వి.శంకరరావు ఆధ్వర్యంలో విద్యార్థులు ఫెయిర్ వెల్ డే వచన ఏడుకలను ఉత్సాహంతో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సినిమా పాటలు, జానపద పాటలు, నృత్యప్రదర్శనలతో అలరించారు. అనంతరం పాఠశాల హెచ్.ఎం.శంకరరావు మాట్లాడుతూ కష్టంచి చదివి ఉన్నతమైన ఉద్యోగాలను అలంకరించి ఇటు ఉపాధ్యాయులను అటు తల్లిదండ్రులను ఆనందింప చేయాలని కోరారు. భవిష్యత్తును అందకారం చేసుకోకూడదని ఆయన అన్నారు. అనంతరం పదివ తరగతి విద్యార్థులకు మిగిలిన పిల్లలు గుండెనిండా భారంతో వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటరమణ, నాయకులు మరగడ అప్పారావు, గంగరాజు, అప్పలనాయుడు, ఎం.సత్యనారాయణ,పాఠశాల చైరపర్సన పాల్గొన్నారు.

పద్మనాభం ప్రాధమిక పాఠశాలలో ఎం.ఎల్.సి.పోలింగ్ కేంద్రం.

పద్మనాభం,ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :

పద్మనాభం గ్రామం గుండా కృష్ణాపురం రోడ్డులో విజయనగరం రోడ్డు వద్ద ఉన్న ప్రాధమిక పాఠశాలలో ఎం.ఎల్.సి.ఎన్నికల పోలింగ్ కేంద్రం ను ఏర్పాటు చేసినట్లు తహాశీల్దారు కె.ఆనందరావు చెప్పారు. ఈ ఎన్నికల సంబందించి అన్ని ఏర్పాట్లు చేసారన్నారు. అయితే ఈనెల 27 న జరగనున్న ఎం.ఎల్.సి.ఎన్నికలలో మండలం మొత్తం మీద ఎనబై ఐదు మంది ఓట్లు వినియోగించుకోనున్నారని ఆయన అన్నారు.

జనన, మరణ, కుల, వివాహ, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను నిర్ణీత సమయంలో ప్రజలకు అందించాలి.

విశాఖపట్నం ఫిబ్రవరి 25ప్రభాత వార్త :

ప్రజలకు అందించే జనన, మరణ, కుల, వివాహ, ఆదాయ ధ్రువపత్రాలను ఆయా శాఖల అధికారులు, ఉద్యోగులు నిర్ణీత సమయంలో జారీ చేసి అందించాలని సివిల్ జెడ్జి (సీనియర్ డివిజన్) మరియు జిల్లా న్యాయాధికారి సంస్థ సెక్రటరీ ఎమ్. వెంకట శేషమ్మ పేర్కొన్నారు. మంగళవారం ఆమె జీవీఎంసీ నాలుగవ జోన్ సూర్య బాగ్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజలకు అందించే జనన, మరణ, కుల, వివాహ, ఆదాయ ధ్రువపత్రాలను జారీ ప్రక్రియ విషయమై జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి.నరేష్ కుమార్, జిల్లా రిజిస్టర్ ఉపేంద్ర తో కలిసి సెన్సిటైజేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనన, మరణ, కుల, వివాహ, ఆదాయ లాంటి ధ్రువపత్రాలు జారీ చేయడంలో ఆలసత్వం ప్రదర్శించకుండా, ఆలస్యం వహించకుండా ప్రజలకు సకాలంలో అందించాలన్నారు. జనన, మరణ సర్టిఫికెట్లు నమోదు జారీ చేసే విషయంలో డిఎంఓహెచ్ ఆధ్వర్యంలో ప్రైవేట్ హాస్పిటల్ యాజమాన్యంతో 6 నెలలకు ఒక్కసారి సెన్సిటైజేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సర్టిఫికెట్లు జారీ విషయంలో ప్రభుత్వ జీవో లను క్షుణ్ణంగా పరిశీలించి తగు జాగ్రత్తలు పాటించాలని అన్ని శాఖల అధికారులు ధ్రువపత్రాల ప్రక్రియ చేపట్టాలన్నారు. మ్యారేజ్ ధృవపత్రాలు జారీ చేసేటప్పుడు వధూవరుల వయసు పరిగణలోకి తీసుకోవాలని, వయస్సులను నిర్ధారణ కొరకు వారి ఆధార్ కార్డులతో పాటు 10వ తరగతి, స్కూల్ లీవింగ్, మున్సిపల్ భర్త్ సర్టిఫికేట్లను క్షుణ్ణంగా పరిశీలించి మ్యారేజ్ రిజిస్ట్రేషన్లను జరిపి ధృవ పత్రాలను జారీ చేయాలని సూచించారు. వార్డు సచివాలయాలలో జనన, మరణ, ఆదాయ, కుల మరియు వివాహ ధృవీకరణ పత్రాలను జారీ చేసేటప్పుడు సంబంధిత జీవో లను సంబంధిత వార్డు కార్యదర్శులు క్షుణ్ణంగా పరిశీలించి వాటి ఆధారంగా ఆయా ధృవ పత్రాలను జారీ చేయాలని సూచించారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలు తిరగకుండా వారికి అందించ వలసిన సేవలకు సంబంధించి ధృవ పత్రాల జారీలలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు, అధికారులకు, ఉద్యోగులకు సెన్సిటైజేషన్ కార్యక్రమాలు తరుచుగా నిర్వహించునట్లయితే ధృవ పత్రాల జారీలో ఎటువంటి తప్పులు జరగవని జివిఎంసి ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి.నరేష్ కుమార్, జిల్లా రిజిస్టర్ ఉపేంద్ర కు ఆదేశించారు. ఈ కార్యక్రమం లో 1,2,3,7 జోనల్ కమీషనర్లు , సహాయ వైద్యాధికార్లు, స్టాటిస్ట్ కల్ ఆఫీసర్లు, శానిటరీ సూపర్ వైజర్లు, శానిటరీ ఇన్ స్పెక్టర్లు, వార్డు కార్యదర్శులు, డేటా ఎంట్రీ ఆఫరేటర్లు పాల్గొన్నారు.

గవర్నర్ ప్రసంగాన్ని అడ్డుకున్న వైయస్ జగన్ పై అనర్హత వేటు వేయాలి

తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్

విశాఖపట్నం ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

కేవలం అనర్హత వేటు నుంచి తప్పించుకునేందుకే మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి శాసనసభకు హాజరయ్యారని .. తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు. మంగళవారం హోటల్ దసపల్లా లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గవర్నర్ అబ్దుల్ నజీర్ శాసనసభలో ప్రసంగిస్తున్న సమయంలో వైసీపీ ఎమ్మెల్యేలు నినాదాలు చేయడాన్ని రామ్ తప్పు పట్టారు. ఇటువంటి అప్రజాస్వామ్య చర్యకు మూల కారకుడైన వైయస్ జగన్మోహన్ రెడ్డిని బర్తరఫ్ చేయాలని స్పీకర్ సి.హెచ్ అయ్యన్నపాత్రుడు ను బి.వి.రామ్ కోరారు. స్వయంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి సోదరి.. వైయస్ షర్మిల కూడా అతని వైఖరిని తప్పుపట్టారన్నారు. 11 మంది ఎమ్మెల్యేలు పట్టుమని పదకొండు నిమిషాలు కూడా శాసనసభలో లేకపోవడం ఏమిటని అభ్యంతరం వ్యక్తం చేశారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నపుడు కొనసాగించిన ప్రజా వ్యతిరేక పాలన పై తాను ప్రజాస్వామ్యబద్ధంగా యుద్ధం చేశానన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో ఏ తప్పు చేయకుండానే అన్యాయంగా 53 రోజులపాటు జైలులో నిర్బంధించారన్నారు. ఎమ్మెల్సీగా నూతన అభ్యర్థులకు అవకాశం కల్పించాలి ఎమ్మెల్సీ ఎన్నికలలో నూతన అభ్యర్థులకు అవకాశం కల్పించాలని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు. తాజాగా ఎమ్మెల్సీ స్థానాలకు ఎంపిక ప్రక్రియ ప్రారంభం అవుతున్న నేపథ్యంలో బి.వి.రామ్ వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఈ మీడియా సమావేశంలో జి. వీరభద్రరావు, డాక్టర్ కె.సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు

అవివేకమే అన్ని ఆపదలకు మూలం

పద్మశ్రీ గరికపాటి నరసింహారావు

మాధవధార ఽ ఫిబ్రవరి 25, ప్రభాతవార్త.

అవివేకమే అన్ని ఆపదలకు మూలమని పద్మశ్రీ పురస్కార గ్రహీత, మహా సహస్రావధాని గరికపాటి నరసింహారావు అన్నారు. మురళి నగర్ వైశాఖ స్పోర్ట్స్ పార్కు ప్రాంగణంలో ప్రవచించిన ' సహనమే శ్రీరామరక్ష ' ప్రేక్షకులను అలరించినది. జీవితంలో కష్టాలు వచ్చిన తరువాత మంచి రోజులు వస్తాయని తెలిపారు. మనం ఎంత అజ్ఞానంలో ఉన్నప్పటికీ ప్రతిరోజు భగవంతుని పేర్కొన్నారు. దైవానుగ్రహంతో కష్టాల నుండి విముక్తి పొందగలమని ఉదాహరణలతో వివరించారు. ప్రతి ఒక్కరు గుర్తించవలసిన విషయం ముఖ్యంగా రాగద్వేషాలకు అతీతంగా ఉండి, భావోద్వేగానులకు పగ్గాలు వేయాలని పేర్కొన్నారు. గరికపాటి ప్రసంగానికి ప్రేక్షకులతో కిక్కిరిసింది. ఈ కార్యక్రమంలో పార్కు అధ్యక్షుడు సనపల వరప్రసాద్, కార్యదర్శి పి సూర్యనారాయరాజు, డాక్టర్ కూటికుప్పల సూర్యరావు, కార్యవర్గం సభ్యులు పాల్గొన్నారు.

టీఎస్ ఆర్ ఆధ్వర్యంలో ఆర్కే బీచ్ లో 40వ మహా కుంభాభిషేకం



విశాఖపట్నం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

శివరాత్రి మహా పర్వదినం సందర్భంగా 40 వ మహా కుంభాభిషేకాన్ని బుధవారం ఆర్కే బీచ్ లో నిర్వహిస్తున్నట్లు కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ టి. సుబ్బరామిరెడ్డి తెలిపారు. మంగళవారం టి ఎస్ ఆర్ బంగ్లాలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 39 సంవత్సరాలుగా ఆర్కే బీచ్ లో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా అభిషేకాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. విశాఖ నగర్ ప్రజలు అందరూ కి శివరాత్రి ఫలాలు పంచుతున్నామన్నారు. ప్రతి ఏడాది కూడా ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నామని ఈ ఏడాది మహా కుంభమేళాలో జలాలను తీసుకువచ్చి స్వామివారికి అభిషేకిస్తున్నట్లు చెప్పారు. ఉదయం 9:30 గంటల నుండి కోటి ఎనిమిది లక్షల శివలింగాలకు అభిషేకాలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ హాస్య నటులు బ్రహ్మానందం, అవధాని మాడుగుల నాగఫణి శర్మ వస్తున్నట్లు చెప్పారు. కైలాసాన్ని తలపించే దృష్టి కావ్యం నాట్యం నాటకం పద్యం కీర్తన గానం సన్నిల్లతమైన కళా ప్రదర్శనతో శివపార్వతుల కళ్యాణకళను ఏర్పాటు చేశామన్నారు. దక్షయ ధ్వంసం దృశ్య కావ్యం ప్రదర్శన ప్రముఖ కళాకారులు గుమ్మడి గోపాలకృష్ణ దర్శకత్వం పద్య రచనలో ఆకట్టుకున్న ఈ కళారూపాల్లో 45 మంది కళాకారులు పాల్గొంటారని ఆయన తెలియజేశారు.

అక్రమంగా గంజాయి తరలిస్తున్న ముగ్గురి అరెస్ట్

ఆనందపురం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :

గంజాయిని అక్రమంగా తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను ఆనందపురం మండలం భీమిలి క్రాస్ రోడ్డు వద్ద మంగళవారం టాస్క్ ఫోర్స్, ఆనందపురం పోలీసులు అరెస్టు చేసి గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఆనందపురం సిఐ చింతా వాసునాయుడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జీవీఎంసీ పరిధిలోని మారికవలస ప్రాంతానికి చెందిన శోభా భీమన్న(28), తెలంగాణ రాష్ట్రం కుక్కటపల్లి ప్రాంతానికి చెందిన శ్రావణ్ రామ్ గొండి (60), అనంతగిరి మండలం కొండిప గ్రామానికి చెందిన గుజ్జల రాంబాబు(33) లు గత కొంతకాలంగా అరుకు పరిసర ప్రాంతాలలో గంజాయిని సేకరించి ఇతర ప్రాంతాలకు తరలించి విక్రయిస్తున్నారు. కాగా వీరు అక్రమ వ్యాపారం పై టాస్క్ ఫోర్స్ పోలీసులకు పూర్తి సమాచారం అందింది. ఈ మేరకు వారు గంజాయిని రవాణా చేస్తున్నట్టు తెలియడంతో టాస్క్ ఫోర్స్ ఎస్ఐ భరత్ కుమార్, ఆనందపురం ఎస్ఐ శివ లు మండలంలోని భీమిలి క్రాస్ రోడ్డు వద్ద నిఘా పెట్టారు. ఈ మేరకు వాహనాలను తనిఖీ చేయగా ఒక ఆటోలో 26 కిలోల గంజాయి బయటపడింది. అప్రమత్తమైన పోలీసులు ఆటోలో ఉన్న శోభా భీమన్న, శ్రావణ్ రామ్ గొండి, గుజ్జల రాంబాబులను అరెస్టు చేశారు. గంజాయితోపాటు ఆటోని స్వాధీనం చేసుకొని ఆనందపురం పోలీస్ స్టేషన్ కు తరలించారు. కేసుని చింతా వాసునాయుడు దర్యాప్తు చేస్తున్నారు.

నూకతాత జాతరకు ఘనంగా ఏర్పాట్లు

తరలివస్తున్న కుటుంబాలు... పటిష్టమైన భద్రత.!



నక్కపల్లి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:

మత్స్యకారుల కులదైవం నూక తాత జాతర కు ఘనంగా ఏర్పాట్లు చేశారు. ఉత్తరాంధ్రలో మత్స్యకారులకి అతిపెద్ద జాతరగా చెప్పుకుంటారు. ఈ జాతరకు మత్స్యకారులు విద్యుత్ దీపాలంకరణ, సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడా పోటీలు, సాంఘిక నాటకాలు, పూలరంకరణ, బాణాసంచా కాల్చి చాలా గొప్పగా జాతర చేయడం పూర్వీకుల నుంచి వస్తున్న ఆచారం. ఆ విధంగా ఈ ఏడాది కూడా మహాశివరాత్రి సందర్భంగా నూక తాత జాతరకు అన్ని ఏర్పాట్లు పెద్ద ఎత్తున గ్రామ పెద్దలు ఆలయ నిర్వాహకులు చేశారు. మహాశిరాత్రి తరువాత రోజు అమావాస్య కావడంతో అనకాపల్లి జిల్లా, నక్కపల్లి మండలం రాజయ్యపేట గ్రామంలో నూక తాత జాతరను అంగరంగ వైభవంగా జరిపిస్తారు. మత్స్యకారులు నూక తాతను కులదైవంగా భావించి ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తారు. నూక తాతను దైవాంశ సంభూతిగా భావిస్తారు. నూక తాత నక్కపల్లి మండలం బుచ్చిరాజుపేట గ్రామానికి చెందిన వ్యక్తిగా చెప్పుకుంటారు. ఇతను ఇంటి పేరు పిక్కి సూకతాత వీరుకు ఇద్దరు అన్నదమ్ములు వాళ్ల పేరు మూలయ్య, పేరయ్య. అప్పుడు ఆ పక్కనే ఉన్నటువంటి మత్స్యకారులు వారిని పిలిచి వలను సాయం పట్టమని మత్స్యకారులు అడిగినప్పుడు నూకతాత వాళ్లు అన్నదమ్ములు అందరూ కలిసి వెళ్లి ఆ వలను లాగితే వల బయటకు వచ్చి ఎక్కువ మొత్తంలో చేపలు సమకూరడం అప్పట్నుంచి దైవంగా భావిస్తారు. నూకతాత బుచ్చిరాజుపేట గ్రామంలో దుర్గామాత ఇంటి కులదైవంగా బావించి పూజలు చేసేవారు. కొన్నాళ్ళకు ఆ దుర్గామాత నూక తాత ఇంటి దేవత అయింది. నూక తాత పూజారిగా ఉండేవాడు. కొన్నాళ్లకు నూకతాతకి శక్తులన్నీ దుర్గాలమ్మ అమ్మవారు ద్వారా సంక్రమించాయి. అప్పటినుంచి నూక తాతను దైవాంశ సంభూతిగా కొలిచేవారు .అప్పటినుంచి శివరాత్రి సందర్భంగా పండగ నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ నూకతాత జాతరకు మత్స్యకారులు ఎక్కడ ఏ ప్రదేశంలో ఉన్న తప్పనిసరిగా వచ్చి ఉత్సవాల్లో పాల్గొంటారు. ఉత్తరాంధ్రలో అతి పెద్ద మత్స్యకార సాంప్రదాయ జాతర అని చెప్పవచ్చు. ఈ ఉత్సవాల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ కె. కుమార్ స్వామి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాట్లు చేశారు. ఏర్పాటు చేసిన విద్యుత్ అలంకరణలు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.

అంగరంగ వైభవంగా పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం

ఆనందపురం, ఫిబ్రవరి25, ప్రభాతవార్త

ఆనందపురం మండలం బోని గ్రామంలో ఉన్న శ్రీ అమరేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం రాత్రి పార్వతీ పరమేశ్వరుల కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పార్వతీ పరమేశ్వరుల ఉత్సవ మూర్తులను కోలాటం, సన్నాయి మేళం, బాణాసంచా కార్యక్రమాలతో ఊరేగింపు కార్యక్రమాన్ని కన్నుల పండుగగా గ్రామ పుర వీధులలో నిర్వహించారు. మహిళలు 108 కలశాలతో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు బోని అప్పలరాజు, ప్రమిదల నాగరాజు, కనకల దుర్గారావు, మాజీ సర్పంచ్ సురాల సత్య వరప్రసాదరావు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా భావనా ఋషి - భద్రావతి కళ్యాణం..

కోలాటాలతో కళకళలాడిన పురవీధులు.. పత్రితో ఊరేగింపు -శూలాలు ధరించిన భక్తులు.. -భారీగా అన్నసమారాధన- మొక్కుబడులు చెల్లించుకున్న భక్తులు

నక్కపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

పద్మశాలీల కులదైవం భావనాఋషి శూళాల సంబరం వేలాది మంది భక్తుల నడుమ అంగరంగ వైభవంగా " జరిగింది. ముందుగా పట్టణం లోని పలివెల వీధిలో ప్రభ. ఊరేగింపు నిర్వహించారు. పత్రి తెచ్చి పూజించారు. ఈ సంబరంలో ఆకర్షణగా నిలిచే శక్తులు నాలుకపై శూళాలు వేసి శరభ"శరభ అంటూ మాధవీధుల్లో చేసిన నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించి విశేషంగా మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఆలయం వద్ద భక్తు లు బారులు తీరారు. శక్తి వేషాలు, మహిళల కోలాటాలు, కొమ్ములు డాన్స్‌లు విశేషంగా భక్తులు ఆకట్టుకున్నాయి. స్వామివారిని పట్టణానికి చెందిన పలువురు రాజకీయ ప్రముఖులు దర్శి చుకున్నారు. భక్తమార్కెండేయ భావనా ఋషి సేవాసంఘం పలు ఏర్పాట్లు చేపట్టింది. వారుచేసిన ఏర్పాట్లుపై భక్తులు పెద్దఎత్తున ఏర్పాట్లు చేసింది. ఇదిలా ఉండగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన వేలాదిమంది భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమంలో పెద్దఎత్తున భక్తులు చేరుకొని ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రాంగణమంతా శరభ శరభ అంటూ మారుమ్రోగింది. పలివెలవీధి, అవ్వారు వీధి, అద్దాల వీధి, విద్యుత్ కాంతులతో భక్తులను ఆకట్టుకొనగా, ఆలయకమిటీ ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను భక్తులు తిలకించారు. పెద్దఎత్తున సాగిన ఈ శులాల సంబరం జయప్రదం చేసిన భక్తులకు పద్మశాలీకుల సంఘం పెద్దలు, ఆలయ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

భావనాఋషి స్వామిని దర్శించుకున్న వైకాపా నేత వీసం

నక్కపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

పద్మశాలీల కులదైవం శ్రీ భావనాఋషి స్వామిని రాష్ట్ర కాపు కార్పోరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ దర్శించుకున్నారు. పలివెల వీధిలో ఉన్న ఆలయం వద్దకు వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గొడుగుల బంగా ర్రాజు, సొసైటీ అధ్యక్షుడు గిడుతూరి నాగబాబు, మార్కెండేయ కమిటీ సభ్యులు మాడెం రాజు, యువ నాయకుడు మేడేటి శంకర్లతో పాటు సంఘ పెద్దలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భావనాఋషిస్వామిని దర్శించుకున్న వీసం రామకృష్ణ మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, ఉపసర్పంచ్ వీసం రాజులకు ఆలయ నిర్వాహకులు స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. వైద్యులు కిషోర్ కుమార్, డాక్టర్ పలివెల శ్రీనివాస్, వార్డు సభ్యులు అల్లాడ కొండబాబు, తదితరులు దర్శించుకొనగా, పూజారి మాడెం రాజు పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం శూళాల మహోత్సవ సంబరంలో పాల్గొన్నారు.

అల్లాడ తాతారావును పరామర్శించిన కొప్పిశెట్టి

నక్కపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

టిడిపి సీనియర్ నాయకులు అల్లాడ తాతారావు ను టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ మంగళవారం పరామర్శించారు. తాతారావు కాళ్లకు ఆపరేషన్ చేయించుకున్న విషయం తెలిసినదే.! ఈ విషయం తెలుసుకున్న వెంకటేష్ ఇంటికెళ్లి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయనతోపాటు కురం దాసు నూకరాజు, టిడిపి నాయకులు అడ్డూరి లోవరాజు, వైబోయిన వెంకటరమణ ఆకేటి శాంతి, సత్యనారాయణ, కొప్పిశెట్టి వీరబాబు, మీగడ సత్యనారాయణమూర్తి, పెద్దిరెడ్డి రమేష్ తదితరులు ఉన్నారు.

శ్రీ భోగలింగేశ్వర దేవస్థానంలో శివరాత్రి ఏర్పాట్లు పూర్తి

అనకాపల్లి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



స్థానిక శ్రీ భోగ లింగేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. మహోత్సవ కార్యక్రమానికి విద్యుత్ అలంకారణతో ముస్తాబు చేశారు. ఎస్‌డి గ్రూప్స్ అధినేత కాంద్రేగుల శ్రీరామ్ ఆర్థిక సహాయంతో దేవస్థానంలో పుష్పాలంకరణ, భక్తుల సహకారంతో తీపి బూంది, కొమ్మిశెన గలు, పులిహోర ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సత్యనారాయణ మాట్లాడుతూ స్వయంభువుగా 1611లో వెలసిన అతి పురాతన దేవాలయంగా అనకాపల్లిలో పేరు ప్రఖ్యాతలుగాంచిన దేవస్థానంగా ప్రసిద్ధి చెందిందని అన్నారు. మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలుగా శానిటేషన్ మంచినీటి సౌకర్యం పోలీస్ బందోబస్తు పట్టణ ప్రముఖుల సహకారం భక్తుల సహకారంతో అంగరంగ వైభవంగా జరిపించడానికి పాలకవర్గం ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. బుధవారం మహాశివరాత్రి తెల్లవారి నాలుగు గంటల నుండి స్వామి వారి దర్శనం, రుద్రాభిషేకాలు ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఓం నమశ్శివాయ నామ సంకీర్తన, అర్ధ ఏకాహం జరుగుతుందని తెలిపారు. అలాగే సాయంత్రం ఐదు గంటల నుండి ప్రదోషకాల సమయం లో మహా మృత్యుంజయ కుబేర వై శ్రవణ సహిత రుద్ర హెూమం ఉచితంగా నిర్వహించబడినని, అర్చకులు పేరూరు వేణుగోపాల్ శర్మ, కోట కామేశ్వర శర్మ ఆధ్వర్యంలో, సాయంత్రం 6 గంటల నుండి 7 గంటల వరకు శివ స్వాముల ఆధ్వర్యంలో అరుణాచల శివ నామం జరుగునని, రాత్రి తొమ్మిది గంటలకు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకములు రాత్రి లింగోద్భవ కాలములో నిర్వహించబడునని అర్చకులు పేరూరు భీమేశ్వరరావు పేరూరు పరమేశ్వరరావు ఆధ్వర్యంలో జరుగునని తెలిపారు. దేవస్థానం చైర్మన్ కాంద్రేగుల సత్యనారాయణ ఎక్సక్యూటివ్ ఆఫీసర్ బి మురళి కృష్ణ ధర్మకర్తలు మద్దాల నారాయణరావు, పెంటకోట గణేష్, మల్ల సూరిబాబు, రాపేటి సంతోష్ కుమార్, మల్ల సూరిబాబు, నాగేశ్వరరావు దూలం సత్యవతి అనువంశక పూజారులు కుటుంబ సభ్యులు పాల్గొంటున్నారని తెలిపారు.

సతీష్‌ను పరామర్శించిన వైకాపా రాష్ట్ర నేత వీసం

నక్కపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సిద్ధ బత్తుల సతీష్ ను రాష్ట్ర వైఎస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వీసం రామకృష్ణ మంగళవారం పరామర్శించారు. సతీష్ కాలు కు ఆపరేషన్ అయిన విషయం తెలిసినదే.! ఈ విషయం తెలుసుకున్న రామకృష్ణ సతీష్‌ను పరామర్శించి త్వరగా కోలుకోవాలని ధైర్యం చెప్పారు. ఆయనతోపాటు ఎంపీటీసీ సభ్యులు కోలనాటి బుజ్జి ఉన్నారు.

చెక్కపై శివుని రూపాలు.!



మహా శివరాత్రి సందర్భంగా మండలంలోని చిన్న దొడ్డిగల్లుకు చెందిన సూక్ష్మ కళాకారుడు దార్ల రవి చెక్కతో చంద్ర లింగాకారం ఓంకార త్రిశూలముతో శివలింగం చెక్కాను తయారుచేశాడు. వీటిని తయారు చేయడానికి గంటన్నర సమయం పట్టిందని రవి తెలిపారు. (నక్కపల్లి, ప్రభాతవార్త)

గూడుపమ్మ తల్లిని దర్శించుకున్న వైకాపా నేత వీసం

నక్కపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

మండలంలోని గుల్లిపాడు గ్రామంలో చరిత్ర కలిగిన గూడుపమ్మ తల్లి సంబరం సందర్భంగా అమ్మవారిని రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వీసం రామకృష్ణ మంగళవారం దర్శించుకున్నారు. ఈ పండుగ సందర్భంగా చుట్టుపక్కల గ్రామాలుగా ప్రజలు అమ్మ వారిని దర్శించుకున్నారు. వీరితోపాటు మండల పరిషత్ ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, ఉపమాక ఎంపీటీసీ కొల్నాటి బుజ్జి, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు పొడగట్ల పాపారావు, కోమర్తి కన్నారావు ఉన్నారు.

ఇవిఎం గొడౌను తనిఖీ

అనకాపల్లి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

జిల్లా ఎస్.పి. కార్యాలయం ప్రాంగణంలో గల ఇ వి ఎం గొడౌను ను జిల్లా కలెక్టరు, జిల్లా ఎన్నికల అధికారి విజయ క్రిష్ణణ్ రాజకీయ పార్టీల ప్రతి నిధుల సమక్షంలో తనిఖీచేసారు. గొడౌను సీళ్లను, సిసి కెమెరాలు, భద్రతా ఏర్పాట్లను పరిశీ లించి నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ డివిజినల్ అధికారి వై. సత్యనారాయణరావు, రెవిన్యూ డివిజినల్ అధికారి షేక్ ఆయిషా, జిల్లా అగ్నిమాపక అధికారి పి.నాగేశ్వరరావు, ఎలక్షన్ సెక్షను సూపరింటెండెంటు ఎస్.ఎస్.వి.నాయుడు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న చిన్నారుల భరతనాట్యం

నక్కపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

పద్మశాలీల కులదైవం శ్రీ భావనాఋషి శూళాల సంబరం సందర్భంగా భక్తమార్కెండేయ కమిటీ ఏర్పాటుచేసిన పలు కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆలయంలో మహోత్సవాన్ని పురస్కరించుకొని భజన మం దలి మహిళా సభ్యులు అలరించిన కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇదిలా ఉండగా, చలువ పందిరి క్రింద భక్తమార్కెం డేయ స్వామి, భావనాఋషిస్వామి రూపాలు మహిళల కోలాటాలు కొమ్ముల డాన్స్ భక్తులను ఆనందభరితులను చేసింది. ఈ సందర్భంగా ఎలమంచిలి నుంచి వచ్చిన చిన్నారుల భరతనాట్యం భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పెద్దఎత్తున భక్తులు దర్శించుకున్నారు.

బాధ్యతగా వాహనాలు నడపండి -బస్ డ్రైవర్లకు సూచన: సీఐ రామకృష్ణ

నక్కపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

పరిశ్రమలకు ఉద్యోగులను తీసుకువెళ్లే విషయంలోనూ పాఠశాలలకు వ్యవహరిం చాలని సిఐ లడ్డు రామకృష్ణ సూచించారు. అడ్డరోడ్డు సర్కిల్ కార్యాలయం వద్ద బస్ డ్రైవర్లలతో ముఖాముఖి నిర్వహించారు. వేగవంతంగా నడపవద్దని బస్సు మలుపులు తిప్పేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని బస్సు నుంచి ఉద్యోగులు విద్యార్థులు దిగేటప్పుడు పక్కకు ఆపి దింపే ఏర్పాట్లు చేసుకోవాలని మద్యం త్రాగి బస్ నడపకూడదని ఈ విధంగా పలు నిబంధనలను తెలియజేశారు. ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని ఏ ఒక్కరు కూడా లైసెన్స్ విషయంలో అజాగ్రత్తగా ఉండవద్దని చెప్పారు. మహిళా ఉద్యోగుల పట్ల ప్రతి ఒక్కరు గౌరవ వ్యవహరించాలని కోరారు. బస్సుకు ముందు వెళ్తున్న వాహనం వెనుకలు వస్తున్న వాహనం ఎప్పటికప్పుడు గమనించాలని ఎస్సై విభీషణరావు ఉన్నారు.

రఘువర్మ గెలుపు ఉపాధ్యాయ లోకానికి అవసరం: కొప్పిశెట్టి

నక్కపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా కూటమి మద్దతుతో పోటీలో ఉన్న సిట్టింగ్ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ గెలుపు ఉత్తరాంధ్ర ఉపాధ్యాయులకు ఎంతో అవసరమని టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ పిలుపునిచ్చారు. రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని బాలుర, బాలికల, అంబేద్కర్ గురుకుల పాఠశాల, కస్తూరిబా గాంధీ పాఠశాల లలో ఎన్నికల ప్రచారాన్ని మంగళవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో వెంకటేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఉద్యోగుల పక్షాన ఎప్పుడు కట్టుబడి ఉండేదని అందులో ప్రధానంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాటతో కట్టుబడే వ్యక్తిని అన్నారు. ఒక ఉపాధ్యాయురాలుగా పనిచేసిన అనితమ్మను రాష్ట్ర హెూం మంత్రిగా గుర్తింపు ఇచ్చారంటే ఆమె పట్ల మీ అందరూ చూపించిన ఆదరభిమానాలేలని అన్నారు. అదే స్ఫూర్తితో రఘువర్మను మరోసారి ఎమ్మెల్సీగా శాసన మండల కి పంపించండి తను ఉపాధ్యాయ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వంతో వారధిగా పనిచేస్తారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఏవైతే హామీలు ఇచ్చారో హామీలను తప్పనిసరిగా ఈ కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని అందులో సందేహ పడాల్సిన అవసరం లేదని అన్నారు. మొదటి ప్రాధాన్యత ఓటును రఘువర్మకు వేయాలని కోరారు. ఆయనతోపాటు ప్రచారంలో రాష్ట్ర మహిళ నాయకురాలు, పాయకరావుపేట నియోజకవర్గం ఎన్నికల పరిశీలకురాలు ఈతలపాక సుజాత, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కురం దాసు నూకరాజు, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు వైబోయిన వెంకటరమణ, టిడిపి నాయకులు వెలగా శ్రీనివాసరావు, మీగడ సత్యనారాయణమూర్తి, ఆకేటి శాంతి, దేవవరపు లోవరాజు, అడ్డూరి లోవరాజు, సర్పంచ్ రెడ్డి వరహాలు, కొప్పిశెట్టి వీరబాబు, నాగిరెడ్డి నరేష్, దార్ల కృష్ణ, ఆకేటి సత్యనారాయణ, స్కూల్ చైర్మన్ శ్రీను లతోపాటు పలువురు ఉన్నారు.

ఘనంగా శ్రీ సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

కసింకోట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

మండలంలోని గోకివాని పాలెం గ్రామంలో గల శ్రీ సాయిబాబా ఆలయ వార్షికోత్సవం మంగళ వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద అన్న సమాధాన కార్యక్రమం నిర్వహించారు. మండల టిడిపి అధ్యక్షుడు కాయల మురళి, అచ్చర్ల ఎంపిటిసి దొడ్డి నాగే శ్వరరావు, నిమ్మదల సన్యాసినాయుడు, గోకివాడ లోవ కృష్ణ, జి.భీమవరం మాజీ సర్పంచ్ ద్వారపురెడ్డి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి రఘు వర్మ గెలుపు కోసం టిడిపి నాయకులు ప్రచారం..

ఎలమంచిలి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ. కూటమి మద్దతు తెలిపిన అభ్యర్థి పాకలపాటి రఘువర్మకు మద్దతుగా తెలుగుదేశం పార్టీ పార్ల మెంటరీ సలహాదారులు కొలకలూరు విజయబాబు మంగళవారం నాడు గ్రామీణ మండలంలో పురుషోత్తపురం, పోతిరెడ్డిపాలెం రుక్మిణి పురం, రేగు పాలెం, పులపర్తి ఏటుకొప్పాక పాఠశా లల్లో ఉపాధ్యాయులను కలుస్తూ పాకలపాటి రఘువర్మ కు తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షు ఇతంశెట్టిరాజు, రాజాన వెంకయ్య నాయుడు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

శివరాత్రికి ముస్తాబైన శివాలయాలు

కసింకోట ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా మండలంలోని శివాలయాలు ముస్తాబ య్యాయి. మండల కేంద్రం లోని శివాలయం, బయ్యవరం, తాళ్లపాలెం, నర్సింగపల్లి, ఏఎస్ పేట, పల్లపు సోమవారం గ్రామాలలో గల శివాల యాలు మహాశివరాత్రికి ముస్తాబు చేశారు. విద్యుత్ అలంకరణ, భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు చేశారు.

గంజాయి పట్టివేత నిందితుల అరెస్టు

నక్కపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

గంజాయితో పట్టుబడిన ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ కె.కుమార్ స్వామి మంగళవారం తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ఉపమాక శివారు జాతీయ రహదారిని ఆను కుని ఉన్న సరిపల్లివాణిపాలెం జంక్షన్ వాహ నాలు తనిఖీల్లో భాగంగా ముందస్తు సమా చారం రావడంతో ఎస్సై సన్నీ బాబు, తన సిబ్బందితో అక్కడికి చేరుకున్నారు. అదే సమ యంలో సారిపల్లిపాలెం జంక్షన్ వద్ద ఒరిస్సా సరిహద్దుల నుంచి తమిళనాడుకు గంజాయి అక్రమంగా తరలిస్తుండగా సారిపాల్లిపాలెం జంక్షన్ నుంచి చెన్నై వెళ్లేందుకు ముగ్గురు యువకులు సిద్ధంగా వున్నారు. ఆ సమయంలో పోలీసులను గమనించి పారి పోవడానికి ప్రయత్నించగా చాక చక్యంగా వ్యవహరించిన పోలీసులు వారిని అదుపులోనికి తీసుకున్నారు. పట్టుబడిన వారి వద్ద నుండి 24 కేజీల గంజాయిని పోలీసులు స్వాదీనం చేసుకున్నారన్నారు. తమిళనాడు రాష్ట్రానికి చెందిన రాజేంద్రన్, తమిళ హర్సయ్, సెల్వణాగా గుర్తించామని వీరిలో రాజేంద్రన్ పై తమిళనాడులో ఇప్పటికే మూడు కేసులు ఉన్నాయని, నిందితులను అరెస్ట్ చేసి కేసు నమోదు చేశామని సీఐ కుమారస్వామి వెల్లడించారు.

తండ్రికి తలకొరివి పెట్టి రుణం తీర్చుకున్న కన్న కూతురు...

ఎలమంచిలి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

కొడుకు వారసుడు అవుతాడు. అందుకే అంతిమ సంస్కారాలు కూడా కొడుకే చేస్తాడని శాస్త్రాలు చెబుతున్నాయి. కొడుకులంటే కొడుకే చేస్తాడు లేనివారి పరిస్థితి ఏంటి అనేది ఎప్పుడూ ఆలోచించలేదు. అలాంటివి కూతుళ్లు చేయరు అని కొందరు అంటున్నారు. వాటిని అన్నిటినీ పక్కనపెట్టి ఓ కూతురు తన తండ్రికి అంతిమ సంస్కారాలు జరిపించింది. ప్రతి దానిని దగ్గరుండి దహన సంస్కరాలు నిర్వహించి తలవకూరు పెట్టి ఘటన ఎలమంచిలి పట్టణంలో వెలుగు చూసింది. ఆమెకు బంధువులు స్నేహితులు కూడా అండగా ఉన్నారు. ప్రపంచ టెక్నాలజీలో జడ్ స్పీడ్‌తో ముందుకు వెళ్తున్న సమాజంలో స్త్రీ, పురుషులకు దీటుగా మహిళలు దూసుకుపోతున్న, పితృ కర్మల విషయంలో స్త్రీలపై ఆంక్షలు అలాగే ఉన్నాయి. తల్లిదండ్రులు చనిపోతే కొడుకులే కర్మ చేయాలి. ఒకవేళ వారికి మగ పిల్లలు లేకపోతే బంధువుల్లో ఎవరైనా కర్మకాండలు నిర్వహిస్తారు. కానీ ఈ రోజుల్లో కొందరు మహిళలు కూడా మార్పులు వస్తున్నాయి. మగ పిల్లలకు వారసత్వం ఇచ్చారు మాకు జీవితాన్ని ఇచ్చారు.. తల్లితండ్రులు ఇలాంటి రుణాన్ని తీర్చుకోవడం మా ధర్మం అంటూ అంతిమ సంస్కారాలు దగ్గరుండి చేస్తున్నారు. పట్టణంలోని అయోధ్యపురి కాలనీలో నివాసం ఉంటున్న మల్ల సత్యనారాయణ సోమవారం బ్రెయిన్ స్ట్రోక్ తో మృతి చెందడంతో వారి దంపతుల్లో ఒక్క కూతురే సంతానం కావడంతో మగ పిల్లలేని లోటును తీర్చింది. సత్యనారాయణ ఒక్కగానే ఒక కుమార్తె మంగళవారం పద్ధతి ప్రకారం కన్నతండ్రి అంత్యక్రియలు నిర్వహించింది. సత్యనారాయణ అంతిమయాత్రకు ముందు నడవడమే కాకుం డా చితికి కొరిమిపెట్టి కూడా పెట్టి కన్నతండ్రి రుణం తీర్చుకుంది. ఈ సంఘటన ఆ కాలనీవాసుల ను పట్టణ వాసులను కలచి వేసింది. అందరూ ఆమెకు తోడుగా నిలబడ్డారు. ఆమెను చూసి వాళ్ళ దుఃఖాన్ని ఆపుకోలేకపోయారు. తండ్రికి ఏదైనా ఇచ్చినప్పుడు కాదు ఇలాంటివి చేసినప్పుడే ఆయన ఆత్మకు శాంతి చేకూరుతుందని, జీవితాన్నిచ్చిన తండ్రికి ఇలారుణం తీర్చుకోవడంపై ప్రశంసలు కురిపిస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకడు మృతి-ఒకనికి తీవ్ర గాయాలు.!

నక్కపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

మండలంలోని వేంపాడు- కాగిత జాతీయ రహదారిపై సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందగా మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం దుగ్గాడ గ్రామానికి చెందిన మండలంలోని వేంపాడు వద్ద అప్లికేషన్ ఫ్యాబ్రికేషన్ పనిచేస్తున్న బి. శ్యాం ప్రసాద్ (28), స్నేహితుడు ఎస్. సాయిబాబు బైక్ మీద హెట్రో కంపెనీలో పనిచేస్తున్న స్నేహితుని కలుసుకునేందుకు బయలుదేరారు. టోల్‌ప్లాజా వద్ద ఎదురుగా వస్తున్న లారీని తప్పించ బోయి ఆగివున్న లారీని ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో శ్యాం ప్రసాద్ అక్కడకక్కడే మృతిచెందగా స్నేహితుడు సాయిబాబుకు తీవ్ర గాయాల య్యాయి. బంధువుల ఫిర్యాదు మేరకు సీఐ కే. కుమార్ స్వామి కేసు నమోదు చేశారు.

మండలానికి ఒక గ్రామంలో నూరు శాతం ప్రకృతి వ్యవసాయం : జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్

అనకాపల్లి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని పూర్తిగా ప్రకృతి వ్యవసాయం గ్రామంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరు కార్యా లయ సమావేశం మందిరంలో రైతు సాధికార సంస్థ, వ్యవసాయ శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులతో 2025 ఖరీఫ్ సంవత్సరానికి ప్రకృతి వ్యవసాయం లక్ష్యాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో ప్రకృతి వ్యవసాయం సాగు అభివృద్ధి చేయుటకు రానున్న రెండు నెలలలో చేయవలసిన పనులపై ప్రణాళిక రూపొందిం చుకోవాలని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం చేయుటకు కావలసిన వనరులు గల గ్రామాలను ముందుగా గుర్తించాలని తెలిపారు. ప్రకృతి వ్యవసాయానికి వనరుగా అవసరమైన గోసంపదకు సంబంధించిన సమాచారం పశుసంవర్ధకశాఖ వారి నుండి తీసుకోవాలని తెలిపారు. ముందుగా గ్రామస్థాయి, మండల స్థాయిలలో కనీసం మూడు సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. ప్రతి మండలానికి ఒక గ్రామాన్ని గుర్తించి నూరు శాతం ప్రకృతి వ్యవసాయం అమలు చేయాలని తెలిపారు. వ్యవసాయ పనులు ప్రారంభించుటకు ముందే సిబ్బంది అందరూ క్షేత్ర స్థాయిలో పర్యటించాలని, రైతులు పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయానికి మారే విధంగా ప్రోత్సాహించాలని, రైతులు సందేహాలను నివృత్తి చేయాలని తెలిపారు. రైతు సేవా కేంద్రాలలో ప్రకృతి వ్యవసాయానికి సంబంధించిన మందులు అందుబాటులో ఉంచాలని, వాటిపై రైతులకు అవగాహన కల్పించాలని, వాటి వినియోగంపై విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఆ ప్రాంతాలలో రసాయన ఎరువులు వాడకం చాలా తక్కువని అధికారులకు సూచించారు. రానున్న 15 రోజులలో పూర్తిస్థాయి నివేదిక రూపొందించి సమర్పించాలని ఆదేశించారు. ఇతర గ్రామాలలో రసాయన ఎరువుల వినియోగ, విక్రయాలు కనిష్టస్థాయికి తీసుకురావాలని, తద్వారా ప్రకృతి వ్యవసాయానికి రైతులు మారే విధంగా చూడాలని తెలిపారు. రైతు సాధికార సంస్థ, వ్యవసాయశాఖ, గ్రామీణాభివృద్ధిశాఖలు సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి బి.మోహనరావు, రైతు సాధికార సంస్థ జిల్లా ప్రోజెక్టు మేనేజరు సిహెచ్. లచ్చన్న, మండల వ్యవసాయ అదికారులు, డి.ఆర్.డి.ఎ. ఎపిఎమ్‌లు హాజరయ్యారు.

శతశాతం ఇ-పంట నమోదు చేయాలి : జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్

అనకాపల్లి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

రైతు పంటను నూరు శాతం ఇ-పంట నందు నమోదు చేయాలని జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరు కార్యాలయ సమావేశం మందిరంలో వ్యవసా యశాఖకు సంబంధించి ఇ-పంట నమోదు పై మండలాల వారీగా సమీక్ష నిర్వహించారు. జిల్లాలో 32వేల ఎకరాలకు సంబంధించి 84 శాతం ఇ-పంట నమోదు పూర్తయిందని, 28వ తేదీలోగా నూరుశాతం ఇ-పంట నమోదుతో పాటు, ఇ-కెవైసీ కూడా పూర్తిచేయాలని జిల్లా కలెక్టరు ఆదేశించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని, రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని తెలిపారు. ఫార్మర్ రిజిస్టరీ పక్రియ నిర్ణీత సమయంలో పూర్తిచేయాలని, లక్ష్యాలను సకాలంలో పూర్తిచేయాలని జిల్లా కలెక్టరు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయఅధికారి బి.మోహనరావు, డివిజను, మండల వ్యవసాయ అధికారులు హాజరయ్యారు.

శివరాత్రి మహోత్సవాలకు ముస్తాబైన మత్స్యగుండం

పాడేరు, ఫిబ్రవరి25, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల్లో ప్రత్యేకత కలిగిన శైవక్షేత్రంగా అల్లూరి జిల్లా హుకుంపేట మండలం మఠం పంచాయితీ మత్స్యగుండం ఎంతో పేరు ఖ్యాతి చెంది ఉంది. ప్రతీ ఏటా మహాశివరాత్రికి మత్స్యగుండం లో జరిగే జాతరకు ఉత్తరాంధ్ర నలుమూలల నుంచే కాకుండా ఆంధ్ర, తెలంగాణ, ఒడిస్సా రాష్ట్రాల నుంచి భక్తులు వెలాడిగా తరలి వచ్చి మత్స్యగుండంలో పుణ్యస్నానాలు ఆచరిస్తుంటారు. మహాశివరాత్రి ఉత్సవాలను మత్స్యగుం డంలో ఘనంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. అలాగే మత్స్యకన్య విగ్రహాన్ని భక్తులు ఆకర్షించేలా రూపొందిం చారు. దినదినాభివృద్ధి చెందుతున్న ఈ మత్స్యగుండం ప్రాంతం విశిష్టత వెనుక పురాణ కథ ఒకటి ప్రాచుర్యంలో ఉంది.

మత్స్యలింగం విశిష్టత.ప్రాముఖ్యత .. మత్స్యగుండం ప్రాంతం గురించి ప్రాచుర్యంలో ఉన్న కథ వివరాలు

పూర్వం మత్స్యరాజులు అనే చేపలకు సింగరాజులు అనే పాములకు మధ్య పెద్ద యుద్ధం జరిగినట్లు పూర్వీకులు ఇప్పటికీ చెబుతుంటారు.జి.మాడుగుల మండలం గెమ్మెలి గ్రామ ప్రాంతంలోగల మత్స్యగెడ్డ లో మత్స్యరాజులనే చేపలకు సింగరాజులనే పాములకు మధ్య యుద్ధం జరిగిందంటారు. సింగరాజులు గా పిలిచే పాములు మత్స్యలు(చేపలు)లను తినేస్తుండడంతో అవి క్రమంగా తగ్గిపోతూ అంతరించే ప్రమా దం రావడంతో ఈ యుద్ధం ప్రారంభమైందని పూర్వీకులు చెబుతుంటారు.ఈ నేపథ్యంలో తల్లి మత్స్యం (చేప) తన పిల్లలను మత్స్యగెడ్డ దిగువకు దూరంగా తీసుకువచ్చి మత్స్యగుండంగా పిలుస్తున్న నీటిగుండా లలో భద్రపరిచి, తల్లి మత్స్యం(చేప) మళ్ళీ యుద్ధానికి వెళ్ళినట్లు ప్రాచుర్యంలో ఉన్న కథ ద్వారా తెలు స్తుంది. అప్పుడు జరిగిన యుద్ధంలో మత్స్యల దాటికి సింగరాజులనే పాములు తట్టులేక తోక ముడిచిన ట్టుగా చెబుతుంటారు. ఈ యుద్ధంలో మత్స్యం కన్ను పోవడంతో తనపిల్లలను భద్ర పరిచిన ప్రాంతాన్ని తెలుసుకోలేక గెమ్మెలి ప్రాంతం మత్స్యగెడలోనే ఉండి పోయినట్లు చెబుతారు. ఈ మత్స్యం ఇప్పటికీ గెమ్మెలి మత్స్యగెడ్డలో ఉన్నట్టు ఆ ప్రాంత గిరిజనులు నమ్మకంగా చెపుతారు. తల్లి మత్స్యం తన పిల్లలను దాచి ఉంచిన గుండంలో ఉన్న మత్స్యాలు నివశిస్తున్న ప్రాంతమే ప్రస్తుత మత్స్యగుండం. ఆ యుద్ధం యుగాల తరబడి జరుగుతూ ఉంటుందని ఇక్కడి గిరిజనుల విశ్వాసం. అయితే ఈ యుద్ధంలోని తన 'సంతతిని కాపాడమని, తల్లి మత్స్యం పరమేశ్వరుణ్ణి వేడుకుందని ఆమె భక్తికి మెచ్చిన పరమేశ్వరుడు ఇక్కడ లింగం రూపంలో వెలిసాడని స్థల పురాణం చెబుతుంది. ఈ గుండాలలో మత్స్యాలు నివశిస్తుం డడంతో దీనికి మత్స్యగుండంగా నామకరణ చేసారు.అప్పటి నుండి ఇక్కడ వెలసిన మత్స్య లింగేశ్వరునికి స్వయంభూ మత్స్యలింగేశ్వరునిగా గిరిజనులు పిలుస్తుంటారు. ప్రతి ఏటా జరిగే శివరాత్రి మహోత్స వాలకు వేలాది గా భక్తులు తరలి వచ్చి మత్స్యగుండంలో ఉన్నా మత్స్యలను దర్శించుకుని మ్రొక్కులు తీర్చుంటారు.అంతేకాకుండా భక్తులు ఇక్కడకు వచ్చి కోరుకున్న కోర్కెలు తీర్చుతూ భక్తుల విశ్వాసాన్ని నమ్మకాన్ని మత్స్యగుండం ఎంతో ఖ్యాతి పొందింది. శివరాత్రి మహోత్సవాలకు మత్స్యగుం డం వరకూ భక్తుల సౌకర్యార్థం తారు రోడ్డు నిర్మించారు.పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేసారు. మత్స్యగుండంలో ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక జాగ్రత్త చర్యలు తీసుకున్నారు.పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేస్తు న్నారు.ఆలయాన్ని ప్రత్యేక రంగులతో ఆకర్షణీయంగా రూపొందించారు.విద్యుత్ దీపాలతో అలంకరిం చారు.భక్తులకు అసౌకర్యాలు కలగకుండా ఉత్సవ కమిటీ ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేశారు. వైద్యశాఖ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసారు.పాడేరు ఆర్టీసీ డిపో నుంచి మత్స్యగుండం వరకూ భక్తుల కోసం ప్రత్యేకంగా ,20 బస్సులను ఏర్పాటు చేసినట్టు ఆర్టీసీ డీఎం ఉమామహేశ్వర రెడ్డి తెలిపారు.

ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించు కోవాలి: రఘువర్మ గెలుపుకు కృషి చెయ్యాలి

పాడేరు,ఫిబ్రవరి25,ప్రభాతవార్త

ఏపిటిఎఫ్ అభ్యర్థి పాకలపాటి రఘువర్మ గెలుపుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని టీడీపీ డివిజన్ నాయకులు సర్పంచ్ పాంగి పాండు రంగ స్వామి పిలుపు నిచ్చారు.అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో మం గళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో టీడీపీ డివిజన్ నాయకులు సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ ఏ పి టి ఎఫ్ అభ్యర్థి పాకలపాటి రఘువర్మను గెలిపించుకుందామని,ఇటు కూటమి ప్రభుత్వం సంపూర్ణమైన మద్దతు ఇస్తూ ప్రతి ఓటర్ని కలిసే కార్యక్రమం జరిగిందని అయితే ముంచంగిపుట్టు మండల ఓట్లు ఉన్నావని అనేకమంది పాడేరు ప్రాంతంలోని హుకుంపేట ప్రాంతంలో నివసిస్తున్నటువంటి పరిస్థితి ఉందని పాడేరులో ఓటు హక్కు ఉన్నవాళ్లు అరకు వెళ్లి ప్రాంతంలో నివసిస్తున్నటువంటి పరిస్థితి అటువంటి ఓటర్స్ అందరు కూడా దయచేసి రఘువర్మ ని మొదటి ప్రాధాన్యత ఓటు వేయవలసిందిగా మీ అందరిని రిక్వెస్ట్ చేస్తున్నామన్నారు. రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే అది కూటమి ప్రభుత్వానికే సాధ్యమని కూటమి ప్రభుత్వమే ఈరోజు రఘువర్మ ని మద్దతు ఇచ్చి నిరుద్యోగ సమస్య పరిష్కారానికి గాని ఉద్యోగ ఉపాధ్యాయ సమస్య పరిష్కారానికి అధికార పార్టీలో ఉన్నటువంటి వ్యక్తులు అధికార పార్టీ ఎవరికైతే సపోర్ట్ చేసిందో అటువంటి వ్యక్తి గెలిసినప్పుడే ఉపాధ్యాయ సమస్యలు గానీ నిరుద్యోగులు సమస్యలు గానీ ప్రజా సమస్యల పరిష్కారం అవ్వడానికి ఒక మంచి వేదిక దొరుకుతుందని కాబట్టి పాకలపాటి రఘువర్మ ని దయచేసి అందరూ కూడా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి మీకు దూరమని కాకుండా దయచేసి మీ ఓటు హక్కు ఎక్కడ ఉందో అక్కడికి వెళ్లి మీరు ఓటు హక్కుని మొదటి ప్రాధాన్యత ఓటు రఘువర్మ ని వేసి మెజార్టీతో గెలిపించి ఈ రాష్ట్ర అభివృద్ధికి అందరు కూడా సహకరించాలని దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి కోరారు గూడ సర్పంచ్ కంబిడి జ్ఞానప్రకాష్, అండిభ సర్పంచ్ సత్యనారాయణ, టిడిపి నాయకులు కంబిడి రాంబాబు, కావర్ల మన్మధరావు, కిముడు మహేశ్వరీ, ఎంపీటీసీ రామ, సత్యవతి,త్రినాద్,రామలింగం, అచ్చిబాబు, శివ సాగర్,రవి,రాహుల్, పాల్గొన్నారు.

ఆధార్ నమోదుకు అధిక వసూళ్లకు పాల్పడితే క్రిమినల్ కేసులు

పాడేరు,ఫిబ్రవరి25,ప్రభాతవార్త

ఆధార్ కార్డులు నమోదు చేయడానికి అధిక వసూ ళ్లకు పాల్పడే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ ఆదేశించారు. మీ సేవా కేంద్రాలు, నెట్ సెంటర్ల లో నకిలీ జనన దృవీకరణ పత్రాలు జారీ చేసే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నకిలీ దృవపత్రాలతో ఆధార్ నమోదు చేస్తే తీవ్రమైన చర్యలు తీసుకుంటామన్నారు. మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి ఆధార్ పర్యవేక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నెట్ సెంటర్లలో నకిలీ ఆధార్ కార్డులు జారీ కేంద్రాలపై అధికారులు తనిఖీ చేసి కేసులు నమోదు చేయాలని సూచించారు. ఐదేళ్ల లోపు పిల్లలందరికి ఆధార్ నమోదు చేయాలని ఆదేశించారు. ఆధార్ కార్డు ఉన్న వారికి ఆధార్ నవీకరణ చేయాలని చెప్పారు. 5 7 ఏళ్లు ఒక్కసారి, 15 నుండి 17 ఏళ్ల వయస్సు కలిగిన వారికి ఒక సారి ఆధార్ నవీకరణ చెయ్యాలన్నారు. జిల్లాలో 1 లక్ష 33 వేల మందికి ఆధార్ కార్డులు నమోదు చేయవలసి ఉంద న్నారు. 35 వేల మందికి జనన దృవీకరణ పత్రాలు జారీ చేయాలన్నారు. ఆధార్ కార్డులు, జనన దృవీక రణ పత్రాలు జారీ చేయడానికి సచివాలయం డిజిటల్ అసిస్టెంట్లకు లక్ష్యాలు నిర్దేశించాలని సూచించారు.

ఆధార్ నమోదుకు చెల్లించ వలసిన రుసుము

తప్పని సరి నమోదు చేయడానికి, కొత్తగా ఆధార్ నమోదు చేసుకునే వారికి ఉచితంగా నమోదు చేస్తార న్నారు. బయో మెట్రిక్ నవీకరణకు రూ.100 పేరు, చిరునామా, జెండర్ ఫోను నంబర్లు మార్పు చేయడానికి రూ.50లు, డాక్యుమెంటు నవీకరకు రూ.50లు చెల్లించాలని అన్నారు. జనన దృవీకరణ పత్రం ఉండి ఇప్పటికి ఆధార్ నమోదు చేయించుకోకపోతే ఆధార్ శిబిరానికి వచ్చి ఆధార్ నమోదు చేసు కోవాలని సూచించారు. జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, రంపచోడవరం పి.ఓ. కె.సింహచలం (వర్చువల్) సబ్ కలెక్టర్ కల్పనా శ్రీ (వర్చువల్) గాను గ్రామ వార్డు సచివాలయం నోడల్ అధికారి పి. ఎస్.కుమార్, భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ ప్రాజెక్టు మేనేజర్ జావీద్, డిఆర్‌డిఏ, పి.డి. వి.మురళి, డిఇఓ పి.బ్రహ్మాజీరావు, గిరిజన సంక్షేమ ఉప సంచాలకులు ఎల్.రజని, ఇన్చార్జి డి.ఎల్ ఓ తేజ రతన్, పి.యం.యు ప్రోగ్రాం అధికారి ఆర్.రాం గోపాల్, గ్రామ సచివాలయం జిల్లా కో ఆర్డినేటర్ సునీల్ మొబైల్ కోర్డినేటర్ నాగరాజు పాల్గొన్నారు.

డిస్ట్రిబ్యూషన్ కేంద్రం సందర్శించిన జేసి

పాడేరు,ఫిబ్రవరి25,ప్రభాతవార్త

టీచర్స్ శాసనమండలి పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని జాయింట్ కలెక్టర్ మంగళవారం సందర్శిం చారు. స్థానిక తలార్ సింగ్ ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల వద్ద జరుగుతున్న పంపిణీ కేంద్రాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పోలింగ్ సామగ్రిని సకాలంలో పోలింగ్ అధికారులకు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే.పద్మలత, ఎస్డి సి లోకేష్, పాడేరు తాహసిల్దార్ వి. త్రినాధరావు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

గునుకురాయి గ్రామస్తుల సంకల్పం - సొంత నిధులతో మట్టి రోడ్డు నిర్మాణం

గూడెంకొత్తవీధి జనవరి 25 ప్రభాతవార్త

మండలంలో మారుమూల గ్రామాలలో రహదారులు అస్తవ్యస్తంగా ఉన్నాయి. ప్రభుత్వాలు మారినా పాలకులు మారినా నేటికీ రహదారి సౌకర్యం లేని ఎన్నో గ్రామాలు దర్శనమిస్తున్నాయి.ఎవరో వస్తారు ఏదో చేస్తారని కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూస్తున్న ఆదివాసి గిరిజనుల ఎవరు స్పందించకపోవడంతో చందాలు వేసుకొని తాత్కాలిక రహదారిని నిర్మించుకుంటున్నారు. గునుకురాయి గ్రామంలో దశాబ్దాలు రహదారి సమస్య కార్యరూపం దాల్చకపోవడంతో గ్రామస్తుల కదిలారు ఇంటింటికి చందాలు వేసుకుని జెసిబి ట్రాక్టర్లను సహాయంతో తాత్కాలిక రహదారి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఓట్ల కోసమే తమ చుట్టూ తిరిగే నాయకులకు తమ సమస్యలు అంతుపట్టవా అంటూ ప్రశ్నిస్తున్నారు. రహదారి సమస్యపై పలుమార్లు అధికారులకు విన్నవించిన స్పందించే నాధుడు కరువయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పాలకులు స్పందించి రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తారని వేడుకుంటున్నారు.

బిడ్డలకు పాలిచ్చే ఫీడింగ్ గదులను ఏర్పాటు

పాడేరు,ఫిబ్రవరి25,ప్రభాతవార్త

బిడ్డలకు పాలిచ్చే సౌకర్యార్థం జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ,జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ సాధికారుల ఆదేశాలు మేరకు ప్రభుత్వ కార్యాలయాల్లో బేబీ ఫీడింగ్ గదులను ఏర్పాటు చేస్తున్నట్టు పాడేరు సిడిపిఓ పి.ఝాన్సీరాణి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పాడేరు ఎంపిడిఓ కార్యాలయంతో పాటు ఆర్టీసీ కాంప్లెక్స్,ఆస్పత్రి, సచివాలయం, మండల రెవెన్యూ కార్యాలయాల్లో ఏర్పాటు చేశామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సిడీపీఓ ఝాన్సీరాణి కోరారు.

సంగోడి శ్రీ సిద్ధి సంగమేశ్వరాలయంలో శివరాత్రి మహోత్సవాలు

పాడేరు,ఫిబ్రవరి25,ప్రభాతవార్త

పాడేరు మండలం మినుములూరు పంచాయితీ, సంగోడి గ్రామంలో కొత్తగా ప్రతిష్ఠ గావించబడిన స్ఫటిక శివలింగమూర్తిగా కొలువై ఉన్నటువంటి శ్రీ శ్రీ సిద్ధి సంగమేశ్వరాలయంలో శివరాత్రి పండుగ మహో త్సవాలు ఘనంగా గత ముడు రోజులుగా నిర్వహిస్తు న్నారు. ఇందులో భాగంగా మంగళవారం రెండవ రోజు లోక కళ్యాణం, విశ్వ కళ్యాణాన్ని కాంక్షిస్తూ ఉత్సవ విగ్రహాలను పవిత్ర కలశాలు,108 శివలింగాల మధ్య కోలాటం, ధింసా నృత్యాలు, మేళ తాళా లతో ఉదయం 10గంటలకు సంగోడి లోని శివాలయం నుండి ప్రారంభమై పాడేరు ఘాట్ అమ్మవారి పాదాలు వరకు అంగరంగ వైభవంగా ఊరేగింపుగా తీసుకువచ్చి పాదాలు వద్ద అమ్మవారికి నూతన వస్త్రాలు సమర్పించారు. సంగోడి గ్రామ భక్తులతో పాటు చుట్టు ప్రక్కలమినుములూరు, రాములపుట్టు, తామరాపల్లి, గెడ్డంపుట్టు, పాడేరు మొదలైన ఇతర గ్రామాలనుండి కూడా అధిక సంఖ్యలో ప్రజలు ఈ శోభా యాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాడేరు ఎం పి పీ రత్నకుమారి,మాజీ ఎంపిపీ ఎస్ వి వి రమణ మూర్తి దంపతులు, రిటైర్డ్ ఎఓ చిరంజీవి పడాల్ దంపతులు, భవాని రెడీమేడ్స్ వర్తకులు రొబ్బిశంకర్ రావు అలాగే ఆలయ నిర్వాహకులు బ్రహ్మకుమారీలు విజయ, శారద, శాంతి, సుమిత్ర, జయ లతో పాటు సంగోడి గ్రామ పెద్దలు పాల్గొనగా కార్యక్రమం అంతా ఆలయ ప్రధాన అర్చకులు కుజ్జెలి రామకృష్ణ పంతులు, సాయి ప్రశాంత్ శర్మ ఆధ్వర్యంలో విజయవంతం నిర్వహించారు.

అటవీ శాఖ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం

చింతూరు ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

చింతూరు ఫారెస్ట్ డివిజన్ పరిధిలోని విఆర్ పురం మండలం పాపికొండల అభయారణ్యం పరిసర ప్రాంతాల్లో అటవీశాఖ మరియు పశుసంవర్ధక శాఖ సంయుక్తంగా పశు వైద్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. పాపికొం డల అభయారణం చుట్టుపక్క గ్రామాలైన గుల్లేటి వాడా, బూరుగు వాడ తదితర గ్రామాల్లో పశువైద్య శిబిరాన్ని నిర్వహించి ఆవులు, మేకులు,కోళ్లకు టీకాలను వేశారు. ఈ కార్యక్రమంలో చింతూరు ఫారెస్ట్ రేంజ్ అధికారి ఆజాద్ మాట్లాడుతూ డి ఎఫ్ ఓ సాబిత అదేశాలమేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్టు తెలిపారు. ప్రజలు కూడా తమకు సహకరించాలని, అడవిలో వేటాడటం, నిప్పు పెట్టటం,చెట్లను నరకటం చేయరాదని కోరారు. ఈ కార్యక్రమంలో విఆర్ పురం రేంజ్ అధికారి రామకృష్ణ పశువైద్యాధికారి అన్వేష్ మరియు అటవీశాఖ పశువైద్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన జ్ఞానజ్యోతి శిక్షణ కార్యక్రమం

కొయ్యూరు ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో, సిడిపిఓ విజయ కుమారి నేతృత్వంలో 'జ్ఞాన జ్యోతి' ఆరు రోజుల శిక్షణ కార్యక్ర మం మంగళవారంతో ముగిసింది. తరగతుల్లో అంగన్వాడి కార్యకర్తలకు ఐదు రకాల అభివృద్ధి అంశాల మీద పిల్లల భావాలు తెలుస్కోవటంలో మెళకువలు నేర్పించటం జరిగింది. కార్యకర్తలకు ప్రీ రెస్ట్, పోస్ట్ టెస్ట్ నిర్వహించారు. ఈ శిక్షణ తీసుకున్న ప్రతి ఒక్కరికీ సర్టిఫికెట్‌లు అందించారు. జ్ఞాన జ్యోతి మాన్యువల్ బుక్స్ అందించారు. ముఖ్య అతిథిగా అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ కె.భాస్కర్ రావు, ఎంఈఓ రాంబాబు, ,రిసోర్స్ పర్సన్ లకే సురేష్ మాస్టారు, వేంపాటి తలుపులు మాస్టారు,నారాయణ మాస్టారు, సూపర్వైజర్‌లు సునీత,కొండమ్మ,మహా లక్ష్మి ,బాలమణి సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్, డీఈవో భాను, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మహాశివరాత్రికి బందోబస్తు విధుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

మహాశివరాత్రి సందర్భంగా జడ్డంగి గ్రామంలో శ్రీశ్రీశ్రీ భ్రమరాంభికా మల్లిఖార్జునస్వామి ఆలయంవద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఎటువంటి వివాదాలు జరిగినా చర్యలు తీసుకోవడం జరుగుతుందని సి.ఐ. సన్యాసినాయుడు అన్నారు. నాలుగు రోజులు పాటు జరిగే ఉత్సవాల్లో బందోబస్తు విధులు పట్ల జాగ్రత్తలను పాటించాలని సిఐ సన్యాసినాయుడు పోలీసులకు సూచించారు. జడ్డంగి పోలీస్ స్టేషన్‌లో మంగళవారం రాత్రి ఎస్.ఐ. చిన్నబాబు ఆధ్వరంలో జరిగిన కార్యక్రమంలో సి. ఐ సన్యాసినాయుడు మాట్లాడుతూ శివాలయం కు వెళ్లే జాతీయ రహదారి నుండి ఆలయం వరకూ ట్రాఫిక్ అంతరాయం లేకుండా వాహనాలు ప్రత్యేక నిలుపు స్థలం వద్దే ఆపాలన్నారు. భారీ వాహనాలు లోపలికి ప్రవేశించకుండా చూడాలన్నారు. దర్శనం వద్ద మహిళా కానిస్టేబుల్‌లు కూడా విధులను నిర్వహించాలని సూచించారు. స్నానఘట్టాలు వద్ద ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అపరిచిత వ్యక్తులు పట్ల నిఘా ఉంచాలన్నారు. వాహనాలు రద్దీ పెరిగితే వాహనాలు నిలుపుదల ప్రదేశాలను పెంచాలన్నారు. వివాదాలకు అవకాశం లేకుండా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో సి.ఐ సన్యాసినాయుడు, ఎస్.ఐ చిన్నబాబు, ఏ.ఎస్.ఐ.లు సురేష్, భీష్మ, సివిల్, లా అండ్ ఆర్డర్ పోలీసులు, అర్మ్డ్ రిజర్వ్ పోలీసులు, ఏ.పి.ఎస్.పి సిబ్బంది పాల్గొన్నారు.

ముస్తాబైన కొయ్యూరు శివాలయం..!

కొయ్యూరు ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

ఈనెల 25 మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించేం దుకు కొయ్యూరు శివారు శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి ఆలయం ముస్తాబయింది. ఆలయం వద్ద మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు, తీర్థ మహోత్సవాలు నిర్వహించేందుకు ఆలయ కమిటీ సన్నాహాలు పూర్తి చేసింది. అలాగే మహాశివరాత్రి పర్వదినం బుధవారం ఆలయ ప్రాంగణంలో భక్తులకు భరిస్థాయిలో అన్న సంతర్పణ నిర్వహించేందుకు ఆలయ ఉత్సవ కమిటీ ఏర్పాట్లు పూర్తి చేసింది. కాగా ఈ అన్నసంతర్పణ కార్యక్రమానికి కొయ్యూరు అయ్యప్ప స్వామి సేవా సంఘం సభ్యులు 50 లీటర్లు పెరుగు వితరణగా ఇస్తున్నట్టు కమిటీ సభ్యులు తెలిపారు. ఇదిలా ఉండగా కొయ్యూరు మహాశివరాత్రి ఉత్సవాలు ఈ ప్రాంతంలో మంచి ప్రాచుర్యం పొందడంతో మండలంలోనే కాక చుట్టుపక్కల ప్రాంతాల నుండి కూడా ఇక్కడకు భక్తులు భారీ స్థాయిలో హాజరవడం ఆనవాయితీగా మారింది.

గురుకులంలో పదోతరగతి విద్యార్థినులకు వీడ్కోలుసభ

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికొన్నత పాఠశాలలో పదోతరగతి పరీక్షలను వ్రాయనున్న విద్యార్థినులకు తొమ్మిదో తరగతి విద్యార్థినులు వీడ్కోలు సభలో చిరుకానుకలను అందించి ఆత్మీయతను తెలియ జేశారు. మంగళవారం రాత్రి పాఠశాల ఆవరణలో ప్రిన్సి పాల్ సుబ్రమ ణ్యం అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. పదోతరగతి పరీక్షలు వ్రాస్తున్న 80 మంది విద్యార్థినులు అత్యుత్తమ మార్కులను సాధించి పాఠశాలకు మంచి పేరు తేవాలని ప్రిన్సిపాల్ అన్నారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అడపా వీరబాబు, ఏ.ఎన్. యం రమణ, రమేష్, రాజేష్, రవి, లోవకుమారి, సత్తిబాబు, పరదేశి, అచ్చియ్యమ్మ, వసంత, అందరూ పాల్గొన్నారు.

రైతులు రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలి..

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

రైతులు రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకొని అన్ని రాయితీలు పొందాలని ఏ.ఓ చక్రధర్ అన్నారు. మంగళవారం చికిలింత గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈసందర్భంగా ఏ.ఓ మాట్లాడుతూ రైతులందరూ తప్పకుండ రిజిస్ట్రేషన్ చేసుకున్న వాళ్ళకి మాత్రమే ప్రభుత్వం నుండి రైతులకి వచ్చే పదకాలు అందుతాయని తెలియచేసారు, ఇప్పటి వరకూ 2,230 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారని మిగిలిన వారు త్వరగా మార్చి 15 లోపు చెయించుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఏ. ఓ చక్రధర్, సచివాలయ వ్యవసాయ సహాయకులు ప్రియదర్శిని, రైతులు పాల్గొన్నారు.

అత్యంత వైభవంగాశివ పార్వతుల పల్లకీ సేవ

పాడేరు,ఫిబ్రవరి25,ప్రభాతవార్త

మహాశివరాత్రి సందర్భంగా గిరి కైలాసులు శ్రీశ్రీశ్రీ ఉమానీలకంఠే శ్వర స్వామి వారికి మహా శివ రాత్రి మహోత్సవాలు పురస్కరించు కొని శివ పార్వతుల పల్లకీ సేవ అత్యంత వైభవంగా మంగళవారం సాయంత్రం ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శివ పార్వతుల పల్లకీ సేవ ఊరేగింపు సందర్భంగా భారీ మందుగుండు సామాగ్రి కాల్చుతూ వివిధ నేల నృత్యాలు, సీతారాముల,ఆంజనేయుని వేషధారణలో పలు ప్రదర్శనలతో భారీగా పల్లకీ ఊరేగింపు ఘనంగా నిర్వహించారు.శివ పార్వతుల పల్లకీ ఊరేగింపులో ఆలయ ధర్మకర్తకొట్టగుల్లి సింహాచలం నాయుడు,పాడేరు సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి,గ్రామ పెద్ద కొట్టగుల్లి సుబ్బారావు, ఆలయ ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటరత్నం,కొట్టగుల్లి రామారావు, ఉప సర్పంచ్ బురెడ్డి రామానాయుడు,మాజీ సర్పంచ్ వర్తన పిన్నయ్య దొర, పాడేరు వైస్ ఎం పి పీ గంగ పూజారి శివకుమార్,మాజీ ఎంపిపీ బొర్రా విజయరాణి, ఇమ్మిడిశెట్టి అనిల్ కుమార్, కొమ్మోజు వెంకటరమణ, కొట్టగుల్లి చిట్టి నాయుడు కొట్టగులి సింహాచలం నాయుడు (పెద్ద),కొట్టగుల్లి రమేష్ నాయుడు, పోతురాజు,శివరాత్రి శ్రీనివాస్ కుమార్, గణేష్ కుమార్ సత్యవరపు సోమరాజు, చీపురు సురేష్ కుమార్, కిముడు ప్రభాకర్, బాబురావు,బాలన్న మాస్టార్,గ్రామ పెద్దలు వర్తక సంఘం ,ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు ప్రతినిధులు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

జిసిసి ఆధ్వర్యంలో అటవీ ఉత్పత్తుల కొనుగోలు

గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

మన్యంలో గిరిజనులు సేకరించే అటవీ ఉత్పత్తుల కొనుగోలుకు గిరిజన సహకార సంస్థ గిట్టుబాటు ధరలు కల్పిస్తుందని జీకేవీధి బ్రాంచ్ మేనేజర్ సరమండ విజయ్ కుమార్ తెలిపారు. మంగళవారం అటవీ ఉత్పత్తుల ధరల పట్టికను విడుదల చేశారు. గిరిజన అటవీ ప్రాంతాలలో సహజ సిద్ధంగా లభించే సికాయ ఉసిరికాయ కుంకుడుకాయ తేనె కొండ చీపురు వంటి ఉత్పత్తులను సేకరించి గిరిజన సహకార సంస్థకు విక్రయించాలన్నారు.దళారుల చేతిలో మోసపోకుండా గిరిజన సహకార సంస్థను విక్రయించి సంస్థ బలోపేతానికి సహకరించాలని రైతులను కోరారు. గిరిజన సహకార సంస్థ ఆధ్వర్యంలో గ్రామాల లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ అటవీ ఉత్పత్తులపై అవగాహన కల్పిస్తామని ఆయనన్నారు. సెల్స్ మెన్ కొర్ర నారాయణరావు,జిసిసి సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ ఉత్పత్తి లక్ష్యాన్నీ ఛేదించిన దిగువ సీలేరు ప్రాజెక్ట్

మైతుగూడెం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

సీలేరు జలవిద్యుత్ ప్రాజెక్ట్‌లలొ ఉన్నా (దిగువ సీలెరు) పోల్లూరు జలవిద్యుత్ కేంద్రం 2024-2025 వ ఆర్థిక సంవత్సరానికి సంబందించి ఏపి జెన్ కో యాజమాన్యం విద్యుత్ ఉత్పత్తి కి ఇచ్చిన టార్గెట

కక్షసాధింపుల గురించి మాజీ ఎమ్మెల్యే గణేష్ మాట్లాడటం ఆశ్చర్యకరం..

నర్సీపట్నం,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త

కక్షసాధింపుల గురించి నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ మాట్లాడటం చాలా ఆశ్చర్యకరంగా ఉందని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ, గత వైసీపీ హయాంలో తాను అనేక సమస్యలపై మాట్లాడితే తన ఇంటి వద్ద గల పందిరిని కూల్చేశారన్నారు. తనకు గల ప్యాక్టరీ వద్ద అల్లర్లు సృష్టించలేదా అని ప్రశ్నించారు. తాను గ్రామాల్లో పర్యటించినప్పుడు సమస్యలపై మాట్లాడితే ఆ గ్రామ మహిళలు, చిల్లర వ్యక్తుల చేత బూతులు తిట్టించారన్నారు. కూటమి హయాంలో గత ఎనిమిది నెలల కాలంలో రూ.78 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని చెప్పారు. ఏళ్ల కాలం అభివృద్ధికి నోచుకోని రోడ్లు ప్రస్తుతం దాని రూపురేఖలు మారాయని అన్నారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు కక్ష సాధింపులు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే ఇప్పుడు పగల్భాలు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. గత ఐదేళ్ల కాలంలో మమ్మల్ని అనేక విధాలుగా ఇబ్బందులు పెట్టారని, తనపై ఎన్నో తప్పుడు కేసులు పెట్టారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ కేసులను కొట్టివేయడం జరిగిందని వివరించారు. మీ ఐదేళ్ల పాలనలో నర్సీపట్నంలో ఏం అభివృద్ధి చేశారని చెప్పాలని ప్రశ్నించారు. ప్రజలను మభ్యపెట్టేందుకు చూస్తున్నారన్నారు. ఐదేళ్ల పరిపాలనలో మీ నాయకులు, చిల్లర వ్యక్తులతో తిట్టించడం జరిగిందన్నారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు నియోజకవర్గాన్ని ఏ విధంగా అభివృద్ధి చేయాలనే ధ్యేయంగా ముందుకు వెళుతున్నారు తప్పా కక్షసాధింపులు చేయడం ఆయనకు అవసరం లేదని చెప్పారు. అభివృద్ధి కోసం మాట్లాడే అర్హత, స్పీకర్ అయ్యన్నపాత్రుడును విమర్శించే స్థాయి మాజీ ఎమ్మెల్యే గణేష్‌కు లేదని, చౌకబారు ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు.

జ్ఞానజ్యోతి శిక్షణను వినియోగించుకోండి ..

చింతపల్లి ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమంను వినియోగించుకొని ప్రతి అంగన్వాడీ కార్యకర్త విద్యార్థులలో ప్రగతిని సాధించాలని సర్వశిక్షా అభియాన్ అసిస్టెంట్ మొనటరింగ్ ఆఫీసర్ కె. భాస్కర్ రావు పిలుపునిచ్చారు. మంగళవారం చింతపల్లి జిల్లా పరిషద్ ఉన్నంతపాఠశాలలో అంగన్వాడీ కార్యకర్తలకు జరుగుతున్న జ్ఞానజ్యోతి ముగింపు శిక్షణ కార్యమమును ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 3 నుంచి 7సం.ల పిల్లలకు పి.పి.2 కార్యక్రమంలో భాగంగా అమలుచేస్తున్న వివిధ బోధనా పద్ధతులను విజయవంతంగా అమలుచేసేందుకు జ్ఞానజ్యోతి కార్యక్రమాన్ని ప్రభుత్వం రూపందించిందన్నారు. ఎం.ఈ.ఓ పి.బి. వి.వి.ప్రసాద్ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలల్లో 1,2 తరగతులు బోధించే ఉపాధ్యాయులుకి ఎఫ్.ఎల్.ఎన్ శిక్షణను, అంగన్వాడీ కార్యకర్తలకు జ్ఞానజ్యోతి శిక్షణా కార్యక్రమాన్ని ప్రభుత్వం అందిస్తుందన్నారు. విద్యా వ్యవస్థలో పునాది దశగా దీనిని గుర్తించిందాన్నారు. అందుకే ఈ రెండు కార్యక్రమాలకి పునాది శిక్షణ అని కూడా పిలుస్తుందన్నారు. ఎం.ఓ-2 జి.బోదంనాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా శిక్షణను ప్రతి అంగన్వాడీ కార్యకర్త వినియోగించుకోవాలని, అంగన్వాడీ స్థాయిలోనే పిల్లల విద్యాస్థాయిలో పునాది వేయాలని కోరారు. ఆ నేపథ్యంలోనే ఈ శిక్షణా కార్యక్రమంఅమలుచేస్తున్నారన్నారు. సి.డి.పి.ఓ జి.వి.రమణి, ప్రథమ సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ వెంకన్న, ఏ.సి.డి.పి.ఓ కె.రామలక్ష్మి, ఆర్.పిలుగా ఎం.ఎస్.ఎన్.పాత్రుడు, బి. మునిబాబు, డి.శశికుమార్, కె.విజయకుమారి ఎస్.కె గౌహరున్నీషా, సి.హెచ్. సత్యవతి, ఎస్. గౌరీ, పి.అప్పలనరసమ్మ, గెస్ట్ ఆర్పీగా కె.వెంకటరమణ,సి. ఆర్. పిజి. విజయకుమార్ చింతపల్లి మండలంలో వివిధ సెక్టార్లకు చెందిన అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of **L&T Finance Limited, Visakhapatnam**, this public notice is being issued.

Sri Padmanabham Prasanna Kumar approached L&T Finance Limited, Visakhapatnam branch for obtaining loan for the below mentioned Scheduled Property, which is being covered by Sale Deed 3542/2022 in the name of Sri Padmanabham Prasanna Kumar acquired through Development Agreement 789/2021. In the title flow, one Malla Nooka Raju acquired the Scheduled Property by way of Sale Deed 7161/1984 and Mall Nooka Raju died intestate on 27-03-1988 leaving behind him 1. Malla Narasayamma 2. Pilla Lalitha Mahalakshmi 3. Malla Venkata Surya Appa Rao 4. Malla Mohan Rao 5. Malla Venkata Ramesh as his legal heirs, later all the legal heirs Partitioned all the properties of Mall Nooka Raju under the Registered Partition Deed 9476/2018. Later 1. Malla Mohana Rao 2. Malla Venkata Ramesh entered into Development Agreement 789/2021, but no legal heir certificate has been submitted to show that 1 to 5 above are the legal heirs of the deceased Mall Nooka Raju. Therefore, the public is hereby informed, If anybody having any objections over the legal heirs of Late Mall Nooka Raju, kindly contact below mentioned address or Phone Numbers within 7 days from the date of this publication. Otherwise, the bank will proceed further to disburse the loan on the Scheduled Property. If any objections are raised subsequently, that will not affect the charge of the Bank over the Scheduled Property.

SCHEDULE PROPERTY

All that site measures an extent of 58.75 Sq.yds or 49.122 Sq.Mts being undivided and unspecified share out of the total extent 235 Sq. Yds (NORTH PART) together with ENTIRE FIRST FLOOR bearing Door No: 39-23-12/1 with a plinth area 1895 Sft (including common areas) and Car Parking 80 Sft in Stilt Floor of "M.N.R.HEIGHTS-II" Situated at Vamsi Nagar, bearing Plot No.10 Part, covered by Survey No 77/2 of MADHAVADHARA VILLAGE, within the limits of Greater Visakhapatnam Municipal Corporation and Dwarakanagar Registration Sub District and bounded by:

BOUNDARIES OF THE SITE

East : 6 feet common passage, **South** : Property belongs to Malla Venkata Surya Appa Rao, **West** : 30 feet wide Road **North** : Plot No.9 and Plot No.10

BOUNDARIES OF ENTIRE FIRST FLOOR

East : Open Space, **South** : Open Space, **West** : Open Space, **North** : Staircase, Common Corridor and Lift

D. NAGESWARA RAO, K.Y.V.N.A.SUDHA MADHURI
ADVOCATES

Off: SHOP NO. 3, D.No.55-15-22/40, H.B. COLONY LAST BUS STOP, KRISHNA COLLEGE ROAD, VISAKHAPATNAM - 530022 , **Ph: 9676300007, 9703430509**

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిని గెలిపించండి

అగనంపూడి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు మంగళవారంఅగనంపూడి హైస్కూలు టీచర్లను ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీగా పాకలపాటి రవి వర్మ గారిని మద్దతు ఇచ్చి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ టీచర్లందరి డిమాండ్స్ సమస్యలు కూటమి ప్రభుత్వం దృష్టిలో ఉన్నాయని అతి త్వరలోనే అన్ని కూడా పూర్తి చేస్తామని కూటమి ప్రభుత్వం పాకలపాటి రవి వర్మ గారికి మద్దతుగా నిలిచిందని ఆయన గెలిచిన వెంటనే మీ తరఫున పోరాడుతారని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 79 వ వార్డు కార్పొరేటర్ రౌత్ శ్రీనివాస్, గాజువాక సమన్వయకర్త ప్రసాదం శ్రీనివాసు,85వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కర్రి దశేంద్ర, హై స్కూల్ చైర్మన్ అట్టా శ్రీనివాసరావు, కోసూరి తాతారావు, బలిరెడ్డి సత్యనారాయణ, గంతకోరు అప్పారావు, విందుల రాజు, డొక్కా రమేష్, ఛందు రమేష్, కత్తి తిలక్, పలక అచ్చుతు, వడ్డాది శ్రీనివాసరావు, కర్రి తలుపుల నాయుడు, మహిళా అధ్యక్షురాలు గీతా అన్నపూర్ణ, గాజువాక నియోజకవర్గం పరిశీలికలు ఎమ్ వి ఎస్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

హోంగార్డు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన జిల్లా ఎస్పీ

అనకాపల్లి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నర్సీపట్నం టౌన్ పోలీస్ స్టేషన్‌లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మరణించిన గవ్వ బాబురావు భార్య గవ్వ వీరలక్ష్మికి ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డులు ఒక రోజు వేతనం మరియు ఇతర ఆర్థిక సహాయం కలిపి మొత్తం రూ. 4,12,140/- ను చెక్ రూపంలో అందజేశారు. ఈ చెక్కును అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తన కార్యాలయంలో గవ్వ వీరలక్ష్మికి అధికారికంగా అందజేశారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డులలో విధి నిర్వహణలో మరణించిన లేదా పదవీ విరమణ పొందిన వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునేందుకు అనకాపల్లి, అల్లూరి సీతారామ రాజు జిల్లాలలో పనిచేస్తున్న హోంగార్డులు స్వచ్ఛందంగా ఒక రోజు డ్యూటీ అలవెన్స్‌ను విరాళంగా అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు ఏ.రామ్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్ దీపాలంకరణలతో శివాలయాలు..

ఎలమంచిలి ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

పట్టణంలోని శివాలయాలు శివరాత్రికి సిద్ధమవుతున్నాయి. శివాలయాలు అన్నింటిని విద్యుత్ దీపాలంకరణతో తీర్చిదిద్దారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. పట్టణంలోని కొత్తపేట శివాలయంలోని. మెయిన్ రోడ్‌లోని త్రిమూర్తుల స్వామి ఆలయం వద్ద, శేషు గడ్డ శివాలయాలు వద్ద శివరాత్రి సందర్భంగా తెల్లవారుజామున మూడు గంటల నుండి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.

ముగిసిన అంగన్వాడి టీచర్లకు శిక్షణ తరగతులు..

ఎలమంచిలి, ఫిబ్రవరి 25,ప్రభాతవార్త:

మున్సిపాలిటీ పరిధిలో కొత్తపేట ప్రభుత్వ పాఠశాలలో రెండు సెంటర్లలో 52 అంగన్వాడి టీచర్లకు ఆరు రోజులపాటు శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి అరుణ్ కుమార్ , రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ అరుణ్ కుమార్ మాట్లాడుతూ 0-3 సంవత్సరాలు 3-5 సంవత్సరాలు విద్యార్థుల సమగ్ర విద్యాభివృద్ధిపై శిక్షణా కార్యక్రమం ఆరు రోజులపాటు రెండు దఫాలుగా నిర్వహించామని తెలిపారు. నూతన జాతీయ విద్యా విధానంలో భాగంగా అంగన్వాడీ కేంద్రాలను ప్రీ ప్రైమరీ స్కూల్లా తీర్చిదిద్దడానికి గాను అంగన్వాడీ టీచర్స్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని శిక్షణ ఇవ్వటమే కాకుండా ఈ కార్యక్రమంలో వారు తయారు చేసిన పలు బోధన సామాగ్రి వారి నైపుణ్యాన్ని వెలుగు చూసింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి పాకలపాటి రఘువర్మకి మద్దతుగా టిడిపి, జనసేన ప్రచారం..

ఎలమంచిలి, ఫిబ్రవరి 25,ప్రభాతవార్త

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణ తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ అభ్యర్థి పాకలపాటి రఘు వర్మ మద్దతుగా మండలంలోని జంపపాలెం, మున్సిపాలిటీ పరిధిలో సోమలింగపాలెం గ్రామాలలో గల హై స్కూల్స్, కొక్కరాపల్లి బాలికల గురుకుల పాఠశాల ఉపాధ్యాయులను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటును రఘువర్మకి వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శెట్టి బలిజ కార్పొరేషన్ డైరెక్టర్ అనుసూరి మధు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొర్లె నానాజీ, కోటమ్మ నాయకులు ఆర్ఎస్ నాగేశ్వరరావు, కొటారు సాంబ, క్లస్టర్ ఇంచార్జ్ బోద్ధపు రమణ, కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ, పండు శ్రీను, నమ్మి రమణ, కర్రి ఝాన్సీ, శ్రీను, గోపి, పాల్గొన్నారు.

మద్యం షాపులు బంద్..

ఎలమంచిలి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా నియోజకవర్గంలోని అన్ని మద్యం షాపులను మంగళవారం సాయంత్రం నుండి గురువారం సాయంత్రం వరకు తెరవరాదని ఎక్సైజ్ సీఐ తేజ వెంకట కుమార్ తెలిపారు. మంగళవారం ఎలమంచిలి ప్రొహిబిషన్ ఎక్సైజ్ పరిధిలో గల మద్యం దుకాణాలకు సీలు వేసినట్లు తెలిపారు. ఎవరైనా అక్రమంగా నిల్వచేసి మద్యం అమ్మినచో కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

కృష్ణదేవిపేట వైద్యాధికారి డా. హరిప్రవీణ్‌కు పిజి అర్హత

గొలుగొండ ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

కృష్ణదేవిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఐదేళ్లగా వైద్యాధికారిగా విధులు నిర్వహిస్తున్న ఎన్.హరిప్రవీణ్ పీజీ మత్తు వైద్యవిద్యార్థిగా విశాఖపట్నం ఆంధ్ర మెడికల్ కళాశాలలో ప్రవేశం పొందారు. ఈ సందర్భంగా మంగళవారం అల్లూరిసీతారామరాజు పార్కులో పీహెచ్ సీ వైద్యాధికారిణి డాక్టర్ ఎస్.గ్రాయత్రి ఆధ్వర్యంలో వైద్యాధికారికి అత్మీయ అభినందన వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పీహెచ్ సీ పరిధిలో గిరిజన మైదాన ప్రాంతాల రోగులకు ఆయన అంకిత భావంతో సేవలందించారని కోనియాడారు. సహోద్యోగులతో కుటుంబ సభ్యులుగా కలిసి మెలిసి సోదరిభావంతో మెరుగైన వైద్యసేవలందించేలా సూచనలు సలహాలు అందించేవారన్నారు. ఈ ప్రాంతంలో వైద్యాధికారి హరిప్రవీణ్ ప్రజలు ,రోగులు మన్ననలు పొందుతూ అందిరి సుపరిచితుడుగా మారారన్నారు. రోగులకు వైద్య సేవలు అందించడమే కాకుండా రోగి పూర్తిగా మెరిగెయ్యేవరకు వైద్య సేవలు అందే విధంగా చర్యలు చేపట్టే వారిని అందరూ కొనియాడారు. అనంతరం పలువురు ఆయనను దుస్సాల్వాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలోస్థానిక వైద్యాధికారిణి ఎస్. గ్రాయత్రి, గొలుగొండ వైద్యాధికారులు శ్యామ్ కుమార్,కీర్తి, డౌనూరు వైద్యాధికారి వరప్రసాద్, హరి ప్రవీణ్ సతీమణి సౌమ్య, విరామ ఆర్ అండ్ బీ ఈఈ కేశవరావు , విరామ హెచ్ ఎం జి.రత్నాజీ, పీహెచ్ ఎన్ ఎల్. సావిత్రి, హెచ్ వీ వరలక్ష్మి, పి.లక్ష్మీ, ఎంపీహెచ్వో సత్యనారాయణ, పీహెచ్ సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank

ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నం-I
డి. నెం. 9-29-15/7, పద్మావతి టవర్స్, బాలాజీనగర్, సిరిపురం, విశాఖపట్నం-530003.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

తు:

1) మెస్సర్స్ యస్ పీ ఫుడ్స్, ఫ్లాట్ నెం 102, క్రింద అంతస్తు, శ్రీ మణికంఠ అర్కేడ్, నరసింహానగర్, విశాఖపట్నం-530016.
2) శ్రీ కటిపోము పవన్ కళ్యాణ్, తండ్రి: కె అప్పారావు, డోర్ నెం. 29-17-14-2, గొల్లలపాలెం, రామాలయం గుడి దగ్గర, పాత జైల్ రోడ్డు, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530020.
3) శ్రీ కటిపోము అప్పలరాజు, తండ్రి: కె. అప్పారావు, డోర్ నెం. 29-17-14-2, గొల్లలపాలెం, రామలయం గుడి దగ్గర, పాత జైల్ రోడ్డు, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530020.

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ 30 రోజుల నోటీసు (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును).

కెనరా బ్యాంక్, స్టీల్ ఫ్లాంట్ బ్రాంచ్ (2430) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), నరసు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

లోను అకౌంట్ 1) మెస్సర్స్ S P ఫుడ్స్, 2) శ్రీ కటిపోము అప్పలరాజు, 3) శ్రీ కటిపోము పవన్ కళ్యాణ్, తనఖాదారులు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) బకాయి **రూ. 3,14,211.85/- (అక్షరాల మూడు లక్షల పద్నాలుగు వేల రెండు వందల పదకొండు రూపాయలు మరియు ఎనభై ఐదు పైసలు మాత్రమే)** మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్ అధీకృత అధికారి తేది **29-11-2024**న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించనందలో మీరు విఫలమైనందున **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి తేది. **04.02.2025**న మీ సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనాత్మక/భౌతిక స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును **వార్త (తెలుగు) & ది హిన్దూ ఇండియా (ఇంగ్లీషు)** వార్తాపత్రికలలో తేది. 07.02.2025న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు బకాయి **రూ. 3,14,211.85/- (అక్షరాల మూడు లక్షల పద్నాలుగు వేల రెండు వందల పదకొండు రూపాయలు మరియు ఎనభై ఐదు పైసలు మాత్రమే)** + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు అఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇబువంది సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు అసక్త గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటి. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకోనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు/అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

స్థిరాస్తి వివరములు

అసెట్ ఐడి: 400023829914. గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, అల్లిపురం వార్డు, ఎస్‌బిఐ కాలనీ, ప్రకాశరావుపేట, టి.యస్. నెం. 1673/1P, డోర్ నెం. 29-44-12, మొత్తం 236.95 చ॥గ॥ స్థలంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 33.85 చ॥గ॥ (24.48 చ॥గ॥ మరియు ఉమ్మడి ఏరియా 9.37 చ॥గ॥) వాటా స్థలంతో అందులోని బిల్డింగ్‌లో 450 చ॥అ॥ ప్లింత్ ఏరియా కలిగిన 1వ అంతస్తులోని మధ్య పోర్షన్. **హద్దులు:** తూర్పు: అచ్యుతరావు యొక్క ఆస్తి, దక్షిణం: ఇతరులకు చెందిన ఆస్తి, పడమర: రోడ్డు, ఉత్తరం: రోడ్డు. **టైటిల్ హోల్డర్: కటిపోము అప్పలరాజు.**

తేది: 19-02-2025, ప్రదేశం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

6వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

నర్సీపట్నం,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త:

నర్సీపట్నం మండలం వేములపూడి ఏపీ మోడల్ స్కూల్ నందు 202526 విద్యా సంవత్సరానికి సంబంధించి 6వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్య తెలిపారు. మార్చి 31వ తేదీ లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఓసీ, బీసీ విద్యార్థులు రూ.150, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 5.75 వెబ్ సైట్లో చెల్లించి వివరాలు ఆన్లైన్లో సమర్పించాలన్నారు. తర్వాత దరఖాస్తు చేసిన పత్రంతో పాటు క్యాస్ట్, స్టడీ సర్టిఫికేట్ జత చేసి పాఠశాలకు అందజేయాలన్నారు.

వార్త రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖ జిల్లా గాజువాక స్టాఫ్ రిపోర్టర్, పరవాడ, సబ్బవరం, అచ్యుతాపురం, బుచ్చయ్యపేట, రావికమతం, చీడికాడ, మాడుగుల, కె.కోటపాడు, దేవరాపల్లి, కోటవురట్ల, పాయకరావుపేట రూరల్, నాతవరం విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలతో 01-03-2025 శనివారం ఉదయం 11 గంటలకు వార్త ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

అనకాపల్లి ప్రెస్ క్లబ్ భవనంలో

ఫోన్ నెం. 9394447666, 9966228878

పాకలపాటి రఘువర్మను గెలిపించాలని ప్రచారం

నర్సీపట్నం,(నాతవరం)ఫిబ్రవరి 25,ప్రభాతవార్త:

కూటమి ప్రభుత్వంతోనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అవుతాయని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీరసూర్య చంద్ర అన్నారు. మంగళవారం నాతవరంమండలం గునుపూడి హైస్కూల్లో ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కూటమి పార్టీలు మద్దతిస్తున్న పాకలపాటి రఘువర్మకు మద్దతు ఇవ్వాలని కూటమి నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. సూర్యచంద్ర మాట్లాడుతూ పాకలపాటి రఘువర్మ గెలుపునకు కృషి చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్య ల పరిష్కారం కోసం కృత నిశ్చయంతో పని చేస్తుందని చెప్పారు. జనసేన పార్టీ అధినేత, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు తాము పాకలపాటి రఘువర్మకు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. నర్సీపట్నం నియోజకవర్గంలో 623 ఓట్లు ఉన్నాయని, 623 ఓట్లు పాకలపాటి రఘువర్మకు పడేలా కృషి చేస్తున్నామన్నారు. నాతవరం మండలం జనసేన పార్టీ అధ్యక్షులు వెలగల వెంకటరమణ మాజీ ఎంపీపీ పారుపల్లి కొండబాబు వర్రె నరసింహ పాల్గొన్నారు.

సభలు, సమావేశాలపై నిషిద్ధం..

అనకాపల్లి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

ఉపాధ్యాయ నియోజకవర్గం శ్రీకాకుళం-విజయనగరం-విశాఖపట్నం శాసన మండలి ఎన్నికలు ఈనెల 27న శుక్రవారం ఉదయం 7గంటల నుండి సాయం త్రం 4 గంటల వరకు జరుగనున్న సంధర్భంగా అనకాపల్లి జిల్లా అధికార పరిధిలో 25 నుండి 28 వరకు ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు భారతీయ న్యాయ సంహిత 2023లోని సెక్షన్ 163 ప్రకారం పోలింగు ముగిసే సమ యానికి 48 గంటల వ్యవధిలో సమావేశాలు మరియు బహిరంగ సభలను నిర్వ హించడంపై నిషేధం ఉంటుందని జిల్లా కలెక్టరు, జిల్లా ఎన్నికల అధికారి విజయ కృష్ణన్ తెలిపారు. భారతీయ న్యాయ సంహిత, 2023లోని సెక్షన్ 189(1) ప్రకారం చట్టవిరుద్ధమైన సమావేశాలు, ర్యాలీలపై నిషేధం ఉంటుందని తెలిపారు. లౌడ్ స్పీకర్లు ఉపయోగించడానికి అనుమతించబడదని, జిల్లాలో ఏదైనా పోలింగ్ స్టేషన్కు (పోలింగ్ స్టేషన్లో క్యూలో ఉన్న ఓటర్లు మినహా) 200 మీటర్ల పరిధిలో 5 మంది కంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమిగూడడంపై నిషేధం విదించబడినదని జిల్లా కలెక్టరు తెలిపారు. పై ఆదేశాలను ధిక్కరిస్తే భారతీయ న్యాయ సంహిత, 2023లోని సెక్షన్ 223 కింద మరియు అమలులో ఉన్న ఇతర సంబంధిత చట్టాల ప్రకారం శిక్షార్హమైన చర్య తీసుకోబడుతుందని హెచ్చరించారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
హోమ్ లోన్ సెంటర్-1,పరిపాలన కార్యాలయం,బాలాజీనగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం - 530003. Email : sbi.05251@sbi.co.in

సంక్షిప్త డిమాండ్ నోటీసు
(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్

వేమలిలో పొలం పిలుస్తోంది

గజపతినగరం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

మండలంలోని వేమలి గ్రామంలో వ్యవసాయ అదికారి సి.హెచ్.ధనలక్ష్మి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన జిల్లా వనరుల కేంద్ర శాస్త్రవేత్త గోవిందమ్మ మాట్లాడుతూ వేసవిలో చేపట్టే నువ్వు పంట యజమాన్య పద్ధతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. మూడు తుడులు పంట 25, 40,60 రోజులు సమయాల్లో శాస్త్రీయ దశ, పూత దశ, గింజ కట్టే దశలలో నీటి తడులు ఇచ్చినట్లయితే అధిక దిగుబడులు సాధించవచ్చునని తెలిపారు. ఎరువులు, పురుగు మందుల ఏ ఏ మోతాదులో తీసుకోవాలో తెలిపారు. మండల వ్యవసాయాధికారి సి.హెచ్ ధనలక్ష్మి మాట్లాడుతూ రైతులు పార్మర్ రిజిస్ట్రేషన్స్ తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. బోరు వసతి ఉనన రైతులు డ్రిప్, స్ప్రింకర్లు ఏర్పాటు చేసుకుని నీటిని సద్వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోహన్, వ్యవసాయ సహాయకులు లోకేష్, రైతులు పాల్గొన్నారు.

జాతర ఏర్పాట్లు పకడ్బందీగా జరపాలి

చీపురుపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

మార్చి నెల రెండు, మూడు, నాలుగు తేదీలలో చీపురుపల్లిలో జరగనున్న శ్రీశ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి జాతర ఏర్పాట్లను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని విజయనగరం జిల్లా దర్మదాయ దేవాదాయశాఖ సహాయ కమిషనర్ కె.శిరీష అన్నారు. మంగళవారం నాడు చీపురుపల్లిలో జరుగుతున్న శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి వార్షిక జాతర ఏర్పాట్లు దేవాదాయ ధర్మదాయ సహాయ కమిషనర్ కె.శిరీష పరిశీలించారు. ప్రత్యేకించి ఆయా ప్రాంగణంలో భక్తుల దర్శనార్థం ఏర్పాటు చేసిన బారికేట్లను భక్తుల రద్దీ సమయంలో ఎటువంటి ఆటంకాలు ఎదురుగా ఏర్పాట్లు చేయాలన్నారు. అమ్మవారి దర్శనం ఆయన తరువాత భక్తులు వేరొక మార్గం నుంచి ఆలయ బయటకి వెళ్లే విధంగా ఏర్పాటు నిర్వహించాలన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకార్యలు ఎదుర్కొకుండా తాగునీరు అత్యవసర వైద్య సేవలను అందుబాటులో ఉంచాలన్నారు. ప్రసాద వితరణ మొక్కబడి చెల్లింపుల వద్ద గందరగోళ పరిస్థితి లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. చీపురుపల్లి పరిధిలోని అన్ని శాఖల అధికారుల సమన్వయంతో జాతరను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ ఈవో శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారుసిపిపి ౨.

మర్రి చెట్టు తొర్రలో మహా శివలింగం.. మహా అద్భుతం

శృంగవరపుకోట, ఫిబ్రవరి 25 ప్రభాతవార

దేశంలోని ఏ ప్రాంతంలో చూసినా మహాశివుని పుణ్యక్షేత్రాల గురించి విన్నాం.. ఇంకా వంటూనే ఉన్నాం... చూస్తూనే ఉన్నాం.. కానీ ఒక బారీ వృక్షమైన మర్రి చెట్టు జమ్మి చెట్ల మధ్య పెద్ద తొర్రలో ఏర్పడిన మహా శివలింగం గురించి ఎవరైనా విన్నారా చూశారా లేదో గాని ప్రతీ ఒక్కరూ ఆ అద్భుతమైన శివలింగాన్ని చూసి తీర్చాల్సిందే దర్శించుకోవాలి ్సందే మరి. మండలంలోని బొడ్డవర ప్రాంతం శివారు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉమ్మడి విశాఖ (ప్రస్తుతం అల్లూరి సీతారామరాజు) జిల్లా అరుకు ఏజెన్సీ ప్రాంతంలోని అనంతగిరి మండలం కాశీపపట్నంలో పచ్చని చెట్లు, ప్రశాంతమైన వాతావరణం చుట్టూ కొండలు మధ్య గంగమ్మ పరవళ్లతో ఒక గోస్తనీ నది ఒడ్డున శ్రీ ఉమారామలింగేశ్వర స్వామి నామకరణతో శివాలయం ఏర్పడింది. అయితే ఇక్కడ శివాలయం అంటూ ఏది లేదు మర్రి జమ్మి చెట్ల మధ్య ఏర్పడిన శివలింగం ప్రదేశమే శివాలయంగా పిలువబడుతుంది. ఇక ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయానికి పురాతన చరిత్ర ఉంది ఐదువల్ల ఏళ్ల క్రితం స్వయంగా దేవతలే ఈ శివలింగాన్ని ప్రతిష్టించినట్లు చరిత్ర చెబుతోంది. పూర్వం విజయనగరం మహారాజులు కాశీపట్నం ప్రాంతంలో సంచరించే సమయంలో మర్రితొరలో శివలింగాన్ని గుర్తించినట్లు పురాణగాథలు వినిపిస్తున్నాయి. అలాగే గిరిజనులు అటవీ ఉత్పత్తుల అన్వేషణలో ఆప్రాంతంలో సంచరించే సమయంలో మర్రితొర్రలో శివలింగాన్ని గుర్తించినట్లు మరో కథ వినిపిస్తోంది. మొత్తం మీద ఏదిఏమైన ఒక మర్రిచెట్టు తొర్రలో మహా శివలింగం ఏర్పడటం విచిత్రమే కదా ఇక ప్రతి యేటా మహాశివరాత్రి పర్వదినాన కాశీపట్నం శివాలయం భక్తులతో కిక్కిరిసి పోతుంది. రాష్ట్రంలో పలు జిల్లాల నుంచి వేలాది సంఖ్యలో భక్తులు తరలివస్తారని తెలుస్తుంది. శివాలయానికి ఎదురుగా ఉన్న గోస్తనీ నదిలో భక్తులు ముందుగా స్నానమాచరించి అనంతరం మహాశివలింగాన్ని దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని తెలుస్తోంది. ఇంకొక విషయమేమిటంటే కాశీపట్నం మహాదేవుని పుణ్యక్షేత్రమే కాకుండా పర్యాటక కేంద్రంగా కూడా పిలువబడుతుంది. ప్రతి యేటా కార్తీక మాసంలో అలాగే వేసవికాలంలో ఈ ప్రాంతానికి బారీ ఎత్తున పర్యాటకులు తరలివస్తుంటారని సమాచారం. మొత్తం మీద కాశీపట్నం శివాలయాన్ని ఇటు భక్తులతో పుణ్యక్షేత్రంగా అటు పర్యాటకులతో పర్యాటక కేంద్రంగా పిలుస్తున్నట్లు తెలుస్తుంది. మరి మహాశివరాత్రి పర్వదినం అసన్నమైంది. ఇక భక్తులు శివాలయానికి తరలి వెళ్ళాలిసన సమయం కూడా అసన్నమైంది.

సిజిఆర్ఎఫ్‌ను వినియోగించుకోండి : చైర్‌పర్సన్

మక్కువ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార న్యాయస్థానాన్ని సాలూరు విద్యుత్ సబ్‌డివిజన్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. సిజిఆర్ ఎస్ చైర్‌పర్సన్ బి. సత్యనారాయణ (విశ్రాంత న్యాయమూర్తి) మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులకు సమస్యల పరిష్కారానికి ధ్యేయంగా 2005 నుంచి ఈ న్యాయస్థానం పని చేస్తుందని అన్నారు. వినియోగదారులు తమ సమస్యలను ఏపి ఈపీడీసీఎల్ టోల్ ఫ్రీ నెంబర్ 1912కి ఫిర్యాదు చేసిన నిర్ిష్ట సమయంలో సంబంధిత అధికారి సమస్యను పరిష్కరించిన తమకు వ్యక్తిగతంగాగాని, మొబైల్ ఫోన్లో గాని వాట్సాప్ ద్వారా గాని, ఈమెయిల్ ద్వారా గాని ఫిర్యాదు చేయవచ్చని అన్నారు. తమకు చేసిన ఫిర్యాదు 60 రోజులు పూర్తి చేయబడుతుందని సిజిఆర్ఎఫ్ ఇచ్చిన తీరుప నచ్చని అంబుడ్స్ మనకు ఫిర్యాదు చేయవచ్చనని అక్కడ నచ్చనిచో నేరుగా హైకోర్టు వెళ్ళ వచ్చనన్నారు. వినిఓగదారులకు నష్టం కలిగించే విధంగా ఏపీ ఈపీడీసీఎల్ చేస్తే సంబందిత శాఖ నుంచి నష్ట పరిహారం కూడా ఇప్పిస్తామన్నారు. ఇప్పటివకు 108 కేసులలో 14 లక్షల పైబడి నష్ట పరిహారం ఇప్పించామన్నారు. 11 జిల్లాలో 8498 ఫిర్యాదులు అందగా 8397 పరిష్కరించామని 97 ఫిర్యాదులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. సాలూరులో మొత్తం 12 ఫిర్యాలు నమోదు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక సభ్యులు షేక్ బాబా, సాంకేతిక సభ్యులు సురేఖారాణి, స్వతంత్ర సభ్యులు ఎస్.మురళీకృష్ణ, పార్వతీపురం మన్య ం జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.గోపాలరావు నాయుడు, డిఈఈ రంగారావు, టెక్నికల్ అండ్ కనస్ట్రక్షన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి.పురుషోత్తంకుమార్, ఏఈలు కె.నాగేశ్వరరావు, జి.జోగినాయుడు, సింహచలంలు సిబ్బంది పాల్గొన్నారు.

సర్వే చేస్తే గాని సమస్య కొలిక్కి రాదు

మెరకముడిదాం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

మండలంలోని కొండలావేరు పంచాయతీ మధుర గ్రామమైన బాడాం షరాబుల కాలనీ సిసి రోడ్డుపై మురుగునీరు పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోంది. పత్రికల్లో కథనాలు వెలువడటంతో స్థానిక సర్పంచ్, అధికారులు ఆఘమేఘాలపై వచ్చి పారిశుద్ధ్య పనులు చేపట్టారు. కాలనీవాసులు చాలా ఆనందాన్ని వ్యక్తం చేశారు. పారిశుద్ధ్య పనులు చేపట్టిన అనంతరం స్థానికంగా ఉన్న షరాబుల కాలనీ వాసులు సిసి రోడ్డుపైన, గ్రామకంఠ రహదారిపైన ట్రాక్టర్లతో మట్టి వేశారు. దీంతో కథ మొదటికి వచ్చింది. ఎక్కడ మురుగునీరు అక్కడ పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది. అసలు మట్టి దిబ్బలు వేసిన స్థలం ప్రభుత్వాన్నిదా? స్థానికులుదా? తేలాల్సి ఉంది. సర్వే చేస్తే గాని ఈ సమస్య ఒక కొలిక్కి వచ్చే అవకాశం లేదు. అధికారులు తక్షణమే స్పందించి సర్వే చేపట్టి త్వరితగతిన వీధి కాలువలు నిర్మాణం చేపట్టాల్సిందిగా కాలనీవాసులు కోరుతున్నారు.

సృజనాత్మక పెంపొందించడానికే జ్ఞాన జ్యోతి శిక్షణ :పిఒ

సాలూరు, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

సాలూరు పట్టణ ప్రభుత్వ హైస్కూల్లో ఐసిడిఎస్ పరిధిలో ఉన్న అంగన్వాడీ కార్యకర్తలకు జ్ఞానజ్యోతి ఆరు రోజుల శిక్షణ మంగళవారం పూర్తయిందని ఇన్‌చార్జి పిఒ విజయలక్ష్మి తెలిపారు. ఆమె మాట్లాడుతూ ఈ ట్రెనింగ్‌లో నూతన విద్యా విధానంలో భాగంగా ప్రీ స్కూల్ చిన్నారులకు సమగ్రాభివృద్ధి కోసం గేమ్స్ అలాగే మొదటి విద్యాబోధన ఉంటుందన్నారు. అంతేకాకుండా రెండో విడత మంచి వాతావరణంలో ఆటపాటలతో పాటుగా సృజనాత్మకతను పెంపొందించడం ఎలా అని అంగన్వాడీ కార్యకర్తలకు విఓణ తరగతులు పూర ్తయ్యాయని స్పష్టం చేశారు. అనంతరం వారి జ్ఞానజ్యోతి 120 రోజుల కోర్స్ సర్టిఫికేట్‌ను హెచ్.ఎం సత్యనారాయణ అందజేశారు. డిఆర్పీ పైడపునాయుడు, సూపర్‌వైజర్ తిరుపతమ్మ, అంగన్వాడీలు వరలక్ష్మి, నిర్మలదేవి, రమణమ్మ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

మెగా పొలం పిలుస్తోంది

పాచిపెంట, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

మండలంలోని రైతులకు సత్వర సలహాలు సూచనలు అందించడం కోసం ఒక రోజు అన్ని రైతు సేవా కేంద్రాల పరిధిలో మండంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు మాట్లాడుతూ మంచాడవలస శ్యామల గౌరీపురం గ్రామాలలో రైతులందరూ తాము పండించిన పంటలను ఈ పంటలో నమోదు చేసుకోవాలని తెలిపారు. అంతేకాకుండా ప్రస్తుతం రైతులందరికీ రిజిస్ట్రేషన్ చేయించి విశిష్ట సంఖ్యల కేటాయింపు జరుగుతుందని రైతులందరూ ఈ విశిష్ట సంఖ్యలను పొందాలని తెలిపారు. ప్రస్తుతం పొడి వాతావరణం నెలకొన్న నేపథ్యంలో ఈ విశిష్ట సంఖ్యలను పొందాలని తెలిపారు. ప్రస్తుతం పొడి వాతావరణం నెలకొన్న నేపథ్యంలో వరి మొక్కజొన్న పంటలపై రసం పీల్చుపురుగులు ఆశించే అవకాశం ఉందని రైతులు తప్పనిసరిగా గ్రామ వ్యవసాయ సహాయకులు సలహాలు సూచనలు పొందాలని తెలిపారు. ఈ రబీ సీజన్లో మొక్కజొన్న వేసిన రైతులు మళ్ళీ ఖరీఫ్ సీజన్లో మొక్కజొన్న వేయకుండా పంట మార్పిడి చేసుకోవాసలి అలగే వేసవిలో బోరు సదుపాయం ఉన్నవాళ్లు అపరాలు సాగు చేసుకుంటే నిరంతరం భూమిని కప్పి ఉంచడం ద్వారా భూమిలో పోషకాలు, సేంద్రియ పదార్థాం వేడికి నష్టపోకుండా చూడవచ్చని వేసవి ఆపరాలు రాయితీపై అందిస్తామని తెలిపారు. రాబోయే ఖరీఫ్ సీజన్ కోసం జొన్న పంట సాగు చేయబోయే గిరిజన రైతులకు విత్తన కుళికల వివరించబడుంది తద్వారా పోడు భూములలో కూడా అధిక దిగుబడులు పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అందరూ గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

రామతీర్థంలో నేటి నుంచి మహాశివరాత్రి జాతర

జాతరకు సర్వం సిద్ధం చేసిన అధికారులు

నెల్లిమర్ల, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి వారి దేవస్థానం వద్ద ఈ నెల 26వ తేదీ బుధవారం నుంచి రెండు రోజుల పాటు శివరాత్రి జాతర పెద్ద ఎత్తున జరుగునున్నది. ఏటా శివరాత్రి నాడు, ఆ మరుచటి దినం రామతీర్థంలో జాతర జరుగుతున్నది. ఈ జాతరకు విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు చెందిన భక్తులు రావడం సాంప్రదాయంగా వస్తున్నది. ప్రధానంగా రాముడి గుడి ఉన్న రామతీర్థంలో శివరాత్రి జాతర జరగడం ఒకింత ఆశ్చర్యమే అయినా దీనికి కూడా చారిత్రక కదనం ఉన్నట్లు పూర్వీకులు చెబుతుంటారు. ఈ జాతరకు సుమారు లక్ష మంది వచ్చే అవకాశం ఉంది. శివరాత్రి జాతరను పురస్కరించుకుని భక్తులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా దేవస్థానం కార్యనిర్వహణాధికారి వై.శ్రీనివాసరావు పర్యవేక్షణలో పగడ్బందీగా చేసిన ఏర్పాట్లు పూర ్తయ్యాయి. శివరాత్రి ని పురస్కరించుకుని సీతారాములను, అనంతరం దేవస్థానం క్షేత్ర పాలకుడు ఉమాసదా శివ స్వామిని దర్శించుకునేందుకు బుధవారం వేకువ జామునుంచే భక్తులు అధిక సంఖ్యలో తరలిరానున్నారు. విజయనగరం జిల్లా పరిధిలోని భోగాపురం, పూసపాటిరేగ, డెంకాడ మండలాలకు చెందిన మత్స్యకా రులతో పాటు శ్రీకాకుళం జిల్లా పరిధిలోని రణస్థలం, లావేరు తదితర మండలాలకు చెందిన మత్స్యకారులు ఈ జాతరకు వచ్చి అదే రోజు రాత్రి జాగరణ చేస్తారు. మరుచటి రోజు తిరిగి పుణ్య స్నానం ఆచరించి సీతారాముల దర్శనానికి వెళ్తారు. ఈ జాతరకు పల్లె సీమల నుంచి ఎడ్ల బండ్లపై ఇంటిల్లపాదీ రామతీర్థం రావడం, రాత్రికి జాగరణ చేసి మరుచటి రోజు మద్యాహ్నం భోజనం అయిన తర్వాత తిరుగుముఖం పట్టడం ఆనవాయితీగా వస్తున్నది.

రాముడి గుడిలో శివరాత్రి పూజలు ?

ప్రధానంగా భక్తులు శివరాత్రి నాడు కేవలం శివుని దర్శనానికి మాత్రమే వెళ్తారు. కాని ఇక్కడ మాత్రం సహజ విరుద్ధంగా పెద్ద జాతర జరగడంతో పాటు సీతారాముల దర్శనానికి వెళ్లడం ఇక్కడ ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు. ఇందుకు సంబంధించిన చారిత్రక కథనాన్ని పరిశీలిస్తే...శివ భక్తుడైన రావణాసురుడ్ని రాముడు చంపిన కారణంగా ఆ పాప నివృత్తికి శ్రీరాముడు శివరాత్రి నాడు ఉపవాసంతో శివుడికి పూజలు చేస్తాడని, అందువల్లే శివరాత్రి నాడు ఉపవాసంతో ఉన్న శ్రీరాముడిని దర్శించుకుంటే మంచి జరుగుతుందని చరిత్ర కారుల కథనం. ఇక్కడ మరో ప్రత్యేకత ఏమిటంటే భూమికి సమాంతరంగా ఉన్న తెల్లటి శేషాచలం అనే బల్లపరుపు కొండపై దేవస్థానం మొత్తం రాతి పలకల పేర్పుతో నిర్మించడాన్ని చారిత్రక కట్టడాల విశిష్టతతకు నిలువుటద్దంలా నిలుస్తున్నది.

శివరాత్రి జాతరకు ఏర్పాట్లు పూర్తి :

దేవస్థానంకు వచ్చే భక్తుల సౌకర్యార్థం క్యూలైన్‌లకు బారి కేడ్లను బలంగా నిర్మించారు. ఈ క్యూలైన్‌లు దేవస్థానం పక్క నుంచి ప్రారంభించారు. ఉచిత దర్శనం తో పాటు మరో రెండు ప్రత్యేక క్యూలైన్‌లను కూడా ఏర్పాటు చేశారు. శివరాత్రి జాతరలో భాగంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగుకుండా రామగుండం కోనేరు వద్ద భక్తులు మద్యకు వెళ్లకుండా నీటిలో బారికేడ్లు నిర్మించారు. ఆపద సమయాల్లో సహకారం తీసుకునేందుకు ముందు జాగ్రత్త చర్యగా గజ ఈతగాళ్లను కూడా ఏర్పాటు చేశారు. అలాగే సుమారు 800 అడుగుల ఎత్తులో ఉన్న బోడి కొండ పై ఉన్న నీటి గుంత వద్ద భక్తులు లోనికి దిగకుండా హెచ్చరిక బోర్డులు కూడా దేవస్థానం అధికారులు ఏర్పాటు చేవారు. భక్తుల సౌకర్యార్థం కేశ ఖండన శాలను కళ్యాణ మండపం ఆవరణలోని పెద్ద తాటాకు కమ్మల శాలలో ఏర్పాటు చేశారు. ఈ జాతరకు వచ్చే భక్తుల కోసం ఆర్‌టిసి అధికారులు వివిధ ప్రాంతాలనుంచి అధిక సంఖ్యలో బస్సులను నడిపేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ బస్సులు విజయనగరం, రాజాం, చీపురుపల్లి, ప్రాంతాలతో పాటు శ్రీకాకుళం, రణస్థలం ప్రాంతాలనుంచి కూడా నడుపుతారు. ఇందుకోసం రామతీర్థంలో రెండు చోట్ల బస్సులు నిలిపేస్థలాలను గుర్తించారు. జాతరలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటైంది. భోగాపురం రూరల్ సిఐ జి.రామకృష్ణ పర్యవేక్షణలో నెల్లిమర్ల ఎస్ఐ బి.గణేష్ ఆధ్వర్యంలో ఈ బందోబస్తు ఏర్పాటయింది. వైద్య శాఖ ఆద్వర్యంలో రామతీర్థంలో ఉచిత వైద్య శిబిరం కూడా ఏర్పాటవుతున్నది.

ప్రత్యేక ఆకర్షణగా కోలాటలు

శివరాత్రి జాతరకు రామతీర్థం వచ్చే భక్తుల్లో అధిక శాతం మంది రాత్రంతా ఇక్కడే ఉండి శివరాత్రి జాగరణ చేస్తారు. జాగరణ కాలక్షేపంలో భాగంగా మత్స్యకార కుటుంబీకులు ప్రదర్శించే కోలాటలు ఈ జాతరకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయి. కుటుంబీకులు అంతా ఒళ్లంతా నూనె పూసుకుని మద్యలో కాగడా పెట్టి పాటలు పాడుకుంటూ రాత్రంతా నృత్యం చేస్తారు. దీనినే కోలాట అంటారు. ఈ ప్రదర్శనలో భాగంగా ఏర్పాటు చేసిన కాగడాలతో కొండంతా నక్షత్రాల్లా మిరుమిట్లు గొలుపుతాయి.

కొండపై చారిత్రక చిహ్నాలు

దేవస్థానం పక్కనే 800 అడుగుల ఎత్తులో ఉన్న బోడి కొండపై కోదండ రామా లయంతో పాటు పలు చారి త్రక చిహ్నాలు ఉన్నాయి. వీటిని చూసేందుకు జాత రకు వచ్చే భక్తులు కొండపైకి వెళ్తారు. కొండపై నిత్యం నీటితో నిండిఉండే కొలను, భీముడి గుహా, భీముడి బుర్ర అచ్చు, సీతమ్మ పురిటిమంచం, పాండవుల పంచ తదితర చిహ్నాలు ఉన్నాయి.

విజయనగరం పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

బొప్పాయి సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలి

చీపురుపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

బొప్పాయి విస్తరణ పథకంలో భాగంగా రైతులు ప్రభుత్వ సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలని చీపురుపల్లి మండల హార్టికల్చర్ అధికారి సి.హెచ్.చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం చీపురుపల్లి మండలంలోని పత్తికాయ పాలవలస, పేరిపి, అలజంగి తదితర గ్రామాలలో రైతులు సాగు చేసుకుంటున్న బొప్పాయి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో సుమారు 150 ఎకరాల రైతులు బొప్పాయి పంటను సాగు చేసుకుంటున్నారన్నారు. ప్రభుత్వం మంజూరు చేస్తున్న సబ్సిడీ పథకాలను 30 రైతులు సద్వినియోగం చేఉకోవడం ద్వారా లాభాలను పొందగలరని ఆయన వివరించారు. బొప్పాయి సాగు నుంచి విత్తనాల కొనుగోలు ఎరువుల కొనుగోలుకు రైతులు పెడుతున్న సాగుబడి మధుప్రియకు సంబందించి ప్రతిర ఐతుకు రెండున్నర ఎకరాలకు సబ్సిడీ లబిస్తుందని ఆయన అన్నారు. విత్తనాలు ఎరువులు పురుగులు మందులు కొనుగోలుకు సంబందించి రశీదులు తప్పనిసరిగా రైతులు అందేయాల్సి ఉంటుందన్నారు. భూమి ఆధార నెంబర్‌కి లింకు అయినా ప్రతి రైతులకు సబ్సిడీ వర్తిస్తుందన్నారు. అదేవిధంగా చీపురుపల్లి మండలంలోని డ్రిప్ ఇరిగేషన్ కింద ప్రభుత్వ సబ్సిడీలు అందజేయుటకు సిద్ధంగా ఉదన్నారు. గతంలో డ్రిప్ ఇరిగేషన్ పథకంలో సబ్సిడీ పూర్తిస్థాయిలో పొందిన రైతులు అర్హులు కాకపోయినప్పటికీ ఇటువంటి సబ్సిడీ పొందిన రైతులు కొత్తమీరకు మాత్రమే సబ్సిడీ తీసుకున్న రైతులు డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీని పొందగలరన్నారు. 90 శాతం రాయితీపైన రైతులకు స్ప్రింకర్లు పైపులు అందజేయడం జరుగుతుందన్నారు. డ్రిప్ ఇరిగేషన్లు గతంలో కొద్ది మేరకు రుణాలు తీసుకున్న రైతులు మిగిలిన మేరకు రుణాలు సమీపంలో గల రైతు భరోసా కేంద్రాలను వ్యవసాయ సిబ్బందిని సంప్రదించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. డ్రిప్ ఇరిగేషన్‌లో భాగంగా ఎస్సీ ఎస్టీలకు త్వరలో వంద శాతం రాయితీపైన ప్రభుత్వం రుణాలు మంజూరు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వి.హెచ్.ఒ ఆర్.సోనియా, రైతులు పిన్నింటి లక్ష్యం, చందక అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

పుణ్యగిరి జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ

శృంగవరపుకోట, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

ఎస్.కోట పుణ్యగిరి శ్రీఉమా కోటిలింగేశ్వర స్వామి అలాగే దర్మవరం శ్రీసన్యాసేశ్వరస్వామి ఆలయాల వద్ద జరిగే జాతర ఏర్పాట్లను ఎస్పీ వకుల్ జిందల్ మంగళవారం స్వయంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శివరాత్రి పర్వదానాన ఆయా ఆలయాలకు సుమారు లక్షన్నర మంది భక్తులు విచ్చేసి అవకాశం ఉన్నందున సామాన్య భక్తులు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా భారీ బందోబస్తు భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ట్రాఫిక్ సమస్యలు లేకుండా ప్రత్యేక ఆర్టీసీ బస్సులను పుణ్యగిరి కొండ వరకు అనుమతిస్తామన్నారు. ఆటోలు ఇతర వాహనాలను ఎస.కోట పట్టణం వరకు అనుమించి వాటిని పార్కింగ్ చేసేందుకు ప్రత్యేకంగా కేటాయించిన ప్రాంతాల్లోకి అనుమతిస్తామన్నారు. వాహనాల పార్కింగ్‌కు ఎస్.కోటలోని నందిత హోటల్ వెనుక భాగం లోను, పంచాయతీ పార్కు, జెజె కాలేజ్ గ్రౌండ్, అలంకార్ థియేటర్, మయూరి ఇన్స్పెక్టి హోటల్ ఎదురుగాల ఖాళీ స్థలం ముత్యాలమ్మ దేవాలయం వద్ద ఖాళీ స్థలాలను వాహనాల నిలపాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఎం.శ్రీనివాస రావు, ఎస్.కోట సిఐ వి.నారాయణమూర్తి, ఎస్సీ సిఐలు ఎ.వి.లీలారావు, ఆర్.వి.ఆర్.కె.చౌదరి, ఎస్.కోట ఎస్ఐలు సి.హెచ్ గంగరాజు, శ్రీనివాసరావు, ఇతర పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ట్రాఫిక్ మళ్లింపు నిబంధనలు పాటించాలి

నెల్లిమర్ల,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థంలో ఈ నెల 26వ తేదీన జరుగునున్న శివరాత్రి జాతరను పురస్కరించుకుని జిల్లా ఎస్పి వకుల్ జిందల్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల దారి మళ్లింపు చర్యలు చేపట్టినట్లు ఎస్ఐ బి.గణేష్ చెప్పారు. ఆయన రామతీర్థంలో మంగళవారం విలేకర్లతో మాట్లాడారు. రామతీర్థం నుంచి వచ్చిన భక్తులు తమ వాహనాలను నెలివాడ వద్ద ప్రకృతి లేఅవుట్‌లో తమ వాహనాలను పార్క్ చేయాలని సూచించారు. అలాగే రామతీర్థం దాటి నెల్లిమర్ల వైపు రావాల్సిన వారు రామతీర్థం గ్రామం మద్య నుంచి కాకుండా ఉన్నత పాఠశాల వెనుక నుంచి చెరువు గట్టు రోడ్డులో సీతారామునిపేట జంక్షన్‌కుచేరుకోవాలని సూచించారు. అలాగే నెల్లిమర్ల నుంచి రామతీ ర్థం వెళ్లేవారు రామతీర్థం జంక్షన్ మీదుగా వెళ్లాలని వాహనాలను సీతారామునిపేట జంక్షన్ ముందే పార్క్ చేసుకోవాలని సూచించారు. అలాగే రామతీర్థం దాటి వెళ్లాల్సిన వారు సీతారామునిపేట బైపాస్ నుంచి వెళ్లాలని అన్నారు. రామతీర్థం నుంచి నెల్లిమర్ల, విజయనగరం వెళ్లాల్సిన వారు పూడమ్మ వనం మార్గంలో మిమ్స్ వద్దకు చేరుకోవాలని సూచించారు.

అమ్మవారి దర్శనానికి బారులు తీరిన భక్తజనం

మక్కువ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :

శంబర పోలమాంబ ఐదవ వారం జాతర ఆలయ సిబ్బంది ఘనంగా నిర్వహించారు. మంగళవారం భక్తులతో పోలమాంబ గుడి ఆవరణలో వనంగుడి చదురుగుడి వద్ద భక్తులతో తాగునీరు సౌకర్యం, లడ్డు ప్రసాదాలను అందుబాటులో ఆలయ కార్యనిర్వక అధికారి వి.వి సూర్యనారాయణ ఏర్పాటు చేశారు. భక్తులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ రామకృష్ణ ఆధ్వర్యంలో 89 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఎస్.ఐ వెంకటరమణ ఏర్పాటు చేశారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి పాకలపాటి రఘువర్మను గెలిపించాలి

సంతకవిటి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం బలపర్చిన ఎమ్మెల్సీ అభ్యర్థి పాకలపాటి రఘువర్మను గెలిపించాలని మాజీ తూర్పు కాపు చైర్మన్ కొల్ల అప్పలనాయుడు ఉపాధ్యాయులను అభ్యర్థించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ శాసనమండలి ఎన్నికల్లో ఏపీటీఎఫ్ ఇంకా ఇతర అధ్యాపక ఉపాధ్యాయ సంఘాలు అలాగే కూటమి ప్రభుత్వం బలపర్చిన శాసనమండలి అభ్యర్థి పాకలపాటి రఘువర్మను ఆదరించి ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించాలని ఆయన కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రతి ఒక్క కార్యకర్త, నాయకులు రఘువర్మను గెలిపించే విధంగా కృషి చేయాలన్నారు. రఘువర్మకు మొదట ప్రాధాన్యత ఓటు వేస్తే ఉపాధ్యాయుల సంక్షేమానికి, విద్యారంగం ప్రగతి కోసం అహర్నిశలు శ్రమిస్తారని అన్నారు.

ఉత్కంఠ భరితంగా ఏ బిలియనీర్స్ ఒడిస్సీ ప్రత్యేక గాలా నైట్

టెక్కలి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

గత ఏడాది సాధించిన విశేష విజయాలు, ఈ ఏడాది కంపెనీ పదో వార్షికోత్సవ ప్రణాళికలతో వీటి మార్కెట్స్ ఏ బిలియనీర్స్ ఒడిస్సీ అనే ప్రత్యేక గాలా నైట్ నిర్వహించింది. ఈ ప్రఖ్యాత కార్యక్రమం థాయ్‌లాండ్‌లోని బ్యాంకాంగ్‌లో సీయామ్ కెంపిన్స్కీ హోటల్, చంద్రబాల్రంలో జరిగింది. ప్రముఖ క్లయింట్లు, భాగస్వాములు, పరిశ్రమ నాయకులు ఈ వేడుకకు హాజరై వీటీ మార్కెట్స్ విజయవంతమైన ఏడాదిని గుర్తు చేసుకున్నారు. ఈ గాలా నైట్‌లో స్థానిక, ప్రాంతీయ మార్కెట్‌లకు చెందిన క్లయింట్లు, మాసెరాటి వీఐపీ క్లయింట్లు, స్థానిక మీడియా ప్రతినిధులు, సెలెబ్రిటీలు హాజరయ్యారు.

ప్రీమియం డిజైన్‌తో సర్వీస్ సెంటర్లు

ఎచ్చెర్ల, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

కస్టమర్ సర్వీస్ అనుభవాన్ని మరింత ఉన్నతస్థాయికి తీసుకెళ్లడానికి సేవా కేంద్రాలను సమూలంగా మారుస్తూ అందుబాటులోకి తీసుకు వస్తున్నట్లు సాంసంగ్ ప్రతినిధి చెప్పారు. ప్రీమియం కస్టమర్ కేర్ మీద బలమైన దృష్టి సారించి, అమ్మకాల తర్వాత అత్యుత్తమైన మద్దతుకు శామ్‌సంగ్ తన స్మార్ట్‌ఫోన్ శామ్‌సంగ్ నిబద్ధతను బలోపేతం చేస్తూ సజావు సర్వీస్-టు-సేల్స్ ప్రయాణాన్ని ఏర్పాటు చేయడం ఈ చొరవ లక్ష్యంగా ఏర్పాటు చేస్తుందన్నారు. యువ మరియు డైనమిక్ కస్టమర్ బేస్ యొక్క అభివృద్ధి చెందుతున్న అంచనాలను తీర్చడానికి, శామ్‌సంగ్ తన సేవా కేంద్రాలను ఇంటిగ్రేటెడ్ ఓమ్ని-ఛానల్ అనుభవానికి అనుగుణంగా పునర్నిర్మించిందన్నారు.

జాబ్‌మేళాలో 35 మంది ఎంపిక

సీతంపేట, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

సీతంపేట ఐటీడీఏ ఆధ్వర్యంలో మంగళవారం సీతంపేట వైటీసీలో జాబ్‌మేళా నిర్వహించారు. ఈ జాబ్‌మేళాకు 50 మంది అభ్యర్థులు హాజరయ్యారు. వీరికి కంపెనీ ప్రతినిదులు ఇంటర్వ్యూలు నిర్వహించి 35 మందిని ఎంపిక చేశారు. ఎంపికైన వారు నెల్లూరు, హైదరాబాద్ ప్రాంతాల్లో ఉద్యోగాలు చేయవల్సి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కిల్ కాలేజ్ కోఆర్డినేటర్ వెంకటరమణ, కంపెనీల హెచ్‌ఆర్‌లు తదితరులు పాల్గొన్నారు.

శివరాత్రికి ముస్తాబైన ఉమా పాలేశ్వరుడు

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

మండల కేంద్రం సంతబొమ్మాళి కోవెల జంక్షన్‌లో వెలసిన శ్రీఉమాపాలేశ్వరస్వామి ఆలయం మహాశివ రాత్రి పర్వదినం రంగులతో సుందరంగా ముస్తాబ యింది. ఉమా పాలేశ్వర స్వామి ఆలయంతో పాటు దుర్గా అమ్మవారు ఆలయం, నవగ్రహాలు ఆలయం, రాహుకేతువు, పార్వతి ఆలయంలకు రంగులు వేసి విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో పలువురు భక్తులు సహకారంతో ఆలయం సుందరంగా రూపుదిద్దుకుంది. శివరాత్రి వచ్చిందంటే శివునికి అభిషేకాలు, ఉపవాసాలు, జాగారాలు ఇక్కడ ప్రత్యేకతలు. దాదాపు 200 సంవత్సరాల క్రితం స్వయంబు లింగంతో వెలసిన శ్రీఉమాపాలేశ్వరుడు ఆలయం గ్రామ పంచాయతీ పరిధిలోని భక్తులతో పాటు మండలం చుట్టుప్రక్కల గ్రామాలకు చెందిన భక్తులు ఇక్కడ నుంచి వలస పోయి ఒడిశాలో నివాసం ఉంటున్న భక్తులు అందించిన సహకారంతో సుందరంగా రూపు దిద్దుకుంది. ఈ పర్వదినం సందర్భంగా ఉమా పాలేశ్వరస్వామికి బుధవారం ప్రత్యేక పూజలు, లింగోద్భావ కార్యక్రమం, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయి.

పది కిలోల గంజాయితో ఇద్దరు అరెస్ట్

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

ఎం.తోటూరు ఎల్.సి గేటు వద్ద పది కిలోల గంజాయిని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు కాశీబుగ్గ డిఎస్పీ వీవీ అప్పారావు చెప్పారు. మహారాష్ట్రనకు చెందిన రవిరామదోత్రే, విశ్వనాథ్ తుకారం ఖండేకర్‌లు పది కిలోల గంజాయిని తీసుకుని వెళ్తుండగా రూరల్ ఎస్సై శ్రీనివాసరావు సీజ్ చేసి కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు చెప్పారు. వీరిద్దరు సారా అమ్మకాల్లో పరిచయం ఏర్పడి గంజాయి వ్యాపారం కోసం అలోక్ పరిచా అనే వ్యక్తి దగ్గర 7వేల రూపాయలు కిరాయికి కుదుర్చుకుని బరంపురం కొత్త బస్టాండ్‌లో గంజాయి తీసుకుని ఇచ్ఛాపురం రాగా అరెస్ట్ చేసినట్లు చెప్పారు. ఈ సమావేశంలో సీఐ ఎం.చిన్నంనాయుడు పాల్గొన్నారు.

సంతబొమ్మాళి ఎంపీడీఓతో పాటు సిబ్బందికి మెమోలు జారీ

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

వార్త ప్రభావం

సంతబొమ్మాళి మండల పరిషత్ కార్యాలయంలో పని చేస్తున్న ఎంపీడీఓ జయంత్ ప్రసాద్‌తో పాటు సిబ్బందికి మెమోలు జారీ అయ్యాయి. ఈ మేరకు జిల్లా ముఖ్య కార్యనిర్వాహణాధికారి నుంచి మెమో ఎంపీడీఓ కార్యాలయానికి మంగళవారం వచ్చాయి. ఈ కార్యాలయం సిబ్బంది పనితీరుపై ఈ నెల 18న వార్త దినపత్రికలో 'స్థానికంగా ఉండరు సమయానికి రారు' అనే శీర్షికతో వెలువడిన వార్తకు ముందుగా రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పందించి వెంటనే విచారణ చేయమని జిల్లా అధికారులను ఆదేశించారు. దీనిపై సీఈఓ ఆదేశాల మేరకు డిప్యూటీ సీఈఓ సత్యనారాయణ మండల పరిషత్ కార్యాలయం ఎంపీడీఓతో పాటు సిబ్బంది పనితీరుపై విచారణ జరిపిన విషయం తెల్సిందే. విచారణ అనంతరం డెప్యూటీ సీఈఓ నివేదిక మేరకు సీఈఓ ఎంపీడీఓతో పాటు సిబ్బంది అందరికీ మెమోలు జారీ చేశారు.

యేటా కళాశాల టాపర్లుకు నగదు బహుమతికి తనయుడు సంసిద్ధత

కొత్తూరు, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

మండల కేంద్రం కొత్తూరుకు చెందిన గుడ్ల శ్రీధర్ యుఎస్ఏ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పని చేస్తున్నారు. అయితే శ్రీధర్ తన తండ్రి గుడ్ల ఆనందరావు జ్ఞాపకార్థం స్థానిక జూనియర్ కళాశాలలో యేటా జరిగిన పబ్లిక్ పరీక్షల్లో టాపర్లుగా నిలిచిన విద్యార్థులందరికత నగదు బహుమతిగా రూ.50వేల రూపాయలు అందజేయుటకు ఆయన సంసిద్ధత వ్యక్తం చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ బండారు రవికుమార్ తెలిపారు. యేటా కళాశాల టాపర్లుకు నగదు బహుమతిని ప్రకటించిన గుడ్ల శ్రీధర్ సంసిద్ధత ప్రకటించడం పట్ల ప్రిన్సిపాల్ రవికుమార్, అధ్యాపక సిబ్బంది ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా కంచిలి మండలం బూరగాం హైస్కూల్ ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి మొదటి ప్రాధాన్యత ఓటు 1కి వేయమని కోరడమైంది. ఈ కార్యక్రమంలో నాటో పాటు కంచిలి మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మాదిన రామారావు, రాష్ట్రీయ విద్యార్థి సంఘ నాయకులు బొడ్డ హరిబాబు, బూరగాం తెలుగుదేశం పార్టీ నాయకులు, కూటమి నాయకులు పాల్గొన్నారు. సర్పంచ్ ప్రతినిధి బొడ్డు అప్పారావు కూడా పాల్గొన్నారు. (ప్రభాతవార్త-కంచిలి)

చిన్నారుల్లో మేధో అభివృద్ధిని ప్రభావితం చేసేలా బోధించాలి

డీఈఓ తిరుమల చైతన్య

ఆముదాలవలస, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

అంగన్వాడీల్లోని చిన్నారుల్లో మేధో అభివృద్ధిని పెంపొందించి ప్రభావితం చేసేలా బోధన ఉండాలని జిల్లా విద్యాశాఖ అధికారి తిరుమల చైతన్య అన్నారు. మంగళవారం జ్ఞానజ్యోతి అంగన్వాడీ వర్కర్ల కోసం 120 రోజుల శిక్షణలో భాగంగా మొదటి విడత ముగింపు సందర్భంగా మాట్లాడుతూ మేధో అభివృద్ధిని ప్రభావితం చేసే అంశాలు పిల్లలకు బోధించాలన్నారు. మెదడు అభివృద్ధిని దానిని ప్రభావితం చేసే కారకాల ప్రాముఖ్యతను పిల్లలు అర్థం చేసుకునేలా ఉండాలన్నారు. జాతీయ విద్యా విధానాలను అనుసరించి తల్లిదండ్రుల ప్రమేయం పరిమితంగా ఉన్న దశ నుంచి క్రియాశీలక భాగస్వామ్యాన్ని ఈ విద్యా విధానం ప్రోత్సహిస్తుందన్నారు. ప్రాథమిక విద్యకు ముందు పూర్వ ప్రాథమిక విద్యకు ముందు పూర్వ ప్రాథమిక విద్య సంవత్సరాల ప్రాముఖ్యతను నిర్వహించాలన్నారు. పూర్వ ప్రాథమిక పాఠశాలలో పిల్లలు అనేక కృత్యాల ద్వారా భవిష్యత్తులో పాఠశాలలో పిల్లలు అనేక కృత్యాల ద్వారా భవిష్యత్తులో వారు చదవబోయే విద్యకు సంబంధించిన బలమైన పునాదులను ఇక్కడే ఏర్పరచుకునేటట్లు వాతావరణాన్ని కల్పించాలి. దాంతో పాటు పిల్లలతో కలవడం, మాట్లాడడం ద్వారా సామాజిక సంబంధాలు ఏర్పరుచుకోవడం నేర్చుకుంటారని వివరించారు. అంగన్వాడీలోని పిల్లలు పునాది దశ మూడు సంవత్సరాలు ఇది పూర్వ ప్రాథమిక పాఠశాల, రెండు సంవత్సరాల ఒకటి రెండు తరగతులు జాతీయ విద్యావిధానం 2020 పూర్వ ప్రాథమిక విద్యా సంవత్సరాలను పునాది దశలో భాగంగా గుర్తించిందన్నారు. నూతన విద్యా విధానం ప్రకారం పునాది దశలో ప్రీప్రైమరీ, ఒకటి రెండు బాల వాటిక ఒకటి మరియు రెండవ తరగతిలో ఉంటాయని తెలిపారు. ఈ దశ సాంప్రదాయక విధానాలకు భిన్నంగా, చిన్న పిల్లల విభిన్న అభ్యసన పద్ధతులకు అనుగుణంగా ఉండే విధానాలను తెలియజేస్తుందన్నారు. చిల్డ్రన్స్ డైరెక్షన్ గేమ్ డీఈఓ ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. ఎంఈఓ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ అంగన్వాడీల్లో ఆటల ఆధారిత అభ్యసన ఉండాలని తెలిపారు. అప్పుడే మేధో అభివృద్ధిని ప్రభావితం చేస్తుందని అన్నారు. ప్రీస్కూలు వయసులో పిల్లలో మెదడు అభివృద్ధి చెందుతుందని ఆ స్థితిలో మెదడు పరిమాణంలో పెద్దవారి మెదడుతో దాదాపు సమానంగా ఉంటుందన్నారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు లక్ష్మీభాయి, లీలారాణిలు మాట్లాడుతూ ప్రీస్కూల్ చిన్నారులకు ఆటపాటలు నేర్పించే విధానం అందులో అనుసరించాల్సిన కదలికలను కార్యకర్తలకు వివరించారు. ఈ శిక్షణ ద్వారా చిన్నారులకు బోధించే విధానాన్ని తెలుసుకోవచ్చని శిక్షకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌సి, అంగన్వాడీ కార్యకర్తలు ఉన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

సబ్ కలెక్టర్ యశ్వంత్‌కుమార్‌రెడ్డి

వీరఘట్టం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

ఈ నెల 27వ తేదీన జరగనున్న టీచర్స్ ఎమ్మెల్సీ కాన్సెన్సీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహిం చాలని పాలకొండ సబ్‌కలెక్టర్ సి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశిం చారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ పోలింగ్ కేంద్రంలో 120 ఓట్లు ఉన్నాయని, ఈ కేంద్రంలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు. పోలింగ్ కేంద్రం వద్ద పోలీస్ బందోబస్తు పటిష్టంగా ఉండాలని, అలాగే రాజకీయ పక్షాలకు చెందిన జెండాలు, పోస్టర్లు, బ్యానర్లు వంటివి లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. తక్కువ స్థాయిలో ఓటర్లు ఉన్నప్పటికీ అధికారులు అందరూ సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని ఆయన అన్నారు. సబ్‌కలెక్టర్‌తో పాటు స్థానిక తహశీల్దార్ చందక సత్యనారాయణ, ఆర్ఐ లక్ష్మన్నాయుడు తదితరులు ఉన్నారు.

బయో వ్యర్థాలు లేకుండా చూడాలి

ఐటీడీఏ పీఓ సి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి

వీరఘట్టం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

పిహెచ్‌సిల్లో బయోవ్యర్థాలు లేకుండా చూసుకోవాలని ఐటీడీఏ పీఓ సి.యశ్వంత్ కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన వీరఘట్టం పీహెచ్‌సీని ఆకస్మికంగా పరిశీలిం చిన సందర్భంగా మాట్లాడారు. ఈ సంద ర్భంగా గర్భిణీలకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. ఆసుపత్రిలో మందులు అందు బాటులో ఉంచుకోవాలని సూచించారు. పీహెచ్‌సి పరిసరాలు శుభ్రాంగా ఉండాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులు అంటే రోగులకు సరైన నమ్మకం కలిగేలా వైద్యులు వ్యవహరించాలని ఆయన అన్నారు. ఆసుపత్రిలోనే ఎక్కువ ప్రసవాలు జరిగేలా వైద్యులు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి పి.ఉమామహేశ్వరి, హెల్త్ ఎడ్యుకేటర్ ఆదిలక్ష్మి తదితర వైద్య సిబ్బంది ఉన్నారు.

రఘువర్మను ఎమ్మెల్సీగా గెలిపించండి

ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ

వీరఘట్టం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పాకలపాటి రఘువర్మను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ కోరారు. ఈ మేరకు మంగళవారం పలు పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులను కలిసి కూటమి అభ్యర్థి పాకలపాటి రఘువర్మ తరపున ప్రచారం చేశారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి మీ గొంతుకగా పని చేసే వ్యక్తి అయిన రఘువర్మకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు.

జగన్ హోదా కోసం మాట్లాడడం విడ్డూరంగా ఉంది..

ప్రజాసమస్యలపై మాట్లాడాలంటే ప్రతిపక్ష నాయకుడి హోదా కోసం మాట్లాడడం ఈ విడ్డూరంగా ఉందని ఇది వైసీపీ పార్టీ అధినేత జగన్మోహన్‌రెడ్డికి సబబు కాదని నిమ్మక జయకృష్ణ అన్నారు. అసెంబ్లీకి వచ్చిన జగన్మోహన్‌రెడ్డి 15 నిమిషాలు కూడా అసెంబ్లీలో ఉండకపోవడం దారుణమని అన్నారు. వైసీపీ అధినేత జగన్ అసెంబ్లీలో వ్యవహరించిన తీరుపై విమర్శలు గుప్పించారు. గరవ్నర్ ప్రసంగం అవుతుండగా ప్రతిపక్ష హోదా కోసం వైసీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పోడియం వద్దకు రావడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే అని నిజంగా ప్రజలపై ప్రేమ ఉంటే అసెంబ్లీలో చర్చించాలని వైసీపీ అధినేత జగన్‌కు హితవు పలికారు.

రఘువర్మను గెలిపించుకుందాం

-ఎన్నికల ప్రచారంలో మార్క్‌ఫెడ్ డైరెక్టర్ ఆర్.కె

బూర్జ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పాకలపాటి రఘువర్మను అత్యధిక మెజార్టితో గెలిపించాలని ఎచ్చెర్ల నియోజకవర్గం పరిశీలకులు, ఆంధ్రప్రదేశ్ స్టేట్ మార్క్ ఫెడ్ డైరెక్టర్ ఆనెపు రామకృష్ణనాయుడు కోరారు. మండలంలోని బూర్జ, పాలవలస తదితర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయన మంగళశారం తనదైన శైలిలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. తన రాజకీయ చతురతను ప్రణాళిక బద్ధంగా అమలు పరుస్తూ ముందుకు సాగుతున్నారు. మంగళవారం కూటమి నేతలతో సమావేశమై పాకలపాటి రఘువర్మను గెలిపించుకునేందుకు శక్తినంత ధారపోద్దామని అన్నారు. అనంతరం ఉపాధ్యాయ సంఘ నేతలతో చర్చలు జరిపి కూటమి ప్రభుత్వం వలన కలిగే లాభాలను వివరించారు. అనేక పాఠశాలలను సందర్శించి ఉపాధ్యా సంఘ నేతలతో మమేకమయ్యారు. బ్యాలెట్ పేపర్‌ను చూపించి ఏడో నెంబర్‌కు ఓటు వేసి రఘువర్మను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త

పొందూరు మండలానికి 367 పనులు మంజూరు

ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన

ఆముదాలవలస, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పొందూరు మండల పరిధిలోని గ్రామాలను కలుపుతూ బిటి రహదారుల నిర్మాణానికి రూ.3812.55 లక్షల రూపాయల నిధులు పరిపాలన అనుమతులు వచ్చినట్లు స్థానిక ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ 67వ ఉత్తర్వుల మేరకు ఎంజిఎన్ఆర్ఈజీఎస్ నిధులు నిర్మానానికి అనమతులు వచ్చినట్లు రవికుమార్ తెలిపారు. ఈ నిర్మాణానికి అనుమతులు అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి, ఉపముఖ్య మంత్రి పవన్‌కళ్యాణ్‌కు రవికుమార్ ధన్యవాదాలు తెలిపారు.

శివరాత్రికి రూపుదిద్దుకున్న శివాలయాలు

బూర్జ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండలంలో ఉన్న బూర్జ, కె.కె.రాజపురం, ఉప్పెనవలస, నీలంపేట, తోటవాడ, డొంకలపర్త, మదనపురం, లాభం, పాలవలస గ్రామాల్లో ఉన్న శివాలయాలు రంగురంగులతో అందంగా రూపురేఖలు మార్చారు. బుధవారం నిర్వహించనున్న పూజలకు అనుకూలంగా తీర్చిదిద్దారు. కె.కె.రాజపురం ఉమాదరాంబికేశ్వర ఆలయం మరింత అందంగా మార్చారు.

ఉరి వేసుకుని మహిళా ఆత్మహత్య

సోంపేట, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

సోంపేట మండలం బారువ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న బారువ కొత్తూరు గ్రామానికి చెందిన వలిశెట్టి తులసి మంగళవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈమె బట్టిగళ్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాంట్రాక్ట్ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నారు. దీనిపై బారువ ఎస్సై హరిబాబునాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని అన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో మహాత్మా జ్యోతిభా పూలే విద్యార్థులు ప్రతిభ

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

రాష్ట్రస్థాయిలో మంగళారం జరిగిన పోటీలలో సంతబొమ్మాళి మహాత్మా జ్యోతిభా పూలే పాఠశాల విద్యార్థులు చక్కని ప్రతిభ కనబరిచారు. విజయవాడలో జరిగిన ప్రాజెక్ట్ బేస్డ్ లెర్నింగ్ పోటీలలో విద్యార్థులు మైండ్ యువర్ వాయిస్ అనే ప్రాజెక్ట్ తయారు చేసి చక్కగా ప్రెజెంట్ చేసి ద్వితీయ స్థానంలో నిలిచారని ప్రిన్సిపాల్ కృష్ణ తెలిపారు. గైడ్ టీచర్ సుధ ఆధ్వర్యంలో బి.హర్షవర్ధన్, బి.నరేష్, పి.హర్షవర్ధన్‌రెడ్డిలు ఈ ప్రాజెక్టు తయారు చేశారు. మంత్ర సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలలో విజేత లైన్ విద్యార్థులకు రాష్ట్ర బీసీ వెల్ఫేర్ మంత్రి సబితా చేతుల మీదుగా బహుమతి అందజేశారు.

ఉద్యమాల నేత పోతల దుర్గారావును గెలిపించండి

వీరఘట్టం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

ఉపాధ్యాయుల, దళితుల ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్న ఉద్యమాల నేత ఎమ్మెల్సీ అభ్యర్థి పోతల దుర్గారావుకు మొదట ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఎస్సీ ఎస్టీ టిఎఫ్ కోరుతూ పలు ప్రాంతాల్లో పర్యటించి అధ్యాపకులు, ఉపాధ్యాయు లను అభ్యర్థించారు. ఉధృతమైన ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ప్రచారం ఎస్సీ ఎస్టీ మరియు బహుజన ఉపాధ్యాయుల తరపున మొదటిసారిగా ఓ అభ్యర్థిని ఎమ్మెల్సీ బరిలో నిలపడం ఆసక్తికరంగా మారింది. ఉమ్మడి శ్రీకాకుళానికి చెందిన అనేక ప్రజా ఉద్యమాలలో, దళిత ఉద్యమాలలో, ఉపాధ్యాయ ఉద్యమాలలో అపార అనుభవం ఉన్న పోతల దుర్గారావు బహుజన జెండా చేత భూని బరిలోకి దిగారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఉపాధ్యాయ వర్గాలు ఉద్యమనేతకు అండగా నిలిచి ఒకటవ ప్రాధాన్యత ఓటు వేయుటకు బహుజనులుగా తమ యొక్క ఐక్యతను చాటేందుకు ఉపాధ్యాయులు ముందుకు రావాలని వారు కోరుతున్నారు. ఎస్సీ, ఎస్టీ టిఎఫ్ మద్దతుతో ఆయా ప్రతినిధులు అందులో భాగంగా మన్యం జిల్లాలో అనేక పాఠశాలలు సందర్శించి మొదటి ప్రాధాన్యత ఓటు వేయమని అభ్యర్థిస్తున్నారు. పోతల దుర్గారావుకి ఓటు వేయాల్సిన ఆవశ్యకతను వివరిస్తూ విస్తృత ప్రచారం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్థి పోతల దుర్గారావుతో పాటు మన్యంజిల్లా అధ్యక్షులు అన్ను వెంకటరావు, దూసి శ్రీబాబు, పర్రి రామ్మూర్తి, అన్ను ప్రసాదరావు, అంపోలు సూర్యనారాయణ, గునాన దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, CHADUNAPALLI RAMARAJU S/o Chadunapalli Putchayya R/at Charanadasupuram Village, Santhabommali Mandalam, Srikakulam District, A.P. State pin-532195. Have changed my name from CHANDUNAPALLI RAMARAJU (old name) to CHADUNAPALLI RAMARAJU (new name) in my passport.shall henceforth be known as CHADUNAPALLI RAMARAJU for all practical purposes.

26 -2 pg 9 cheli.qxd:26 -2 pg 9 cheli.qxd 1/1/02 6:32 AM Page 1

ఈ టీచర్ ఓ ఆవిష్కర్త

పాఠాలు చెప్పడానికే పరిమితం కాలేదా సైక్స్ టీచర్, సమస్యలకు పరిష్కారం చూపే పరికరాలనూ అభివృద్ధిచేస్తున్నారు. వాటితో వైజ్ఞానిక ప్రదర్శనల్లో అవార్డులూ అందుకుంటున్నారు.

విజయభార్గవి భౌతికశాస్త్ర ఉపాధ్యాయురాలు శ్రీ సత్యసాయి జిల్లా, మడకశిర మండలం, రేకులకుంట ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్నారామె. బోధనకే పరిమితం కాకుండా ప్రతి పాఠ్యాంశమూ.. నిత్య జీవితంలో ఎలా ఉపయోగపడుతుందో విద్యార్థులకు చెబుతారు. వారిలో స్ఫూర్తినింపేందుకు వాటిని ప్రయోగాత్మకంగా తానే చేసి చూపిస్తుంటారు. ద్విచక్రవాహనాల. ప్రమాదాల్లో ఏటా లక్షలమంది ప్రాణాలు కోల్పోతున్నారు. హెల్మెట్లు ధరించక పోవడంవల్ల 80 శాతం మరణిస్తున్నారని తెలుసుకుని పరిష్కారంగా స్మార్ట్ హెల్మెట్ని తెచ్చారు. ఈ పరికరాన్ని ద్విచక్రవాహనానికి వైర్లెస్గానే ఇన్స్టాల్ చేసుకోవాలి. హెల్మెట్ ధరించక పోయినా, ఆల్కహాల్ తాగి చదవడానికి వెళ్లినా బైక్ స్టార్ట్ అవ్వదు. ఒకవేళ ప్రమాదం జరిగితే వెంటనే దగ్గర్లో ఉన్న అంబులెన్స్కూ, బంధువులకూ సమాచారం వెళ్లేలా చేస్తుంది. మున్సిపాలిటీల్లో చెత్తను తరలించే విషయంలో నిరక్ష్యం ఎక్కువగా కనిపిస్తోంది. దీన్ని నివారించేందుకు ఆధార్స్మార్ట్ డస్ట్బిన్ అవిష్కరించారు విజయా టీచర్ వీధిలో ఇలాంటి ఒక డస్టిన్ పెట్టి... అక్కడ ఇళ్లకు సంబంధించి నవాళ్ల ఆధార్ డేటా ఇన్స్టాల్ చేసి ప్రతి రోజూ ఎవరు చెత్త వేస్తున్నదీ ముఖ ఆధారిత స్కాన్ ద్వారా గుర్తించవచ్చు. అదే విధంగా డస్టిన్ నిండిన వెంటనే మున్సిపల్ కార్యాలయానికి సమాచారం వెళ్తుంది. దాంతో సిబ్బంది తక్షణం స్పందించే అవకాశం ఉంటుంది. మహిళా ఉపాధ్యాయుల ప్రతిభను ప్రోత్సహిస్తుంటుంది 'విజ్ఞానదర్శిని' సంస్థ. సావిత్రి బాయి పులే జయంతి సందర్భంగా ఏటా హైదరాబాద్లో ఆ సంస్థ ఆధ్వర్యంలో ఉమెన్ ఫెస్టిని నిర్వహిస్తారు. అందులో సైంటిఫిక్ మోడల్స్ సెమినార్లో వరసగా రెండేళ్లు పాల్గొన్నారు విజయభార్గవి. 2023లో స్మార్ట్ హెల్మెట్ ఆలోచనకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయిలో మొదటి బహుమతి, 2024లో స్మార్ట్ డస్ట్బిన్ను ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాల్లో మొదటి బహుమతి అందుకున్నారు. పర్యావరణ పరిరక్షణ, వ్యవసాయరంగం, కాలుష్య నియంత్రణ, అనారోగ్య సమస్యల పరిష్కారం, పారిశ్రామిక వ్యర్థాలు తగ్గించడం, రోడ్డు ప్రమాదాల నివారణ, ఆహారభద్రత, విద్యుత్తు.. తదితర రంగాల్లో నూతన ఆవిష్కరణలు చేయాలన్నదే నా సంకల్పం. సమాజ హితమైన ఉత్తత్తులతోనే ప్రగతి పథంలో ముందుకెళ్లాం అని చెబుతారీ టీచర్. □

ఓం శివం శంకరం

మాఘమాస బహుళ చతుర్థి తిథి నాడు మహాశివరాత్రి పర్వదినం భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. ప్రతీ నెలలోనూ బహుళ చతుర్థి తిథి సంభవిస్తుంది. ఆ రోజులలో మాసశివ రాత్రి పర్వదినంగా జరుపుకుంటాము. పరమేశ్వరునికి చతుర్థి తిథి పూజలు అత్యంత ప్రీతికరం. ఈ పర్వదిన ప్రాశస్త్యాన్ని లింగపురాణము, పద్మ పురాణము, స్కంధపురాణము వంటి ప్రముఖ పురాణాలలో విపులంగా వివరించబడినది. భారతీయ సంస్కృతికి చెందిన అన్ని పండుగలకు భిన్నంగా ఈ మహాశివరాత్రి పర్వదినాన్ని రాత్రి సమయంలో జరుపుకుంటారు. మహాశివరాత్రి పర్వదినం అర్ధరాత్రి సంభవించే లింగోద్భవకాలం అజ్ఞాన, అంధకార నాశనానికి చిహ్నంగా చెబుతారు. శివ పార్వతులు కైలాసంలో ఆనంద తాండవం చేసే శుభ సమయాన అతి స్వల్ప ప్రయత్నంతో కోరిన అన్ని కోరికలు సిద్ధించి సుఖసంతోషాలు కలుగుతాయని నమ్మకం. శివరాత్రి జరిపే ప్రతీ పూజ, అభిషేకం, స్మరణ, దానం వంటివి మానవ కళ్యాణానికి దోహదం చేస్తూ శివతత్వంలో మమేకమై పోవటానికి దోహదం చేస్తుంది. సకల ఐశ్వర్య ప్రదాత పరమేశ్వరుడు. అయినప్పటికీ ఆయన నిర్వికారుడు, నిరాడంబరుడు, ఆదర్శవంతుడు. అటువంటి పరమేశ్వరుని లీలావిభూతులు అర్థం చేసుకోవటం అంత సులభతరం కాదు. జ్ఞాన మార్గానికి తద్వారా చేకూరే మోక్ష మార్గానికి అవరోధంగా నిలిచే అజ్ఞానం రాత్రికాలం నాటి అంధకారము. దాన్ని అధిగమించి శివతత్వాన్ని మనలో జాగృతం చేసే పరమోత్కృష్ట పర్వదినం శివరాత్రి. శ్రీమహా విష్ణువు మరియు బ్రహ్మ దేవుల మధ్య సంభవించిన కలహాన్ని అంతం చేయటానికి పరమేశ్వరుడు మొట్ట మొదటి సారిగా లింగరూపం ధరించినది ఈ రోజు అని పురాణాలు తెలియ చేస్తున్నాయి. దీని సంకేతంగా ఈ రోజు అర్ధరాత్రి లింగోద్భవ కాలంగా ఆచరిస్తారు. దేవ దానవులు జరిపిన సముద్ర మథనంలో ఉద్భవించిన హాలాహలం తన కంఠంలో ధరించి లోకాలను కాపాడిన రోజుగా కూడా శివరాత్రి ప్రసిద్ధి చెందినది. అంతేకాకుండా పార్వతిని పరిణయమాడిన రోజుగా కూడా మహాశివరాత్రిని భావిస్తారు.

భవిష్య పురాణము: ఉపవాసం అంటే వ్రతం చేసే వారి ఇష్ట దైవం దగ్గర నివసించటం. మహాశివరాత్రి నాటి ఉపవాసానికి అత్యంత విలువ సంతరించుకున్నది. మానవుడు తన దైనందిన జీవితంలో ఆహార విహారాలకు సమయాన్ని వెచ్చించి, అదే పరమావధిగా జీవిస్తూ ఉంటాడు. కనీసం ఈ ఒక్క రోజైనా వాటికి దూరంగా ఉంటూ శివనామ సంకీర్తనలతో కాలం గడిపినట్లయితే శివతత్వం జాగృతం అవుతుంది. అది లోక కల్యాణ కారకం అవుతుంది. స్నాన, సంధ్యానుష్టానాలను పూర్తి చేసుకుని శివుని మనసా ధ్యానించి పూజ నిర్వహించాలి. ఇంటి వద్ద నిర్వహించే పూజలో స్ఫటిక లింగం గాని, నర్మదానది బాణ లింగాన్నిగాని, మట్టితో చేసిన పార్తివ లింగం గాని ఉపయోగించవచ్చును. బిల్వ దళాలతో, సుగంధ జలాలతో, పంచామృతాలతో, ఫలరసాలతో, సుగంధ విభూతితో పరమేశ్వరుని ఈ రోజు అర్చించటం జరుగుతుంది. అతి సులభంగా ప్రకృతిలో లభించే ఈ పదార్థాలన్నీ పరమేశ్వరునికి అత్యంత ప్రీతికారకాలు మరియు ఔషధ గుణ సంపన్నమైనవి. "ఓం నమశ్శివాయ" అంటూ చేసే పరమేశ్వర నామ సంకీర్తన మనలోని సర్వేంద్రియాలను ఉత్తేజితం చేసి శరీరంలో ఉద్ధీపనం కలుగ చేస్తుంది. బీజాక్షర సంయుక్తమైన ఈ నామ జపం ప్రకృతిలో సద్భావనలు ప్రేరేపించి వైకల్యాలను నిరోధిస్తుంది. పరమేశ్వరు డు అభిషేక ప్రియుడు మరియు భోళా శంకరుడు. కొద్దిపాటి నామ స్మరణతోనే సంతృప్తి చెంది సర్వదోషా లను, సమస్త పాపాలను, సర్వ రోగాలను పరిహరిస్తాడు. నమక, చమక, మన్యుసూక్త సహిత మహన్యాస పూర్వక రుద్రాభిషేక ఫలితం వర్ణించటం ఎవరి వలనా కాదు. "శివా విశ్వాయ భిషజే" అంటే విశ్వములోని అన్ని రోగాలకు శివుడే వైద్యుడు. పరమేశ్వరునికి బిల్వదళాలు అత్యంత ప్రీతిపాత్రమైనవి. **"త్రిదళం త్రిగుణాకారం త్రినేత్రం త్రిఆయుధం త్రిజన్మ పాపసంహారం ఏక బిల్వం శివార్పణం"** అంటూ భక్తులు ఈశ్వరుని అర్చిస్తారు. ఈ రోజు జరిపే బిల్వదళ పూజ అత్యంత ప్రాముఖ్యమైనది. బిల్వదళం త్రికాలాలకు, త్రిగుణాలకు, త్రిమూర్తులకు, పరమేశ్వరుని మూడు కన్నులకు, పరమేశ్వర ఆయుధమైన త్రిశూలానికి ప్రతీక. నిష్కల్మషమైన మనస్సుతో సమర్పించే బిల్వదళం పరమేశ్వర అనుగ్రహానికి దోహదం చేస్తుంది. స్కంద పురాణాన్ని అనుసరించి బిల్వదళం పార్వతీదేవి యొక్క స్వేద బిందువు నుండి ఉద్భవించినది అని చెబుతారు. పార్వదీదేవి ప్రతీక అయిన బిల్వదళ సమర్పణ పార్వతీ పరమేశ్వరులకు ప్రీతిపాత్రమైనది. అంతేకాకుండా శ్రీ మహాలక్ష్మి కూడా బిల్వ వృక్షంలో కొలువై ఉంటుంది. అందుచేత బిల్వదళార్చన ప్రశస్తమైనది. ఈ బిల్వదళం ఔషధీ ఫలవంతమైనది. త్రిపురాసుర సంహారార్థమై పరమేశ్వరుడు చేసిన ఘోర తపస్సు కారణంగా ఆయన కంటినుండి ఉద్భవించిన నీరు భూమిపై రుద్రాక్షలుగా అవతరించాయని పెద్దలు చెబుతారు. ఈ కారణంగా శివునికి ప్రీతిపాత్రమైనదిగా చెప్పవచ్చును. రుద్రాక్షలలో అనేక రకాలున్నాయి. వీటితో శివుని అర్చించి, ధరించటం వలన అనేక శుభాలు కలుగుతాయని విశ్వాసం. రుద్రాక్షలకు కూడా అనేక ఔషధ గుణాలు న్నాయి. అన్ని పరమేశ్వరాలయాలలో లోక కల్యాణార్థమై పార్వతీ పరమేశ్వర కళ్యాణాలను వేడుకగాను నిర్వహిస్తారు. దీనిని వీక్షించినట్లయితే అవివాహిత లకు త్వరలోనే పరమేశ్వరుని వంటి ఆదర్శమూర్తి భర్తగా లభిస్తా డని, వివాహితల సంసారం ఆనందదాయకంగా సాగుతుందని విశ్వసిస్తారు. కన్నుల పండువగా సాగే శివ కళ్యాణ మహోత్సవం సర్వ మంగళకారక మైనదిగా భావించ వచ్చును. పరమేశ్వర పూజలో కేతక, తులసి, చంపక పుష్పాలను ఉపయోగించరు. శివరాత్రి జాగరణ విశేష ఫలవంతమైనది. మంత్ర, తంత్ర, అభిషేక, అర్చన, హోమాలతో మహాశివరాత్రి శోభాయమానంగా సాగుతుంది. శివ పూజ మనసా, వాచా నిర్వహించిన వారు మృత్యువును కూడా జయించవచ్చును. మార్కండేయ చరితమే ఇందుకు ఉదాహరణ. మనమందరము శివ సంకల్ప దీక్షను ధరించి పరమేశ్వరుని అర్చించి ఆయన కరుణా కటాక్ష వీక్షణలకు పాత్రులగుదాం. ఓం నమశ్శివాయ. సర్వేజనాః సుఖినోభవన్తు

- డా. దేవులపల్లి పద్మజ

మీది ఎడమచేతి వాటమా !

రాయడం నుంచి ఇంటిపని, వంటపని చేయడం వరకు మీది ఎడమచేతి వాటమా? అయితే మీరు ఇతరులతో మాట్లాడటం లేదా నలుగురితో కలవడంలో ముందుంటారు. అలాగని అశ్విర్డ్ విశ్వవిద్యాలయ పరిశోధకులు చెబుతున్నారు. చేతివాటం, మెదడులోని భాషాప్రాంతాలు వంటివాటిపై ఈ బృందం పరిశోధన ప్రారంభించింది. న్యూరాలజీ జర్నల్ బ్రెయిన్లో ప్రచురించిన నివేదిక ప్రకారం ఎడమచేతి వాటం ఉన్నవారిలో మెదడు యొక్క ఎడమవైపు, కుడివైపులా ఉన్న భాషాప్రాంతాలు ఒకదానితో ఒకటి మరింత సమన్వయంతో సంభాషించుకుంటాయట. దీనివల్ల ఇటువంటివాళ్లకు మోనిక పనులు చేసేట ప్పుడు మరింత మెరుగ్గా ఉండే అవకాశం ఉంది. తేలింది. అంతేకాదు, వీళ్లకు పార్కిన్సన్స్ వ్యాధి వచ్చే ప్రమాదమూ తక్కువట అలాగే ఎడమచేతి వాటం ఉన్నవారి కోసం ప్రత్యేకంగా కత్తెర నుంచి పెన్ను, స్కేలు, షార్పనర్ వంటి దైనందిన జీవితంలో కావాల్సిన టూల్స్ అన్నీ మార్కెట్లోనూ దొరుకుతున్నాయి. □

యాపిల్ నీళ్లతో ఊబకాయం రాదు..

యాపిల్ నీళ్లు చాలా మంచిది. దీన్నెలా చేయాలంటే. యాపిల్ను సన్నగా కట్ చేసి ఒక పాత్రలో వేయాలి. అందులో దాల్చినచెక్క ముక్కలు రెండు జతచేయాలి. నిండా నీళ్లు పోసి రెండు మూడు గంటలు నానబెట్టి.. యాపిల్, దాల్చినచెక్క తీసేస్తే సరిపోతుంది.

◆ యాపిల్ రుచి, వాసనలతో ఈ నీరెంతో రుచిగా ఉండి ఇష్టంగా తాగాలనిపిస్తుంది. శరీరం డీ-హైడ్రేట్ అవదు.

◆ శక్తి పెరుగుతుంది. నీరసం, నిసనసత్తువ ఉండవు.

◆. యాపిల్లో ఉండేయాంటీఆక్సిడెంట్స్, సి-విటమిన్ చర్మానికి రోణ ఇస్తాయి. ముకానికి నునుపు దనం, మెరుపు వస్తాయి.

◆ రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. జీర్ణ ప్రక్రియ సజావుగా ఉంటుంది.

◆ వాపు, దద్దుర్లు లాంటి ఇబ్బందులు తలెత్తవు. ◆ కొవ్వు పేరుకోదు, ఊబకాయం రాదు.

◆. కొలెస్ట్రాల్ స్థాయి తగ్గుతుంది. గుండె జబ్బులకు చెక్ పెట్టినట్టవుతుంది.

◆ నెలసరిలో వచ్చేకడుపు నొప్పి వంటి ఇబ్బందుల నుంచి ఉపశమనం కలుగుతుంది. □

ఆటిజాన్ని కనిపెట్టేస్తుంది !

పిల్లల్లో ఆటిజం, ఏడీహెచ్... లాంటి మానసికంగా గుర్తించడం సవాలే, సమయానికి కనుక్కోలేకపోతే చికిత్స ఆలస్యమవుతుంది. పైగా లక్షణాలు ఒకేలా ఉండటంతో ఏది ఆటిజం, ఏది ఏడీహెచ్ అనేది కానీ పెట్టడం ఒక్కోసారి నిపుణులకూ కష్టమవుతుంది. అయితే, తాజాగా కెనెడీ క్రీగర్ ఇన్ డిగ్రీ, నాటింగ్ హామ్ ట్రెంట్ యూనివర్సిటీ సంయుక్తంగా చేసిన ఓ పరిశోధన ఆటిజంను గుర్తించడంలో ఇన్నోవేటివ్ పరిష్కారాన్ని కనిపెట్టింది. అదే... కంప్యూటరైజ్డ్ అసెస్మెంట్ ఆఫ్ మోటార్ ఇమిటేషన్ (సీఏఈమ) టూల్, దీనికోసం పరిశోధకులు 7-13వయసున్న పిల్లలను ఎంచుకుని వాళ్లకు నిమిషంపాటు ఓ డ్యాన్స్ వీడియో చూపించి అందులో మూవ్మెంట్స్ని ఇమిటేట్ చేయమన్నారు. ఈ సమయంలో వాళ్ళు సీఏఎన్ఐ టూల్స్ ఉపయోగించి పిల్లల మోటార్ ఇమిటేషన్ స్కిల్స్ను పరిశీలించారు. ఈ టూల్ ఆటిజం లక్షణాలనే కాను ఏడీహెచ్ డీ, న్యూరోటిపికట్టాంటి కండిషన్లలో తేడాలనూ స్పష్టంగా గుర్తించడం. పిల్లల్లో సామాజిక, కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచడంలో కీలకపాత్ర పోషించే ఈ మోటార్ ఇమిటేషన్ స్కిల్స్ అదేజం ఉన్న పిల్లల్లో ఉండవట. దీని ఆధారంగానే ఈ టూల్ ఆటిజం, ఏడీహెచ్ కీ, దాని లక్షణాల్లో ఉన్న తేడాలనీ గుర్తించడం. ఏదిఏమైనా ఈ టూల్ పిల్లలకు వరం. రోగనిర్ధరణ కు వైద్యులకు మంచి సాధనం. □

చింతపండుతో ఫేస్ప్యాక్స్



పంటకాలకు పుల్లపుల్లటి రుచిని అందించే చింతపండు.. సౌందర్య పోషణలోనూ ఉపయోగపడుతుందన్న విషయం చాలామందికి తెలిసుండదు. కానీ మొటిమలు, మచ్చలు.. వంటి చర్మ సమస్య లను తగ్గించడం దగ్గర్నుంచి ముఖ కాంతిని పెంచడం వరకు.. అందాన్ని ఇనుమడింపజేసే శక్తి దీని సొంతం అంటున్నారు సౌందర్య నిపుణులు. ఈ కోరిక చింతపండుతో ఇంట్లోనే తయారుచేసుకొనే కొన్ని ఫేస్ ప్యాక్స్ ఏంటో తెలుసుకుందాం ..

నిమ్మకాయంత పరిమాణంలో చింతపండును తీసుకొని దానిని పావుకప్పు వేడినీటిలో వేసి కాసేపు వానమవ్వాలి. ఆపై దీన్నుంచి పిప్పిని వేరుచేయాలి. ఇందులోంచి టేబుల్ స్పూన్ గుజ్జును తీసుకోవాలి. దీనికి ఒక చెంచా ముల్తానీ మట్టి, కొద్దిగా రోజ్ వాటర్ కలపాలి. ఈ మిశ్రమాన్ని బాగా కలిపి ముఖానికి, మెడకు మాస్క్ లా వేసుకోవాలి. పదిహేను నిమిషాల తర్వాత చల్లటి నీటితో కడిగేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని ఒకేసారి ఎక్కువ మొత్తంలో చేసుకొని ఫ్రిజ్లో నిల్వ చేసుకోవచ్చు ఈ ఫేస్ ప్యాక్ తరచుగా వేసుకోవడం వల్ల మొటిమల సమస్య క్రమంగా తగ్గుముఖం పడుతుంది. ఇతర చర్మం కొత్త మెరుపును సంతరించుకుంటుంది.

చర్మ కాంతికి... టేబుల్ స్పూన్ చింతపండు గుజ్జును తీసుకొని దానికి అరచెంచా పసుపు కలపాలి. ఈ మిశ్రమాన్ని 'చర్మానికి రాసుకొని ఇరవై నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఈ ప్యాక్ చర్మ కాంతిని పెంచుతుంది. చింతపండు గుజ్జురు కొద్ది మొత్తాల్లో అరటిపండు గుజ్జు, శెనగపిండిని జత చేసి పేస్ట్ "చేసుకోవాలి దీనిని చర్మానికి పట్టించి ఆరిన తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేసుకోవాలి. ఈ మిశ్రమం స్ట్రీలింగ్ ఏజెంట్ పనిచేసి చర్మాన్ని శుభ్రం చేస్తుంది.

స్క్రబ్గా.. చింతపండు గుజ్జును కొద్దిమొత్తంలో తీసుకొని దానికి టేబుల్స్పూన్ నిమ్మరసం, అరచెంచా బేకింగ్ సోడా, చెంచా పంచదార కలపాలి ఈ మిశ్రమంతో శరీరాన్ని మృదువుగా మర్దన చేసుకొని పదిహేను నిమిషాల తర్వాత వేడినీటితో స్నానం చేయాలి. ఈ మిశ్రమం జిడ్డు చర్మం కలిగిన వారికి మొటిమల సమస్యతో బాధపడే వారికి మంచి మందులు పని చేస్తాయి. రెండు చెంచాల చింతపండు రసాన్ని తీసుకొని. దీనికి రెండు చెంచాల టీ డికాశను కలపాలి. ముఖం కడుక్కున్న తర్వాత ఈ మిశ్రమంలో చూచి ముంచి ముఖానికి రాసుకోవాలి కాసేపటి తర్వాత చల్లటి నీటితో మరోసారి ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. అయితే ఇక్కడ గుర్తుంచుకోవాల్సిన అంశం ఏంటంటే చింతపండును చర్యకు నేరుగా రాసుకోలేదు. దీనిని ఇతర పదార్థాలతో కలిపి మాత్రమే వాడాలి. అంతేకాదు.. చింత పండును ఉపయో గించడం వల్ల కొంత మందిలో అలర్జీ లేదు. ప్రసవంలో రక్తం ఎక్కువగా పోవడం, పాలివ్వడం, సరైన ఆహారాన్ని తినకపోవడం, అవసరానికి తగినన్ని నీళ్లు తాగకపోవడం వల్ల చర్మం కొంత పాలి పోవడం, అలసట, నొప్పులు వంటి సమస్యలు వస్తాయి. ముందు హీమో గ్లోబిన్ పరీక్ష చేయించుకోండి.

చర్మం పాలిపోతోంది !

గర్భం దాల్చిన పుడూ, ప్రసవంలోనూ, తరవాత మహిళల శరీరంలో చాలా మార్పులు చోటు చేసుకుంటాయి. శారీరకంగా, మానసికంగా ఎన్నో ఒత్తిళ్లు, ఆందోళనలు. గర్భంతో ఉన్నప్పుడు తల్లీ, బిడ్డ క్షేమాన్ని చూస్తే పెద్దవాళ్లు... తర్వాత, సత్యం అని, బిడ్డకు మంచిది కాదనీ బాలింతను అన్నీ తిననివ్వరు. నిజానికి ప్రసవనంతరమే తల్లికి అసలైన సంరక్షణ కావాలి. మీరు కంగారు పడాల్సిన అవసరం పాలిపోయినట్లు ఉండటానికి ఇది ఒక కారణం. రిపోర్టును బట్టి వైద్యులను కలవండి. వాళ్లిచ్చే మందులతో పాటూ రోజు 23 లీటర్ల నీటిని తప్పని సరిగా తాగండి. నీటి శాతం ఎక్కువ ఉంటే కర్బూజ, పుచ్చ, కమలా.. వంటి పండ్లను మీ డైట్లో చేర్చుకోండి. మొలకెత్తిన గింజలూ, గుడ్డూ, పాలూ మీ ఆహారంలో భాగం చేసుకోండి. ఖర్జూరం, వాల్నట్స్, బాదం, జీడిపప్పు, అవిసెలు, పొద్దుతిరుగుడు గింజల్ని తినండి. మీరు తినే ఆహారంలో పోషకాలన్నీ సమపాళ్లలో ఉన్నాయో లేదో గమనించుకోండి. అన్నీ క్రమం తప్పకుండా పాటిస్తే మీ సమస్య కు పరిష్కారం దొరుకుతుంది. □

అంజీర్ మిఠాయి

కావలసినవి : గింజల్లేని ఖర్జూరాలు, అంజీర్-150 గ్రాముల చొప్పున, బాదం పలుకులు, జీడిపప్పులు- కప్పు చొప్పున, పిస్తా-అర కప్పు , గుమ్మడి గింజలు - ఒకటిన్నర చెంచా, నెయ్యి 2 చెంచాలు.

తయారీ : అంజీర్, ఖర్జూరాలను చిన్నగా తుంచి.. గ్రైండ్ చేయాలి. పిస్తా, బాదం పలుకులు, గుమ్మడి గింజలు, జీడిపప్పులను డ్రైగా వేయించి పక్కకు తీయాలి. అదే కడాయిలో చెంచా నెయ్యి వేడిచేసి. అంజీర్ మిశ్రమాన్ని సన్న సెగ మీద వేయించాలి. అందులో డ్రై ఫ్రెట్స్ పలుకులు వేసి కలియతిప్పు తుండాలి. రెండు నిమిషాల తర్వాత దించేసి.. నెయ్యి రాసిన పళ్లెంలో ఆ మిశ్రమాన్ని సమంగా సర్దాలి. చల్లారాక ముక్కలుగా కట్ చేసుకుంటే సరిపోతుంది. □

వాడిపోయిన మొక్కకు జీవం..

ఎంతో మంది మొక్కలు పెంచుకుంటాం. వాటిని మన ప్రాణం కంటే ఎక్కువగా చూసుకుంటాం. అలాంటిది ఒక్కోసారి మనం రోజుల తరబడి ఇంట్లో ఏనప్పుడో లేదంటే సమయం దొరక్క పోవడం వల్లనో వాటి సంరక్షణ విష యంలో శ్రద్ధ చూపక పోవచ్చు. దీనివల్ల అవి వాడిపోతుంటాయి. అయితే అలాంటి వాటికి తిరిగి జీవం పోయాలంటే కొన్ని ఇంటి చిట్కాలు మేలు చేస్తాయంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం..

◆ బియ్యం కడిగిన నీళ్లతో అందాన్ని సంరక్షించుకోవచ్చన్న సంగతి తెలిసిందే! అయితే ఇవే నీటితో పోయిన మొక్కల్ని తిరిగి పునరుత్తేజితం చేయచ్చంటున్నారు నిపుణులు. ఈ బియ్యం కడిగిన నీటిని ఒక స్ప్రే బాటిల్లో నింపు కొని.. రోజుకోసారి మొక్కలపై, వాటి మొదళ్లపై స్ప్రే చేయాలి. వీటిలో ఉండే స్టార్చ్ మొక్కలకు దివ్యౌషధం లా పనిచేసి వాటికి తిరిగి జీవం పోస్తుంది.

◆ వాడిపోయిన మొక్కల్ని పునరుత్తేజితం చేయడంలో అరటి పండు తొక్కలూ సహాయపడతాయి ఆ తొక్కల్ని చిన్న చిన్న ముక్కలు చేసి ఒక గ్లాస్ జార్లో వేయాలి. అందులో లీటరు నీటిని నింపి రాత్రంతా అలాగే వదిలేయాలి. ఉదయాన్నే నీటిని వడకట్టి స్ప్రే బాటిల్లో నింపుకోవాలి. ఈ నీటిని రోజుకోసారి లేదా రెండుసార్లు చొప్పున మొక్కలు, వాటి మొదళ్లపై స్ప్రే చేస్తే సత్ఫలితాలుంటాయి. వీటిలోని పొటాషియం మొక్కల్ని తిరిగి పునరుత్తేజితం చేయడంలో సహకరిస్తుంది.

◆ టేబుల్ స్పూన్ చక్కెర కలిపిన నీళ్లు ఒక స్ప్రే బాటిల్లో నింపి.. మొక్కల ఆకులపై కొద్దిగా స్ప్రే చేయాలి. అయితే ఈ మిశ్రమాన్ని మొక్కల మొదళ్లపై స్ప్రే చేయకపోవడమే మంచిది! ఎందుకంటే ఇందులోని తియ్యదనం వల్ల కీటకాలు మొక్క ఆరోగ్యాన్ని మరింత దెబ్బతీస్తాయ! కాబట్టి కొద్ది మోతాదులో స్ప్రే చేస్తే వాటికి తక్షణ శక్తి అందుతుంది.. అవి పునరుత్తేజితమవుతాయి.

◆ మొక్కలకు తగినంత సూర్యరశ్మి అందకపోయినా వాటి ఆకులు పాలిపోయినట్లుగా తయారవుతాయి. కాబట్టి వాటిని సూర్యరశ్మి తగిలే చోట ఉంచితే ఫలితం ఉంటుంది. మొక్కల్లో వాడిపోయిన ఆకుల్ని తొలగించడం మంచిది. ఫలితంగా వాటి ప్రభావం ఇతర ఆకులపై, మొక్కపై పడకుండా ఉంటుంది. ఇలా వాడిపోయిన ఆకులు/పువ్వుల్ని తొలగించడం వల్ల కూడా మొక్కల్ని పునరుత్తేజితం చేయచ్చంటున్నారు నిపుణులు. కుండీ చిన్నగా ఉండి, కొన్ని మొక్కల వేర్లు ఎక్కువగా విస్తరించడం వల్ల వాటికి తగినంత పోషణ అందకపోవచ్చు. ఇలాంటప్పుడూ మొక్కలు వాడిపోతుంటాయి. కాబట్టి పాత కుండీని తొలగించి.. కాస్త పెద్దగా ఉంటే కొత్త కుండీలో మొక్కను తిరిగి నాటితే ఫలితం ఉంటుంది. వీటిలో ఉండే క్లోరైడ్, ఫ్లోరైడ్ మొక్కల ఆరోగ్యానికి ప్రతిఫలంగా మారతాయి. కాబట్టి ప్రత్యేకించి నిల్వ చేసిన వర్షపు నీరు, క్లోరైడ్/ఫ్లోరైడ్ రహిత నీటిని మాత్రమే మొక్కలకు ఉపయోగిస్తే అవి వాడిపోకుండా కాపాడుకోవచ్చు. మొక్కలకు సహజ పదార్థాలు లేకుండా వాడడం, వా

రచనలకు ఆహ్వానం

మార్చినెల అనగానే **'అంతర్జాతీయ మహిళా దినోత్సవం'** అని మనకందరికీ తెలిసిందే. మహిళలు అన్నిరంగాల్లో శరవేగంగా ముందుకు దూసుకెళ్తున్నారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక, శాస్త్ర, సాంకేతిక, సైన్యం తదితర రంగాల్లో స్త్రీలు సాధిస్తున్న విజయాలు, ఎదుర్కొంటున్న సమస్యలపై రచనలు రాసి మాకు పంపండి. సొంతంగా రాసిన రచనలుగా ఉండాలి, కాపీ కొట్టినవిగా ఉండకూడదు.

ఆసక్తిగల వారు వెంటనే పంపగలరు.

మా చిరునామ: 'చెలి', వార్త, ఎడిటర్, 396, లోయర్ట్యాంక్బండ్, హైదరాబాద్, తెలంగాణ. ఈ మెయిల్ :cheli@vaartha.com

26-2-25 TERA PAGE 8.qxd:26-2-25 TERA PAGE 8.qxd 1/1/02 6:27 AM Page 1

'మ్యాడ్ స్క్వేర్' టీజర్ లాంచ్

బ్లాక్ బస్టర్ చిత్రం మ్యాడ్‌కి సీక్వెల్‌గా మ్యాడ్ స్క్వేర్‌ను ప్రకటించినప్పటి నుండి, సినీ ప్రియులంతా ఈ సినిమా కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే విడుదలైన లడ్డు గానీ పెళ్లి, స్వాతి రెడ్డి పాటలు ఆకట్టు కోవడంతో సినిమాపై అంచనాలు రెట్టింపు అయ్యాయి.

ఇప్పుడు ఆ అంచనాలను మరో స్థాయికి తీసుకెళ్లేలా మ్యాడ్ స్క్వేర్ నుంచి టీజర్ విడుద లైంది. అందరూ ఎంతగానో ఎదురుచూస్తున్న మ్యాడ్ స్క్వేర్ టీజర్ విడుదలైంది. విడుద లైన నిమిషాల్లోనే ఈ టీజర్ సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. ఈ వేసవికి మ్యాడ్ స్క్వేర్, ప్రేక్షకులకు మరిచిపోలేని వినోదాన్ని పంచనుందని టీజర్‌తో స్పష్ట మైంది. మ్యాడ్ సినిమాలో తనదైన ప్రత్యేక శైలి హాస్య సన్నివేశాలు, ఆకర్షణీ యమైన కథనంతో ఎంతో పేరు తెచ్చుకున్న దర్శకుడు కళ్యాణ్ శంకర్, ఈ సీక్వెల్ తో మరోసారి నవ్వుల విందుని అందించబోతున్నారు. మొదటి భాగంలో తమ అల్లరితో నవ్వులు పూయించిన నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ మరియు విష్ణు ఓఐ (లడ్డు).. మ్యాడ్ స్క్వేర్‌లో అంతకుమించిన అల్లరి చేయబోతున్నారు. టీజర్‌లో వారి అల్లరి, పంచ్ డైలాగ్‌లు కడుపుబ్బా నవ్విస్తున్నాయి. మ్యాడ్ స్క్వేర్ చిత్రానికి సంగీత సంచలనం భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన రెండు పాటలు చార్ట్‌బస్టర్‌లుగా నిలిచాయి. ప్రముఖ ఛాయ గ్రాహకుడు శామ్‌దత్ కెమెరా బాధ్యతలు నిర్వహిస్తు న్నారు. జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడి టర్‌గా వ్యవహరిస్తున్నారు. మ్యాడ్ స్క్వేర్‌ను సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్, శ్రీకరస్టూడియోస్ పతాకాలపై హారిక సూర్యదేవర, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. సూర్యదేవర నాగవంశీ సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు. ప్రేక్షకులు ఊహించిన దానికంటే ఎక్కువ వినోదాన్ని, ఎక్కువ మ్యాడ్ నెస్ ను మ్యాడ్ స్క్వేర్‌లో చూడబోతున్నారని చిత్ర బృందం తెలిపింది. 2025, మార్చి 29న ప్రపంచ వ్యాప్తంగా భారీస్థాయిలో ఈ చిత్రం విడుదల కానుంది. విడుదల తేదీ: మార్చి 29, 2025 బ్యానర్: సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ అండ్ ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్, శ్రీకరా స్టూడియోస్.

ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్ 'మజాకా'

పీపుల్స్ స్టార్ సందీప్ కిషన్ ల్యాండ్‌మార్క్ 30వ సినిమా 'మజాకా'కి ధమాకా మేకర్ త్రినాధరావు నక్కిన దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఎకె ఎంటర్టైన్మెంట్స్, హాస్య మూవీస్ బ్యానర్స్ పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. బాలాజీ గుత్తా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ మాస్ ఎంటర్టైనర్లో రీతు వర్మ హీరోయిన్. మన్మధుడు ఫేమ్ అన్ను, రావు రమేష్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన టీజర్, సాంగ్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ హైలీ ఎంటర్ టైనింగ్ మూవీ శివరాత్రి కానుకగా ఫిబ్రవరి 26న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్మాత రాజేష్ దండా విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు. బచ్చలమల్లి తర్వాత మీ నుంచి వస్తున్న మజాకాపై మీ అంచనాలు ఏమిటి? ఒక డిఫరెంట్ సినిమా చేయాలని బచ్చలమల్లిచేశాను. మజాకా మంచి ఎంటర్ టైనర్. ఫ్యామిలీ సినిమా. డైరెక్టర్ త్రినాధ్ రావు, రైటర్ ప్రసన్న స్టయిల్‌లో వుండే మాస్ ఎంటర్‌టైనర్. ఇకపై కూడా మంచి ఎంటర్టైన్మెంట్ వున్న సినిమాలనే చేస్తాను. మజాకా పాటలు ట్రైలర్ పెద్ద గ్యాప్ లేకుండా రిలీజ్ చేశారు కదా.. దీని వలన రీచ్ కి ఏమైనా ఇబ్బంది ఉందా? టీజర్ ముందే రిలీజ్‌చేశాం. అది జనాల్లో వుంది. ట్రైలర్‌కికంటే ముందు సోమ్మసిల్లి పాట రిలీజ్ చేశాం, అది టాప్ ట్రెండింగ్‌లో వుంది. మాకు రిలీజ్ డేట్ ముఖ్యం. దాని కోసం అందరం కష్టపడి పని చేశాం. లైవ్ షూటింగ్ ఇవ్వాలనే ఐడియా ఎవరిది?అనిల్‌ది. రిలీజ్ డేట్‌కి తక్కువ టైం వుంది. ఏదైనా కొత్తగా ప్లాన్ చేయాలనుకున్నప్పుడు అనిల్ ఆ ఆలోచన చెప్పారు. దానికి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. మజాకా పెయిడ్ ప్రిమియర్స్ ప్లాన్ చేస్తున్నారా? ప్లానింగ్‌లో వున్నాం. రేపు పెయిడ్ ప్రిమియర్ వేయాలని ప్లాన్ చేస్తున్నాం. ఆల్రెడీ సినిమా చూసుంటారు కదా.. ఎలా అనిపిస్తోంది? ఖచ్చితంగా చాలా మంచి సినిమా అవుతుంది. మంచి ఎంటర్ టైన్మెంట్, ఫ్యామిలీ ఎమోషన్ వున్న సినిమా.

నిర్మాత రాజేష్ దండా

'నేనెక్కడున్నా' ప్రిరిలీజ్ ఈవెంట్

ప్రముఖ బాలీవుడ్ నటుడు, సీనియర్ హీరో మిథున్ చక్రవర్తి కుమారుడు మిమో చక్రవర్తి, ఎయిర్ టెల్ ఫేం సాషా చెత్రి ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా నేనెక్కడున్నా. కేబీఆర్ సమర్పణలో మారుతి శ్యాం ప్రసాద్ రెడ్డి నిర్మించారు. ఈ సినిమాతో మాధవ్ కోదాడ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఫిబ్రవరి 28న విడుదల కానుంది. ఈ చిత్ర ప్రి రిలీజ్ వేడుక హైదరా బాద్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ఐపీఎస్, ఐఏఎస్ అధికారులు గంగాధర్, గోపీనాథ్ రెడ్డితో పాటు టాలీవుడ్ నుంచి పలువురు ప్రముఖులు అతిథులుగా హాజరయ్యారు. వీవీ వినాయక్, బ్రహ్మజీ, ప్రేమ్ రక్షిత్ వీడియో బైట్స్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. మాజీ సివిల్ సర్వెంట్ గోపీనాథ్ రెడ్డి ఐఏఎస్ మాట్లాడుతూ, 'నేనెక్కడున్నా చిత్ర ప్రీ రిలీజ్ వేడుకకు వచ్చినందుకు హ్యాపీగా ఉంది. దర్శకుడు మాధవ్ ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డాడు. ఇది చిన్న సినిమా కదా, మన సపోర్ట్ ఇస్తే బాగుంటుందని వచ్చాను. ఇక్కడికి

వచ్చిన తర్వాత తెలిసింది ఇది చిన్న సినిమా కాదని. ఇది చిన్న అనబడే పెద్ద సినిమా. అందుకుగానూ, దర్శకుడు మాధవ్‌ని, ఆయనకు సపోర్ట్ చేసిన ప్రతి ఒక్కరినీ అభినంది స్తున్నాను. నిర్మాత మారుతి శ్యాం ప్రసాద్ రెడ్డి ఎంతగా కష్టపడి ఉంటారో అని అనిపిస్తుంది. సినిమా సక్సెస్ తర్వాత మరోసారి ఇలాంటి వేడుక నిర్వహించాలని, మాధవ్ మరిన్ని గొప్ప చిత్రాలను చేయాలని ఆకాంక్షిస్తున్నానని తెలిపారు. తమ్మారెడ్డి భరద్వాజ మాట్లాడుతూ, ఇందులో నటించిన సషా భారతదేశం మొత్తానికి తెలుసు. 4జీ యాడ్‌తో ఆమె అందరికీ పరిచయమైంది. ఆ యాడ్‌తో మారుమూల పల్లెటూళ్లలో కూడా ఆమె మంచి పాపులరిటీని సొంతం చేసుకున్న సషా ఇందులో హీరోయిన్‌గా నటించింది. టెక్నికల్‌గా ఈ సినిమా చాలా బాగుంది అన్నారు. బిజెపి మోర్చ అధ్యక్షురాలు శిల్పారెడ్డి మాట్లాడుతూ, మహిళా సాధికారత అని అంటుంటాం. అది ఈ సినిమాలో చాలా చక్కగా చూపించారనేది టీజర్, ట్రైలర్ చూస్తుంటే తెలుస్తుంది. మహిళా ప్రధాన నేపథ్యం ఇటువంటి సినిమా చేసిన టీమ్‌కి నా అభినందనలు తెలియ జేస్తు న్నాను. ఒకమహిళ తలచుకుంటే ఏదైనా సాధించగలదు అనేది ఇందులో చూపించారు అన్నారు. నటి లావణ్య మాట్లాడుతూ,ఈ వేడుకకు నన్ను పిలిచినందుకు థ్యాంక్యూ అన్నపూర్ణ ఫొటో స్టూడియో సినిమా చేసేటప్పుడు మా దర్శకుడు మాధవ్ గురించే చెబుతూ ఉండేవారు. ట్రైలర్ చాలా బాగుంది. టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ అని తెలిపారు. అన్నపూర్ణ ఫొటో స్టూడియో దర్శకుడు చందు మాట్లాడుతూ, ఈ సినిమా కోసం మాధవ్ ఎంతగా స్ట్రగుల్ చేశారో నేను దగ్గరుండి చూశాను. నేను దర్శకుడి మారడానికి, ఈ స్టేజ్ పై ఇలా ఉండటానికి ఆయనే కారణం. ఆయన పెట్టిన భిక్ష ఇది.

రాశి సింగ్ నయా లుక్

'గార్డ్-రివెంజ్ ఫర్ లవ్' ట్రైలర్

టాలీవుడ్ స్క్రీన్‌కు ఓ కొత్త గ్లామర్ యాడ్ కాబోతుంది. అందం, అభినయం కలగలిసిన భైరవి తెలుగు ప్రేక్షకులకు పరిచయం అవుతోంది. 'సర్కార్ నౌకర్ది ఫేమ్, ప్రముఖ సింగర్ సునీత తనయుడు ఆకాష్ హీరోగా తథాస్తు క్రియేషన్స్ బ్యానర్‌పై చేస్తున్న ప్రొడక్షన్ నంబర్ వన్ మూవీలో హీరోయిన్‌గా భైరవి నటించింది. ఇది ఆమెకు డెబ్యూ మూవీ అయినప్పటికీ తన ప్రతిభతో ఎంతో పరిణితితో నటించింది. సెంటిమెంట్, ఎమోషనల్ వంటి సీన్లలో భైరవి యాక్టింగ్ నెక్స్ట్ లెవల్‌లో ఉండబోతు న్నట్టు చిత్ర యూనిట్ చెబుతోంది. సినిమా విడుదల తర్వాత భైరవిని తెలుగు ప్రేక్షకుల హృద యాల్లో నిలిచిపోవడం ఖాయమని చెబుతున్నారు. శివ దర్శకత్వంలో, తాటి బాలకృష్ణ నిర్మాణంలో

తెలుగు తెరకు 'భైరవి' పరిచయం

సీనియర్ నటీనటులు రఘుబాబు, పృథ్వీ, ప్రభావతి తదితరులు నటించారు. ఈ సందర్భంగా నిర్మాత తాటి బాలకృష్ణ మాట్లాడుతూ, 'ఈ మూవీ విలేజ్ బ్యాక్ గ్రౌండ్‌లో రూపొందిస్తున్నాం. రొమాంటిక్ లవ్ సస్పెన్స్ కామెడీ చిత్రం. సర్కార్ నౌకరి ఫేమ్ ఆకాష్ హీరోగా నటించే ఈ సినిమా కోసం హీరోయిన్‌గా భైరవి తెలుగు తెరకు తొలి పరిచయం చేస్తున్నాం. అచ్చమైన పల్లెటూరి అమ్మాయి పాత్రలో భైరవి సరిగ్గా సరిపోతుంది. హీరోకి మరదలు పాత్ర చేస్తుంది. ఆమె పాత్ర సినిమాలో హైలైట్‌గా ఉండబోతోంది. ఈ సినిమా ప్రతి ఒక్కరిని అలరిస్తుందని ఖచ్చితంగా చెప్పగలము. ప్రస్తుతం మా మూవీ పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంటున్నది. త్వరలోనే సినిమా టైటిల్, విడుదల తేదీ ప్రకటిస్తాం. అని అన్నారు. నటీనటులు: ఆకాష్ (హీరో), భైరవి (హీరోయిన్), రఘు బాబు, పృథ్వి, ప్రభావతి, మహేందర్, డిడి శ్రీనివాస్, కిట్టయ్య తదితరులు. బ్యానర్: తథాస్తు క్రియేషన్స్, ప్రొడక్షన్ నంబర్:వన్ దర్శకత్వం: శివ, నిర్మాత: తాటి బాలకృష్ణ, సహ నిర్మాత: తాటి భాస్కర్, సంగీతం: యశ్వంత్ హీరో: ఆకాష్

హీరోయిన్: భైరవి
పీఆర్వో: కడలి రాంబాబు, దయ్యాల అశోక్.

అను ప్రొడక్షన్స్‌లో విరాజ్ రెడ్డి చీలం కథానాయకుడిగా రూపొందు తున్న చిత్రం 'గార్డ్'. రివెంజ్ ఫర్ లవ్ అనే ట్యాగ్‌లైన్‌తో వస్తున్న ఈ చిత్రం థ్రిల్లింగ్ హారర్ ఎంటర్‌టైనర్‌గా రూపొందింది. ఈ మూవీ ఫిబ్రవరి 28న విడుదల కాబోతోంది. ఈ సినిమాలో మిమీ లియానార్డ్, శిల్పా బాలకృష్ణ కథానాయికలుగా నటించారు. ఇప్పటికే ఈ సినిమా ఫస్ట్ లుక్, టీజర్, పాటలతో అందరి దృష్టిని ఆకర్షించిన సంగతి తెలిసిందే. తాజాగా గార్డ్ ట్రైలర్‌ను గ్రాండ్‌గా రిలీజ్ చేశారు. 12 మంది టాలీవుడ్ ప్రముఖులు కలిసి ఈ ట్రైలర్‌ను విడుదల చేశారు. నటుడు శ్రీకాంత్, సుధీర్ బాబు, నిఖిల్ సిద్ధార్థ్, థమన్, ఓంకార్, తరుణ్, సుశాంత్, ఆది, అశ్విన్ బాబు, సన్నీ వీజే, సామ్రాట్, ప్రిన్స్ ఇలా అందరూ తమ తమ సోషల్ మీడియా ఖాతాలా ద్వారా ఈ ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. మిస్టీరియస్ యాక్షన్‌తో ఈ మూవీని అద్భుతంగా తెరకెక్కిం చారని ట్రైలర్ చూస్తే అర్థం అవుతోంది. విరాజ్ రెడ్డి చీలం ఈ చిత్రంలో యాక్షన్, రొమాంటిక్ ఇలా అన్ని రకాల సీన్లలో అదర గొట్టేశాడని అర్థం అవుతోంది. ఈ చిత్రంలో యూత్‌ను ఆకట్టుకునే అంశాలెన్నో ఉన్నాయని తెలుస్తోంది. థ్రిల్లింగ్ ఎలిమెంట్స్, యాక్షన్ మూమెంట్స్‌తో ఓ అద్భుతమై హారర్ ఎంటర్ టైనర్‌గా గార్డ్ రాబోతోంది. మిమీ లియానార్డ్, శిల్పా బాలకృష్ణ గ్లామర్ పార్ట్, ఫ్రెండ్ క్యారెక్టర్‌తో చేయించిన కామెడీ ఇలా అన్నీ కూడా ట్రైలర్‌లో హైలెట్ అవుతున్నాయి. మంచి విజువల్స్‌తో పాటు చిల్లింగ్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఈ సినిమాకు స్పెషల్ అట్రాక్షన్ కానుంది. ట్రైలర్‌తో సినిమాపై అంచనాలు పెంచేసినట్టు అయింది. అను ప్రొడక్షన్స్ బ్యానర్‌పై అనసూయ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. జగ పెద్ది దర్శకుడు. మార్క్ కెనఫీల్డ్ సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరిస్తున్న ఈ చిత్రానికి సిద్ధార్థ్ సదాశివుని సంగీత దర్శకుడు. ఈ చిత్రానికి రాజ్ మేడ ఎడిటర్ కాగా ప్రణయ్ కాలేరు సంగీతాన్ని అందించారు. ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో చిత్రీకరణ జరుపుకున్న ఈ చిత్రం ప్రస్తుతం విడుదలకు సిద్ధం అయింది. ఈ మూవీని ఫిబ్రవరి 28న గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతోన్నారు. నటీనటులు: విరాజ్‌రెడ్డి చీలం, మిమీ లినోర్డ్, శిల్పా బాలకృష్ణ.

'ప్రేమకు జై' ప్రిరిలీజ్ వేడుక

ఈశ్వర పరమేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై అనసూర్య నిర్మించిన చిత్రం ప్రేమకు జై. యంగ్ టాలెంటెడ్ అనిల్ బురగాని, ఆర్. జ్వలిత హీరోహీరోయిన్లుగా, శ్రీనివాస్ మల్లం దర్శకత్వంలో తెరకేక్కిన ఈ మూవీ ప్రీరిలీజ్ వేడుక కార్యక్రమం హైదరాబాద్ ఫిలిం ఛాంబర్‌లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఈ వేడుకలో గెస్టుగా పాల్గొన్న దర్శకనిర్మాత సాయి వెంకట్ మాట్లాడుతూ, "చిన్న బడ్జెట్ సినిమానా? భారీ బడ్జెట్ సినిమానా? అని ప్రేక్షకులు చూడరు. బాగుంటే ఏ సినిమానైనా బ్లాక్ బస్టర్ చేస్తారు. అలాంటి బాగున్న సినిమా లిస్టులోకి వస్తుంది ఈ ప్రేమకు జై చిత్రం. ఈ మూవీ పాటలు, ట్రైలర్, పిక్చరైజేషన్ చాలా బాగున్నాయి. దర్శకుడు మల్లం శ్రీనివాస్ ప్రతిభ కనిపిస్తుంది. నిర్మాణ విలువలు బాగున్న ఈ సినిమా తప్పకుండా హిట్ అవుతుందన్న నమ్మకం ఉంది" అని అన్నారు. దర్శకుడు మల్లం శ్రీనివాస్ మాట్లాడుతూ, "ఈ చిత్రం గ్రామీణ నేపథ్యంలో చోటు చేసుకున్న ఒక యథార్థ సంఘటన ఆధారంగా తెరకేక్కించాము. హీరో అనిల్ బురగాని, హీరోయిన్ జ్వలిత చాలా బాగా చేశారు. ప్రతి ఒక్క ఆర్టిస్టు, టెక్నీషియన్స్ కృషి, సపోర్ట్ వల్లే ఈ సినిమా ఇంత బాగా వచ్చింది. క్వాలిటీ విషయంలో నిర్మాత ఎంతో సహకరించారు. ప్రేమకు జై సినిమాను ఆదరించాలని ప్రేక్షకులను కోరుకుంటున్నాం" అని అన్నారు. కో ప్రొడ్యూసర్: మైలారం రాజు మాట్లాడుతూ, యూత్‌కు నచ్చే సబ్జెక్టును దర్శకుడు చాలా బాగా తెరకేక్కించారు. వచ్చే నెలలో థియేటర్లలో విడుదల కానున్న ప్రేమకు జై సినిమాను చూసి ప్రతి ఒక్కరూ జై కొడతారని ఆశిస్తున్నాము" అని అన్నారు. హీరోహీరోయిన్లు అనిల్ బురగాని, ఆర్ జ్వలిత మాట్లాడుతూ, ఇంత మంచి సినిమాలో తమకు అవకాశం ఇచ్చిన దర్శకనిర్మాతలకు కృతజ్ఞతలు తెలిపారు. సినిమాను ప్రతి ఒక్కరూ ఆదరించాలని ప్రేక్షకులకు విజ్ఞప్తి చేశారు. ప్రేమకు జై ప్రిరిలీజ్ వేడుకలో నటుడు అధిరే అభి, నిర్మాత ఎమ్ ఆర్ చౌదరి వడ్లపట్ల, నిర్మాత చందర్ గౌడ్, దర్శకుడు లారెన్స్ పలువురు సినీ ప్రముఖులు పాల్గొని చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. వచ్చే నెలలో సినిమాను విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తు న్నారు. చిత్ర యూనిట్: అనిల్ బురగాని (హీరో)

ఇంగ్లీష్, కన్నడలో 'టాక్సిక్:ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స్'

భారతీయ భాషలతో పాటుగా ఇంగ్లీష్‌లోనూ సమాంతరంగా టాక్సిక్ సినిమాను షూట్ చేస్తున్నారు. ఇలా ఇంగ్లీష్‌లో చిత్రీకరిస్తున్న మొట్టమొదటి భారతీయ చిత్రంగా టాక్సిక్ రికార్డుల్లోకి ఎక్కింది. రాకింగ్ స్టార్ యష్ హీరోగా తెరకెక్కుతున్న ఈ చిత్రం హిందీ, తెలుగు, తమిళం, మలయాళంతో సహా పలు భారతీయ, అంతర్జాతీయ భాషల్లోకి డబ్ కానుంది. ఈ ప్రాజెక్టుకి అంత ర్జాతీయంగా ప్రశంసలు పొందిన గీతూ మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తున్నారు. కన్నడ, ఇంగ్లీష్ భాషల్లో సమాంతరంగా ఈ చిత్రాన్ని షూట్ చేస్తుండటంతో చిత్ర నిర్మాతల నిబద్ధత ప్రతిబింబిస్తుంది. ప్రాంతీయ భాషకు వారు ప్రాధాన్యం ఇస్తూనే.. ప్రపంచ వ్యాప్తంగా ఈ మూవీని రిలీజ్ చేయాలన్న ఉద్దేశాన్ని ఇలా చెప్పకనే చెప్పేశారు.

గీతూ మోహన్‌దాస్ మాట్లాడుతూ, 'విభిన్న భాషా, సాంస్కృతిక నేపథ్యాలలో రాబోతోన్న టాక్సిక్ మూవీని అన్ని భాషల, ప్రాంతాల ప్రేక్షకులు ఆస్వాధించేలా రూపొందిస్తున్నాం. అందుకే కన్నడ, ఆంగ్ల భాషల్లో తెరకెక్కిస్తున్నాం. మా ఈ చిత్రం అన్ని సరిహద్దుల్ని చెరిపివేస్తుందని భావిస్తున్నాం. అన్ని భాషల, సాంస్కృతిక ప్రపంచాన్ని కలిపేలా మా చిత్రం ఉంటుంది' అని అన్నారు. యష్ మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్‌పై వెంకట్ నారాయణ సంయుక్తంగా నిర్మించిన టాక్సిక్ ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కాబోతోంది. సన్‌డాన్స్ ఫిల్మ్ ఫెస్టివల్, టొరంటో ఫిల్మ్ ఫెస్టివల్‌తో సహా అనేక అంతర్జాతీయ వేదికల పై అవార్డులు పొందిన గీతూ మోహన్‌దాస్ ఈ మూవీని గ్రాండ్‌గా తెరకెక్కిస్తున్నారు. జాన్ విక్, ఫాస్ట్ అండ్ ఫ్యూరియస్ ఫ్రాంచైజీ లకు పని చేసిన జేజే పెర్రీ యాక్షన్ సీక్వెన్స్‌లకు గ్లోబల్ ఆడి యెన్స్ ఫిదా కానున్నారు. అంతేకాకుండా రీసెంట్‌గాడ్యూన్ పార్ట్ 2 విజువల్ ఎఫెక్ట్స్‌కిగానూ బాఫ్టా ఫిల్మ్ అవార్డుని అందుకున్న డినెగ్ ఈ మూవీకి విజువల్ ఎఫెక్ట్స్‌ను అందిస్తున్నారు. రాకింగ్ స్టార్ యష్ పుట్టిన రోజున సందర్భంగా రిలీజ్ చేసిన 'టాక్సిక్' టీజర్ ఎన్నో రికార్డుల్ని క్రియేట్ చేసింది. టాక్సిక్ ప్రపంచాన్ని ఆ టీజర్ అందరికీ పరిచయం చేసింది. ఈ టీజర్ సినిమా స్థాయిని, అంతర్జాతీయ ప్రామాణిక నిర్మాణవిలువలనుచాటి చెప్పింది. ఈటాక్సిక్ చిత్రీకరణ గత ఏడాది ఆగష్టు లో ప్రారంభ మైంది.

'హిట్: ది థర్డ్ కేస్' టీజర్ రిలీజ్

నేచురల్ స్టార్ నాని, శైలేష్ కొలను, వాల్ పోస్టర్ సినిమా, యూనిమస్ ప్రొడక్షన్స్ హిట్: ది థర్డ్ కేస్ సర్కార్స్ లాఠీ ఈజ్ నథింగ్ లెస్ దెన్ బ్రూటల్ టీజర్ రిలీజ్ నేచురల్ స్టార్ నాని హైలీ యాంటిసిపేటెడ్ క్రైమ్ థ్రిల్లర్ హిట్:ది థర్డ్ కేస్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. విజనరీ డైరెక్టర్ శైలేష్ కొలను దర్శకత్వంలో హిట్ సిరీస్‌లో మూడవ భాగంగా రాబోతున్న ఈ చిత్రం ఇప్పటికే గ్లింప్స్, పోస్టర్‌లకు అద్భుతమైన స్పందనతో భారీ అంచనాలను నెల కొల్పింది. వాల్ పోస్టర్ సినిమా బ్యానర్‌పై ప్రశాంతి తిపిర్నేని, నాని యూనిమస్ ప్రొడక్షన్స్‌తో కలిసి నిర్మిస్తున్నారు. నాని పుట్టినరోజు సందర్భంగా సర్కార్స్ లాఠీ టీజర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. పోలీసులను కలవరపెట్టే వరుస రహస్య హత్యల నేపథ్యంలో టీజర్ మొద లౌతుంది. వారు ఎంత ప్రయత్నించినా హంతకుడిని పట్టుకోవడంలో విఫలమవుతారు. చివరి ప్రయత్నంగా టెర్రిఫిక్, బ్రూటల్ ఇన్వెస్టిగేటర్ అర్జున్ సర్కార్‌ని ఆశ్రయిస్తారు. నాని అర్జున్ సర్కార్‌గా పవర్ ఫుల్ పెర్ఫార్మెన్స్ కట్టిపడేశారు. బ్రూటల్, కనికరం లేని పాత్రలో ఆదరగొట్టారు. అతని ఇంటెన్స్ ప్రజెన్స్, యాంగర్ టెర్రిఫిక్‌గా వున్నాయి. ముఖ్యంగా ఓ సన్నివేశంలో అతను నేరస్థుడిని పొడిచి కత్తిని పైకి లాగడం, రూఫ్ పై రక్తం చిమ్ముడం అతని పాత్ర క్రూరత్వాన్ని హైలెట్ చేస్తోంది. దర్శకుడు శైలేష్ కొలను హిట్ సిరీస్‌ను అద్భుతమైన కథనం, గ్రేట్ విజువల్స్‌తో నెక్స్ట్ లెవల్‌కి తీసుకెళ్ళాడు. నాని పెర్ఫార్మెన్స్ సినిమాకి మరింత డెప్త్‌ని యాడ్ చేసింది. సాను జాన్ వర్గీస్ సినిమాటోగ్రఫీ అదిరిపోయింది. మిక్కీ జె మేయర్ నేపథ్య సంగీతం ఇంపాక్ట్‌ని మరింత పెంచుతుంది. ప్రశాంతి తిపిర్నేని, నాని ప్రొడక్షన్స్ వాల్యూస్ అత్యున్నతంగా వున్నాయి. ఈ చిత్రానికి కార్తీక శ్రీనివాస్ ఆర్ ఎడిటింగ్, శ్రీ నాగేంద్ర తంగాల ప్రొడక్షన్ డిజైన్ చేశారు. శ్రీనిధి శెట్టి కథానాయికగా నటిస్తున్న హిట్:ది థర్డ్ కేస్ మే 1, 2025న థియేటర్లలో విడుదల కానుంది. బోల్డ్ స్టోరీ టెల్లింగ్, నాని ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్‌తో సినిమా ఇప్పటికే భారీ బజ్‌ను క్రియేట్ చేసింది. టీజర్ ఆ అంచనాలని మరింతగా పెంచింది. క్రైమ్ థ్రిల్లర్ జోనర్‌ని ఈ చిత్రం రిడిఫైన్ చేసిన ఆడియన్స్‌కు నెవర్ బిఫోర్ ఎక్స్ పీరియన్స్ అందించబోతోంది. తారాగణం: నాని, శ్రీనిధి శెట్టి.

26-02pg10exHMNWJQE.qxd:26-02pg10exHMNWJQE.qxd 1/1/02 6:36 AM Page 1

ఇంటర్నేషనల్ మాస్టర్స్ లీగ్‌లో..

వెస్టిండీస్ ఘన విజయం

ఏడు వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా చిత్తు

న్యూఢిల్లీ: ఇంటర్నేషనల్ మాస్టర్స్ లీగ్-2025 టోర్నీలో వెస్టిండీస్ మాస్టర్స్ జట్టు శుభారంభం చేసింది. ముంబై వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్లో వెస్టిండీస్ 7 వికెట్ల తేడాతో ఘన విజయాన్ని అందుకుంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆసీస్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 216 పరుగులు చేసింది. ఆస్ట్రేలియా కెప్టెన్ షేన్ వాట్సన్ విధ్వంసకర శతకంతో చెలరేగాడు. ఓపెనర్‌గా బరిలోకి దిగిన వాట్సన్ ప్రత్యర్థి బౌలర్లను ఊచకోత కోశాడు. కేవలం 52 బంతుల్లో 9 ఫోర్లు, 9 సిక్స్లతో 107 పరుగులు చేసి ఆజేయంగా నిలిచాడు. అతడితో పాటు డానియల్ క్రిస్టియన్ (32), కట్టింగ్ (18) పరుగులతో రాణించారు. విండీస్ బౌలర్లలో యాష్లేనర్స్ 3 వికెట్లు పడగొట్టగా, జెర్మీ టేలర్, రామ్పాల్ తలా 2 వికెట్లు సాధించారు. అనంతరం 217 బంతుల్లో విండీస్ కేవలం మూడు వికెట్లు మాత్రమే కోల్పోయి 19.2 ఓవర్లలో చేధించింది. విండీస్ ప్లేయర్ లెండిల్ సిమన్స్ తుపాన్ ఇన్నింగ్స్ ఆడాడు. భారీ లక్ష్య చేధనలో సిమన్స్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. కేవలం 44 బంతుల్లో 6 ఫోర్లు,8 సిక్సర్లతో 94 పరుగులు చేసి ఆజేయంగా నిలిచాడు. అతడితో పాటు, డ్వేన్ స్మిత్ (51) హాఫ్ సెంచరీతో రాణించాడు. చాడ్విక్ వాల్టన్ (11 బంతుల్లో 4 ఫోర్లతో 23) మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. ఆసిస్ బౌలర్లలో బెన్ హిల్ఫెన్‌హాస్, క్రిస్టియన్ తలా వికెట్ సాధించారు. కాగా భారత్ ఇప్పటికే తొలి మ్యాచ్‌లో శ్రీలంకపై విజయం సాధించింది.

హాకీ ప్రో లీగ్‌లో భారత్ మహిళ, పురుష జట్లు ఓటమి

న్యూఢిల్లీ: ఎఫ్ఐహెచ్ ప్రో లీగ్ టోర్నమెంట్‌లో భారత్‌కు ఓటమి ఎదురైంది. ఈ హాకీ టోర్నీలో భారత్ మహిళలు, పురుషుల జట్లు రెండూ పరాజయాలను చవిచూశారు. ఈ టోర్నమెంట్‌లో భారత అమ్మాయిల హాకీ జట్టు వైఫల్యాల పరంపర కొనసాగుతోంది. భువనేశ్వర్‌లోని కళింగ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో భారత్ 2-4తో నెదర్లాండ్స్ చేతిలో పరాభవం పాలైంది. ఉదిత (18 నిముషంలో, 42 నిముషం)లో రెండు పెనాల్టీ కార్నర్‌లను గోల్స్‌గా మలిచింది. ఈ టోర్నీలో ఆడిన ఏడు మ్యాచ్‌లలో భారత్ అమ్మాయిలకు ఇది నాలుగో పరాజయం. ఇక అబ్బాయిల పోరులో ఇంగ్లండ్ 32తో భారత్‌ను ఓడించింది. 18వ నిమిషంలో అభిషేక్, 39వ నిమిషంలో సుఖ్‌జీత్ సింగ్ తలా ఓ గోల్ చేశారు. ఇంగ్లండ్ తరఫున జాకబ్ పేటన్ (15వ నిముషంలో) తొలి గోల్ చేయగా సామ్ వర్డ్ (19వ నిముషంలో, 29వ నిముషంలో) రెండు గోల్స్ చేశాడు.

పాకిస్థాన్‌కు బిగ్ షాక్

'ఛాంపియన్స్' నుండి ఔట్

జట్టు, కోచింగ్ స్టాఫ్‌పై పిసిబి సీరియస్

క్రికెట్ టీంలో ఊహించని మార్పు?

న్యూఢిల్లీ: ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో ఆతిథ్య పాకిస్తాన్ గ్రూప్ దశలోనే తీవ్ర పరాభవాన్ని ఎదుర్కొని టోర్నీ నుండి వైదొలగాల్సి వచ్చింది. 29 సంవత్సరాల తర్వాత ఐసీసీ టోర్నమెంట్‌ను నిర్వహించే అవకాశం ఆ దేశానికి లభించింది. అయితే, 5 రోజుల్లోనే టోర్నమెంట్ నుంచి నిష్క్రమించినట్లైంది. తొలి మ్యాచ్‌లో న్యూజిలాండ్‌పై ఓటమి చెందిన పాక్, తదుపరి రెండో మ్యాచ్‌లోనూ భారత్ చేతిలోనూ మరింత ఘోరమైన పరాజయాన్ని

మూటగట్టుకుంది. సెమీఫైనల్స్ రేసులో నిలవాలంటే పాకిస్థాన్ బంగ్లాదేశ్‌పై విజయం సాధించాల్సిన అవసరం ఉంది. కానీ, న్యూజిలాండ్ విజయం వారి ఆశలను దెబ్బతీసింది. భారీ ఆశలతో ఈ టోర్నమెంట్‌లోకి వచ్చిన పాకిస్తాన్ జట్టుకు ఇది పెద్ద దెబ్బ. న్యూజిలాండ్ చేతిలో బంగ్లాదేశ్ ఓడిపోయిన నేపథ్యంలో సెమీస్‌కు మినుకుమినుకు మంటూ ఉన్న మరో చివరి అవకాశం కూడా పాకిస్తాన్‌కు మూసికుపోయింది. దీంతో గత్యంతరం లేక పాక్ ఛాంపియన్స్ ట్రోఫీ నుండి ఆదిలోనే నిష్క్రమించింది. ఈ నేపథ్యంలో పాకిస్తాన్‌లో చాలా తీవ్రమైన ప్రతిచర్య కనిపిస్తోంది. మాజీ క్రికెటర్ల నుంచి అభిమానుల వరకు అందరూ పాకిస్తాన్ జట్టు తీరును తప్పు పడుతున్నారు. ఇది కాకుండా, కోచింగ్ సిబ్బందిపై కూడా అనేక విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అంతేకాకుండా జట్టులో ఒకే ఒక స్పిన్నర్‌ను తీసుకున్నాడనే ప్రధాన కోచ్ ఆకిబ్ జావేద్ నిర్ణయాలపై సైతం ముఖ్యంగా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. దీంతో పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పిసిబి) సీరియస్ అయింది. ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత పాకిస్తాన్ జట్టుతో పాటు, కోచింగ్ సిబ్బందిలో మార్పు చేయాలని భావిస్తోంది. పాక్ జట్టు మొత్తం కోచింగ్ సపోర్ట్ స్టాఫ్‌ను తొలగించాలని పిసిబి కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. తెలుపు, ఎరుపు బంతి ఫార్మాట్లకు ప్రత్యేక కోచ్‌లు ఉంటారా లేదా అనేది బోర్డు ఇంకా నిర్ణయించలేదు. అయితే, ఛాంపియన్స్ ట్రోఫీలో పేలవమైన ప్రదర్శన తర్వాత సహాయక సిబ్బందిని పూర్తిగా మార్చనుంది. అయితే, గత సంవత్సరం నుంచి కోచ్‌లు, సెలెక్టర్లను మార్చిన విధానాన్ని పరిశీలిస్తే, ఈ స్థానాలకు ఇతర అభ్యర్థులను కనుగొనడం చాలా కష్టం అవుతుంది. గత కొంత కాలంగా పాకిస్తాన్ జట్టులో చాలా మార్పులు జరిగాయి. గ్యారీ కిర్‌స్టన్, జాసన్ గిల్లెస్పీ కొంతకాలం కోచ్‌లుగా ఉన్నారు. గ్యారీ కిర్‌స్టన్ అకస్మాత్తుగా రాజీనామా చేశాడు. జాసన్ గిల్లెస్పీ శిక్షణలో జట్టు బాగా రాణించింది. కానీ, అతను కూడా జట్టు నుంచి తొలగించాడు. ఇది కాకుండా, జట్టు కెప్టెన్సీలో చాలా మార్పులు జరిగాయి. దీని కారణంగా పాకిస్తాన్ జట్టు ఎప్పటికీ స్థిరపడలేకపోయింది. కాగా పాకిస్తాన్ తో పాటు, బంగ్లాదేశ్ జట్టు కూడా సెమీఫైనల్ రేసు నుంచి నిష్క్రమించింది. ఈ రెండు జట్లు ఈ టోర్నమెంట్‌లో ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా గెలవలేదు. పాకిస్తాన్ తన తొలి మ్యాచ్‌లో న్యూజిలాండ్ చేతిలో ఓటమి పాలైంది. కాగా, రెండవ మ్యాచ్‌లో భారత జట్టు చేతిలో ఓడిపోయింది. మరోవైపు, న్యూజిలాండ్ కంటే ముందు బంగ్లాదేశ్ భారత జట్టుతో జరిగిన మ్యాచ్‌లో కూడా ఓడిపోయింది. ఇప్పుడు ఈ రెండు జట్లు గ్రూప్ దశలో తమ చివరి మ్యాచ్‌ను ఒకదానితో ఒకటి ఆడతాయి. ఇది పాయింట్ల పట్టికపై ఎటువంటి ప్రభావం చూపదు.

మహిళల ప్రీమియర్ లీగ్‌లో..

యుపి అద్భుతం

సూపర్ ఓవర్లో థ్రిల్లింగ్ విక్టరీ.. అయినా అగ్రస్థానంలో బెంగళూరు

న్యూఢిల్లీ: మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)-2025లో ఉత్కంఠగా జరిగిన మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుపై యూపీ వారియర్స్ అద్భుత విజయం సాధించింది. అయినప్పటి పాయింట్ల పట్టికలో ఇప్పటికీ బెంగుళూరు నెంబర్ వన్ పొజిషన్‌లో ఉంది. డబ్ల్యూపీఎల్ 2025 పాయింట్స్ టేబుల్‌లో మాత్రం రాయల్ చాలెంజర్స్ నాలుగు పాయింట్లతో అగ్రస్థానంలో ఉంది. ఆ జట్టు 2 మ్యాచ్‌ల్లో గెలిచి, రెండింటిలో ఓడింది. అలాగే రెండోస్థానంలో 3 పాయింట్లతో ముంబై ఇండియన్స్ ఉంది. ఈ విజయంతో యూపీ పట్టికలో 3వ స్థానానికి వెళ్లింది. ఇక ఈ మ్యాచ్‌లో సూపర్ ఓవర్లో యూపీ విజయం సాధించింది. సూపర్ ఓవర్లో తొమ్మిది పరుగుల టార్గెను నిర్దేశించగా, 6 బంతులు ఆడిన బెంగుళూరు కేవలం 4 పరుగులే చేసింది. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన బెంగుళూరు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 180 పరుగులు చేసింది. ఎలీస్ పెర్రీ విధ్వంసక ఫిఫ్టీ (56 బంతుల్లో 90 నాటౌట్)తో సత్తా చాటింది. అనంతరం ఛేదనలో ఓవర్లన్నీ ఆడిన యూపీ సరిగ్గా 180 పరుగులకు ఆలౌటైంది. సోఫీ ఎకిల్ స్టోన్ (19 బంతుల్లో 33) అద్భుతమైన పోరాటంతో మ్యాచ్ టై అయింది. దీంతో సూపర్ ఓవర్లో యూపీ తొలుత 8 పరుగులు చేయగా, ఆర్సీబీ దాన్ని ఛేదించడంలో విఫలమైంది. ఇక టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఆర్సీబీకిశుభారంభం దక్కలేదు. కెప్టెన్ స్మృతి మంధన(6) మరోసారి విఫలమైంది. మరో ఓపెనర్ డానీ వ్యాట్ హాడ్జ్ (57)తో కలిసి స్కోరును పెర్రీ ముందుకు నడిపించింది. వీరిద్దరూ యూపీ బౌలర్లను చితక్కొట్టి 65 బంతుల్లోనే 94 పరుగులు జోడించారు. అయితే కాసేపటికే వ్యాట్ ఔటవగా, ఆ తర్వాత వచ్చిన బ్యాటర్లు ఘోరంగా విఫలమయ్యారు. దీంతో ఒంటరి పోరాటం చేసిన పెర్రీ జట్టుకు భారీ స్కోరు అందించింది. బౌలర్లలో చినెల్ హెన్రీ, కెప్టెన్ దీప్తి శర్మ, తాహ్లియా మెక్ గ్రాత్ కు తలో వికెట్ దక్కింది. కాగా ఛేదనను ఓ మోస్తారుగా యూపీ ఆరంభించింది. కిరణ్ నవగిరే (24), దీప్తి (25), శ్వేతా షరవాత్ (31) భారీ ఇన్నింగ్స్ ఆడలేకపోయారు. దీంతో ఓ దశలో 134-8తో యూపీకి ఓటమి తప్పదనిపించింది. ఈ దశలో ఎకిల్ స్టోన్ విజృంభించింది. చివరి రెండు ఓవర్లలో 29 పరుగులు కావాల్సి ఉండగా, 19వ ఓవర్లో 11 రన్స్ రాగా, 20వ ఓవర్లో 2 సిక్స్‌లు, ఒక ఫోర్ కొట్టిన ఎకిల్ ఆర్సీబీని బెంబేలెత్తించింది. అయితే చివరి బంతికి ఒక్క పరుగు అవసరమైన దశలో ఎకిల్ స్టోన్ రనౌట్ అయింది. దీంతో మ్యాచ్ టోర్నీలోనే తొలి సూపర్ ఓవర్ కు దారి తీసింది.

బౌలింగ్ కోచ్‌గా శ్రీధరన్

చెన్నై సూపర్ కింగ్స్ కీలక నిర్ణయం

న్యూఢిల్లీ: ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025 సీజన్ మార్చి 22 నుండి ప్రారంభం కానుంది. దీంతో ఈ ఐపీఎల్ ప్రారంభానికి ముందు చెన్నై సూపర్ కింగ్స్ కీలక నిర్ణయం తీసుకుంది. తమ అసిస్టెంట్ బౌలింగ్ కోచ్‌ను మార్చింది. డ్వేన్ బ్రావో స్థానంలో 49 ఏళ్ల భారత మాజీ ఆల్ రౌండర్ శ్రీధరన్ శ్రీరామ్‌కు బాధ్యతలు అప్పగించింది. ఇంతకుముందు సీఎస్కేకి అసిస్టెంట్ బౌలింగ్ కోచ్గా పని చేసిన బ్రావో కోల్‌కత్తా నైట్ రైడర్స్‌కు మెంటర్‌గా చేరాడు. శ్రీరామ్ నియామకాన్ని చెన్నై సూపర్ కింగ్స్ అధికారికంగా ప్రకటించింది. ఇక శ్రీధరన్ ఎడమచేతి స్పిన్ బౌలర్. అతను భారత్ తరపున 8

వన్డే మ్యాచ్‌లు ఆడాడు. అందులో 81 పరుగులు చేసి 9 వికెట్లు పడగొట్టాడు. 2000లో అరంగేట్రం చేసిన శ్రీధరన్, 2004లో అతని చివరి వన్డే మ్యాచ్ ఆడాడు. శ్రీధరన్ చెన్నై సూపర్ కింగ్స్‌లో స్టీఫెన్ ఫ్లెమింగ్ (ప్రధాన కోచ్), మైక్ హస్సీ (బ్యాటింగ్ కోచ్), ఎరిక్ సైమన్స్ (బౌలింగ్ కన్సల్టెంట్)తో కలిసి పని చేస్తాడు. అతను గతంలో 2016-2022 వరకు ఆస్ట్రేలియాలో అసిస్టెంట్ కోచ్‌గా, తరువాత బంగ్లాదేశ్‌కు టీ20 కన్సల్టెంట్‌గా పనిచేశాడు. వన్డే ప్రపంచ కప్పు ముందు అతను టెక్నికల్ కన్సల్టెంట్‌గా కూడా పనిచేశాడు. ఐపీఎల్లో శ్రీధరన్ ఢిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్ జట్లతో అనుభవం ఉంది. కాగా 2024 ఐపీఎల్ సీజన్లో చెన్నై సూపర్ కింగ్స్ ప్లేఆఫ్స్‌కు చేరుకోలేకపోయింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కంటే ఐదవ స్థానంలో నిలిచింది. ఇర వచ్చే నెలలో ప్రారంభమయ్యే ఐపీఎల్ సీజన్లో చెన్నై సూపర్ కింగ్స్ తమ తొలి మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్‌తో తలపడనుంది.

ఐదేళ్లలో రిలయన్స్ రూ.50వేల కోట్ల పెట్టుబడులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25: అస్సోం ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) వచ్చే ఐదేళ్లలో రూ.50 కోట్ల పెట్టుబడిని ప్రకటించింది. 'అడ్వాంటేజ్ అస్సోం 2.0 ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సమ్మిట్' సంద ర్భంగా ఆర్ఐఎల్ చైర్మన్ ముఖేష్ అంబానీ ఈ మేరకు ప్రకటన చేశారు. టెక్నాలజీ, మౌలిక సదుపాయాలు, రిటైల్ విస్తరణ ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయ డానికి కంపెనీ ప్రతిష్టాత్మక ప్రణాళికలను వివరించారు.

2018లో జరిగిన సదస్సులో రాష్ట్రంలో రూ.5వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు రిలయన్స్ హామీ ఇచ్చిందని, కానీ దానిని రూ.12వేల కోట్లకు పెంచామని అంబానీ గుర్తు చేశారు. విద్య, వైద్యం, వ్యవసాయం సహా వివిధ రంగాలకు ప్రయోజనం చేకూర్చేలా ఎఐను ఉపయోగించుకోవాలని ఈ సమ్మిట్ లక్ష్యంగా పెట్టుకుంది. ఎఐ డేటా సెంటర్: అస్సోంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్-రెడీ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ఆర్ఐఎల్ యోచిస్తోంది. కృత్రిమ మేధ సహాయంతో ఉపాధ్యాయులు, వైద్యులు, రైతులు అస్సోం నివాసితుల జీవన ప్రమాణా లను మెరుగుపరచాలని కంపెనీ ఆశిస్తున్నట్లు అంబానీ తెలిపారు. మెగా ఫుడ్ పార్క్: అస్సోంలో సమృద్ధిగా ఉన్న వ్యవ సాయ, ఉద్యాన ఉత్పత్తు లకు విలువను జోడించడా నికి మెగా ఫుడ్ పార్కును ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ చర్య రాష్ట్ర రైతులకు మద్దతు ఇస్తుంది. ఫుడ్ ప్రాసెసింగ్, పంపిణీకి కొత్త అవకాశాలను సృష్టించడం ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థను మెరుగవుతుంది. రిలయన్స్ రిటైల్ విస్తరణ: అస్సోంలో రిలయన్స్ రిటైల్ స్టోర్ల సంఖ్యను రెట్టింపుచేయాలని ఆర్ఐఎల్ యోచిస్తోంది. ఈ సంఖ్యను 400 నుంచి 800కు పెంచనుంది. ఈ విస్తరణ రిటైల్ ల్యాండ్ స్కేప్‌ను మెరుగుపరుస్తుంది. వినియోగదారులకు విస్తృత శ్రేణి ఉత్పత్తులను అందుబాటులో ఉంచేందుకు ఇది తోడ్ప డుతుంది. క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ: అణు ఇంధనంతో సహా క్లీన్ అండ్‌గ్రీన్ ఎనర్జీకి అస్సోంను హబ్‌గా మార్చడంపై రిలయన్స్ దృష్టి సారించనుంది. అస్సోంలో రెండు కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్లను ఆర్ఐఎల్ నిర్మించనుంది. ఇవి యేటా 8లక్షల టన్నుల క్లీన్ బయోగ్యాస్‌ను ఉత్పతి చేస్తాయి. ప్రతిరోజూ రెండు లక్షల ప్యాసింజర్ వాహనాలకు ఇంధనం అందిం చేందుకు సరి పోతుంది.

స్టార్‌బక్స్‌లో వెయ్యికిపైగా ఉద్యోగులు ఇంటికే..

ముంబై, ఫిబ్రవరి 25: కాఫీ విషయానికి వస్తే స్టార్‌బక్స్ కాఫీ పేరు టక్కున నోట్లోకి వస్తుంది. అవును, ఈ కంపెనీ ప్రపంచవ్యాప్తంగా కాఫీ హౌస్ చైన్ నడిపిస్తుంది. అలాగే భారతదేశంలో టాటా గ్రూప్‌తో జాయింట్‌వెంచర్ ఉంది. ఇప్పుడు, ఈ పెద్ద కంపెనీ ఉద్యోగుల తొలగింపుల ప్రక్రియ చేపట్టింది. దింతో సుమారు 1100 మంది ఉద్యోగులకు ఇంటికి పంపించేందుకు ఒక లిస్ట్ రెడీ చేసింది. అయితే కంపెనీ పునర్నిర్మాణ ప్రణాళికలో భాగంగా స్టార్‌బక్స్ సీఈఓ

ఈ తొలగింపును ప్రకటించారు. సేల్స్ తగ్గడంతోనే ఉద్యోగుల తొలగింపులు రాయిటర్స్ నివేదిక ప్రకారం, స్టార్‌బక్స్ కార్ప్ ఉద్యోగుల నుండి 1100 మంది ఉద్యోగులను తొలగించబోతోంది. ఛైర్మన్ అండ్ సిఇఒ బ్రియాన్ నికోల్ 2024 సెప్టెంబర్‌లో పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత సేల్స్ తగ్గు ముఖం పట్టడంతో గత సంవత్సరం ఉద్యోగుల తొలగింపులను ప్రకటించారు. అయితే ఉద్యోగులకు జారీ చేసిన ఓ లేఖలో ఈ సమాచారాన్ని వెల్లడించామని, ఈ తొలగింపులకు గురైన ఉద్యోగులకు మంగళవారం మధ్యాహ్నం నాటికి సమాచారం అందిస్తామని కంపెనీ చెప్పినట్లు నివేదికలో పేర్కొంది. ఇప్పుడు 1100 మంది ఉద్యోగులను తొలగించడంతో పాటు కంపెనీలో ఖాళీగా ఉన్న వందలాది ఉద్యోగాలను కూడా తొలగిస్తామని ఆయన చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా స్టార్‌బక్స్‌లో దాదాపు 16,000 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఈ కంపెనీకి ప్రపంచవ్యాప్తంగా 80 దేశాలలో 36,000 కంటే ఎక్కువ స్టోర్స్ ఉన్నాయి. తొలగింపుల ప్రభావం ఉండదు. నివేదిక ప్రకారం, స్టార్‌బక్స్ సీఈఓ బ్రియాన్ నికోల్ తొలగింపులకు సంబంధించి విడుదల చేసిన తన లేఖలో మరింత సమర్థవంతంగా పనిచేయడం, అకౌంటబిలిటీ పెంచడం, సంక్లిష్టతను తగ్గించడం, మెరుగైన ఇంటిగ్రేషన్ ప్రోత్సహించడం మా ఉద్దేశ్యం అని స్పష్టం చేశారు. ఈ దృష్ట్యా వర్క్ ఫోర్స్ తగ్గించడానికి చర్యలు తీసుకుంటున్నారు, అయితే ఈ తొలగింపులు మేకింగ్ అండ్ వేర్ హౌస్ సంబంధిత సిబ్బందిని ప్రభావితం చేయదు. దీనితో పాటు, ఈ తొలగింపుల బాధిత ఉద్యోగులు మే 2, 2025 వరకు జీతం ఇంకా ఇతర బెనిఫిట్స్ పొందుతారు. భారతదేశంలో స్టార్‌బక్స్ భారతదేశంలో స్టార్‌బక్స్‌కి కూడా పెద్ద వ్యాపారాన్ని ఉంది.

52శాతానికి పెరిగిన 5జి నెట్‌వర్క్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25: టెలికం దిగ్గజం రిలయన్స్ జియో నెట్‌వర్క్ విస్తరణను వేగవంతం చేయడంతో దేశంలో సొంత 5జి నెట్‌వర్క్ లభ్యత 52 శాతానికి చేరుకుందని ప్రముఖ నెట్‌వర్క్ టెస్టింగ్ సంస్థ ఓక్లా ఒక ప్రకటనలో తెలిపింది. దీంతో అత్యధికంగా 80శాతం సొంత 5జి లభ్యతతో అగ్రస్థానంలో ఉన్న చైనా తర్వాత భారత్ రెండో స్థానంలో నిలిచిందని ఓక్లా నివేదిక వెల్లడించింది. దీనర్థం 5జి డివైజ్‌లను వాడుతున్న దేశీయ వినియోగదారులు తన నెట్‌వర్క్ వినియోగం 52 శాతం 5జి నెట్‌వర్క్‌ను యాక్సెస్ పొందుతున్నారని నివేదిక వివరించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబరు త్రైమాసికంలో ముఖేష్ అంబానీ నేతృత్వంలోని జియో కంపెనీ మొత్తం 17 కోట్ల 5జి సబ్‌స్క్రైబర్లను కలిగి ఉంది. దేశవ్యాప్తంగా 5జి సేవలు లభిస్తున్న కారణంగా ఎక్కువమంది కస్టమర్లు 5జి స్మార్ట్‌ఫోన్‌లకు అప్‌గ్రేడ్ అవుతున్నారు. మరో ప్రైవేట్ దిగ్గజం భారతీ ఎయిర్‌టెల్ కూడా 12 కోట్ల యూజర్లతో 5జి కనెక్టివిటీని అందిస్తోంది. రిలయన్స్ జియో అందించే 40శాతం వైర్‌లెస్ ట్రాఫిక్‌లో 5జి వాటా ఉందని, త్వరలో 4జి నెట్‌వర్క్‌ను అధిగమిస్తామని రిలయన్స్ ఇన్ఫోకామ్ ప్రెసిడెంట్ పేర్కొన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.